Vol. II
No. 3

21st January, 1987.
(Wednesday)
1 Magh, 1908 S. E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

PAGES

Oral Answers to Questions. ... 212

Short Notice Questions and Answers.

Business of the House.

Papers Laid on the Table.

Paper Placed on the Table.

Business of the House.

Government Bills :

The Andhra Pradesh ...
Markets (Amendment) Bill ...

The Andhra Pradesh ...

The Andhra ...

The ...
Bill ...

The ...

The ...

# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

Speaker : .. Sri G. Narayana Rao.

Deputy Speaker : .. Sri A.V. Suryanarayana Raju.

Panel of Chairman : ..
1. Sri M.V. Krishna Rao.
2. Sri M. Rajaiah.
3. Smt. Y. Sita Devi.
4. Sri A. Dharma Rao.
5. Sri Md. Rajabali.
6. Sri A. Rama Narayana Reddy.

Secretary : Sri B. Sadasiva Reddy.

Deputy Secretaries :
1. Sri A.V.G. Krishna Murthy.
2. Sri C. Venkatesan.
3. Sri N. Pattabhi Rama Rao.

Assistant Secretaries :
1. Sri P. Satyanarayana Sastry.
2. Sri [illegible] Sarma.
3. Sri V. V. [illegible]
4. Sri [illegible] Gopal.
5. Sri T. [illegible] Rao.
6. Sri V.V. [illegible] Rao.
7. Sri S. Suryanarayana [illegible]
8. Sri D. K. Rama Rao.
9. [illegible]
10. [illegible]

[illegible] [illegible]

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

Eighth day of the Sixth Session of the

Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday the 21st January, 1987

The House met at Half-past Eight of the Clock

( Mr. Speaker in the Chair )

## ORAL ANSWERS TO QUESTIONS

### Farmers Federation

61—

*6133-Q.–Sarvasri N. Raghava Reddy (Nakkrekal), A. Narasimha Reddy (Jangoan), A. Lakshminarayana (Miryalaguda), B. Hanumanthu (Palair), B. Venkateswara Rao (Madhira), P. Venkatapathi Sathenapalli) and M. Ramakrishna Rao (Khammam) :—Will the Minister for Agriculture and Animal Husbandry be pleased to state :

(a) whether there is any proposal to form Farmers Federation at Hyderabad ; and

(b) if so, the details thereof ?

వ్యవసాయ, పశు సంవర్ధక శాఖా మంత్రి (శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి):— (ఎ), (బి) రాష్ట్ర కర్షక పరిషత్తు, అనుబంధ సంఘాలు అంటే వస్తువుల సమాఖ్యలు మండల కర్షక పరిషత్తులను, నిర్దిష్టపరచిన అధికారాలు, విధులతో చట్టబద్ధమైన సంస్థలుగా ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం శాసనం తీసుకురావాలని నిర్ణయం గైకొంది. 20-1-1987న శాసన సభలో బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. త్వరలోనే అది పరిశీలనకు వస్తుంది.

శ్రీ యన్. రాఘవరెడ్డి :—దీనికి మీరు డబ్బు ఏవిధంగా సమకూర్చుతున్నారు. వ్యాపారం చేసే అధికారం మీరు ఏవిధంగా యివ్వగలుగుతారు ? వ్యాపారం చేసే అధికారం కేంద్ర పరిధిలో ఉన్నది కదా.

* An astarik before the name indicates conformation by the Member.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :— దీనికి డబ్బు ఏవిధంగా సమకూర్చేది, వ్యాపారం చేసే అధికారం ఏ విధంగా సంక్రమింప చేసేది మొదలైన విషయాలు అన్ని కూడా రేపటి బిల్లులో వస్తున్నాయి. అన్ని విషయాలు కూడా చర్చకు వస్తాయి.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :— ఇటువంటిది సహకార రంగములో కాకుండా పబ్లిక్ రంగములో కాకుండా ఈ రంగము ప్రపంచములో ఎక్కడ ఉన్నదో చెప్పగలరా ? ఏ దేశములో ఏ పద్ధతిలో ఉన్నదో చెప్పగలుగుతారా ?

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :— ఏ దేశానిది మేము కాపీ కొట్టడం లేదు, అది యిక్కడనే తీసుకుని వస్తున్నాము.

### Beneficiaries under Gramodaya Scheme

62—

*4974-Q.- Sarvasri S. Chandra Mouli (Chirala), S. Venugopalachary (Nirmal), A. Madhava Reddy (Bhongir), B. Janardhan (chennur) and K. Adenna (Santhanuthalapadu) :—Will the Minister for Small Scale Industries, commerce and Marketing be pleased to state:

(a) the guide lines framed for selection of Beneficiaries under Gramodaya Scheme ; and

(b) whether the said scheme is applicable to persons living in towns and Municipal areas ?

చిన్నతరహా పరిశ్రమల శాఖామంత్రి (శ్రీ యస్. రామచంద్రారెడ్డి) :— (ఎ) మెట్రిక్యులేషను లేదా అంతకన్న ఎక్కువ చదువుకున్న విద్యావంతులైన నిరుద్యోగులై ఉండి, 18 నుండి 35 సంవత్సరాల వయస్సు క్రిందకు వచ్చే యువకులు గ్రామోదయ పథకాల క్రింద అనగా విద్యావంతులయిన నిరుద్యోగ యువకులకు స్వయం-ఉపాధి కల్పించే పథకం క్రిందకు వస్తారు. స్త్రీలకు, సాంకేతిక శిక్షణ పొందిన వ్యక్తులకు ఈ పథకం క్రింద తగిన ప్రాధాన్యత / ప్రాముఖ్యం కల్పిస్తారు. విద్యావంతులైన నిరుద్యోగులు తమ జీవనోపాధిని సమకూర్చుకోలేక పోయినవారికి మాత్రమే ఈ స్వయం ఉపాధి పథకం ఉద్దేశింప బడింది.

(బి) 1981 జనాభా లెక్కల ప్రకారం, ఒక మిలియన్ జనాభాకు మించిన పట్టణాలు తప్ప, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు ఈ పథకం వర్తిస్తుంది.

డా. యస్. చంద్రమౌళి :— ఈ గ్రామోదయ పథకము క్రింద ప్రిమెట్రిక్యులేషను వరకు చదివి తరువాత ఎన్నో సంవత్సరాలువరకు ఏమి జీవనోపాధి దొరకక ఎన్నో కష్టాలు పడుతున్నారు. అటువంటివారికి దీని ద్వారా సహాయం చేయవలసిన అవసరం ఉంది. దీని విషయంలో కొన్ని కేంద్రాలలో ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయి. ఒంగోలులో—డి.యల్.సి, మేనేజరు రెండు

వేల రూపాయలు లంచము తీసుకున్నట్లు ఏదైనా బయటికి వచ్చిందా ? దీనికి రూల్ ఆఫ్ రిజర్వేషను పాటిస్తున్నారా ? సెలక్షను టైములో కలెక్టరుగాని, యం. పి. గాని, యం యల్.ఏ. గాని ఎవరు లేకుండా సెలక్షను చేయడం వలన చాలా అన్యాయాలు జరుగుతున్నాయి. బ్యాంకుస్ కూడా సరిగా ఆర్థిక సహాయం చేయడం లేదు. బ్యాంకుస్ వీరికి సక్రమంగా ఆర్థికసహాయం చేసేందుకు చర్యలు తీసుకుంటారా ? వయఃపరిమితి ఎంత ?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి :— గ్రామోదయ పథకమునకు కేంద్ర ప్రభుత్వము నుండి ఆర్థిక సహాయము అందించబడుతున్నది. 18 సంవత్సరాలు దాటి 35 సంవత్సరాలు లోబడి ఉన్నవారికి ఈ పథకము అన్వయించబడుతున్నది. డి.యల్.సి. కి ఇండస్ట్రీస్ తరపున నుంచి, ఒకరు ఉంటారు, కలెక్టరు ఉంటాడు, ఒకవేళ కలెక్టరు రాకపోతే ఆయన నామినేట్ చేసినవారు ఉంటారు వీరు అంతా కలసి జాయింట్ ఐడింటిఫికేషను చేస్తారు. ఎక్కడయినా స్పెసిఫిక్ గా కరప్షు జరిగినట్లు గౌరవ సభ్యులు దగ్గర సమాచారము ఉంటే అది నా దృష్టికి తీసుకుని రావడంలో ఆక్షేపణ లేదు. రూల్ ఆఫ్ రిజర్వేషను లేదు. ఈ క్రొత్త సంవత్సరం నుంచి యస్ సీస్ కు, యస్ టీస్ కు 30 పర్సంటు రిజర్వేషను కంపల్ సరిగా పాటించ లని కేంద్రప్రభుత్వము తెలియచేసింది.

శ్రీ కె. అదెన్న :— ఈ గ్రామోదయ పథకం క్రింద డబ్బు తీసుకునే వారిని ఇండస్ట్రీస్ తరపున నుంచి, బ్యాంకు నుంచి మొత్తం అందరూ జాయింట్ ఐడింటిఫికేషను స్పాన్సర్ చేస్తారు. అతను డబ్బు తీసుకుని వెళ్లాడు. ఆ తరువాత అతని దగ్గర నుంచి అప్పు వసూలు కాదు. ఆ మనిషి దొరకడు, అతని ఎడ్రస్సు దొరకదు. ప్రకాశం జిల్లాలో పోలీసు రిపోర్టు యిస్తే పోలీసు కుక్కలు చేత వెదికించినా అతని ఎడ్రసు దొరకలేదు. అటువంటివారిమీద ప్రభుత్వము ఏ విధమైన చర్యలు తీసుకుంటుంది ?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి:— నిరుద్యోగులయిన యువకుని యొక్క ఇండివిడ్యుయల్ ఐడింటిఫికేషను జరుగుతుంది అందుకుగాను ఆఫీసర్సు ఉన్నారు. ఏ కారణము వల్లనో యిటువంటి పొరపాట్లుజరిగినట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు రాలేదు. ఫ్యూచరులో కూడా టెస్టు వెరికేషను అని 10 టు 15 పర్సంటు కేసులు కమీషనరు ఆఫ్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ బి. జనార్ధన్ :— అదిలాబాదు జిల్లాలో రెండుసార్లు ఇంటర్వ్యూలు జరిగినవి. ఆరుమాసాలక్రిందట ఇంటర్వ్యూజరిగింది. ఇంటర్వ్యూలో సెలక్టుఅయినట్లు యింతవరకు ఇంటర్వ్యూకు హాజరయిన అభ్యర్థులకు ఏ విధమైన సమాచారంలేదు. ప్రకాశం జిల్లాలో రుణాలు యివ్వడంలో చాలా అవకతవకలు జరిగినవి. ఆ విషయంలో ఎంక్వయిరీ జరిపించుతారా ?

Mr. Speaker:— Whether the Government is going to enquire into the matters, if there are any irregularities ?

Sri S. Ramachandra Reddy :— If we receive the complaints, Sir. We have to receive the complaints.

శ్రీ బి. జనార్ధన్ :— ఆదిలాబాదు జిల్లాలో ఆరు మాసాలు క్రిందట ఇంటర్వ్యూకు పిలిచి యిప్పటివరకు ఏ ఒక్కరిని సెలక్టు చేసుకోకపోవడానికి కారణాలు ఏమిటి ?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి:— ప్రతి జిల్లాలో 800 నుంచి 1000 మంది వరకు ఐడింటిఫై చేయడానికి అవకాశం కల్పించారు. దీనికి మార్చి వరకు టైము ఉంది. యిప్పటివరకు జరిగినవి ఐడింటిఫికేషనుకు సంబంధించినది, యిటికెల్ జేవను సర్టిఫికేట్స్ ఉన్నాయి. నా దగ్గర డిటెయిల్స్ ఉన్నాయి. సభ్యులకు కావాలంటే చూపిస్తాను.

శ్రీ పి. చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్):— గ్రామోదయ పథకంక్రింద యూనిట్ సెలక్టు చేసే అధికారం అభ్యర్థులకు యివ్వడం లేదు. ఇంటర్వ్యూ చేసి యూనిట్ సెలక్టు చేసి కిరాణా కొట్టుకు అడిగితే యిటుక బట్టీ అయితే యిస్తానంటాడు, బట్టల షాపు అని అడిగితే పిండిగిర్ని అయితే యిస్తానంటాడు, యింకో దానికి అడిగితే మంగలిషాపు అయితే యిస్తాను అని అంటాడు. వీరు అడిగే వ్యాపారానికి బ్యాంకువారు డబ్బు యివ్వడంలేదు. మీ ఊరు యిందులో ఎడాప్టు చేయలేదు. మేము యివ్వము అని బ్యాంకు అధికారులు అంటున్నారు. కాబట్టి వీరికి ఋణాలు సక్రమంగా యిప్పించే ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా ?

8-40 a. m. శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— అధ్యక్షా, ప్రతి జిల్లాలోనూ ఫీజిబిలిటి వున్న కొన్ని స్కీమ్స్‌ను ఐడెంటిఫై చేసారు. గతంలో ఎంటర్‌ప్రిన్యూర్స్ తీసుకొన్న స్కీమ్సు ఏమైనా సక్సెస్ కాని సందర్భంలో అలాంటి వాటిని డిస్కరేజ్ చేస్తున్నారు. బిజినెస్ చేసుకొనేవారికి 15 వేల రూపాయలు, ఇండస్ట్రీస్ పెట్టుకొనేవారికి 35 వేల రూపాయలు, వర్క్‌షాప్స్ మొదలైనవి పెట్టుకొనేవారికి 25 వేల రూపాయల చొప్పున ఇవ్వడానికి ఇప్పుడు స్కీమ్స్ ఉన్నాయి. స్థానికంగా ఉండే లీడ్ బ్యాంక్ వారు, సంబంధిత కలెక్టరు ఫలానా అభ్యర్థికి ఫలానా స్కీము వల్ల జీవనోపాధి లభిస్తుందని అభిప్రాయపడితే అలాంటి వారికి సహాయం చేయడానికి ఆక్షేపణ లేదు.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి (నెల్లూరు) :— ఇది సెంట్రల్ గవర్నమెంట్ స్కీము. గత సంవత్సరం గ్రామోదయ పథకం క్రింద ఎన్ని స్కీమ్స్ ఇచ్చారో, ఎన్ని గ్రాండ్ అయినాయో, ఎన్ని సఫలమైనాయో మొదలైన వివరాలు ఇస్తే సెంట్రల్ గవర్నమెంట్ స్కీమ్‌ను స్టేట్ గవర్నమెంట్ ఏ రకంగా తివ్వుకొంటోందో అర్థమవుతుంది. నార్మ్స్ ప్రకారం సహాయం చేయడంలేదు. స్కీమ్స్ గ్రాండ్ కావడంలేదు. నెల్లూరు జిల్లాలో నూటికి పది కూడా గ్రాండ్ కావడంలేదు, ఫంక్షన్ కావడంలేదు. ఎవరెవరికి ఇచ్చారో వ్యక్తుల పేర్లు మొదలైనవి కూడా సరిగా లేవు. ఇకనైనా నిరుద్యోగులకు పనికివచ్చే రీతిలో సెంట్రల్ గవర్నమెంట్ స్కీమును అసలు జరుపుతారా లేక దీనిపై ఒక విచారణా సంఘాన్ని నియమించి సక్రమంగా అమలుజరిగేట్టు చూస్తారా ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :—సభ్యులు చెప్పింది సత్యదూరం. నిరుద్యోగ సమస్యను నిర్మూలించడం కోసం చిత్తశుద్ధితో పనిచేసే ప్రభుత్వం ఇది. ఏ సందర్భంలోనైనా ఏ స్కీమును అయినా వయబుల్ కాదని బ్యాంకర్స్ అభిప్రాయ పడినప్పుడు మాత్రమే డిస్కరేజ్ చేయడం జరిగింది తప్ప మిగతా సందర్భాలలో ఇవ్వడంలేదనేది సరికాదు. అక్కడక్కడ పొరపాట్లు జరగడం సహజం. వాటిని రెక్టిఫై చేయడానికీ, సంబంధిత అధికారులను శిక్షించడానికీ వెనుకంజవేసే ప్రసక్తి లేదు. వివరాలు అడిగారు, అవి చెపుతాను. Target for 1984–85 is 15,150. Number of cases sanctioned by Banks – 13,872; Number of cases disposed of – 11,678; Units put on ground – 11,195.

శ్రీ వి. శ్రీరాములు (వర్ధన్నపేట) :— టార్గెట్ 15 వేల యూనిట్స్ అయితే గ్రౌండ్ అయినవి 11 వేలు అని మంత్రిగారు చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలోని జెనియన్ అభ్యర్థులకు ఇవ్వడం లేదు, బ్యాంకర్స్ కావాలని ఇబ్బంది పెడుతున్నారు. ఇక రెండవ విషయం ఏమిటంటే అభ్యర్థులను సెలక్టు చేయడానికి ఒక కమిటీ ఉందన్నారు. వరంగల్ జిల్లాలో జనరల్ మేనేజర్ తప్ప ఇంకెవరూ సెలక్టు చేయడం లేదు. ఆయన ఒక్కొక్కరినుంచి 3 వేల నుంచి 5 వేల రూపాయల దాకా డబ్బు తీసుకొని సెలక్టు చేసినట్టు అనేక మంది కంప్లెయింట్స్ ఇచ్చారు. విచారణ జరిపిస్తే నిరూపించడానికి మేము సిద్ధంగా ఉన్నాం. ఇక బ్యాంకర్స్ సెలక్టు చేసినవారికే సహాయం అందచేయాలని వారికి క్లీన్ ఆర్డర్ ఏమైనా ఇచ్చారా? బ్యాంకర్స్ చెప్పినవారికే సహాయం చేయాలంటే కేంద్ర ప్రభుత్వం పేదవారికి సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ స్కీమును పెట్టింది – ఆ దృక్పథమే దెబ్బతింటుంది. జనరల్ మేనేజర్ ఈ రకంగా డబ్బు తీసుకొని అభ్యర్థులకు సహాయం చేస్తే అసలు పేదవారికి రాదు. డబ్బు రికవరీ కావాలి కాబట్టి డబ్బు ఉన్నవాళ్ళకే బ్యాంకర్స్ డబ్బు ఇస్తారు. వరంగల్ జి. ఎం. మీద ఎంక్వయిరీ జరిపిస్తారా? ఇక అభ్యర్థులను బ్యాంకర్స్ సెలక్టు చేసే విధానం కాకుండా కలెక్టరు, జి. ఎం.— ఇద్దరూ కలిసి అభ్యర్థులను ఎంపికచేసే పద్ధతి అవలంభిస్తారా? ఇకపోతే ఈ స్కీములో బి. సి. లకు కూడా రిజర్వేషను కల్పించడానికి కేంద్ర ప్రభుత్వానికి వ్రాసి అందుకు ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— సంవత్సరాదాయం 10 వేల రూపాయల లోపు వున్నవారినే ఈ స్కీము క్రింద ఎంపిక చేయాలని నిర్దిష్టమైన ఆదేశాలు ఉన్నాయి. 30 పర్సెంట్ వరకు ఎస్. సి., ఎస్. టి. లకు రిజర్వేషన్ ఉండాలని కేంద్ర ప్రభుత్వం చెప్పిందని వారు అన్నారు. ఇది బలహీన వర్గాల సంక్షేమం కోసం కంకణం కట్టుకొన్న ప్రభుత్వం కాబట్టి వారికి స్కీమును ఎక్స్‌టెండ్ చేయాలని అడిగినందుకు ఆక్షేపణ లేదు. జనరల్ మేనేజర్, డి. ఐ. సి., తో కూడిన కమిటీవారు ఎంపిక చేసిన అభ్యర్థులకే లోన్స్ ఇవ్వవలసిన బాధ్యత బ్యాంకర్స్‌పై ఉంది. అలా చేయని సందర్భంలో బ్యాంకర్స్‌తో మీటింగ్ ఏర్పాటుచేసి కమిటీవారు చెప్పిన అభ్యర్థులకే లోన్స్ ఇచ్చే విధంగా చూడాలని కలెక్టరుకు చెప్పడం జరుగుతుంది. డి. ఐ. సి. జనరల్ మేనేజర్, లీడ్ బ్యాంక్

ఆఫీసర్స్, డిస్ట్రిక్ ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్ మొదలైన వారితో కూడిన కమిటీచే అభ్యర్థుల ఎంపిక జరగాలి.

డా. ఎస్. చంద్రమౌళి :— ఎక్కడా ఇలా జరగడం లేదు.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— నన్ను చెప్పనివ్వండి. ఇది ప్రభుత్వ ఆదేశం. కాని ఇలా జరగడం లేదు. ఒన్‌సైడెడ్‌గా జనరల్ మేనేజరే చేస్తున్నప్పుడు గౌరవ సభ్యులు సంబంధిత కలెక్టరు దృష్టికి తీసుకువెడితే ఆయన తగిన చర్య తీసుకొనే అవకాశం ఉంది. As a Legislator, any Legislator is having a right or choice to bring these facts to the notice of the Concerned District Collector. ఇక వరంగల్‌లోని జనరల్ మేనేజర్‌పై స్పెసిఫిక్ ఎలిగేషన్స్ ఇచ్చి, ఎంక్వయిరీలో కోఆపరేట్ చెస్తామన్నప్పుడు తక్షణమే ఎంక్వయిరీ చేయడానికి సిద్ధంగా వున్నామని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:—గ్రామోదయ పథకం క్రింద అభ్యర్థులను ఎంపిక చేసేటప్పుడు గ్రామీణ ప్రాంతాలనుంచి కేవలం 20, 25 శాతం మంది అభ్యర్థులను మాత్రమే ఎంపికచేసి మిగతా 70, 75 శాతం మంది అభ్యర్థులను మునిసిపల్ పట్టణాలనుంచి ఎంపికచేస్తున్నారు. నల్లగొండ జిల్లాలో ఈ విధంగా జరిగింది. ఇది బ్యాంకర్స్, అధికారులు కుమ్మక్కయి చేసిన పని అని కూడా మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. ఈ పథకం క్రింద గ్రామాలలోని అభ్యర్థులను ఎంపిక చేయడానికి ఏమైనా చర్యలు తీసుకొంటారా ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:— సభ్యులు చక్కని సలహా ఇచ్చారు. ప్రస్తుతం జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకొంటున్నాం. మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని జిల్లాకు కేటాయించిన దానిలో ఎన్ని మండలాలు ఉంటే అంత సంఖ్యతో భాగించి అభ్యర్థులను ఎంపికచేసినట్లయితే జిల్లాలోని అన్ని ప్రాంతాలవారికి ఎంపిక చేసే అవకాశం వుంటుంది. అలాచేసే కార్యక్రమం రూపొందిస్తాము. ఇకపోతే వారు చేసిన ఆరోపణలగురించి దర్యాప్తు జరువుతాము.

శ్రీ ఎ. మాధవరెడ్డి:—ఈ సారి సెలక్షన్ అయిపోయింది. దానిని కేన్సిల్ చేయించండి.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:— సెలక్టు అయినవారి లిస్టును కేన్సిల్ చేయమంటే రిజర్వింగ్ కేండిడేట్స్ కానప్పుడు మాత్రం కేన్సిల్ చేయడం జరుగుతుంది. ఐడెంటిఫికేషన్ న్యాయంగా జరిగినప్పుడు కేన్సిల్ చేయడం కష్టం.

శ్రీ ఎ. మాధవరెడ్డి:— మునిసిపాలిటీలలోని అభ్యర్థులను మాత్రమే ఎక్కువగా ఎంపిక చేయడం జరుగుతుంది. గ్రామాలలోని అభ్యర్థులను ఎంపిక చేయడం లేదు.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:— మిలియన్ జనాభాకు మించివున్న పట్టణాలలో తప్ప, అంటే కేవలం హైదరాబాదులో తప్ప అన్ని మునిసిపాలిటీల నుంచి అభ్యర్థులను ఎంపిక చేయవచ్చు. మునిసిపల్ ప్రాంతాలనుంచి ఎంపిక

చేయకూడదని లేదు. కేవలం మునిసిపల్ పట్టణాలనుంచే ఎంపిక చేసారు. మిగతా ప్రాంతాలనుంచి ఎంపిక చేయలేదు అంటే ఆ విషయం చూస్తాము.

శ్రీ ఎస్. వేణుగోపాలాచారి:—అభ్యర్థును ఎంపిక చేయడానికి కమిటీలు ఉన్నాయంటున్నారు. కాని బ్యాంకు అధికారులు రికమండ్ చేసినవారికి మాత్రమే లోన్స్ ఇస్తున్నారు. అభ్యర్థులను ఎంపిక చేయడానికి ఏర్పాటుచేసిన కమిటీలలో ఇంతకు ముందు శాసన సభ్యులు ఉండేవారు. కాని ఇప్పుడు వారికి ఆ అవకాశం లేదు. శాసన సభ్యులను ఆ కమిటీలో సభ్యులుగా చేసే ప్రతిపాదన ఉందా? గత సంవత్సరంలో అదిలాబాదు జిల్లాలో అభ్యర్థులకు ఇంటర్వ్యూలు అయిపోయి సెలక్షన్ జరిగినా కూడా నిన్న మొన్నటివరకూ గ్రామోదయ స్కీమ్స్ చేస్తూనే ఉన్నారు. దీనిగురించి విచారణ జరపాలి. ఇకపోతే వివిధ స్కీమ్స్ క్రింద లోన్స్ ఇచ్చేటప్పుడు తగిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వుందా లేదా అని చూడకుండా ఇస్తున్నారు. అధికారులు తమ అభ్యర్థులకే స్కీమ్స్ సాంక్షన్ చేస్తున్నారు. మిగతావారికి ఇవ్వడం లేదు.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:— స్థానిక శాసన సభ్యులను కమిటీలో ఉంచడం శ్రేయస్కరం కాదని ప్రభుత్వం నిలువుదలచేసింది. ఇంతమంది ఆఫీసర్స కలిసి న్యాయం చేస్తారనే అభిప్రాయంతో కమిటీని ఏర్పాటుచేయడం జరిగింది. ఎక్కడైనా అవకతవకలు జరిగినప్పుడు శాసన సభ్యులు జిల్లా ప్రణాళికా బోర్డు సమావేశంలోగానీ, జిల్లా పరిషత్ సమావేశంలోగానీ ప్రస్తావించవచ్చు, జిల్లా కలెక్టరుకు చెప్పవచ్చు.

గౌరవ సభ్యుడు:—మీటింగ్స్‌లో చెప్పినా ఏమీ జరగడం లేదు.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:—అవకతవలు జరిగిన చోట అధికారులతో చర్చించి వాటిని సరిదిద్దేటు చూసే స్వేచ్ఛ శాసన సభ్యులకు ఉంది.

(ఇంటరప్షన్స)

వాళ్ళ జిల్లాలో, వాళ్ళ కాన్‌స్టిట్యుయన్సీలలో అటువంటివి జరిగినప్పుడు అటు 8–50 a.m.
కలెక్టర్లకు గాని ఇటు మినిష్టరుకి గాని ఇంతవరకు ఏ ఫిర్యాదులు అందలేదు. ఫిర్యాదులు అందితే అటువంటి వారిపై నిర్దాక్షిణ్యంగా చర్యలు తీసుకుంటాము.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :— వాస్తవంలో ఈ పథకం నిరుపయోగంగా మారిపోయే ప్రమాదం ఉంది. ప్రజా ప్రతినిధులను అందులో చేరిస్తే మీకు వచ్చే నష్టము ఏమీ లేదు. ఎంపిక అయిపోయిన తరువాత బి.ఎల్.సి. మీటింగులో మాత్రం చూడమంటున్నారు. ఎం. ఎల్. ఏ.లు పోస్టు మార్టం రిపోర్టు పంపించి నట్లు పంపాలి. అందుకని ఏ ఉద్దేశంతో ఈ స్కీము ప్రారంభించబడిందో ఆ ఉద్దేశం ఇక్కడ నెరవేరడంలేదు. కలెక్టరు ఈ మీటింగుకి హాజరు కావడంలేదు. అందువల్ల ప్రజా ప్రతినిధులను కూడా అందులో చేర్చాలి. కొన్ని చోట్ల అప్పులు ఇవ్వడానికి బ్యాంకులు ముందుకు రావడంలేదు. పెర్సంటేజి తీసుకోవడం కూడా జరుగుతూఉంది. కాబట్టి దీనిని సరి అయిన పద్ధతులలో గుర్తించి ప్రజా ప్రతి నిధులకు కూడా ఇందులో స్థానం అన్ని పార్టీలకు కల్పిస్తారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— అధ్యక్షా, మెంబర్సుని ఎంపిక చేసే కమిటీలలో శాసన సభ్యులను మెంబర్సుగా వేయడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతించలేదు. డిస్ట్రిక్టు లెవెల్ సెంటరులో శాసనసభ్యులను నామినేట్ చేయడం జరుగుతున్నది. ఆ జిల్లాలో జరిగిన అన్నిటిని గురించి అక్కడ చర్చించవచ్చని ప్రభుత్వం నిర్ణయించింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి — దీని మీద అర గంట చర్చ ఇవ్వమని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ జాని (గుంటూరు-1) :— మెట్రిక్ నుంచి పోస్టుగ్రాడ్యుయేషన్ వరకు పాస్ అయిన వారు వీటికి అప్లయి చేస్తున్నారు. ఒక్కొక్కసారి వారికి దొరకడం లేదు. ఎంపికకు ఏవైనా గైడు లైన్సు ఉన్నాయా? ఏ పద్ధతిలో సెలెక్టు చేస్తున్నారు?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— ఇవి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించి ఉన్నారు. ఎంపిక చేసే విధానంలో నారమ్సుకి సంబంధించి విద్యార్హతలు మెట్రిక్‌కి 5 మార్కులు ఇంటర్‌మీడియట్‌కి 2 మార్కులు. డిప్లమాకి రెండు మార్కులు, ఐ.టి.ఐ.కి 2 మార్కులు, పోస్టుగ్రాడ్యుయేట్ అయితే 8 మార్కులు ఈ విధంగా ఉన్నాయి. ప్రతిదానికి నారమ్సు ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్ :— దీని మీద ఇటు వైపునుంచి అటు వైపునుంచి కూడా ఆందోళన ఉంది కాబట్టి దీనిపై అర గంట చర్చకు అనుమతిస్తున్నాను.

## Inclusion of Dammala Caste in B. C. List

63—

*5362-Q.–Sarvasri K. Yarrannaidu (Harischandrapuram) G. S. S. Sivaji (Sompet) and S. V. China Appalanaidu (Bobbili) :—Will the Minister for Backward Class Welfare be pleased to state :

(a) whether representations have been submitted to the Government for the inclusion of the Dammala Caste in the Backward Classes list ; and

(b) if so, the steps taken in this regard ?

సహాయ, పునరావాస, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖా మంత్రి (శ్రీ బి. రత్నసభాపతి) :— (ఎ) అవునండీ.

(బి) శ్రీకాకుళం జిల్లా, పలస గ్రామ పంచాయతి సర్పంచ్ శ్రీ కె. నీలకంఠంగారి నుండి 9–7–1985 న ప్రభుత్వానికి ఒక విన్నపం అందింది. 1982, వెనుకబడిన తరగతుల సంఘం సమర్పించిన నివేదిక ప్రభుత్వానికి ఇప్పటికే అంది, అది పరిశీలనలో వున్నందున, పైన పేర్కొన్న విన్నపంపై ఏదేని ప్రత్యేక చర్యను తీసుకొనే విషయం ఉత్పన్నం కాలేదు.

శ్రీ కె. ఎర్రం నాయుడు:— ఈ దమ్మల కులము శ్రీకాకుళం జిల్లాకు పరిమితమైన కులము. వీరు శ్రీకాకుళం జిల్లాలో ఎన్ని బలహీన వర్గ కులాలు వున్నాయో వాటి అన్నిటికన్న నికృష్టమైన జీవితం వీరు గడుపుతున్నారు. వీరు సంచారకులుగా ఉన్నారు. ఇతర జిల్లాలకు కూడా పోతూ ఉంటారు. ఇతర జిల్లాలలో కూడా వీరికంటే మంచిగా ఉండి కొద్దిగా ఆధారాలతో ఉండేవారికి బి.సి. జాబితాలో ఉండడం ఆ రాయితీలు వారికి రావడం జరుగుతున్నది. అన్ని విధాల అందరికన్న వెనుక బడిన ఈ కులాన్ని కూడా వెనుకబడిన కులాల జాబితాలో చేరుస్తారా?

శ్రీ బి. రత్నసభాపతి:—కమిషన్ వారు అన్ని పరిశీలన చేసిన తరువాతనే కులాలను వారు రికమెండు చేయడం జరిగింది. నిర్ణయం తీసుకోవడం జి. ఓ. ఇస్యూ చేయడం అయిపోయింది. ఇప్పటిలో ఇంకా చేర్చుకునే పరిస్థితి ఉద్భవించదు.

శ్రీ కె. ఎర్రం నాయుడు:— మేము అక్కడ ఉండి ప్రతి రోజు వారి తాలూకు జీవన పరిస్థితులు చూస్తున్నాము. మరి కమిషన్ ఏ విధంగా వీరిని చేర్చకుండా రిపోర్టు ఇచ్చారో తెలియదు. కాబట్టి దీనికి ఒక కమిటీ వేయండి. వారి తాలూకు పరిస్థితులు చూసి ప్రభుత్వం శాటిస్‌ఫై అయినప్పుడే చేర్చండి.

శ్రీ బి. రత్న సభాపతి:— అది ప్రత్యేక ప్రశ్న.

శ్రీ జి.ఎస్.ఎస్. శివాజీ:— శ్రీకాకుళం జిల్లాలో ముత్యాల, ఎర్నం మొదలైన కులాలవారు బి.సి.(ఎ) లో ఉన్నారు. వారు ఉండే పరిస్థితులలోనే ఈ దమ్మల కులం వారు కూడా ఉన్నారు. వీరు గ్రామ దేవతలకు అర్చించుకుంటూ ఉంటారు. కాబట్టి దీనిని మంత్రిగారు పునరాలోచించి వారిని కూడా చేర్చడానికి ఒక హామీ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి. రత్న సభాపతి:— గౌరవసభ్యులు వ్రాసి పంపిస్తే ఆలోచన చేయడానికి అభ్యంతరం లేదు.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు (అమలాపురం)—అనంతరామన్ కమిషన్ వేసిన తరువాత చాల వెనుకబడిన జాతులనుంచి సరి అయిన ప్రాతినిథ్యం లేకపోవడం వల్ల ఆ కమిటీ ముందుకు వచ్చి చెప్పుకోవడానికి వీలు లేకపోయింది కాబట్టి ఒక ప్రత్యేక అవకాశం ఇచ్చి మరల రాష్ట్రంలో ఉన్న వెనుకబడిన జాతులను ఎన్‌లిస్టు చేయడానికి పూనుకుంటారా? ఒక కమిటీ వేస్తారా?

శ్రీ బి. రత్న సభాపతి:— అనంతరామన్ కమిటీ తరువాత, మురళీధర రావు కమిటీ కూడా వచ్చింది. వీరు అన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే అవసరం అనుకున్న వారినందరిని చేర్చడం జరిగింది.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:— ఆ కమిటీని గత పది సంవత్సరాలనుంచి వెనుక బడిన తరగతులకు ఇస్తున్న రాయితీలు వగైరాలు సరిపోతాయా లేదా చూడమని వేయడమే జరిగింది గాని ప్రత్యేకంగా రిప్రజెంటు చేసుకోమని ఎవరికీ

చెప్పడం జరగలేదు. ఇప్పుడైనా మరల అన్ని పరిశీలన చేసేందుకు ఒక కమిషన్‌ను వేస్తారా?

శ్రీ బి. రత్నసభాపతి:— కమిషన్ వేయాలా లేదా అనేది సెపరేట్ క్వశ్చన్. దానిని తరువాత అడగండి.

9-00 a. m. శ్రీ ఏ. ధర్మారావు (దుగ్గిరాల):— అధ్యక్షా, మురళీధరరావుగారి ఈ కమీషన్ రిపోర్టు తరువాత 9 కులాలవారిని వెనుకబడిన తరగతులలో చేరుస్తూ జి.ఓ. ప్రభుత్వం యిస్యూ చేసింది. ఆ తరువాత రిజర్వేషన్స్ ఆ విధంగా చెల్లవని హైకోర్టు తీర్పు యిచ్చింది. కాబట్టి ఆ 9 కులాలు యిపుడు బి.సి. లిస్టులో ఉన్నవా లేవా?

శ్రీ బి. రత్నసభాపతి:— ఇదివరకు అయితే ఆ 9 కులాలు వెనుకబడిన తరగతులలో ఉండేవి. కాని హైకోర్టు దానిని కొట్టివేసింది కాబట్టి యిపుడు ఆ కులాలు బి.సి. లిస్టులో లేవు.

శ్రీ బి. బాల్‌రెడ్డి (కారవాన్):— అధ్యక్షా, యీ అగ్నికులం అనేది వెనుకబడిన కులం. చాలా మంది క్షత్రియులు ఇందులో ఉన్నారు. ఉత్తర హిందుస్తాన్ నుంచి వారు గోల్కొండ నవాబు పాలనలో వచ్చారు. వారు అగ్నికుల క్షత్రియులుగా బి.సి. లలో నమోదు పొందడానికి ప్రయత్నం చేస్తున్నారు. కాబట్టి ఆ క్షత్రియులను కూడా అగ్నికుల క్షత్రియులుగా పరిగణించడానికి అవకాశం ఉందా?

శ్రీ బి. రత్నసభాపతి:— దీనికి సంబంధించిన సమాచారం కొరకు గౌరవ సభ్యులు ప్రత్యేకంగా వ్రాసి పంపిస్తే ఆలోచన చేస్తాము.

శ్రీ ఆర్. చెంగారెడ్డి (నగరి):— ఆంధ్రదేశంలో కొండకాపులు బి.సి. లుగా ఉన్నారు. కొన్ని జిల్లాలలో ఏజెన్సీ ఏరియాలలో యీ కొండకాపులు ఉన్నారు; కొన్ని జిల్లాలలో యీ కొండకాపులు లేరని రిజెక్టు చేస్తున్నారు. ఇపుడు చిత్తూరు జిల్లాకు సంబంధించి తమిళనాడులో యీ కొండకాపులుగా ఉండి అక్కడ బి.సి. లుగా రికగ్నైజ్ అయినవారి బంధువులు చిత్తూరు జిల్లాలలో కూడా ఉన్నారు. వారికి సంబంధించిన విద్యార్థులు సర్టిఫికేట్లను అధికారులు దొంగ సర్టిఫికేట్లుగా పరిగణించి వారిని హింసిస్తున్నారు. కాబట్టి చిత్తూరు జిల్లాలో ఉండే కొండకాపులను యీ బి.సి. లిస్టులో తీసుకుంటారా?

శ్రీ బి. రత్నసభాపతి:— గౌరవ సభ్యులు ప్రత్యేక ప్రశ్న వేస్తే దీని విషయం ఆలోచించడం జరుగుతుంది.

## Mobile Ophthalmic Units

64—

*4921–Q.-Smt.G. Kuthuhalamma (Vepanjeri):—Will the Minister for Health and Medical be pleased to state;

(a) whether it is a fact that the Mobile Ophthalmic Units are provided with Civil Surgeon (Opthamology);

(b) whether the said post belong to teaching or non-teaching category; and

(c) if the said post belongs to non-teaching category the reasons or its conversion to teaching category?

వైద్య, ఆరోగ్యశాఖమంత్రి (డాక్టర్ ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావు):—

(ఎ) అవునండి. సంచార నేత్ర వైద్య యూనిట్లలో (నేత్ర వైద్యశాస్త్ర) సివిలు సర్జన్‌ని ఏర్పాటు చేసిన మాట నిజమే.

(బి) ఆ పదవి బోధనేతర తరగతికి చెందినది.

(సి) పదవి బోధనేతర తరగతికి చెందినప్పటికీ, బోధనా ఆసుపత్రుల వద్ద దాని యూనిటును ఏర్పాటు చేయడంమూలంగా, మౌలిక సదుపాయాలను ఎక్కువగా ఉపయోగించుకోవటానికి వీలుగా దానిని బోధనా వర్గంలోకి మార్చడమయింది.

డా. జి. కుతూహలమ్మ:—అధ్యక్షా, యీ ప్రశ్నకు సంబంధించి అడిగే ముందు నేను అధ్యక్షులవారికి ఒక విన్నపం చేసుకుంటున్నాను. ఈ సభలో అసలు మహిళా శాసనసభ్యులకు మాట్లాడడానికి అవకాశం యిస్తారా? ఎందు కంటే మహిళా శాసన సభ్యులమయిన మేము ఎపుడు చెయ్యి ఎత్తినా అవకాశం యివ్వడం లేదు. కాబట్టి మాకు కూడా యీ సభలోని డిస్కషన్స్‌లో పాల్గొనే అవకాశం యివ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:—ఈ రోజు మీరు 3 సప్లిమెంటరీస్ టైము తీసుకుని మాట్లాడినారు.

డా. జి. కుతూహలమ్మ:—మాకు ఎక్కువ అవకాశం కల్పించాలని కోరుతున్నాను. ఇపుడు ప్రశ్నకు సంబంధించి యీ సంచార నేత్ర వైద్య యూనిట్లలో సివిల్ సర్జన్స్ అందులో వెళ్ళినపుడు వారు పనిచేసే హాస్పటల్స్‌లో పనులు కుంటుపడుతున్నాయి. కాబట్టి యీ విషయంలో అధికారులు ఏదయినా ఏర్పాటుచేసి గ్రామాలలోనే యీ నేత్ర వైద్యము కొరకు చిన్న చిన్న ఆపరేషన్స్ అటెండు కావడానికి డాక్టర్లను వేసే ఏర్పాటు చేస్తారా? ఈ సివిల్ సర్జన్సు యీ సంచార కేంద్రాలలో పనిచేసే బదులు గ్రామాలలో పి.హెచ్.సి. సెంటర్స్‌లో వారిని వేస్తే మంచిది. ఆ ప్రతిపాదన ఏదయినా ప్రభుత్వం ముందు ఉందా?

డా. ఎం. ఎస్. ఎస్. కోటేశ్వరరావు:—మొదటి ప్రశ్నకు సమాధానం వైద్యం కొరకు సంచార కేంద్రాలలో సివిల్ సర్జన్సు వెళ్ళినపుడు వారు పనిచేసే ఆసుపత్రిలలో ఎమర్జెన్సీ కేసులకు యిబ్బంది జరుగుతుందని అన్నారు. కాని దానికొరకు ఆల్టర్‌నేటివ్ ఎరేంజిమెంట్సు చేసే డాక్టర్లను సంచార కేంద్రాలలో

పంపడం జరుగుతున్నది. ఇపుడు గ్రామాలలో నేత్రవైద్యము కొరకు ఆపరేషన్ థియేటర్లు పెట్టాలని అన్నారు. కాని గ్రామాలలో ఉండే భవనాలు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేనపుడు యిది కుదరదు. అయినా గ్రామాలలో చిన్న చిన్న ఆపరేషన్ థియేటర్లు ఏర్పాటు చేసి యీ కార్యక్రమం చేస్తున్నాము. ఈ విధంగా నేత్ర వైద్యంలో టార్‌జెట్‌ను అనుకున్న దానికన్నా ఎక్కువగానే చేస్తున్నాము. తరువాత సంచార నేత్ర వైద్య శిబిరాలే కాకుండా గ్రామాలలో సివిల్ సర్జన్సును వెయ్యాలని గౌరవ సభ్యురాలు అన్నారు. అటువంటిది కుదరదు. కాబట్టే యీ సంచారనేత్ర వైద్య శాలలను ఏర్పాటు చేయడం జరిగింది.

డా. జి. కుతూహలమ్మ:—పి.హెచ్.సి. సెంటర్స్‌లో గ్రామాలలో సివిల్ సర్జన్సును వేయడానికి వీలులేదని మంత్రిగారు అంటున్నారు. ఇపుడు గ్రామాలలో ఆపరేషన్స్ కంటికి చేసిన తరువాత సెప్టిక్ ఇంఫెక్షన్స్ యిచ్చినపుడు అవి రియాక్టు అయ్యే కేసులు ఉన్నపుడు తరువాత వాటిని చూసే డాక్టర్లు ఉండడం లేదు. అటువంటి పరిస్థితులు అరికట్టడానికే ఏమి చర్యలు తీసుకో దలచుకున్నారు?

డా. ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావు:—ఏదైనా కాంప్లికేషన్స్ పేషంటుకు డెవలప్ అయితే ఏదైనా ఇన్‌ఫెక్షన్ జరిగితే అక్కడ నిపుణులైన డాక్టర్లను పంపి బాగు చేయడం జరుగుతోంది.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి(గద్వాల):-ఒక్కొక్కటి 10 లక్షల రూపాయలు విలువ చేసే యీ నేత్ర వైద్య మొబైల్ యూనిట్స్ ఫారిన్ ఎయిడ్ క్రింద వచ్చినట్లు తెలుస్తున్నది. ఆ యూనిట్స్ సమర్థవంతంగా మన రాష్ట్రంలో ఎక్కడ పనిచేస్తున్నాయి? ఆ యూనిట్స్ కొరకు వెహికల్ మొదలైనవి ఎవరు సహాయం చేస్తారు ?

డా. ఎం. ఎస్. ఎస్. కోటేశ్వర రావు:—రూరల్ ప్రోగ్రాము కొరకు బ్రిటిష్ ఎయిడ్ మీద రాజనారాయణ్‌గారు ఆరోగ్యమంత్రిగా సెంటర్‌లో ఉన్నప్పుడు వచ్చినాయి. వాటిని రాష్ట్రంలో టీచింగ్ యూనిట్స్‌లో, హెడ్ క్వార్టర్స్ హాస్పటల్స్‌లో పెడుతున్నాము. ఆ ఎయిడ్ క్రింద ఆసుపత్రిలలో రిఫ్రిజిరేటర్స్ మొదలైనవి కూడా పెట్టడం జరిగింది. ఈ సంచార కేంద్రములకు ఎయిడ్ క్రింద పెద్ద పెద్ద వెహికిల్స్ యిచ్చినారు. అవి గ్రామాలలో

9-10 a. m. రోడ్లు సరిగా లేక అక్కడకు వెళ్లడానికి వీలులేకపోతున్నది. పైగా సంచార వైద్య శాలల కోసం వారు ఇచ్చిన వెహికిల్స్ రిపేర్ చేయవల వచ్చినప్పుడు స్పేర్ పార్ట్స్ దొరక్క ఇబ్బందులకు గురి అవుతున్నప్పటికి వాటిని వినియోగించుకోవడం జరుగుతోంది. డిస్పెన్సరీస్, స్కూల్ బిల్డింగ్సు మొదలైనవి వున్నచోట ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేసి వందల, వేల సంఖ్యలో కంటి ఆపరేషన్స్ చేయడం జరుగుతోంది. గత్యంతరం లేని చోట్ల మొబైల్ ఆప్తాల్మిక్ యూనిట్స్‌నే ఉపయోగించడం జరుగుతోంది. పేషెంట్స్‌ను షిఫ్టు చేయడానికి వీలుగా ఆ వ్యాన్‌లలో కొన్ని సౌకర్యాలు లేవు.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి (అలంపూర్):—ఈ మధ్యన మారుమూల గ్రామాలలో కూడా ఏర్పాటు చేసారు. అయితే టెంట్స్ వేసిగానీ లేక రూమ్స్‌లో గానీ ఆపరేషన్స్ చేయడం వల్ల అక్కడ అన్‌హైజనిక్ కండిషన్స్ మూలంగా అధిక శాతం ఆపరేషన్ కేసులు ఫెయిల్యూర్ అవుతున్నాయి. కంటి చూపు రావాలని ఆపరేషన్ చేయించుకొనే వారికి ఉన్న చూపు కూడా పోతుంది. అందువల్ల ఆపరేషన్ థియేటర్ సౌకర్యాలు ఉన్న చోట్లలోనే ఐ కేంప్స్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. అందుకు చర్యలు తీసుకోవాలి. ఇక తాలూకా హెడ్ క్వార్టర్స్‌లలో ప్రతి సివిల్ హాస్పిటల్‌లోనూ ఐ స్పెషలిస్ట్స్ ఉండాలనే ప్రపోజల్ ఇంతకు ముందు ఉండింది. అయితే కొన్ని హాస్పిటల్స్‌లో ఐ స్పెషలిస్ట్ పోస్టులు లేవు. అక్కడ ఇప్పటికైనా పోస్టులు ఏర్పాటు చేసే ఆలోచన ఉందా?

డా. యం ఎస్.ఎస్. కోటేశ్వరరావు:—ఆపరేషన్ థియేటర్ ఫెసిలిటీస్, స్టెరిలైజేషన్ లేని చోట్ల గౌరవ సభ్యులు చెప్పిన ఇబ్బందులు వస్తుంటాయి. గత సంవత్సరంలో రాష్ట్రంలో ఒక లక్ష ఆపరేషన్స్ చేయాలన్న టార్గెట్ ఉంటే లక్షా ఇరవై వేల ఆపరేషన్స్ చేయడం జరిగింది. కానీ ఎలాంటి కంప్లెయింట్స్ రాలేదు. అయితే కొన్ని రాష్ట్రాలలో ఇబ్బందులు వచ్చాయని ప్రెస్‌లో చూస్తున్నాం. సరైన ఆపరేషన్ థియేటర్స్ ఏర్పాటు చేయాలన్న విషయం ప్రభుత్వం గుర్తించింది. ఎరస్ట్‌వైల్ తాలూకా హాస్పిటల్స్‌లో అప్తమాలజిస్టులను వేయడం జరగడం లేదు. మనకు వున్న నిబంధనల ప్రకారం డెంటిస్టులను వేయాలని ఉంది కాని స్పెషలిస్టులను వేయాలని లేదు. అయినప్పటికీ అవసరమైన చోట్ల ఐ స్పెషలిస్ట్ పోస్టులను క్రియేట్ చేయడం జరుగుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—గ్రామీణ ప్రాంతాలలో ఉండేది వ్యవసాయ కూలీలు, పేద రైతులు, చేతి పని వారలు. వందలాది మంది దూరంగా ఉన్న ఆసుపత్రులకు రాలేక కంటిచూపు పోయి అవస్థపడుతున్నారు. వారు ఏ పసరో కంట్లో పోసుకొని కంటి చూపు పోగొట్టుకొంటున్నారు. అందువల్ల ప్రతి మండలంలోని ఆసుపత్రిలో సంవత్సరానికి రెండు, మూడు రోజులు ఉచిత నేత్ర చికిత్స చేయడంతో పాటు, ఉచితంగా కంటి అద్దాలు కూడా అందజేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

డాక్టర్ యం. ఎస్. ఎస్. కోటేశ్వరరావు:— ఇదే కాదు, మిగతా స్పెషాలిటీస్‌కు సంబంధించి కూడా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ అధ్వర్యంలో కనీసం నెలకు ఒక స్పెషాలిటీ కేంప్ అయినా నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఎక్కడా జరగడం లేదు, డిస్ట్రిక్ట్ హాస్పిటల్‌లో కూడా దిక్కులేదు.

డాక్టర్ యం. ఎస్. ఎస్. కోటేశ్వరరావు :— అన్ని జిల్లాలలో కూడా సర్జికల్ కేంప్స్, డెంటల్ కేంప్స్, ఐ కేంప్స్ నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా మన రాష్ట్రంలో కుష్ఠువ్యాధిని తొలగించే కేంప్స్ విస్తృతంగా జరుగుతున్నాయనేది

నిర్వివాదాంశం, జిల్లాలలో అసంతృప్తి ఉందని రాఘవరెడ్డిగారు అన్నారు, దానిని రెక్టిఫై చేసే ప్రయత్నం చేస్తాం.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— నల్లగొండ జిల్లా ఆసుపత్రిలో మంచినీరు లేదని, మోటారు చెడిపోయిందని నెల రోజులనుంచి పేషెంట్స్‌ను చేర్చుకోవడం లేదు. ఒక మహిళా పేషెంటును చేర్చుకోకపోతే ఆమె నిన్న చనిపోయింది, మోటారు చెడిపోయిందనే చిన్న కారణం వల్ల ఆసుపత్రిని మూసివేస్తారా ? ఇక నేను అడిగింది ప్రతి మండలంలోని ఆసుపత్రిలో సంవత్సరానికి కనీసం రెండు, మూడు రోజులైనా ఐ కేంప్స్‌ను ఏర్పాటు చేస్తారా ?

డాక్టర్ యం. ఎస్. ఎస్. కోటేశ్వరరావు :— ప్రతి మండల హెడ్ క్వార్టర్స్‌లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంటి ఆపరేషన్స్‌తో సహా వివిధ స్పెషాలిటీస్‌కు సంబంధించిన చిన్న చిన్న ఆపరేషన్స్ చేయడానికి కేంప్స్ నిర్వహించే కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్ధారించింది.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్) :— సంచార వైద్య శాలలు మన రాష్ట్రంలో ఎన్ని ఉన్నాయి ? ఏ ఏ ప్రాంతాలలో ఉన్నాయి ? వాటికి ఇచ్చిన టార్గెట్ ఎంత ? ఎంతమేరకు ఎచివ్ చేసారు ?

డాక్టర్ యం. ఎస్. ఎస్. కోటేశ్వరరావు :— ప్రతి టీచింగ్ హాస్పిటల్‌కు, అట్లాగే డిస్ట్రిక్ట్ హాస్పిటల్‌కు ఇవ్వడం జరిగింది. ఇక గత సంవత్సరం మనకు ఇచ్చిన టార్గెట్ లక్ష ఆపరేషన్స్ అయితే లక్షా ఇరవై వేలు నిర్వహించామని కూడా మనవి చేసాను.

డాక్టర్ ఎ. బాలకృష్ణయ్య (వనపర్తి) :— పేదవారు క్యాంప్స్‌లో నీడ్లింగ్ ఆపరేషన్ చేసుకొంటారు. దానివల్ల తాత్కాలికంగా ఉపయోగం వున్నా శాశ్వతంగా కంటిచూపు పోగొట్టుకొంటున్నారు. కాబట్టి అలాంటివి జరగకుండా మంత్రిగారు హామీ ఇస్తారా ?

డాక్టర్ యం. ఎస్. ఎస్. కోటేశ్వరరావు :— అలాంటి వాటిగురించి కంప్లైయింట్స్ వస్తే ప్రభుత్వం చర్య తీసుకోవచ్చు కాని లేకపోతే కనుక్కోవడం కష్టం.

శ్రీ కుదుపూడి ప్రభాకరరావు :— సంవత్సరానికి లక్ష ఆపరేషన్స్ చేస్తున్నామంటున్నారు మంత్రిగారు. నా అనుభవం ఏమిటంటే ఏ లయన్స్ క్లబ్ వారో లేదా రోటరీ క్లబ్ వారో వచ్చి అడిగితేనే మొబైల్ వ్యాన్స్ వస్తున్నాయి తప్ప మొబైల్ హాస్పిటల్ వారే స్వయంగా వెళ్ళి కేంప్స్ నిర్వహించినట్టు కనపడడంలేదు. నేను లయన్స్ క్లబ్‌తో ఎసోసియేట్ అయి ఉన్నాను కాబట్టి చెపుతున్నాను. మేము చాలా ఐ కేంప్స్ కండక్ట్ చేసాం. ఐ కేంప్స్‌కు ప్రభుత్వం ఇచ్చే ఫండ్స్ చాలా తక్కువ. అలాంటప్పుడు ఈ టార్గెట్‌ను ఎలా ఎచివ్ చేసారు. ప్రైవేటు సంస్థలు ఏర్పాటు చేసిన ఐ. కేంప్స్ సందర్భంలో అయిన ఆపరేషన్స్‌ను కూడా కలుపుకొని టార్గెట్‌ను ఎచివ్ చేసినట్టు చెపుతున్నారు కాని మీరు స్వయంగా ఎచివ్ చేసిన టార్గెట్ ఎంత ?

డాక్టర్ యం. ఎస్. ఎస్. కోటేశ్వరరావు :— ప్రభుత్వ యూనిట్స్‌తో పాటు సేవా సంస్థలు కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మాట వాస్తవమే. ఆపరేషన్ చేయించుకొన్న ప్రతివారికి కూడా నేషనల్ ప్రోగ్రాం ఆఫ్ కంట్రోల్ ఆఫ్ బ్లయిండ్‌నెస్ క్రింద 40 రూపాయలు కేటాయించడం జరిగింది. దానికితోడు కంటి అద్దాలను కూడా ఉచితంగా ఇవ్వడం జరుగుతోంది. అయితే కేంప్స్ నిర్వహిస్తున్నప్పుడు స్థానికంగా వున్న సేవా సంస్థల సహకారం కూడా తీసుకోవడం జరుగుతోంది. వారు కేసెస్‌ను గేదర్ చేస్తున్నారు. సరోజినీదేవి ఆసుపత్రిలో ఎక్కువ యూనిట్స్ ఉన్నాయి. కాకినాడ, రాజమండ్రిలలో హాస్పిటల్స్ ఉన్నాయి. లోకల్ మెడికల్ ఆఫీసర్ ఇన్‌ఛార్జిగా వుండి కేసెస్ గేదర్ చేసిన తరువాత వీళ్ళు వెళ్ళి ఆపరేషన్ చేయడం జరుగుతుంది.

శ్రీ జి. యాదగిరిరెడ్డి (రామన్నపేట్) :— మండల కేంద్రాలలో ఆసుపత్రులు పెట్టారు, కాని హెల్త్ వర్కర్స్ ఉదయం వెళ్ళి వాటిని తెరచి సాయంత్రం మూసివేసి వస్తారు తప్ప అక్కడికి డాక్టర్స్ వెళ్ళడం లేదు. ప్రజలకు అందుబాటులో వైద్య సౌకర్యాలు లేవు, ప్రజలకు వైద్య సౌకర్యాలు కల్పించి మండల కేంద్రాలలో డాక్టర్లను నియమిస్తారా ?

డాక్టర్ యం. ఎస్. ఎస్. కోటేశ్వరరావు :— ఈ మధ్యనే మొత్తం 3029 పోస్టులలో కేవలం 117 పోస్టులలో తప్ప మిగతా వాటిల్లో రోజువారీ గౌరవ వేతనాలపై డాక్టర్లను నియమించడం జరిగింది. ప్రతి మండలంలోనూ కూడా డాక్టర్లు ఉన్నారని మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. జయరాంబాబు (గుంటూరు - II) :— ఎన్. ఎం. ఆర్. ల మాదిరిగా డాక్టర్లను రోజువారీ వేతనంపై నియమించడం జరుగుతుందని డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్స్ ప్రకటనలు చేసారు. రిక్రూట్‌మెంట్ పూర్తి అయిందా ? రిక్రూట్‌మెంట్ నార్మ్స్ ప్రకారమే జరుగుతోందా ?

డా. ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావు:—అధ్యక్షా, గౌరవ వేతనం మీద 9-20 a. m.
డాక్టర్లను తీసుకోవలసిన అవసరం ప్రభుత్వానికి గలిగింది. కారణం ఏమిటంటే, చాలాసార్లు, పోయిన సంవత్సరం నుంచి మా ప్రయత్నం చేస్తున్నప్పటికీ కూడా ఏదో ఒక లీగల్ కంప్లయింటుతో కోర్టుకు వెళ్ళి స్టేలు పట్టుకురావడం జరుగుతున్నది. అందువల్ల రిక్రూట్‌మెంటు జరగలేదు. విధిలేక ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఎన్.ఎం.ఆర్. కాదు. రోజూవారి గౌరవ వేతనం ఇచ్చి, దాని ప్రకారంగా 15 రోజుల టైమ్‌లో మొత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలన్నిటిలో కూడా నియమించడం జరిగిందని, ఇప్పుడు ప్రజలకు కలిగిన అసౌకర్యాన్ని నిర్మూలించడం జరిగిందని కూడా తమద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):—అధ్యక్షా, ఇది సంచార నేత్ర వైద్య విభాగానికి సంబంధించింది. మంత్రిగారు చెప్పారు ఏమిటంటే, మేము ప్రతి జిల్లా ఆసుపత్రులలో ఈ సంచార నేత్ర వైద్య విభాగాన్ని ఏర్పాటు చేశామంటున్నారు. వారు ఇప్పుడే సెలవిచ్చారు. నేను వారితో కోరేదేమంటే,

మెదక్ జిల్లాలో — సంగారెడ్డిలో సంచార నేత్ర వైద్య విధానాన్ని ఏర్పాటు చేశారా ? లేదా ? చేసినట్లయితే గ్రామాల్లో పర్యటించి ఎక్కడ అయితే బీదవారు, బలహీనవర్గాల వారున్నారో వారి కేసులను తీసుకుని అక్కడే ఆపరేషన్ చేయడానికి ఏమి ఏర్పాట్లు, చర్యలు తీసుకున్నారో చెప్పుతారా ?

డా. ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావు:— అధ్యక్షా, ఉన్నటువంటి కేసులన్నీ కూడా ఫాలోఅప్ చేస్తే, గౌరవనీయ సభ్యులు కూడా దానికి సహకరిస్తే తప్పకుండా చేయడం జరుగుతుంది. సరోజినిదేవి కంటి ఆసుపత్రి ద్వారా మెదక్ జిల్లాలో కార్యక్రమం నిర్వహించబడుతుంది. వందలాది క్యాంపులు ప్రతి సంవత్సరం కూడా జరపడం జరుగుతుంది. అయితే, మెదక్ జిల్లాకు సరోజినిదేవి హాస్పిటల్ దగ్గరలో ఉండడం వల్ల ప్రత్యేకించి మొబైల్ యూనిట్ క్రియేట్ చేయడం జరగలేదు.

శ్రీ మహ్మద్ జానీ:— ఎస్.ఎమ్.ఆర్. డాక్టర్లను నియమిస్తున్నామని చెప్పారు. ఈ ఎస్.ఎమ్.ఆర్. డాక్టర్లకు ఇస్తున్న రోజు కూలీ ఎంత ? వారిని పర్మనెంటు వేకెన్సీలలో అబ్జర్వు చేస్తారా ? ఫ్యూచరులో అయినా సరే. మంత్రిగారు చెప్పుతారా ?

డా. ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావు:— ఎస్.ఎం.ఆర్. అనలేదు. జానీగారు ఏదో కొత్త పేరు పెట్టారు. గౌరవ వేతనం మీద విధిలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చి వారిని ఎప్పాయింట్ చేసుకోవడం జరిగింది. రానున్న కాలంలో వారి పోస్టులను పర్మనెంటు చేస్తారని, నిబంధన గాని అటువంటి వాగ్దానం గాని అటువంటి జీవో గాని మేము ఇవ్వడం జరగలేదు. ఫస్టు కమ్ ఫస్టు బేసిస్ మీద క్వాలిఫైడ్ వారిని చేర్చుకోవడం జరిగింది.

శ్రీ పి. వెంకటపతి:— వారిని భర్తీ చేసిన పోస్టులు చాలా ఉన్నాయన్న మాట నిజమే. కాని వారు ఎవరూ వారి వారి స్థానాల్లో పని చేయడం లేదనే విషయం ప్రభుత్వానికి తెలుసా ? సగం మండల కేంద్రాలలో డాక్టర్లు తమ స్టేషన్లలో ఉండడం లేదు. పని సమయాలలో, నిర్ణీత వేళల్లో వారు ఉండడం గాని జరగడం లేదనే విషయం ప్రభుత్వానికి తెలుసా ? దీనిపై ఏమి చర్యలు తీసుకున్నారు.

డా. ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావు:- అధ్యక్షా, స్పెసిఫిక్ కంప్లయింటు ఇస్తే తప్పకుండా చర్య తీసుకోవడం జరుగుతుంది.

## Bala, Mahila Pranganams in Mandals

65—

*5599-Q.—Sarvasri V. Sreeramulu and V. Jayapal (Parkal):— Will the Minister for Women & Child Welfare and Tourism be pleased to state :

(a) whether it is a fact that the State Government are going to start 'Bala Mahila Pranganams' in each Mandal Centres; an

(b) if so, the details thereof?

స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి (శ్రీమతి పి. మణెమ్మ) :— ఎ) ప్రతి మండలంలో ప్రాంగణాన్ని ప్రారంభించే నిమిత్తం ప్రస్తుతం ఎలాంటి ప్రతిపాదన లేదు.

(బి) ఉత్పన్నం కాదు.

శ్రీ వి. శ్రీరాములు :—మంత్రిగారు లేదని చెప్పుతున్నారు. గతంలో, ఈ ప్రభుత్వం ఇదివరకు అనేక పథకాలను ప్రారంభించింది ఇప్పటికే వుమెన్ వెల్ ఫేర్ పథకాలు జిల్లా లెవెల్‌లో ఉన్నాయి. తెలుగు మహిళా బహిర్ ప్రదేశం, మొదలు పెడితే తెలుగు బాలల క్షీరసాగర పథకం, తెలుగు చిరంజీవులు, తెలుగు సహజ సమన్వయ ప్రాంగణం పథకం, తెలుగు జిలుగుల విగ్రహాల నిక్షిప్త ప్రాంగణం, తెలుగు లలిత కళా తోరణం ఇవన్నీ పెట్టి తెలుగు అని జిల్లా మొత్తంలో మీరు శిశుసంక్షేమ శాఖ ఉండగా మీరు మండల కేంద్రాల్లో పెట్ట కూడదని చెప్పితే ఎంత న్యాయం? నాకు అర్థం కావడం లేదు. మీరు అన్ని మండలాలలో పిహిచ్ సి పెట్టారు. ఇంకా అనేకం స్టార్టు చేస్తాం అన్నారు. ఇది డైవర్టు చేసి మండల స్థాయిలో పెట్టడానికి అభ్యంతరం ఏమిటి? చైల్డ్ అండ్ వుమన్ వారు, దాంట్లో మెటర్నిటీ ఎసిస్టెంటెన్సు, చిల్డ్రన్ హోమ్ సర్వీసెస్ వుమన్ హోమ్ ఇవన్నీ అనేక రకాల స్కీములు ఉన్నాయి. వీటిని మండల స్థాయిలో ఎందుకు పెట్టకూడదని తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. ఈ విషయంలో కనీసం మండలస్థాయిలో పెట్టడానికి హామీ ఇస్తారా?

శ్రీమతి పి. మణెమ్మ :—అధ్యక్షా, జిల్లాస్థాయిలో ప్రారంభించాము. దీన్ని తెలుగు, తెలుగు—ప్రతి దానికి తెలుగు, తెలుగు అని అంటున్నారు. కాంగ్రెసు ప్రభుత్వాలు కాంగ్రెసు, కాంగ్రెసు అని వినియోగించారు. అలాగే జనతాపార్టీ కేంద్రంలో ఉన్నప్పుడు ఉపయోగించారు. మేము తెలుగు దేశం పార్టీ తరపున పెడుతున్నాము కాబట్టి తెలుగు ఉదహరణ చెప్పాలి. దానికి ప్రతి వాక్యానికి తెలుగు, తెలుగు అనే మాట వాడడంలో అర్థం లేదు. అది మాత్రం మీ ద్వారా సోదర శాసనసభ్యులకు చెప్పుతున్నాను.

శ్రీ వి. శ్రీరాములు :—మీరు పెడుతున్న పేర్లు చెప్పాము. ఎందుకు పెట్టారని అడుగుతున్నాను......

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకరు :—మంత్రిగారు చెప్పండి?

శ్రీమతి పి. మణెమ్మ :—అధ్యక్షా, మాతృభాష కాబట్టి, తెలుగు అని చెప్పుకుంటాము. దీనికి పెద్ద ....సోదర శాసన సభ్యులు చెప్పవలసిన అవసరం లేదు.

శ్రీ వి. శ్రీరాములు :—అధ్యక్షా, ఇప్పుడు ఇది మంచిదే. వారే ఏదో పేర్లు పెట్టారు. మండల స్థాయిలో పెట్టాలని అడుగుతున్నాను. వేరుగా అర్థం చేసుకుంటే ఎట్లా?

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకరు :—అది కాదండి......మీరు అడిగిన దాన్నే వారిని అడుగుతున్నాను.

శ్రీమతి పి. మణెమ్మ :—అధ్యక్షా, ప్రస్తుతం ఈ క్వశ్చన్‌కు సంబంధించింది కాదు. సెపరేట్ క్వశ్చన్ వేస్తే చెపుతాను.

(ఇంటరప్షన్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :—అధ్యక్షా, మాకు సమాధానం రాలేదు. మండల స్థాయిలో ప్రయత్నం చేస్తారా? పెట్టే ఆలోచన ఉందా? ఉంటే మంచిది...

శ్రీమతి పి. మణెమ్మ :—మండల స్థాయిలో అటువంటి ఆలోచన లేదు. ప్రస్తుతం జిల్లాలోనే ఆలోచిస్తున్నాము.

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట్) :— కాంగ్రెసు అనేటటువంటి పదము అన్‌పార్లమెంటరీ కాదు కదండీ...

(ఇంటరప్షన్)

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు) :— ఇంద్రసేనారెడ్డిగారు చెప్పితే విన వలసిన కర్మ నాకు పట్టలేదు అధ్యక్షా, మినిష్టరుగారిని ఒక క్లారిఫికేషను అడుగు తున్నాను. వారు ఏమిచెప్పిగా నేను తలవంచి కూర్చుంటాను. చెప్పకపోయినా కూర్చుంటాను. ఒకటి—మంత్రిగారు సూటిగా, చక్కగా సమాధానం చెప్పక రాకనో. లేకపోతే తమాషాగానో ఆ మాట అన్నారు. తెలుగు తెలుగు, అని పూర్వం కూడా కాంగ్రెసు, కాంగ్రెసు అని వినియోగించారని వారన్నారు. అటువంటిది గతంలో జరగలేదు. వారు కూడా కాంగ్రెసులో— ఈ తెలుగుదేశం వచ్చేదాక, అప్లికేషన్ పెట్టేదాకా అక్కడే ఉన్నారు. వారి అప్లికేషన్ మా దగ్గర భద్రపరిచాము. కాంగ్రెసు చేసిన ప్రయోజనాల గురించి వ్రాశారు. తొందరపడి, మళ్లీ రేపు అక్కడనుంచి ఇక్కడ రావడం అభ్యంతరం కాదు. తొందర పడి మాట్లాడవద్దని తమద్వారా మనవిచేస్తున్నాను.

## Expert Committee for Mineral Based Industries

66—

* 6192–Q. Sarvasri D. Sreepada Rao (Manthani) and K. Venkateswara Rao (Kollapur):– Will the Minister for Law and Mines be pleased to state :

(a) whether there is any proposal to appoint an Expert Committee to explore the possibilities of establishing mineral based industries in the State ; and

(b) if so, the details thereof ?

న్యాయ, గనుల శాఖామంత్రి (శ్రీ హెచ్. బి. నర్సెగౌడ్):—(ఎ)(బి) ఖనిజాల ప్రాతిపదికగా పరిశ్రమలను స్థాపించడానికి గల అవకాశాలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వ అనుమతికోసం ఆ ప్రతిపాదనలను సమర్పించడానికిగాను ఉస్మానియా యూనివర్శిటీ జియోఫిజిక్సు ప్రొఫెసర్ శ్రీ వి. ఎల్. ఎస్. భీమశంకరం

అధ్యక్షతన 24-4-1984 తేదీ పరిశ్రమలు (వి పి) శాఖ ఎం. ఎస్. నెం. 281 జి.ఓ. లో ఖనిజాల ప్రాతిపదికగాగల పరిశ్రమల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇదివరకే ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది. భీమశంకరం సంఘం చేసిన సిఫారసులను పరిశీలించి, వివిధ సిఫారసులపై తీసుకోవలసిన చర్యలకు సంబంధించి ప్రభుత్వానికి సలహా ఇవ్వడానికై ఆ అధ్యయన బృందం, సంఘం నివేదికను పరిశీలించి తన సిఫారసులను సమర్పించింది. ఆ విషయం పరిశీలనలో ఉంది.

Sri D. Sripada Rao:—Sir, it is learnt from the Minister's reply that a Committee has been appointed in the year 1984. What are the possible steps they have taken to survey regarding exploring the possibilities of the Committee? Secondly what are the steps taken? Let him inform to the House, through you Sir. 9-30 a. m.

శ్రీ హెచ్.బి.నర్సెగౌడ్:—ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోనూ, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోనూ సర్వే చేపట్టడం జరిగింది. ప్రొఫెసర్ భీమ శంకరంగారు ఏజిల్లాలలో ఏపరిశ్రమలు స్థాపించాలన్న విషయంలో నివేదికను, శ్రీకాకుళం జిల్లాలో స్పాంజ్ ఐరన్ ఇండస్ట్రీ ప్రారంభిస్తే బాగుంటుందన్నారు. ఈస్ట్‌కోస్ట్ బెల్ట్ విశాఖపట్టణంలో అల్యూమినా ఇండస్ట్రీని ప్రారంభిస్తే బాగుంటుందన్నారు.

Acid based Refractioneries at Kurnool, Graphite based Refractioneries at Rajahmundry—Alluminia Refractioneries based on bauxite-Steel based Industries at Anantapur, Mica light and Mica sheets at Gudur—Stationery were etc., at Cuddapah—Stationery were at Vizia-oaganm- and at Ranga Reddy District., White clay based industries at Nellore and at Machilipatnam etc.,

మిస్టర్ స్పీకర్:—ఆ వివరాలన్నీ టేబుల్‌పై పెట్టించండి.

శ్రీ హెచ్.బి. నర్సెగౌడ్:—400 పేజీల రిపోర్టు ఉంది గాబట్టి సభా సమక్షంలో పెట్టడం కష్టం. లైబ్రెరీలో ఉంచుతాము.

మిస్టర్ స్పీకర్:—రిపోర్ట్ అందరు సభ్యులకు సర్క్యులేట్ చేయవచ్చుకదా. We have been circulating almost all the Reports and there is no question of the Report being 600 pages/400 pages or 200 pages. You please get it circulated,

శ్రీ హెచ్.బి. నర్సెగౌడ్:— సరే, ఉంచుతాను. O.K. Sir.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి (కర్నూలు):— ప్రొఫెసర్ భీమశంకరంగారి రిపోర్టును రెవ్యూ చేయడానికి ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసిందా ? కోల్‌కు బదులుగా పెట్రోలియం గ్యాస్‌ను ఉపయోగించి ఇండస్ట్రీస్‌ను నడపాలని భీమశంకరంగారి రిపోర్టులో ఉంది. దాని గురించి ప్రభుత్వం పరిశీలిస్తోందా ? అట్లాగే మినరల్ బేస్‌డ్ ఇండస్ట్రీస్‌ను ప్రమోట్ చేయడానికి, భీమడోలు, ఏలూరులోని పాలిటెక్నిక్‌లలో సిరమిక్‌కు, క్లస్టర్ ఇండస్ట్రీస్‌కు సంబంధించిన కోర్సులు ప్రవేశపెట్టడానికి చర్యలు తీసుకుంటారా?

మిస్టర్ స్పీకర్ :—సప్లిమెంటరీ అడగండి. మీ ప్రశ్న వారి రిపోర్టు అంతా ఉంది.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:— ఇది చాలా ముఖ్య అంశం. కనీసము పెట్రోలియం గ్యాస్ బేస్‌డ్ ఇండస్ట్రీస్ గురించయినా చెప్పమనండి.

శ్రీ హెచ్. బి. నర్సెగౌడ్:— భీమశంకరంగారి రిపోర్టులో అన్నీ ముఖ్యమైన వాటిగురించే చెప్పారు. వారి రిపోర్టును పరిశీలించడానికి అధ్యయనబృందాన్ని కూడా నియమించాము, వారు రిపోర్టు కూడా ఇచ్చారు, దానిని పరిశీలించడం జరుగుతోందని తెలియజేశాను. రిపోర్టు సభముందు పెట్టమని ఆజ్ఞాపించారు. సాధ్యమైనంత త్వరలో పెడతాము. దానిలో పెట్రోలియం గ్యాస్ బేస్‌డ్ ఇండస్ట్రీస్ విషయం కూడా ఒక అంశంగా ఉంది.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:— మన రాష్ట్రంలోని పరిశ్రమలలో కోల్‌కు బదులు పెట్రోలియం గ్యాస్‌ను ఉపయోగించుకోవాలని వారు రెకమండ్ చేశారు. దానిగురించి ఇంకా పరిశీలన జరుగుతోంది అంటే అది శోచనీయమైన విషయం.

గౌరవ సభ్యుడు:— సర్వే జరిగిందని చెప్పారు. కృష్ణాజిల్లాలోని జగ్గయ్యపేటవద్ద ఐరన్ ఓర్ విరివిరిగా లభిస్తుంది కాబట్టి అందుకు సంబంధించిన పరిశ్రమలను స్థాపించడానికి ప్రభుత్వం వద్ద ప్రతిపాదన ఉందా ?

శ్రీ హెచ్. బి. నర్సెగౌడ్:— అది రిపోర్టులో వచ్చిన మాట వాస్తవమే. ఎవరయినా ప్రయివేటు ఆర్గనైజేషన్‌వారు అందు కోసం ముందుకువస్తే వాళ్ళకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము.

శ్రీ సి రామచంద్రయ్య (కడప) :— ఇండస్ట్రీస్ పెడతామని చెప్పి మైన్స్‌ను లీజ్‌కు తీసుకొని సంవత్సరాల తరబడి ఇండస్ట్రీస్ ఏర్పాటుచేయడంలేదు అందువల్ల ఇండస్ట్రీస్ తప్పకుండా ఏర్పాటుచేస్తామని అండర్ టేకింగ్ ఇచ్చినవారికే మైన్స్ లీజ్‌కు ఇవ్వాలనే కండిషన్ పెట్టి ఆ ప్రకారం చేస్తారా ?

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :—అసలు ఈ ప్రభుత్వం ప్రొఫెసరు భీమశంకరంగారు ఇచ్చిన రిపోర్టును ఆమోదిస్తుందా ?

శ్రీ హెచ్. బి. నర్సాగౌడ్ :—ఇందాకే మనవి చేసాను. అధ్యయన బృందాన్ని ఏర్పాటు చేసాం. వారు చేసిన రికమెండేషన్స్‌లో కొన్నింటిని అమలు చేస్తున్నాం కూడా. 10 సంవత్సరాలవరకో లేక 20 సంవత్సరాలకో వరకో లీజ్‌కు ఇవ్వాలని రిపోర్టులో ఉంది. దానిని అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నాం.

## Penna Ahobilam Hydro-Electric Project

67—

*5550–Q.–Sarvasri G. Nagi Reddy (Dharmavaram) and

C. Ramachandraiah:–Will the Minister for Power be pleased to state:

(a) whether there is any proposal to start new Hydro–Electric Projects in the State;

(b) if so, whether Penna Ahobilam Hydro-Electric Scheme is one among them; and

(c) its generating capacity?

విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి (శ్రీ యం. నరసింహులు:–(ఎ) (బి) అవునండి.

(సి) ఒక్కొక్కటి 10 మోగావాట్లు గల రెండు విద్యుత్ ఉత్పాదక యూనిట్లు (20 మోగావాట్లు.)

శ్రీ జి. నాగిరెడ్డి :— పెన్నా–అహోబిలం ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి అవుతుంది ? దాని నిర్మాణం ఆగిపోవడానికి కారణాలు ఏమిటో చెపుతారా ? అనంతపురం జిల్లా విద్యుత్ సరఫరాలో కూడా టేల్ ఎండ్ ప్రాంతం అవులోంది. ఈ ప్రాజెక్టు పూర్తి అయ్యేదాకా జిల్లాలో లో ఓల్టేజ్ సమస్యను పరిష్కరించ డానికి ఏమైనా ప్రత్యామ్నాయ చర్యను తీసుకొంటారా ?

శ్రీ యం. నరసింహులు :— పెన్నా అహోబిలం ప్రాజెక్టు మొదటి యూనిట్ సెప్టెంబరు 1988 వరకు పూర్తి అవుతుంది. రెండవ యూనిట్ మార్చి 1989 వరకు పూర్తి అవుతుందని మనవి చేస్తున్నాను.

## Rebate on Handloom Cloth for Festivals

68—

*6379—Q.—Sarvasri Ch. Rajeswara Rao, C. Vittal Reddy (Narasapur), M. B. Chowhan (Devarakonda), G. Yadagiri Reddy, V. Narayana Rao (Sirpur) and S. Chandramouli :—Will the Minister for Textiles be pleased to state :

(a) the names of Festivals for which rebate is allowed for the handloom co-operative societies ; and

(b) whether the said rebate amount is paid to the societies immediately thereafter and if not the reasons therefor ?

చేనేత, జౌళి, పట్టు పరిశ్రమల శాఖమంత్రి (శ్రీ ఎమ్. కాశిరెడ్డి) :— (ఎ) ఉగాది, శ్రీరామనవమి, రంజాన్, దసరా, దీపావళి, సంక్రాంతి పండగలకు ఆపెక్సు, ప్రాథమిక నేత పనివారల సహకార సంఘాలు అనుమతించే చేనేత బట్టల వాస్తవ చిల్లర అమ్మకాలపై 20 శాతం ప్రత్యేక రిబేటు అనుమతించ డమవుతుంది.

(బి) 1984-85 వరకు బకాయివున్న రిబేటు క్లెయిములు పూర్తిగాను 1985-86లో బకాయివున్న క్లెయిములు పాక్షికంగాను ప్రాథమిక సంఘాలకు సంబంధించి రూ. 392.26 లక్షలు, ఆపెక్సు సంస్థలకు సంబంధించి రూ. 248.06

లక్షలు వరకు గడచిన ఆర్థిక సంవత్సరంలో చెల్లించడం జరిగింది. 1987 సంక్రాంతి పండుగనాటికి ప్రాథమిక చేనేత పనివారల సహకారసంఘాల రిబేటు క్లెయిములను పరిష్కరించటానికి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో చర్య ప్రారంభించడమయింది.

-40 a. m. శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :—చేనేత సహకార సంఘాలకు ఏ ఏ పండుగలకు రిబేట్ అనుమతిస్తున్నారనేది ప్రశ్న. వారేమో వేరే వివరాలు చెప్పారు. ఈ చేనేత సహకార సంఘాలకు నేరుగా, ప్రత్యక్షముగా వారికి రిబేట్ ఇస్తున్నారా అని అడిగాము. దానికి ఈ సంవత్సరం నుంచి ప్రారంభిస్తామని మంత్రిగారు చెప్పారు. నేను కోరేది ఏమిటంటే ఈ చేనేత సహకార సంఘాలకు రిబేట్ ఇస్తే బాగా ఉంటుంది. వారి నుంచి మీరు వస్త్రాలు తీసుకుంటున్నారు, వేరే వారికి రిబేట్ ఇస్తున్నారు కాని ప్రత్యక్షముగా సహకార సంఘాలకు రిబేట్ ఇచ్చే పద్ధతిని మీరు ఇంతవరకు అమలు జరపడంలేదు కాబట్టి వెంటనే అమలుపరచేటందుకు ఏమి చర్యలు తీసుకుంటారో చెప్పగలుగుతారా ?

శ్రీ ఎమ్. కాశిరెడ్డి :—గౌరవసభ్యులు అడిగినది ఏ పండుగలకు అని. పండుగల వివరాలు చెప్పడం జరిగింది.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :— చేనేత సహకార సంఘాలకు అంటే వారు పండుగల గురించి చెపుతున్నారు. పండుగలు ఉన్నాయి. చేనేత సహకార సంఘాలకు ఎక్కడెక్కడ ఇచ్చారు, ఎంత ఇచ్చారు, రిబేట్ ఎంత చెల్లించవలసి ఉంది? ఆ వివరాలు చెపుతారా ?

శ్రీ ఎమ్. కాశిరెడ్డి :— మొత్తం సొసైటీస్ 144. ఈ సొసైటీలకు ఈ సంవత్సరానికి రిబేట్ ఇవ్వడం జరిగింది. 8 లక్షల టర్నోవరు పైబడినటువంటి సొసైటీలు మాత్రమే ఎలిజిబుల్‌గా ఉంటాయి, అటువంటి సొసైటీలకు కొన్ని కండిషన్స్ ఉన్నాయి. ఆ కండిషన్స్ సాటిస్‌ఫై చేసిన సొసైటీలకు మాత్రమే రిబేట్ ఇస్తున్నారు.

## Expenditure on Transport of Rice to Girijan Areas

69—

*5790-Q.-Sarvasri C. Ramachandriah, N. R. Jayadev Naidu (Chandragiri), N. Rangaswmy Naidu (Kuppam) and G. Nagi Reddy:—Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the State Government is bearing additional expenditure on transport of rice to the Girijans of Srikakulam and Vijayanagarm Districts under the Comprehensive Girijan Development Programme due to supply of rice from the Godowns situated at distant places instead of supplying it from the nearby F.C.I. Godowns; and

(b) whether the Government take steps to prevent the wasteful expenditure?

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. టి. రామారావు):—(ఎ, బి) సమగ్ర గిరిజనాభివృద్ధి కార్యక్రమానికి, ప్రభుత్వ పంపిణీ వ్యవస్థకు అవసరమయిన బియ్యాన్ని సాధారణంగా అదే జిల్లాలో ఉన్న గోదాముల నుండి రవాణా చేయడం జరుగుతున్నది. ఏ కారణంచేతగాని జిల్లాలోపల బియ్యం లభ్యం కానప్పుడు పొరుగున ఉన్న జిల్లాలోని గోదాముల నుండి బియ్యం రవాణా అవుతున్నాయి. అదనపు దూరానికి అయ్యే రవాణా ఖర్చులను భారత ఆహార సంస్థ తమ రవాణా సూత్రాల మేరకు తిరిగి రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లిస్తున్నది.

శ్రీ సి. రామచంద్రయ్య :—సమగ్ర గిరిజనాభివృద్ధి కార్యక్రమం క్రింద 1,026 టన్నులు మంత్రి డ్రా చేస్తున్నాము. కాని ఎఫ్. సి. ఐ. ఆఫీషియల్స్ ట్రాన్స్‌పోర్టు కంట్రాక్టర్స్‌తో కొల్యూడ్ అయి ఎక్కువ బిల్స్ డ్రా చేసే దానికి దగ్గర ఉన్న ప్లైసెస్ నుంచి ఆర్డర్ ఇవ్వకుండా డిస్టెంట్ ప్లైసెస్ నుంచి ఇస్తున్నారు. It is a fact that the F.C.I., is reimbursing the amount but have you brought to the notice of the F.C.I., to avoid such recurrences, so that it will not be burden on the State Budget.

శ్రీ ఎన్. టి. రామారావు :—దీని విషయములో సమాధానంలో నే మనవి చేశాను. ఆయా రాష్ట్రాలలో ఉన్న ఎఫ్.సి.ఐ. గోడౌన్స్ నుంచి సివిల్ సప్లయిస్ వారికి సప్లయి చేయడం జరుగుతోంది. ఏదయినా అటువంటి సౌలభ్యం లేనప్పుడు, అది సమకూర్చబడనప్పుడు ఏవైనా ప్రక్క జిల్లాల నుంచి బియ్యం ఆయా ప్రాంతాలకు రవాణా చేయడం జరుగుతోంది. మరి ఎఫ్.సి.ఐ. వారికి తెలియజేయడం వారేమో రైల్వే ఖర్చులు ఎంతయితే ఇస్తున్నారో ముదరాగా రోడ్డు ట్రాన్స్‌పోర్టు చేయవలసి ఉంటుంది కాబట్టి రోడ్డు రవాణాకు అయ్యేటటువంటి మిగిలిని ఖర్చులు మాత్రమే రాష్ట్రప్రభుత్వం భరిస్తున్నది. దీని గురించి సీనియర్ రీజనల్ మేనేజర్ గారికి జూన్ 30న ఉత్తరం వ్రాస్తే వారు జూలైలో రిప్లయి ఇచ్చారు. వారు కూడా ఆమోదిస్తూ యివన్ని అంగీకరిస్తే మేముకావాలంటే ముదరా ఇస్తాము రవాణా ఖర్చులు అని వారు కూడా తెలియ చెప్పడం జరిగింది. కాబట్టి దీని విషయములో ఏమాత్రమూ కుంటుపడకుండా సివిల్ సప్లయిస్ సరఫరా విధానాన్ని మాత్రం పూర్తిగా ప్రభుత్వం అవలంబించడం జరుగుతోందని తమద్వారా మనవి చేస్తున్నాను. మిగిలిన రైలుకు సంబంధించినటువంటి ఖర్చు ఏదయితే ఉంటుందో అది కేంద్ర ప్రభుత్వం వారే భరిస్తున్నారు. రోడ్డు రవాణా, రైలు రవాణా మధ్య డిఫరెన్స్ ఉంటుంది అది మాత్రం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

## P.W.S. Scheme At Teku

70—

*5971-Q.—Sarvasri M. Gopalakrishna (Kakinada), C. Ramachandraiah, M.V.V. Rama Rao (Ramchandrapuram), S.V. China Appala Naidu, K. Adenna and T. Penchalaiah (Kodur) :—Will the Minister for Panchayat Raj be pleased to state;

(a) whether it is a fact that the P.W.S. Scheme at Teku Village in East Godavari District is suspended due to objections raised by forward caste people; and

(b) if so, the reasons therefor?

పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ కె. రామచంద్రరావు) :— (ఎ), (బి) ప్రత్యేకించిన స్థలంలో ఓ.హెచ్.ఎస్.ఆర్. ఏర్పాటుకు సంబంధించి వివాదం ఉన్నందువల్ల టేకి గ్రామం వద్ద రక్షిత నీటి సరఫరా పథకం అమలును నిలిపి వేయడం జరిగింది. ఈ విషయాన్ని కలెక్టరు, చీఫ్ ఇంజనీరు (రక్షిత నీటి సరఫరా)లతో సంప్రదించిన మీదట పరిశీలించి, స్టే ఉత్తరువును ఎత్తివేయడం జరిగింది.

శ్రీ ఎమ్. గోపాలకృష్ణ :—ఇది చాలా సున్నితమైన విషయం. అక్కడ మంత్రిగారిని తప్పుదారి పట్టించి స్టే ఆర్డర్ ఇప్పించారు. ఆ గ్రామంలో ఈ మంచినీటి స్కీమ్‌కి ఒక చాకలతను స్థలాన్ని డొనేషన్‌గా ఇవ్వడం వల్ల అగ్రవర్ణాల వారికి కోపం వచ్చి స్థలాన్ని ఇచ్చి అక్కడ కట్టించాలని పట్టుపట్టడం జరిగింది. కాని చాకలతను ఇచ్చిన స్థలంలో బోరింగ్ వేసి ఫౌన్‌డేషన్స్ వేసిన సమయములో మన ప్రభుత్వం దానికి స్టే ఇవ్వడం చాలా విచారకరమైన విషయం. అక్కడ రెండు వర్గాల మధ్య విద్వేషాలు పెరిగిపోతున్నాయి. ఈ సమస్యను ఇమ్మీడియేట్‌గా పరిష్కరించి ఆ కార్యక్రమాన్ని పూర్తి చేయవలసిందిగా నేను మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. రామచంద్ర రావు :— సమాధానములో గౌరవ సభ్యులకు చెప్పడం జరిగింది. వివాదం వచ్చినప్పుడు దాని మీద కలక్టర్, చీఫ్ ఇంజనీర్ (రక్షిత నీటి సరఫరా) రిపోర్ట్స్ తెప్పించుకొని స్టే తీసివేయడం జరిగిందని కూడా చెప్పడం జరిగింది.

శ్రీ ఎమ్. గోపాలకృష్ణ :— సుమారు సంవత్సరం అయింది. రెండు వర్గాల మధ్య విద్వేషాలు పెరిగిపోతున్నాయి.

(సమాధానం లేదు)

L.A.Qs. Postpond from 8-1-1987.

P.A.C. Recommendations on Misuse of Public Funds

21–

*5677-Q.-Sarvasri C. Ramachandraiah and G. Nagi Redby :-Will the Minister for Finance be pleased to state :

whether it is a fact that the recommendations made by the Public Accounts Committee for the prevention of misuse of Public funds have not been implemented ?

ఆర్థిక శాఖ మంత్రి (శ్రీ పి. మహేంద్రనాథ్) :— లేదండి. పాలనా సంబంధమైన చర్యలు చేపట్టడం జరిగింది.

శ్రీ సి. రామచంద్రయ్య :—పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ, గవర్నమెంట్ నిధులు దుర్వినియోగం జరిగినా, ఏ పర్పస్ కోసం ఎలాట్ అయ్యాయో ఆ పర్పస్ కోసం స్పెండ్ చేయకపోయినా స్పెసిఫిక్ కేసెస్‌ను డిస్కస్ చేసి ఫ్యూచర్‌లో అటువంటివి ఎవాయిడ్ చేయడానికి కొన్ని రికమండేషన్స్ చేస్తుంది, అయ్యపు రెడ్డిగారు ఒక రిపోర్టు ఇచ్చారు, యతిరాజారావుగారు ఒక రిపోర్టు ఇచ్చారు. కాని వాటిల్లోని రికమండేషన్స్ ఇంతవరకు ఏమాత్రమూ ఇంప్లిమెంట్ కాలేదు. అది ఒకటి, తరువాత, పి.ఏ.సి. జక్క సెక్షన్‌లో ఫాలో అఫ్ మిషనరీ అంత ఎఫెక్టివ్‌గా లేదు. కాబట్టి ఫాలో అఫ్ మిషనరీని స్ట్రెంగ్తెన్ చేస్తూ ఈ రికమండేషన్స్ ఇంప్లిమెంట్ చేసే దానికి, ప్రభుత్వం చిత్తశుద్ధితో ఇంప్లిమెంట్ చేయడానికి సిద్ధముగా ఉందా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— చిత్తశుద్ధితో ఇంప్లిమెంట్ చేస్తుంది. అనుమానం ఏమి లేదు. అప్పుడే పాలనాపరమైన చర్యలు తీసుకున్నది. శాసనపరమైన చర్యలు కూడా తీసుకోడానికి ప్రయత్నం చేస్తుంది. 9-50 a.m. ఇప్పుడు వారు అడిగారు. ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్‌లోని సెక్షన్ 4 (ఏ) ని సవరించాలని, క్రిమినల్ ఆర్డినెన్స్ ఆఫ్ 1944–సెక్షన్ 3 ని సవరించి ఇన్వెస్టిగేటింగ్ అథారిటీ నిందితుని ఆస్తిని పూర్వానుమతి లేకుండా, కోర్టు ద్వారా జప్తు చేసే అవకాశం కల్పించాలని సిఫార్స్ చేశారు. కేంద్రప్రభుత్వ అనుమతి రాగానే అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ సి. రామచంద్రయ్య :—అధ్యక్షా, మెయిన్ రికమండేషన్ ఉంది. ఒక సెల్ఫ్ కంటెయిన్డ్ మెషినరీ టు ఎంక్వయిర్, టు ఇన్వెస్టిగేట్, టు ఎంక్వయిర్ ది ఎకౌంట్స్ ఆఫ్ మిస్‌ఎప్రాప్రియేషన్ అనే దీనికి ఇంత వరకూ ఇంప్లిమెంటేషన్ జరగలేదు. దానిని ఇంప్లిమెంట్ చేసే ప్రతిపాదన ఉందా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— పరిశీలిస్తాము.

శ్రీ సి. రామచంద్రయ్య :— 1978 రికమండేషన్ ఇది. ఇప్పటికీ ఇంకా పరిశీలిస్తాము అంటే ఎట్లా ?

(జవాబు లేదు)

## Granite Mining Leases

28—

4713-Q.-Sri J.R. Pushpa Raju (Tadikonda) :—Will the Minister for Law & Mines be pleased to state :

(a) whether it is a fact that leases for mining granite stones have been stopped ; and

(b) if so, the reasons therefor ?

న్యాయ, గనులశాఖ మంత్రి (శ్రీ బి. నర్సేగౌడు):—

(ఎ) కాదండీ.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ జె. ఆర్. పుష్పరాజు :—అధ్యక్షా, మంత్రిగారు లేదని చెబుతున్నారు. నాకు తెలిసిన సమాచారం ప్రకారం కొన్ని అంశాలు విధించినట్లు తెలుస్తున్నది. చాలా ముఖ్యమైన విషయం. ఈ రాష్ట్రంలో బ్లాక్ గ్రానైట్, పింక్ గ్రానైట్ లీజ్‌కి ఇవ్వడంవల్ల రాష్ట్రానికి రావలసిన కోట్లాది రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని కోల్పోతున్నారనే విషయం వాస్తవమా ? ప్రక్క రాష్ట్రం అయిన తమిళనాడులో పూర్తిగా నిషేధించిన మాట వాస్తవమా ? వివరాలు తెలియచేయాలి.

శ్రీ హెచ్. బి. నర్సెగౌడ్ :—ప్రక్కన గల తమిళనాడు కర్ణాటకలలో నిషేధించిన మాట వాస్తవమే. ఆంధ్రప్రదేశ్‌లో అటువంటి నిషేధం పెట్టలేదు కానీ కొన్ని అంశాలు విధించాము. ఎందుకంటే దీని ద్వారా ఎక్స్‌పర్ట్ ఓరియంటెడ్ బ్లాక్ గ్రానైట్, పింక్ గ్రానైట్ పై లాభం వచ్చేట్లు పెట్టాము. ఎవరైతే గ్రానైట్ లీజుకి అప్లయి చేస్తారో, సెంట్ పర్సెంట్ ఎక్స్‌పోర్ట్ ఓరియెంటెడ్‌గా ఉండాలి. ఎక్కడయితే గనులు ఉంటాయో అక్కడే ఫ్యాక్టరీ పెట్టాలి. కటింగ్, పాలిషింగ్, పనులు ఇతర రాష్ట్రాలలో కాకుండా ఇక్కడే చేసి, ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు ఎక్స్‌పోర్ట్ చేయాలని పెట్టాము, దానివల్ల ప్రభుత్వానికి కొంత ఆదాయం వస్తుందని పెట్టాము.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

70—.

### Amendment To A. P. State Revenue Subordinate Service Rules.

SNQ. No. 7019-H: Sarvasri P. Chadrasekhar N. Raja Reddy (Cheriyal), Chandrasekhara Rao, (Siddipet), N. Ramakrishana Rao (Choppadandu), K. Ramachadra Reddy (Siddipet). K. Hariswar Reddy (Pargi) N. Raghava Reddy, B. Venkateswara Rao, A. Lakshminarayara, P. Venkatapathi, Jakka Venkaiah (Allur) and P.Ramaiah (Nidumolu):—Will the Minster for Revenue be pleased to staate :

(a) whether it is a fact that sub-rules 4 (e) of A. P. State (Revenue) Subordinate Service Rules have been amended in 1980 by giving retrospective effect from 1961;

(b) whether it is also a fact that with this the seniority of nearly 350 Deputy Collectors is being revised ; and

(c) if so, the action taken by the Government in this regard?

రెవిన్యూశాఖ మంత్రి (శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డి) :—

(ఎ) అవునండి.

(బి) నేరు నియామకం ద్వారాను, బదిలీ ద్వారాను డెప్యూటీ కాలెక్టర్లుగా నియమితులైన వ్యక్తుల సీనియారిటీని తదుపరి గెజెటెడ్ పదవి

క్రిందికి వచ్చే తాసీల్దార్ల వర్గంలో తిరిగి నిర్ణయిస్తే తప్ప, ఎంత మంది డెప్యూటీ కలెక్టర్ల సీనియారిటీని సవరించాల్సి వస్తుందో, ఈ దశలో చెప్పడానికి వీలుకాదు

(సి) ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్‌తో సంప్రదించి, ఈవిషయాన్ని పరిశీలించడం జరుగుతున్నది.

శ్రీ పి. చంద్రశేఖర్:— మొదటి ప్రశ్నకు సమాధానంగా మంత్రిగారు అవును అని అన్నారు. ఈ విషయంలో 1971 ముందు డెప్యూటీ కలెక్టర్లుగా ఉన్నవారు హైకోర్టులో రిట్ ఫైల్ చేశారు. వారి సీనియారిటీ 1961 నుంచి ఉండాలని అడిగారు, దానికి గవర్నమెంట్ కౌంటర్ ఫైల్ చేసినది, రూల్స్ వర్తించవు అని, రిట్ పిటిషన్ డిస్‌మిస్ అయింది. ఎగ్రెస్టుగా సుప్రీంకోర్టుకి వెళ్లారు. అక్కడ కేసు పెండింగులో ఉండగానే అప్పుడున్న గవర్నమెంటు, చెన్నారెడ్డిగారి కాలంలో, 9–10–80 లో ఇవ్వగాదని చెప్పి, ఆ తరువాత ఏ కారణంచేతనో కాని రూల్ ఎమెండ్‌మెంటుకి ఒప్పుకొన్నారు. రాష్ట్రి సబార్డినేట్ సర్వీసెస్ వారికందరికి వర్తించే రూల్, ఒక్క డెప్యూటీ తహసిల్దార్లకి ఒప్పుకొని, ఈ నాడు 365 మంది డెప్యూటీ తహసిల్దార్ల సినియారిటీని అవకతవకలు చేయడానికి ఆస్కారం కల్పించారు ఉదాహరణకు కె.వి. రామారావు డెప్యూటీ కలెక్టర్ లిస్టులో 414 నెంబరులో ఉన్నాడు. ఇది ఇప్లిమెంట్ అయితే 27కి వస్తాడు. 415 నెంబరులోగల వ్యక్తి 28వ నెంబరుకి వస్తాడు. ఇట్లా 26 నుంచి 400 నెంబరు కంటే క్రింద ఉన్నవారు ఈ నెంబరు కంటె పైకి వస్తున్నారు. 350 మంది రాష్ట్రంలో గల డెప్యూటీ కలెక్టర్ల సీనియారిటీ దెబ్బ తింటుంది కనుక ఒకవేళ ఇంప్లిమెంట్ చేస్తే, 1980లో ఎమెండ్‌మెంట్ చేసిన రూల్ కనుక ఆ రోజు నుంచి చేసే ప్రయత్నం చేయండి. పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కి రెఫర్ చేస్తారు కనుక ఇప్పుడు ఇంప్లిమెంట్ చేయకుండా, బాగా పరిశీలించి, అంతవరకూ వాయిదా వేయడానికి చూడాలని కోరుతున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి: —అధ్యక్షా, ఈ డైరెక్టు రిక్రూటీస్ ఒక రిట్ 1971లో ఫైల్ చేశారు. ఈ ఎమెండెడ్ 4 (ఇ)కి ఇప్పుడు ఎట్లా ఉందో ఆ పరిస్థితికే తీసుకురమ్మని అడిగిన ఆ రిట్ పిటీషన్ డిస్‌మిస్ అయింది. 27-4–73న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డిస్‌మిస్ చేసింది ఆ తరువాత రిట్ అప్పీల్‌ని 5-8–74న డిస్‌మిస్ చేశారు, తరువాత చంద్రశేఖర్‌గారు చెప్పినట్లు ఈ డైరెక్టు రిక్రూటీస్ సివిల్ అప్పీల్ సుప్రీం కోర్టులో సి.ఎ. 673/77గా వేశారు. అది పెండింగులో ఉండగానే 1980లో రాష్ట్రి ప్రభుత్వము జి. ఓ. యమ్. యస్. నెం. 4532, తేదీ 9–1–1980న ఉత్తర్వులను జారీచేసింది. దానిలో రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టుతో జారీ చేశారు. 12-10-1961 వరకు రెట్రాస్‌పెక్టివ్ ఎఫెక్టుతో అన్వయించేట్లుగా ఉత్తర్వులు జారీ చేశారు. ఆ ప్రకారంగా ఏమవుతుందంటే, 1961కి ముందు రెగ్యులర్ అప్పాయింట్‌మెంట్స్ నుంచి లెక్క వేసేవారు, ఇప్పుడు డేట్ ఆఫ్ కన్‌ఫర్మేషన్ నుంచి లెక్క వేసి ఇంటర్–సే–సీనియారిటీ లెక్క వేసేట్లు చేయమని, 4(ఇ)ఎమెండ్‌మెంట్ ప్రకారం ఏర్పాటయింది దాని ప్రకారం పర్మనెంట్ మరియు ఫుల్ మెంబర్ ఆఫ్ సర్వీస్ అయినప్పటికీ లెక్కలోకి వస్తుంది. సబ్‌స్టాన్షియలు పోస్టులకి వచ్చినప్పుడు లెక్కలోకి వస్తుంది. శాంక్షన్ పర్మనెంట్ కాడర్ స్ట్రెంగ్తు అంటారు, అప్పటినుంచి లెక్కలోకి

వస్తుంది. అంతకుముందు 4 (ఇ) ఎమెండ్‌మెంట్ కాకముందు, రూల్ 30 సబార్డినేట్ సర్వీస్ రూల్సు అమలులో ఉన్నప్పుడు కానీ రెగ్యులర్ అప్పాయింట్‌మెంట్ డేట్ నుంచి కౌంట్ చేయడం జరుగుతుంది. ఇది 1980లో ఎమెండ్ చేసి జీ.వో. జారీచేసిన దానికి అనుగుణంగా తరువాత ప్రమోటీస్ రిట్ పిటిషన్ దాఖలు చేశారు. అది డిస్‌మిస్ చేయబడింది. తరువాత ఎ.పి.ఎ టి 30-10-84లో డిస్‌మిస్ చేశారు. అప్పుడు రివిజన్ పిటిషన్ అనుకొంటాను, 1980లో డిస్‌మిస్ చేసినది 30-10-81లో ఫుల్ బెంచి డిస్‌మిస్ చేసిన తరువాత ప్రమోటీస్ 1985లో సివిల్ అప్పీలు చేశారు. దానికి స్టే ఇవ్వకుండా ఈ ప్రమోటీసుని, ఎవరయితే పిటిషనర్సు ఉన్నారో ఆ అగపైౖ మందిని మాత్రం రివర్ట్ చేయవద్దని ఇంటెరిం ఆర్డర్ ఇస్తూ జి. వో. ఎం.ఎస్. నెం. 4582, తేదీ 9-10-80ని హైకోర్టు స్టే చేయ లేదు. కాబట్టి ఇంప్లిమెంట్ చేసే అవకాశం ఉంది. ఇంటిరం ఆర్డర్ పిటిషనర్సు వరకే పరిమితం చేసి వారిని రివర్ట్ చేయడానికి లేదని అన్నారు. సి.ఎల్.ఆర్.ని ప్రతిపాదనలు అడగడం జరిగింది. 15-6-85న పంపమని కూడా అడిగాము. దానికి సంబంధించి కొద్ది ప్రతిపాదనలు మాత్రం ప్రస్తుతానికి వచ్చాయి.

శ్రీ పి. చంద్రశేఖర్ :—అధ్యక్షా, సి.ఎల్.ఆర్ గారిని అడిగితే రెఫ్యూజ్ చేశారు. రెట్రాస్పెక్టివ్ ఇవ్వడానికి వీలులేదన్నారు. ఆ రోజు 26 మందికి ఆ లాభం చేయడానికి 350 మందికి ఇబ్బంది కలిగిస్తున్నది. అటువంటి జీ.వో.ని విత్‌డ్రా చేసుకొనే అవకాశం ఉంది. 350 డెప్యూటీ కలెక్టర్లు ఉన్నారు. ఆ తరువాత సెలక్టు అయినవారు ఉన్నారు. వీరి సీనియారిటీ ఫిక్స్ చేయడానికి పోతే, వెయ్యిమంది తహసిల్దారుల, అయిదు వేలమంది డెప్యూటి తహసిల్దారుల సీనియారిటీకి ఎఫెక్టు అవుతుంది. ఇందరిని అల్లకల్లోలం చేయడానికి 26 మంది కారణం కనుక ఇవ్వదలచుకొంటే, ఎమెండ్‌మెంట్ చేసినప్పటినుంచి ఇవ్వండి.
10-00 a. m. సబార్డినేట్ సర్వీస్ రూల్సు 33 ఏదయితే ఉన్నదో అది రాష్ట్రంలోని ఉద్యోగులకు అందరికీ వర్తిస్తుంది. కానీ ఒక్క డెప్యూటీ తహసిల్దార్లకు మాత్రమే ఎమెండుమెంటు చేయవలసిన అవసరం ప్రభుత్వానికి ఏమి వచ్చింది? అది రికార్డులో దాఖలా ఉంది. ఒక్క 26 మందికి రాష్ట్రంలో ఎవరికీ లేని సహాయాన్ని, అధికారాన్ని ఈనాడు ఒక్క డెప్యూటీ తహశిల్దార్లకు కలుగచేయడంలో భావం ఏమిటి? దానిని ఖచ్చితంగా విత్‌డ్రా చేసుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :—మినిష్టరు గారూ, చంద్రశేఖర్ గారూ 1980లో చెన్నారెడ్డిగారి ప్రభుత్వంలో ఏదయితే ఎమెండుమెంటు జరిగిందో దానికి సెంట్రల్ గవర్నమెంటు ఆమోదం కావాలి. Unless that is done that amendment is not valid. That requires the consent of the Central Government according to the Presidential Order.

శ్రీ పల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— నేను సబ్మిట్ చేస్తాను. ఈ పిటిషనర్స్ సివిల్ అపీల్ ఇన్ సుప్రీం కోర్టు 60 మంది కాదు. 6 మంది అని కరక్టు చేస్తున్నాను. స్పీకర్‌గారూ, గౌరవ సభ్యులు చంద్రశేఖర్‌గారూ రెండు అంశాల గురించి చెప్పారు. సి.ఎల్.ఆర్ గారు ఈ జీ.ఓ. ఎం.ఎస్. నెం 4,582

తేదీ 9-10-1980, తిరస్కరించారనో, నిరాకరించారనో అది ఏదో రెఫ్యూజ్ చేసారనో చెబుతున్నారు. అట్లా చెప్పడానికి వీలులేదు. ఎందుకంటే ప్రభుత్వం ఇచ్చిన ఉత్తరువులు సి.ఎల్.ఆర్ గారు అమలుజరపాలి కానీ ఆయన నిరాకరించడానికి వీలులేదు. సలహా ఏదయినా ఇచ్చి ఉండవచ్చు కానీ ఆయన తిరస్కరించడానికి, నిరాకరించడానికి, జీ.ఓను ఇంప్లిమెంట్ చేయను అనడానికి వీలులేదని మనవి చేస్తున్నాను. ఇక వారు అన్నది 26 మందికోరకు అంటున్నారు. ఎంతమంది తేలతారో నాకు తెలియదు కానీ సి.ఎల్.ఆర్ పంపించిన ప్రతిపాదన ప్రకారం 21 మంది ప్రొబేషనరీ డెప్యూటీ తహశిల్దార్లు, తహశిల్దారు ప్యానల్‌లో 1974-75లో ఉన్నారు. వారిని ఒక సంవత్సరం ముందుకు జరిపి 1973-74 ప్యానల్ ఎమెండెడ్ 4-ఇ ప్రకారం చేయవలసి ఉంటుందని సజెస్టు చేసారు. అదే విధంగా 5 మంది ప్రొబేషనరీ డెప్యూటీ తహశిల్దార్లను 1975-76 ప్యానల్‌లో ఉండేవాళ్లను 1974-75 ప్యానల్‌లో ఒక సంవత్సరం ముందుకు జరిపి చేర్చవలసి ఉంటుందని సూచించారు. ఎమెండుమెంటు 4-ఇ ప్రకారం. ఇక ప్రతిపాదనలు ఏమి వస్తాయో తెలియదు. ఇవి రెండూ ఒక్క ఆంధ్ర రీజియన్‌కు సంబంధించిన ప్రతిపాదన, మొత్తం 26 మంది. తెలంగాణా విషయం ఏమంటే సి.ఎల్.ఆర్. అభిప్రాయం ప్రకారం ఏ విధంగా ఉంది అంటే ఈ ప్రమోటీ డెప్యూటీ తహశిల్దారు ఆల్‌మోస్ట్ ఆల్ ప్రమోటెడ్ డెప్యూటీ తహశిల్దార్సు డైరెక్టు రిక్రూట్ వారి పైననే, సీనియారిటీలో ఇంచుమించు వారి పైననే ఉన్నారు. ఏమయినా పొజిషన్ క్లారిఫై చేస్తాను అని కూడా సి ఎల్.ఆర్ గారు ప్రభుత్వానికి చెప్పడం జరిగింది. ఇకపోతే స్పీకర్ గారు లీగల్ యాస్పెక్టు చెబుతున్నారు. వారు చెప్పేది 6 పాయింట్ ఫార్ములా అనుకొంటాను. 6 పాయింట్ ఫార్ములాకు సంబంధించి డెప్యూటీ తహశిల్దారు పోస్టు వచ్చి డిస్ట్రిక్టు పోస్టు అది. ఆ జిల్లాకు పరిమితమయిన పోస్టు. ఆ జిల్లాకు పరిమితమయిన పోస్టు కాబట్టి ఆ జిల్లాకే పరిమితం. అందులో ఆ పోస్టు స్టేట్‌కు సంబంధించిన వ్యవహారం. స్టేట్ సర్వీస్ రూల్స్, నిబంధనలు నిర్ణయించేది స్టేట్ గవర్నమెంటు కాబట్టి రూల్స్‌ను సవరించే అవకాశం, సిక్స్ పాయింట్ ఫార్ములాకు భిన్నం కాకుండా సవరించుకొనే అధికారం స్టేట్ గవర్నమెంటుకు ఉందని నా దృఢమయిన అభిప్రాయం. ఇది సిక్స్ పాయింట్ ఫార్ములాకు భిన్నంగా ఉండదు. డెప్యూటీ తహశిల్దారు పోస్టు వచ్చి జిల్లాకు పరిమితమయిన పోస్టు. డిస్ట్రిక్టు క్యాడర్ పోస్టు ఏ జిల్లాది ఆ జిల్లాకు పరిమితమయిన పోస్టు. జి.ఓ.ఎం.ఎస్. నెం. 4582 తేదీ 9-10-80 వచ్చి ఏ పరిస్థితులు కూడా సిక్స్ పాయింటు ఫార్ములాలో ఉన్నటువంటి అంశాలకు భిన్నంగా లేదు. వయోలేషన్ లేదు. అని నా అభిప్రాయం.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—ఇప్పుడు గవర్నమెంటు సర్వీసెస్ చాలా ఉన్నాయి. ఈ సర్వీసులు దేనిలో లేకుండా కేవలం ఈ ఒక్క క్యాటగిరీలోనే అపాయింట్‌మెంటు డేట్ కాకుండా కన్ఫర్మేషన్ అయిన డేట్‌నుంచి అన్న పద్ధతిలో ఈ జి.ఓను చెన్నారెడ్డిగారు రేపు దిగిపోతారు అనగా ఆయనను ఏదో విధంగా ప్రభావితం చేసి అనాడు ఈ జి.ఓను తీసుకొన్నారు, ఆయన రేపు దిగిపోతారు అనగా ఈ జి.ఓ. తీసుకోవడం జరిగింది, ఆయనను ఏదో విధంగా ప్రభావితం

చేసి తీసుకొన్నారు. అక్టోబరు 9వ తేదీ ఇది ఇచ్చారు. అక్టోబరు 11వ తేదీ రిసైన్ చేశారు. ఆయన ప్రభుత్వం పోయింది. ఆనాటి నుంచి ఇప్పటి వరకూ అట్లాగే పెట్టి, ఇప్పుడు అమలు జరపడానికి పూనుకొంటూంది ఈ ప్రభుత్వం. అట్లాగే నేను అడుగుతున్నాను ఇప్పుడు ఇక్కడ ఉన్న అన్ని రకాల సర్వీసుల్లో ఏ సర్వీసులోనయినా అమలు జరుపుతున్నారా? కేవలం ఈ ఒక్క దానిలో అమలు జరపడానికి కారణం ఏమిటి? ఇది జరపడం వల్ల 21 సంవత్సరాలు వెనుకకు జి.ఓ. ఇచ్చి, రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టు ఇచ్చే అధికారం ఈ జీ ఓ ద్వారా ఉండడానికి వీలు ఉంది. అసలు ప్రభుత్వానికి అధికారం ఉన్నదా, లేదా అన్నది ప్రశ్న కాదు ప్రభుత్వానికి అధికారం ఉంది కాని ఇంకా కొన్ని అదనపు చిక్కులు వస్తాయి. 20 ఏళ్లు వెనుకకు అమలు జరపడం వల్ల ఎంతో మంది ఇదివరకే ప్రమోషన్ పొందిన వాళ్ల యొక్క భవిష్యత్తు నష్టపోయే అవకాశం ఉంది. అవునా? కాదా? మీరే చెబుతున్నారు–ఎంత మందికి ఎఫెక్టు అవుతుందో తెలియదు అని చెబుతున్నారు. ఎంత మందికి ఎఫెక్టు అయ్యేది తెలియకుండా, ఏమీ లేకుండా ప్రభుత్వం ఎందుకు ఈ పని చేస్తున్నది? అట్లాగే ప్రభుత్వానికి నిపుణులైన సెక్రటరీల కమిటీ కానీ, లేకపోతే సి.ఎల్.ఆర్ కానీ ఏమి సలహా ఇచ్చారు? దయచేసి సభ ముందు ఉంచుతారా? ఆ వివరాలు సభ ముందు ఉంచితే తరువాత చెప్పడానికి అవకాశం ఉంటుంది. మంత్రిగారిని చెప్పమనండి.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:— ఈ ఎమెండుమెంటుకు సంబంధించిన అంశాన్ని ఇతర క్యాటగిరీస్‌కు కానీ, ఇతర డిపార్టుమెంటులకు కానీ విస్తరించే విషయం, ఫ్రం ది డేట్ ఆఫ్ కాన్ఫర్మేషన్ అమలు జరిపే విషయాన్ని ప్రభుత్వం యొక్క పరిశీలనలో ఉంది ఇన్‌కన్సల్టేషన్ విత్ ది జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు అని నేను మనవి చేస్తున్నాను. ఈ ఒక్క క్యాటగిరి ఎంప్లాయీస్ పరిమితం కాకుండా దీనిని ఏ విధంగా ఇతరులకు విస్తరించాలి, ఇతర డిపార్టు మెంటులకు... ....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—అన్ని కూడా 21 సంవత్సరాలు వెనుకకు ఇచ్చి రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టుతో అమలు జరపాలానా?

శ్రీ నల్లపు రెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :— నన్ను పూర్తిగా చెప్పనివ్వండి ఈనాడు నేను ఏమీ డెసిషన్ తీసుకోలేదు. పరిశీలనలో ఉంది అని చెబుతున్నాను. కానీ ప్రభుత్వ నిర్ణయం తీసుకొన్నది అని నేను చెప్పడం లేదు. ఇన్ కన్సల్టేషన్ విత్ జీ. ఏ. డి. ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ఈ ఎమెండుమెంటు 4–ఇ లో ఉన్న అంశాన్ని ఇతర శాఖలకు కానీ, ఇతర క్యాటగిరీస్ ఆఫ్ ఎంప్లాయీస్‌కు కానీ విస్తరించడానికి జీ. ఏ. డి. సలహా పడి పరిశీలిస్తున్నది. నిర్ణయిస్తుంది. ఏ డెసిషన్ తీసుకొంటుంది అని నేను చెప్పడం లేదు. తరువాత వారు ఏమన్నారంటే 61 మందికి రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టు ఇంత దూరం ఇచ్చారు అని అన్నారు. అది జీ. ఓ. లో ఉంది. జీ. ఓ.ను ఏ కోర్టు కూడా కొట్టివేయు లేదు. ఈ జీ. ఓ. అమలు జరపకుండా సుప్రీంకోర్టులో సివిల్ అపీల్‌లో ఉన్నదో దానికి స్టే ఇవ్వలేదు.

స్తే ఇవ్వలేదు కాబట్టి అమలు జరపడంలో తప్పులేదని అడ్వకేటు జనరల్ కూడా అభిప్రాయం చెప్పడం జరిగింది. దీని వల్ల ఎఫెక్టు అయ్యే వారికి న్యాయం కల్పించాలని కూడా పరిశీలించడం జరుగుతుంది. వారికి నోటీసులు ఇచ్చి వారి దగ్గర నుంచి జవాబు తీసుకొని అది కూడా క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుంది. ఇక డెప్యూటీ కలెక్టర్సుకు సంబంధించి ఇది స్టేట్ క్యాడర్ పోస్ట్. ఇది 18-10-75 నుంచి సర్వీస్ కమీషన్ పర్వ్యూలోకి పోయింది. రెగ్యులర్ ప్యానల్ ఫర్ డెప్యూటీ కలెక్టర్సు 1976-77 వరకూ ప్రిపేర్ అయి వాళ్ల సర్వీసెస్ కూడా రెగ్యులరైజ్ చేయడం జరిగింది. ఆఖరి క్యాండిడేట్ ఎం. సి. త్యాగరాజన్ ను రెగ్యులరైజ్ చెయడం జరిగింది. 1977-78 ను చీ రెగ్యులర్ ప్యానల్ ఫైనలైజ్ చేయకుండా అడహాక్ లిస్టు అప్రూవ్ చేయడం జరిగింది. టెంపరరీ ప్రమోషన్స్ పెండింగు ఫైనలైజేషన్ ఆఫ్ రెగ్యులర్ ప్యానల్స్ ఇవ్వడం జరిగింది. సర్వీస్ కమీషన్ సలహాపడి తదుపరి చర్య వాళ్ళ గురించి తీసుకోవడం జరుగుతుంది. 10-10 a.m.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :— నేను అడిగిన ప్రశ్నకి వారు సమాధానం చెప్పలేదు. నేను అడిగిందేమిటంటే అసలు దీని వల్ల ఎంత మంది ఎఫెక్ట్ అవుతున్నారనేదానికి జవాబు చెప్పకుండా దాటవేసి జాగ్రత్తగా సుప్రీం కోర్టు కొట్టివేయలేదనే వాదాన్ని ముందర పెడుతున్నారు. సుప్రీం కోర్టు కొట్టి వేసిందా లేదా అన్న ప్రశ్న కాదు. అసలు వారికి అధికారం లేదని వాదిస్తే సుప్రీం కోర్టు కొట్టి వేయలేదని వారు వాదించవచ్చు. నేను ఇల్లీగల్ అని చెప్పడం లేదు. కానీ ఇన్‌జస్టిస్ అని చెబుతున్నాను. 21 సంవత్సరాలు వెనుకకు త్రిప్పి రిట్రాస్పెక్టివ్ ఎఫెక్టు ఇవ్వడం అనేది ఇంతకంటే దుర్మార్గము వేరే లేదు. అది ఏదో విధంగా ఆయన దిగిపోతూ వుంటే ఆయనను ప్రభావితం చేసి తీసుకొన్న బురదను వారు ఎందుకు పూసుకొంటారని నేను అడుగుతూ వున్నాను. అసలు ఎంతమంది ఎఫెక్టు అవుతున్నారనే దానిని వదిలివేసి జవాబు చెబితే ఎలా? ఎంతమంది ఎఫెక్టు అవుతున్నారనేదానికి సమాధానం చెప్పకుండా పోతే ఎలా? ఆ విధంగా చెప్పవద్దు. అలాగే మంత్రిగారు మరొక విషయము చెప్పారు. మిగతా డిపార్ట్‌మెంట్స్ కూడా దీనిని అనుసరించాలనా, లేదా అనేది ఆలోచిస్తామని వారు చెప్పారు. వారు ప్రాస్పెక్టివ్‌గా ఏదయినా అమలు జరపడానికి ఆలోచిస్తూ వుండవచ్చు. ఈ వాళ మనం ఒక ఆర్డరు తీసుకొంటున్నాము. ఈ ఆర్డరు 21 సంవత్సరాల క్రితము అమలుజరపకపోతే ఎందరు ఏమి అన్నారో కూడా తెలియని పరిస్థితులలో ఎవరో ఏదో విధంగా మభ్య పెట్టి ఇలాంటి జి. ఓ. లు తీసుకొస్తే మనం దీనిని సమర్థించడం సబబుగా లేదు. ప్రొద్దున లేచిన దగ్గర నుంచి చిత్తశుద్ధి గురించి మాట్లాడే వారు తీరా ఇక్కడకు వచ్చేసరికి ఇలా చెప్పడం మాకు ఆశ్చర్యంగా వున్నది. అందుకొరకు ఎంత మంది ఎఫెక్టు అవుతారనేది వివరాలు తెప్పించండి? ఆ వివరాలు సభ ముందు వుంచండి? మమ్మల్ని ఎందుకు కన్‌ఫ్యూజ్ చేస్తారు. ఇప్పటికయినా వివరాలు తెప్పిస్తారా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— రాఘవరెడ్డిగారు ఇంత ఖచ్చితంగా అడిగిన తరువాత సబ్జక్టు టు కరెక్షన్ అయినా నేను చెప్పకతప్పదు. మరి సీనియర్ లెజిస్లేటర్ ఇంత ఖచ్చితంగా అడుగుతూ వుంటే నా దగ్గర ఇన్‌ఫర్మేషన్

లేదని అనలేకపోతున్నాను. కాబట్టి సబ్జక్టు టు కరెక్షన్ చెబుతున్నాను. 180 మంది ప్రమోటీ డిప్యూటీ తహశీల్దార్స్ డైరెక్టు రిక్రూట్ తహశీల్దార్స్ కన్నా పైన వున్నారు. వాళ్ళలో 90 మంది రిటైర్ అయినారు. మిగిలిన 90 మంది కాని 88 మంది కాని ఎఫెక్టు అయ్యే అవకాశం వుందని అనిపిస్తున్నది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—డిప్యూటీ తహశీల్దారులే కాకుండా తహశీల్దారులు, అదే విధంగా ఆర్. డి. ఓ లు ఇలాంటి వారు ఎఫెక్టు అయ్యే ప్రమాదం వున్నది. అది కూడా పరిశీలించాలి. పరిశీలించారా? పరిశీలిస్తే కావడం లేదా! తహశీల్దారు కాడర్ కానీ, ఆర్.డి.ఓ. కాడర్ కానీ మిగతా పైకి ప్రమోషన్ పొందిన వారు ఎవరు కూడా ఎఫెక్టు కావడం లేదా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—ఇంకా ఆ స్టేజ్‌కి రాలేదు. మెయిన్ ప్రశ్నకు నేను జవాబు చెప్పాను. డిప్యూటీ కలెక్టర్లు ఎంత మంది ఎఫెక్టు అవుతారనేది ఈ పరిస్థితిలో చెప్పడము కష్టము. మెయిన్ క్వెశ్చన్ 'బి' ఆన్సర్ దానిలో వున్నది. ఈ స్టేజ్‌లో చెప్పడము కష్టం బహుశా మూడు అనో, ఎంతనో అనుకొంటున్నారు. ఖచ్చితముగా చెప్పడం కష్టము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— నిజమేనండి. 'చెరువులో బర్రెను పెట్టి కొమ్ములకు బేరము' చేసినట్లు వుంది. 21 సంవత్సరాలు వెనుకకుపోయి అమలు జరపవలసిన అవసరము ఎందుకు వచ్చిందని నేను ప్రశ్నిస్తున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి (జహీరాబాద్) :— అధ్యక్షా, గౌరవనీయులయిన మంత్రిగారు ఇది ఒక్క డిపార్టుమెంటుల్లోనే కాదు; మిగతా డిపార్టుమెంట్సులో కూడా వున్న విషయము. ఈ విషయాన్ని ఆలోచిస్తామని చెప్పారు. అన్నిటి గురించి ఆలోచించేటప్పుడు జనరల్‌గా మనం ఏదయినా నిర్ణయము తీసుకొంటే ఒక్క డిపార్టుమెంటే కాదు, మొత్తం గవర్నమెంటుకు వర్తించే నిర్ణయం కావాలి. ఇక రెండవ పాయింట్ . . .

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—బాగారెడ్డిగారు అసలు ఆయన వుద్దేశ్యం చెబితే బాగుంటుంది. వారు ఈ ఫోర్-ఇ. అమెండ్‌మెంటుకు వ్యతిరేకులో, ఏమో నాకు అర్థం కావడం లేదు. రాఘవరెడ్డిగారు మాత్రం ఫోర్-ఇ.కి వ్యతిరేకులని అర్థం అయింది. మరి మీరు . . .

శ్రీ ఎం. బాగారెడ్డి:—మంత్రిగారు తొందరపడుతున్నారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—జనార్ధనరెడ్డిగారి అమెండ్‌మెంటును మంత్రిగారు అనుకూలిస్తే వారు వ్యతిరేకిస్తున్నట్లు కనపడుతుంది.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:— నేను జనార్ధనరెడ్డిని మరచిపోయి నాలుగు సంవత్సరాలు అయింది. మరల ఎందుకు జ్ఞాపకము చేస్తారు.

శ్రీ ఎం. బాగారెడ్డి:—అధ్యక్షా, మంత్రిగారు ఈ 6 పాయింటు ఫార్ములా పర్‌వ్యూలోకి రాదని వారి స్వంత అభిప్రాయము చెప్పారు. మరి స్వంత అభిప్రాయము ఐ.తె. డిప్యూటీ తహశీల్దారుకు కానీ, తహశీల్దారుకు కానీ డిఫినెట్‌గా

అది వస్తుంది. వచ్చినా డిస్ట్రిక్టు కాడర్‌లో వస్తుంది. జోనల్ కాడర్‌లో వచ్చే పోస్టులు కూడా వున్నాయి. దానికి రిట్రాస్పెక్టివ్ ఎఫెక్టు ఇచ్చే అధికారం ప్రభుత్వానికి ఐ.జె. డిప్యూటీ కలెక్టరుకు వుండవచ్చు. కానీ 20 సంవత్సరాల క్రితము జరిగిన దానిని రిట్రాస్పెక్టివ్ ఎఫెక్టు చేయాలని తనకి ద్వారా లేటెస్ట్ సుప్రీంకోర్టు జడ్జిమెంటు కాపీ పంపుతున్నాను. ఇది 1986 వ సంవత్సరం డిసెంబర్ నెల 17 వ తేదీన కపూర్ అండ్ అదర్స్ వర్సెస్ స్టేట్ ఆఫ్ హార్యానా లేటెస్టు జడ్జిమెంటు వుంది. మంత్రిగారిని తొందరపడకుండా రాఘవరెడ్డిగారు మంచి మాట చెప్పారు. డిపార్టుమెంటు వారు పంపిన రెకమెండేషన్స్ కమీషనర్ రెవిన్యూ కానీ, కమిటీ కానీ ఆ రిపోర్టును సభకు అందిస్తే బాగానే వుంటుంది. తొందరపడకుండా దీనిని క్షుణ్ణంగా పరిశీలించి ఏ నిర్ణయం తీసుకోవలయునో ఆ నిర్ణయము తీసుకోండి. జడ్జిమెంటు కాపీ మాత్రం పంపుతున్నాను, ప్రభుత్వానికి అలాంటి అధికారం లేదని క్లియర్‌గా జడ్జిమెంటు కాపీలో చెప్పడం జరిగింది.

( జడ్జిమెంటు కాపీని స్పీకర్‌కు పంపడమయింది )

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి:— నేను మనవి చేస్తున్నాను. ఇది డిస్ట్రిక్టు కాడర్ పోస్ట్ కాబట్టి ఏ పరిస్థితిలో కూడా గవర్నమెంటు ఆఫ్ ఇండియా కంకరెన్స్‌కు పంపవలసిన అవసరం లేదు. ఒక వేళ సిక్స్ పాయింటు పరిధిలోకి రానియ్యండి, రాకపోనియ్యండి అది వేరే సంగతి. స్టేట్ గవర్నమెంటు సర్వీస్ రూల్స్ దీనికి అనువదిస్తాయి. సర్వీస్ రూల్స్ అమెండ్‌మెంటుకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రెయర్ పర్మిషన్ అవసరం లేదని నా వుద్దేశ్యం. డిప్యూటీ తహశీల్దారు పోస్టులు డిస్ట్రిక్టు కాడర వరకే పరిమితం. తరువాత బాగారెడ్డి గారు ఈ జి.వో. లో రిట్రాస్పెక్టివ్ ఎఫెక్టు అమెండ్ చేయవద్దని అంటున్నారు. 1980 వ సంవత్సరంలో ఈ జి.వో. ఇష్యూ అయినప్పుడు బాగారెడ్డిగారు ఆ ప్రభుత్వంలో భాగస్వాములు. ఆ నాడు క్యాబినెటు నిర్ణయము తీసుకొన్నప్పుడు బహుశ చెన్నారెడ్డిగారు వుండి వుంటారని అనుకొంటాను. చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఆ కాబినెట్‌లో ప్రముఖ భాగస్వాములుగా బాగారెడ్డి గారు వున్నారు. మోస్ట్ పవర్‌ఫుల్, ఇన్‌ఫ్లుయన్షియల్ భాగస్వాములుగా వారు వున్నారు. బాగారెడ్డిగారి మాట అంటే చెన్నారెడ్డిగారికి వేదవాక్కు. తిరుగనేది లేదు ఆ నాడు. ఆ నాడు బాగారెడ్డిగారు "ఈ జి.ఓ. ఇష్యూ చేయవద్దు చెన్నారెడ్డిగారు" అని చెప్పివుంటే ఈ బాధలే వుండేవి కావు. ఈ ఎన్.ఎస్. క్యూలు ఈ నాడు, ఈ పూట వచ్చే పరిస్థితి వుండేది కాదు.

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—ఇది ఇంపార్టెంట్ ఇష్యూ.

(ఇంటరప్షన్)

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి :—వారికి ఎందుకు మధ్యలో కష్టము. ఏదయినా బాగారెడ్డిగారిని చెప్పనియ్యండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—మా ఇష్యూ డైవర్టు అయిపోతే మాత్రం మేము యాక్సెప్టు చేయము.

శ్రీ ఎం. బాగారెడ్డి :—నేనూ ఆ రోజు కాంగ్రెస్‌లో వున్నాను, వారు కాంగ్రెస్‌లో వున్నారు కానీ నాకు ఆ విషయము తెలియదు. మేము ఏమన్నా కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రమాణ స్వీకారం రోజు ఎవరన్నా పొరపాటు చేస్తే అదే శ్రీనివాసులరెడ్డిగారు ప్రమాణ స్వీకారంలో కూడా ఒక భాగంగా వున్నారా? ఆ విషయము తెలియదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఒక విషయము నాకు అర్థం కావడం లేదు, చెన్నారెడ్డిగారి దగ్గర బాగారెడ్డిగారికి చాలా ఇన్‌ఫ్లుయెన్స్ వున్నది. మరి ఇన్‌ఫర్మేషన్ మినిష్టర్ వున్నారు. మరి శ్రీనివాసులరెడ్డిగారికి ఈ వేళ దానిని అమలుజరపడానికి అంత ఇన్‌ఫ్లుయెన్స్ ఎందుకు ఆ చెన్నారెడ్డిగారి నెత్తిమీద పెడుతున్నారనేది అర్థమయి చావడం లేదు. ఆ నాడు బాగారెడ్డిగారి మీద వుండింది ఈ నాడు మీ మీద ఎందుకు వచ్చిందనేది మా గోల

10-20 a.m. శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట్) :—అధ్యక్షా, ఇప్పుడు యీ సర్వీసు రూల్సు-జనరల్ రూల్సు-శివిలో, పానెల్ ఆఫ్ సెలెక్షన్ నుంచిగాని, డేటాఫ్ ఎపాయింట్ మెంట్ నుంచి గాని సీనియారిటీ కౌంట్ చేస్తారు, ఆ రకంగా గాకుండా, మిగతా డిపార్టుమెంట్సు అన్నీ వదలిపెట్టి, కేవలం యీ రెవిన్యూ డిపార్టుమెంటులో ఒక పర్టిక్యులర్, లిమిటెడ్ పోస్టుసుకు మాత్రం యీ 4 (a) అప్లయ్ చేస్తామని, 20 సంవత్సరాల రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టుతో అంటున్నారు, ఇందులో, ఏ రకమైన రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టు సరియైన పద్ధతి కాదని సుప్రీం కోర్టులో యిదివరకు ఏ రకమైన జడ్జిమెంట్సు లేవు అన్నారు, అది సరి కాదు, నేను ఆరు జడ్జిమెంట్సు-యీకాపీస్ వారికి నేను పంపిస్తున్నాను. ఈ ఆరు జడ్జిమెంట్సు-రెట్రాస్పెక్టివ్ అన్నది అన్యాయం, అక్రమం అని సుప్రీంకోర్టు జడ్జిమెంటులో చెప్పడం జరిగింది, ఒక జడ్జిమెంటులో వారేమన్నారో ఒకసారి తమకు నేను చదివి వినిపిస్తాను. "Today's equals cannot be made unequal by saying that they were unequals twenty years ago and we will restore that position by making a law today and making it retrospective." ఈ విధంగా, యిది సరియైనది కాదని వారు చెప్పారు. మొన్న ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పేటప్పుడు కూడా నేను చెప్పాను. యీ జడ్జిమెంటు కోట్ చెయ్యడం జరిగింది, రెట్రాస్పెక్టివ్ అని యివ్వకూడదని చెప్పడం జరిగింది. అంతే గాక, యీ సర్వీసెస్‌లో చేంజెస్ చేసేటప్పుడు-రెండు నెలలకొకసారి సెక్రెటరీస్ మీటింగు జరుగుతూ వుంటుంది, దీనిపై వారి వ్యూ ఏమిటి ? వారు-యీ రకంగా చెయ్యడం అన్యాయం, అక్రమం, సరియైనది కాదని చెప్పినటువంటి విషయం వాస్తవమా, కాదా? అదేవిధంగా కమిషనర్ ఆఫ్ ల్యాండురెవిన్యూ-దిసీజ్ ఇంపాసిబుల్-అని వ్రాయడం అవునా, కాదా? ఇది సరియైనది కాదని చెప్పినప్పుడు, ఎవరికైతే లాభం చేకూరుతుందో వారు హైకోర్టుకు వెళ్లారు, హైకోర్టులో వారికి వ్యతిరేకంగా వచ్చిన తరువాత, వారు గవర్నమెంటుకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టుకు వెళ్లారు. సుప్రీం కోర్టుకు వెళ్లిన తరువాత, వారు

విత్ డ్రా చేసుకోవాలి గాని, వారు విత్ డ్రా చేసుకోకముందే, హైకోర్టులో గెలిచిన దానికి వ్యతిరేకంగా జి ఒ యిస్యూ చెయ్యడం ఎంతవరకు సమంజసం? దీని వెనకాల వున్న రహస్యం ఏమిటి? కేవలం చెన్నారెడ్డిగారు దిగిపోవడానికి 36 గంటలముందు ఒక జి ఒ ను సృష్టించి బయట పెట్టిన విషయం వాస్తవమా, కాదా? చెన్నారెడ్డిగారి ప్రభుత్వంలో ఏ రకమైన జి.ఒలు ఎట్లా వెళ్ళినవో అందరికీ తెలుసు, ఆ రకంగా వెళ్ళిన జిఒస్‌లో యిది ఒకటి. దీనిని ఆరు సంవత్సరాలు ఎందుకు ఆపారు — అంటే, ఇది సరియైనది కాదు, సక్రమమైనది కాదని ఆరు సంవత్సరాలు ఆపి, సుప్రీంకోర్టులో కేసు వున్న తరువాత, యిప్పుడు తీసుకొచ్చి ఇంప్లిమెంటు చేయవలసిన అవసరం ఏమిటి ? ఈ ప్రభుత్వానికి ఆ అవసరం యిప్పుడెందుకు వచ్చిందని నేను అడుగుతున్నాను. కాబట్టి, దీని పూర్వాపరాలు, పరిశీలించి, కోర్టు జడ్జిమెంటు వచ్చిన తరువాతనే దీనిని అమలుచేసే ఆలోచన చెయ్యండి. సర్వీసు రూల్సుకు సంబంధించినంతవరకు యీ ప్రభుత్వంలో ఏ ఒక్కటి కూడా సక్రమంగా చెయ్యలేదని హైకోర్టు, సుప్రీంకోర్టు యింతకుముందు ఎన్నో జడ్జిమెంట్సులో చెప్పడం జరిగింది. ఇది కూడా అందులో ఒకటిగా యాడ్ చేసుకోకండి, తెలిసి తెలిసి గోతిలో పడకుండా, సరిగా చెయ్యాలని, అందుకుగాను హామీ యివ్వాలని నేను సీనియర్ మంత్రి శ్రీనివాసుల్ రెడ్డిగారిని పదే పదే రిక్వెస్టు చేస్తున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:— అధ్యక్షా, ఎప్పుడయితే స్పెసిఫిక్ ప్రొవిజన్ ఒకటి, స్పెషల్ రూల్సుకు సంబంధించి ఏర్పాటు చేయ్యడం జరిగిందో అప్పుడు జనరల్ రూలుకు అన్వయించకుండాపోతుంది. అప్పుడు అమెండెడ్ రూల్ ఫోర్సులోకి వచ్చినట్లవుతుది. రూలు—48, అది అప్లయ్ కాకుండా పోయింది; యీనాటి పరిస్థితి అది; లా ప్రకారం. సుప్రీంకోర్టులో సివిల్ అపీల్ యీ ప్రిమోటెడ్ డెప్యూటీ తహసిల్దార్లు వేశారు; ఆరుగురు — అరవై మంది కాదు — ఇప్పుడు రాష్ట్రప్రభుత్వం ఏమి చర్య తీసుకున్నప్పటికీ, అది సబ్జెక్టుటుది ఫైనల్ జడ్జిమెంట్ ఆఫ్ ది సుప్రీంకోర్టు ఇన్ ది పెండింగ్ సివిల్ అపీల్ అవుతుంది. ఆ పరిస్థితిలోనే వుంటుంది. సుప్రీంకోర్టు జడ్జిమెంటు ఫైనల్. రాష్ట్రప్రభుత్వం ఇప్పుడు ఏ చర్యలు తీసుకున్నప్పటికీ, అమెండెడ్ రూల్ ఇంప్లిమెంట్ చేసినా, సుప్రీంకోర్టు యిచ్చే ఫైనల్ జడ్జిమెంటుకు కట్టుబడి వుండే పరిస్థితి పూర్తిగా వుంది. అదీ పరిస్థితి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:—ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—నన్ను కూర్చోబెట్టడానికి పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదియ్యాలా......

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:—సామాన్యమైన మంత్రి కాదు కాబట్టి, అధ్యక్షా, మంత్రిగారు తమ సమాధానంలో సుప్రీంకోర్టు ప్రసక్తి తీసుకు వచ్చారు. ఇప్పుడు ఇతర సోదరులు వెలిబుచ్చిన ఆర్గ్యుమెంట్సులోకి నేను వెళ్ళడం లేదు. ఈ ప్రభుత్వానికి సర్వం సహాధికారాలు నిబంధనలు చెయ్యడానికి వున్నాయి. వాటిని పురస్కరించుకునే చెన్నారెడ్డిగారి ప్రభుత్వం 21

సంవత్సరాలకు పూర్వం వెళ్ళి తిరగదోడింది. ఇప్పటికయినా ప్రభుత్వం నాచురల్ జస్టిస్‌ను గమనించి, సుప్రీంకోర్టు జడ్జిమెంట్సు మనముందుకు వచ్చినవి, పరిశీలించి, ప్రిమోటీస్, డైరెక్టు ఎపాయింటెడ్ వీరి మధ్య సమరసంగా, పునర్ వర్తించే పద్ధతిలో చెయ్యవచ్చు, అలాగే, సుప్రీంకోర్టు ముందున్న సివిల్ అపీల్‌పై నిర్ణయానికి బద్ధులు కావలసి వుంటుంది — అన్నారు. మీ నిర్ణయం తరువాత — సుప్రీ కోర్టు మీ నిర్ణయాన్ని తప్పకుండా గౌరవిస్తుంది. సుప్రీంకోర్టు ముందు వుండడంవలన యిది సబ్‌జుడీస్ కాదు. మీకు ఆటంకమేమీ లేదు. మీరు రూలు చేసుకుంటారు, విత్‌డ్రా చేసుకుంటారు, సవరించుకుంటారు; పెడింగులో వున్నదనే కారణం చూపించి అసలు కేసులోని విషయం ఎందుకు మరుగుపరుస్తున్నారు మంత్రిగారు ?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—అధ్యక్షా, నేను ఒక విషయమై మంత్రిగారిని క్లారిఫికేషన్ అడుగుతున్నాను. సుప్రీంకోర్టు ముందు ఆ నాడు కేసువుండగానే — అంతకు ముందు — తద్భిన్నంగా ఎఫిడవిట్ దాఖలు చేసిన ప్రభుత్వం తిరిగి, దిగిపోతూ, ఎవరి ఎవరి ప్రోద్బలానికో లోనై జీ ఒ. యిచ్చింది. ఆ తరువాత వారు దానిని కొట్టివేశారు. ఆ నాడు సుప్రీంకోర్టు ముందు వుండగా వారు చేశారు. ఇప్పుడు మీరు ఏమిటి చేస్తున్నారు ? ఇప్పుడు రాజేశ్వరరావుగారు అన్నట్లుగా ఇందులో నాచురల్ జస్టిస్ అన్నది యిమిడి వుంది. 21 ఏళ్ళ వెనక్కు వెళ్ళి అమలుజరపడం, తమ పరిధికి మించి ఆలోచించడం అవుతుంది. ఆ జీ. ఒ. ను మీరు కూడా అమలుజరపకండి అని నేను మనవిజేస్తున్నాను.

10-30 a.m. శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—రాజేశ్వరరావుగారు తానే పాయింట్ ఆఫ్ ఆర్డర్ పేరులో సుప్రీమ్ కోర్టు తీర్పును ఇస్తున్నారు. అది న్యాయం కాదు. ప్రభుత్వం తీసుకొనబోయే చర్యను సుప్రీమ్ కోర్టు రాటిఫై చేస్తుందని చెప్పడం మంచిది కాదు. జడ్జిమెంటు మనమే యివ్వడం మంచిది కాదు. ఆ విధంగా యాంటిసిపేట్ చేయడం మంచిది కాదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—మనము చేసే దానిని ఉపయోగించుకుని సుప్రీమ్ కోర్టు అంగీకరిస్తుందని నేను మొదలే జడ్జిమెంటు యివ్వడం కాదు. రూల్ మేకింగ్ అథారిటీ స్టేటు గవర్నమెంటు. స్టేటు గవర్నమెంటు యొక్క రూల్స్‌ని ఇంటర్‌ప్రెట్ చేసే బాధ్యత హైకోర్టుకు, సుప్రీమ్‌కోర్టుకు వుంది రాష్ట్రప్రభుత్వం చేస్తున్నదానిని కోర్టు పూర్తిగా అర్థము చేసుకొని రూల్‌ని సవరించుకొంటే సవరించుకొన్నారని అట్లాగే అమలు చేస్తారు. సుప్రీమ్ కోర్టు తీర్పును చెప్పడం లేదు. లీగల్ పొజిషన్ చెబుతున్నాను. మంత్రిగారికి తెలియక కాదు. రిట్రోస్పెక్టివ్ ఎఫెక్ట్ చేయడం వల్ల వందలకొలది ఉద్యోగులకు అన్యాయం జరుగుతోంది. కాబట్టి కాబినెట్ ముందు పెట్టి పునర్విచారణ చేస్తారా?

శ్రీ కె. హరీశ్వరరెడ్డి :—1980లో అమెండ్‌మెంట్ తీసుకువచ్చారు. 1981 నుంచి అమలు చేసేదానిని హైకోర్టు కొట్టివేసింది. ఇప్పుడు సుప్రీమ్ కోర్టులో వుంది. అమెండ్‌మెంట్ ఏమీ వేయలేదంటున్నారు. మంత్రిగారు

ఆలోచించి 1980లో అమెండ్‌మెంట్ తెచ్చిననాటినుంచే అమలు చేయాలి. 26 మంది వల్ల 350 మందికి నష్టము జరుగుతోంది. రాష్ట్రము మొత్తంమీద 350 మందికి నష్టం కాకుండా 1980 నుంచే అమెండ్‌మెంటు అమలు అయ్యే విధంగా కావాలి. ఈ జి.ఓ. ని ఇంత తొందరగా చేయవలసిన అవసరం ఏమి వచ్చింది?

శ్రీ బి. వెంకటేశ్వరరావు :—ఈ ప్రశ్నమీద చాలా వాదోపవాదాలు జరిగాయి. సీనియర్ సభ్యుడు సోదాహరణంగా చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సర్వం సహాధికారం కలిగినది. ఈ 20 సంవత్సరాలలోపల అనేక మంది రిటైర్ అయినారని మంత్రిగారు చెప్పారు. గత ప్రభుత్వం చేసిన తప్పును ఈ ప్రభుత్వం చేయాలనేది లేదు. మానవతా దృష్ట్యా సాంఘిక న్యాయాన్ని దృష్టిలో పెట్టుకొని దీనిని మార్చుకునే పరిస్థితిని మంత్రివర్గం ఆలోచించాలి. దీనివల్ల వచ్చే అనర్థాలనుంచి అనేకమందిని బయట పడేయాలి. గత ప్రభుత్వం చేసింది కాబట్టి మక్కీకి మక్కీ అమలు చేస్తామనే పద్ధతిలో కాకుండా వెనుకకు పోయి అమలుపరిచే పద్ధతి కాకుండా ఈ జి.ఓ. ని తెచ్చిన దగ్గర నుంచి అమలుపరిచేరకంగా ఆలోచించాలని మనవిచేస్తున్నాను. ఏ పరిస్థితులలోను గత ప్రభుత్వం చేసినది ఈ ప్రభుత్వం చేయకుండా వుంటామనే హామీని యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ సి. ఆనందరావు (కరీంనగర్) :—సీనియారిటీ ఏ పద్ధతిలో లెక్క పెట్టాలనేదానికి రూల్స్ ఉన్నాయి. Seniority has to be reckoned from the date of service that counts for probation purpose. అని జనరల్‌గా అన్ని సర్వీసెస్‌లో వుంది. దానికి భిన్నంగా కన్‌ఫర్మేషన్ డేట్ అని వేరే పద్ధతిలో పెడుతున్నాము. అది ఆలోచిస్తామన్నారు. రెండవది స్టేట్ రీ ఆర్గనైజేషన్ ప్రకారం 1956 కి ముందున్న తెలంగాణా ఉద్యోగుల సర్వీస్ కండిషన్స్ ఎఫెక్ట్ అయితే తప్పకుండా కేంద్ర ప్రభుత్వ అప్రూవల్ అవసరం వస్తుంది. తెలంగాణా ఉద్యోగులలో 1956 కి ముందు అపాయింట్ అయిన వారు వున్నారు. దీని దృష్టిలో ఉంచుకోవాలి. 1961 నుంచి అమలు కావాలని 1986లో ప్రయత్నం చేస్తున్నారు. 1961 నుంచి రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ యివ్వాలనే రూలును ఛాలెంజ్ చేస్తున్న వారికి అమలుచేయకుండా చేస్తామన్నప్పుడు 300 మంది సుప్రీమ్ కోర్టులో రిట్ వేస్తే అదే ఆర్డరు తీసుకో వచ్చును. అటువంటి ఆర్డరు తీసుకోవలసిన అవసరం లేకుండా సుప్రీమ్ కోర్టు తీర్పు వరకు వేచి వుండవచ్చు. సుప్రీమ్ కోర్టు తీర్పు 2 సంవత్సరాలలో రావచ్చు. అంతవరకు వేచి వుండక 20 సంవత్సరాల రికార్డు తిరగవేసి సుప్రీమ్ కోర్టుకు పంపి తీర్పు వచ్చే వరకు వుంటామనడం సరియైనదికాదు. సుప్రీమ్ కోర్టు నిర్ణయమయ్యేవరకు ఇట్లా ఉంచుతారా ?

శ్రీ నాయని నరసింహారెడ్డి (ముషీరాబాద్):—ఈ సమస్య 26 దా 80దా అనేది కాదు. తెలంగాణా వారికి ప్రధాన సమస్య. చాలుసార్లు తెలంగాణా వారికి అన్యాయం జరుగుతూ వచ్చింది. ఒక వైపున హైకోర్టులో 1980 ఆర్డరుకు వ్యతిరేకముగా వాదన చేసి రెండు అఫిడవిట్స్ సబ్మిట్ చేసి ప్రభుత్వం గెలిచిన తరువాత దానికి భిన్నంగా అమలుచేయడం న్యాయ విరుద్ధము.

శ్రీనివాసులురెడ్డిగారు అనుభవజ్ఞులు. ఎందుకు ఈ విధంగా చేస్తున్నారు? ఏమి ఇన్‌ఫ్లూయన్స్ వుందో తెలియదు. ఆనందరావుగారు చెప్పినట్లు సుప్రీమ్ కోర్టులో పెండింగ్‌గా వుంది. అది ఫైనలైజేషన్ అయ్యేవరకు పెండింగ్‌లో పెట్టి తెలంగాణా ఉద్యోగులు ఎఫెక్ట్ కాకుండా ఆలోచించాలి. ఇప్పటికీ తెలంగాణా వారికి అన్యాయం చేస్తున్నారనే అపవాదు వస్తోంది. 28 సంవత్సరాల తరువాత రిట్రాస్పెక్టివ్ ఎఫెక్టు యివ్వడం నేచురల్ జస్టిస్‌కి విరుద్ధమని చెప్పి కోర్టు తీర్పు వచ్చిన తరువాత దానికి భిన్నంగా చేయడం న్యాయం కాదు. సుప్రీమ్ కోర్టులో ఫైనలైజేషన్ అయ్యేవరకు పెండింగ్‌లో ఉంచాలి.

శ్రీ బి. బాల్‌రెడ్డి :—చెన్నారెడ్డి గారి మంత్రివర్గములో నెల్లూరుకు చెందిన జనార్ధనరెడ్డిగారు మంత్రిగా వుండిరి. తెలుగుదేశం ప్రభుత్వంలో అదే జిల్లాకు చెందిన శ్రీనివాసులురెడ్డిగారు రెవెన్యూ మంత్రిగా వున్నారు. భేదాభిప్రాయం లేదు ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం, ఈ నాడు తెలుగుదేశం ప్రభుత్వం 1980 లో అమెండ్‌మెంట్ చేసిన దానిని 1961 నుంచి అమలు చేయడంలో న్యాయం వుందా? సుప్రీమ్ కోర్టులో తేలలేదు. ఇవన్నీ కూలంకషముగా పరిశీలించకుండా డిసెంబరు 1986 లో ఈ రూలును అమలుచేయ వలసినదని ముఖ్యమంత్రిగారు ఆదేశించారా? పరిశీలించిన తరువాత ఆదేశించారా? ముఖ్యమంత్రిగారి ఆదేశాన్ని అనుసరించి దీనివల్ల ఎఫెక్టు అయ్యేవారికి నోటీసు యివ్వకుండా సర్వీస్ కమీషన్ ఆమోదం పొందడానికి పంపారా? ఈ రూలును తీసివేయవలసినదని సెక్రటరీస్ కమిటీ రికమెండ్ చేసినా ప్రభుత్వం ఈ రూలును అమలుచేయడానికి ప్రయత్నం చేయడంలో కారణ మేమిటి? ఈ విషయాన్ని పరిశీలించడానికి ఈ రూలుకు సంబంధించినది సభ ముందు ఉంచగలరా?

10-40 a.m. శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ఇప్పుడు సుప్రీంకోర్టులో తేలవలసినవి రెండు అంశాలు. ఒకటి రెట్రాస్పెక్టివ్ విషయం. రెండవది వెలిడిటి ఆఫ్ ఎమెండ్‌మెంట్‌టు 4 ఇ. విషయం. ఈ రెండు విషయాలూ అక్కడ తేలాలి. అంతకుముందు సుప్రీమ్ కోర్టు జడ్జిమెంటు యిబ్బంది కదా అని సభ్యులన్నారు. సివిల్ అప్పీలు సుప్రీంకోర్టులో వుంది. అక్కడ వారు తేలుస్తారు. సుప్రీంకోర్టు దానిమీద జడ్జిమెంటు యిస్తుంది. రాజేశ్వరరావుగారు రూల్ మేకింగ్ అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి వుందికదా, మీరు 4 ఇ. ఎమెండ్ చేశారు కాబట్టి అందువల్ల ఇబ్బంది లేదు, మీకు వున్న అధికార పరిధిలో వుంది కనుక సుప్రీంకోర్టు ఆమోదిస్తుంది అని చెప్పారు. ఆమోదిస్తుంది కదా అని ఆమోదించడానికి అవకాశం లేదు. రూల్ మేకింగ్ అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి వున్నా రూల్స్ తయారుచేసేటప్పుడు రాజ్యాంగ బద్ధంగా వున్నదా, చట్టానికి అనుగుణ్యంగా వున్నవా, నాచురల్ జస్టిస్‌కు అనుకూలంగా వున్నదా లేదా అని సుప్రీంకోర్టు చూసి నిర్ణయిస్తుంది కాని రూల్‌మేకింగ్ పవర్ వుంది కాబట్టి ఆమోదిస్తుందనే ప్రశ్న లేదు. ఏ ప్రభుత్వానికి అయినా సుప్రీంకోర్టు జడ్జిమెంటు శిరోధార్యం.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—మరి హైకోర్టు నిర్ణయం ఎందుకు శిరోధార్యం కాలేదు ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—80 లో చేసిన దాని మీద 33 ఆఫ్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్ అమలులో లేవు. . . .

శ్రీ నాయని నరసింహారెడ్డి :—దీనికి భిన్నంగా మీరు హైకోర్టులో ఆర్గ్యూ చేశారు కదా.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—నేను 80 కి ముందు విషయం మాట్లాడుతున్నాను. 80 లో ఎమెండ్‌మెంట్ వచ్చింది. ఎమెండ్‌మెంట్ వచ్చిన తరువాత ఏ కోర్టూ దానిని కొట్టివేయలేదు. స్టే చేయలేదు. ఇప్పుడు సుప్రీంకోర్టులో సివిల్ అప్పీలు పెండింగ్‌లో వుంది. అక్కడ నుండి ఏ జడ్జిమెంటు వచ్చినా అమలుచేయటానికి మేము సిద్ధంగా వుంటాము. రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టు విషయంలో కాని, వాలిడిటి విషయంలో కాని, ఎమెండ్‌మెంట్ ప్రాపర్‌గా వున్నదా లేదా అన్న విషయంలో కాని, ఎమెండ్‌మెంట్ చెల్లుతుందా లేదా అన్న విషయంలో గాని సుప్రీంకోర్టు జడ్జిమెంటు రావాలి. అది వచ్చేవరకూ స్టే ఇవ్వలేదు. స్టే యివ్వలేదు కాబట్టి అమలుచేసే అవకాశానికి అడ్డం లేదు అని అడ్వకేటు జనరల్‌గారు చెప్పారు. 33 ఆఫ్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్ ఈనాడు అమలులో లేవు. 4 ఇ. ఎమెండ్ చేసినతరువాత అది ఎగ్జిస్టెన్స్‌లోకి వచ్చింది. అది అమలులోకి వచ్చినట్లు లెక్కలోకి వచ్చింది. 1-11-56 కు ముందు వున్న ఉద్యోగులకు దెబ్బ తగలకుండా చూడాలని ఆనందరావుగారు తెలిపారు. అప్పుడున్న ప్రమోటి డెప్యూటీ తహసిల్దార్లు, తెలంగాణాలో వున్న వారందరకూ, ప్రొబేషనరి డెప్యూటి తహసిల్దార్ల కన్నా పైన వున్నవారు, 1-11-56 కు ముందు, సీనియారిటికి పైన వున్నవారికి ఇబ్బంది లేకుండా చేయవచ్చునని సి.ఎల్.ఆర్. గారు క్లారిఫై చేశారు తెలంగాణావారికి ద్రోహం చేసే ప్రశ్న లేదు, తెలంగాణా వేరు, ఆంధ్రా వేరు అనే ప్రశ్న లేదని నరశింహారెడ్డిగారికి మనవిచేస్తున్నాను. ఈనాటికి కూడా ఇంప్లిమెంట్ చేయలేదు. సి.ఎల్.ఆర్. ను ప్రతిపాదనలు అడిగాము. కొన్ని వచ్చాయి. వచ్చిన వాటికి నోటీసులు ఇవ్వడం జరుగుతుంది. వారికి కావలసిన అవకాశాలు ఇవ్వడం జరుగుతుంది. ఏ పరిస్థితిలో కూడా ఒక సెక్షన్ ఆఫ్ ఎంప్లాయీస్‌కు ద్రోహం చేయాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదు. ఇవన్నీ క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుంది, ఎవరికి ఇబ్బంది కలుగని విధంగా, ఏ విధంగా తయారుచేస్తే బాగుంటుందని ఆలోచించి ఎవరికి ఇన్‌జస్టిస్ జరగకుండా చూస్తామని, నోటీసు ఇచ్చే ఏర్పాటు చేయడం జరుగుతుందని, జి.ఎ.డి. సర్వీస్ కమీషన్ వారి అభిప్రాయాలు సేకరించామని, వాటిని దృష్టిలో పెట్టుకొని న్యాయం చేయడానికి ప్రయత్నిస్తాము తప్ప ఒక సెక్షన్ ఆఫ్ ఎంప్లాయీస్‌కు ద్రోహం, ఒక సెక్షన్ ఆఫ్ ఎంప్లాయీస్‌కు ఫేవరిటిజం చూపడం జరగదని, అలాంటి ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి) :— మంత్రిగారు సకారాత్మకంగా సమాధానం చెప్పినప్పటికీ వారి అంతరాత్మలో ఏమి వున్నదో నాకు తెలియదు, సిక్స్‌పాయింట్ ఫార్ములా వర్తిస్తుందో లేదో తెలియదన్నారు, అది చాలు ఇది అమలు కాకుండా వుండటానికి. ఇకముందు అభిప్రాయభేదాలు కలుగకుండా వుండటానికి సభ ముందు సంబంధిత ఫయిల్‌ను పెట్టమనండి. లేదా సభా కమిటీని వేయమనండి.

మిస్టర్ స్పీకర్ :— ఇంకా పరిశీలనలో వుంది, న్యాయం చేస్తామని అంటున్నారు కదా.

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు :— ఒక దానిలో అమలులో వుందంటున్నారు. కొన్ని వందల మందిని బలి చేయటానికి సిద్ధంగా వున్నారు ..

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— నేను హామీ ఇవ్వగలను వీలైనంతవరకూ ఎవరికి ఇబ్బంది లేకుండా సానుభూతితో పరిశీలించడం జరుగుతుంది అని కాని ఫయిల్ ఇక్కడకు తేవడానికి వీలులేదు, హౌస్ కమిటీ అసలే వద్దు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— సుప్రీంకోర్టులో పెండింగ్‌లో వుండగా ఆ ప్రభుత్వం జి.వో. ఇచ్చింది. ఇప్పుడు తీర్పు రానివ్వండి అంటున్నారు. ఆ.జి.వో.ను ఉపసంహరించుకోటానికి సుప్రీంకోర్టు ఎలా అడ్డు వస్తుంది? అన్ని కేటగిరి సర్వీసులకు ఒక పద్ధతి రూపొందించటానికి ఆలోచిస్తాము.పరిశీలిస్తాము అనిఅంటున్నారు.
10-50 a.m. మీరు గమనించండి, 28 ఏండ్లు వెనక్కుపోయి అమలు జరిపితే ఎట్లా వుంటుందో ఆలోచించండి. దాని గురించి, మంత్రిగారు అన్యాయం జరగకుండా పరిశీలిస్తామంటున్నారు, చేస్తామనడం లేదు. అన్యాయం జరగకుండా పరిశీలిస్తాము, నోటీసులు యిస్తామంటున్నారు, మాటల జగ్లరీగా వుంది. 28 సంవత్సరాలు వెనక్కుపోయి ఆలోచించే పద్ధతి కంటే ఆ జి.ఓ. ను ఉపసంహరించుకుంటే మంచిదని చెబుతున్నాను. ఆ బ్లాకు జి.ఓ.ను బ్లాకుగా అమలు జరపకూడదు. మీకు ఉపసంహరించుకునే అధికారం వుంది. అది చేయండి.

శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్ నగర్) :— వాస్తవంగా నర్సింహా రెడ్డిగారు లేవనెత్తింది, మంత్రిగారు చాకచక్యంగా అనుభవపూర్వకంగా దాటవేశారు తెలంగాణ తెలంగాణ అని. మంత్రిగారికి సభాముఖంగా ఒక సూటి ప్రశ్న వేస్తున్నాను. ఈ రూలు క్రింద ఏదైతే రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ యిస్తున్నారో దానివల్ల తెలంగాణ ప్రాంతానికి చెందిన డైరక్ట్ రిక్రూటెడ్ డిప్యూటీ తహసిల్దార్లకు ఎటువంటి లాభం వుందో చెప్పమనండి. రెండవది, కేవలం 28 మందికి ఆంధ్ర ప్రాంతములో వున్నటువంటి వారికి దీనివల్ల ప్రయోజనం కలుగుతుంది. అది వాస్తవమా కాదా? ఇలాంటి డిఫెక్టివ్‌గా వున్నదానిని తెచ్చి తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరగడం లేదని మంత్రిగారు చెప్పారు. అంటే సభను తప్పుదోవ పట్టిస్తున్నారా లేకపోతే మాపైన అపనింద వేయడానికి చేస్తున్నారా? దీనిలో క్లియరుగా కనబడుతున్నది తెలంగాణ సర్వీసెస్‌కు అన్యాయం దీని అమలు ద్వారా జరుగుతుంది అని. 6 పాయింటు ఫార్ములాను ఉల్లంఘించి ప్రభుత్వం

యిన్ని సంవత్సరాలు ఆగింది. తప్పు వుందని ముందు చేసిన ఎన్ని జి.ఓ. లను ప్రక్కకు పెట్టలేదు. భాస్కరరావు ప్రభుత్వం యిచ్చిన జి.ఓ. లను వెంటనే రద్దు చేయలేదా? చెన్నారెడ్డిగారు చేసిన జి.ఓ. లో తప్పు వుంటే ఎందుకు రద్దు చేయలేదు? ఆరు సంవత్సరాలు ఎందుకు ఆగారు? సుప్రీంకోర్టులో వున్నటువంటిది బయటకు వచ్చేదాకా ఆగకుండా 31 డిశంబరు నాడు హడావిడిగా నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఎందుకు వచ్చింది? పెద్దలు చెప్పినట్లుగా దీనిని పెండింగ్ లో పెట్టి అమలు చేయకుండా న్యాయం చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్:— అధ్యక్షా, మేము అడిగిన దానికి సరైన సమాధానం రాలేదు. మా కోరిక ఒకటే. 26 మందికి మాత్రం లాభం జరుగుతుందని మంత్రిగారు చెప్పారు. రాష్ట్రవ్యాపితంగా 350 మంది ఎఫెక్ట్ అవుతున్నారు. 26 మంది కొరకు 350 మందిని బాధపెట్టడం తప్పు. ఇంతకుముందు బాగారెడ్డి గారు చెప్పినట్లు సుప్రీంకోర్టు జడ్జిమెంటులోని రిలవెంట్ పోర్షన్ నాలుగు లైన్లు చదువుతాను. "The Legislature cannot legislate to-day with reference to a situation that obtained 20 years ago and ignore the Constitutional right accrued in the course of the 20 years. That would be most arbitrary, unreasonable and negation of history." ఇంత క్లియరుగా సుప్రీం కోర్టు జడ్జిమెంటు వచ్చిన తరువాత ఆ జడ్జిమెంటును కన్సిడరేషనులోకి తీసుకొని అమలు చేయాలనుకున్నప్పుడు 80 నుండి చేయండి, అభ్యంతరం లేదు. కాని 80 లో చేసిన జి.ఓ. ను 61 నుండి చేస్తామంటున్నారు. 26 సంవత్సరాలు గడిచిపోయింది. కొంత మంది రిటైర్ అయిపోయారు, కొంత మంది చనిపోయారు. వారి నుండి డబ్బు రికవరీ వుంటుందా? మంత్రిగారిని స్పెసిఫిక్ గా అడుగుతున్నాను. సుప్రీంకోర్టు నుండి డిసిషను వచ్చేవరకు దీనిని ఆపడానికి ప్రయత్నం చేస్తారా? 26 మందికి నోటీసు ఇస్తామంటారు నోటీసు తీసుకున్న ప్రతివారు కోర్టుకు పోతారు. ఉద్యోగులను కోర్టు చుట్టూ త్రిప్పడం భావ్యం కాదని ఆనందరావు గారు చెప్పారు. దానిని ఎవాయిడ్ చేయ్యడానికి సుప్రీంకోర్టు డిసిషను వచ్చేవరకు ఆపుతారా లేదా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—కొత్త పాయింటు వారు చెప్పలేదు, నేను చెప్పేదానికి ఏమీ లేదు, రిపిటేషను తప్ప తెలంగాణా వారికి ఎఫెక్ట్ అవుతుందని గౌరవసభ్యులు నరేంద్రగారు అంటున్నారు. ప్రమోటీ డిప్యూటీ తహసిల్దారకు యిబ్బందులు వస్తాయనే సమస్య మీదే యిప్పుడు గౌరవసభ్యులు వేసిన ప్రశ్న. ఆంధ్ర రీజియన్ లో కొంత మంది ప్రమోటీ డిప్యూటీ తహసిల్దార్ల కొరకు చేశారనే ఆరోపణ చేశారు. ఒకవైపు అంటున్నారు, తెలంగాణ ఎంప్లాయిస్ కు యిబ్బంది కలగ జేయడానికి చేశారంటున్నారు. అది సమన్వయం కుదరడం లేదు. ఏ పరిస్థితులలో కూడ తెలంగాణాలో వున్నటువంటి ప్రమోటీ డిప్యూటీ తహసిల్దార్లకు యిబ్బంది కలగడం లేదనే అభిప్రాయాన్ని సి.ఎల్.ఆర్. వెలిబుచ్చారని యింతకుముందు మనవి చేశాను. వారు ప్రొబేషనరీ డిప్యూటీ తహసిల్దార్లపైన వున్నారు. Almost all promotee Deputy Tahsildars in Telengana area అని కూడా సి.ఎల్.ఆర్. అభిప్రాయం వెలిబుచ్చినట్లు కూడ మనవిచేశాను. అంతేగాకుండా ప్రి 1-11-56 తెలంగాణ ఎంప్లాయిస్ కన్నా కూడ వారు పైనే

వున్నారు. అందువల్ల వారికి వచ్చినటువంటి యిబ్బంది లేదు. తెలంగాణాలోని ప్రమోటీ డిప్యూటీ తహసిల్దార్లకు యిబ్బంది లేదని, యించుమించుగా వారికి యిబ్బంది కలగకుండా వుంటుందని సి.ఎల్.ఆర్. అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఎందుకైనా మళ్ళీ కూడా సి. ఎల్. ఆర్.తో క్లారిఫై చేస్తానని చెబుతున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర :—డైరెక్టు రిక్రూట్ సంగతి ఏమిటి ?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి :—డైరెక్టు రిక్రూటెడ్ సంగతే ఇప్పుడు మాట్లాడుతున్నది. వారికే బెనిఫిట్ వచ్చింది యీ అమెండుమెంటు వల్ల అంటే మళ్ళీ డైరెక్టు రిక్రూటెడ్ సంగతి ఏమిటి అంటే - వివరాలు సేకరిస్తున్నారు - అది వస్తుంది, తెలంగాణ లిస్టును తొందరగా పంపించమని చెప్పాము. సి.ఎల్.ఆర్.ను వెంటనే పంపించమన్నాము. ఆంధ్ర రీజియన్‌లో 26 మందికి బెనిఫిట్ వచ్చింది అనేది వుంటే తెలంగాణ రీజియన్‌లో ఏమైనా వుంటే పంపించుమని చెప్పాము ఉంటే పంపించే ఏర్పాటు చేస్తారు. ఏ పరిస్థితులలో కూడ యిది తెలంగాణాకు ప్రత్యేకంగా అమలుజరిగే అమెండుమెంటు కాదు. తెలంగాణాలో వున్నటువంటి ఏ ఎంప్లాయికి అయినా ఆంధ్ర ఎంప్లాయికి ఏమి జరుగుతుందో అదే జరుగుతుంది. అందువల్ల డైరక్టు రిక్రూటెడ్ ఎంతమందికి ఏ విధంగా ఏ ప్లేస్‌లో సీనియారిటీ ఫిక్స్ చేయాలి అనేది సి.ఎల్.ఆర్. పంపిస్తారు, దానినిబట్టి ఎవరైతే ఎఫెక్టెడ్ పార్టీస్ అనుకుంటున్నారో వారికి నోటీసులు యిచ్చి ఎట్లా న్యాయం చేయాలనేది పరిశీలిస్తాము. పోతే 350 మంది డిప్యూటీ తహసిల్దార్లు ఎఫెక్టు అవుతారు అంటున్నారు. ఏ పరిస్థితులలోను అంత మంది ఉండరు. చాలా కొద్ది మంది వుంటారు. ఏమైనా యిది రెట్రాస్పెక్టివ్‌గా యివ్వకూడదు అంటున్నారు. అది కూడా సుప్రీంకోర్టులో తేలుతుంది. ఈ అమెండెడ్ రూలు న్యాయబద్ధంగా వుందా లేదా అనేది కూడ తేలుతుంది. ఏ పరిస్థితులలోను ఒక సెక్షను ఆఫ్ ఎంప్లాయిస్‌కు ద్రోహం జరుగకుండా చూడడానికి అన్ని విధాల ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి :—మేము అడిగిన దానికి సమాధానం లేదు. గవర్నమెంట్ స్టాండ్ కరక్ట్ వుంది. వారు యిచ్చినటువంటిది కరక్టు కాదనేది ఎప్పుడు వచ్చింది ? ఇక్కడ హైకోర్టు యిచ్చినటువంటిదానిని ఎందుకు యాక్సెప్టు చేయడం లేదు. హైకోర్టు ఫేవరబుల్‌గా యిచ్చిన తరువాత ప్రభుత్వానికి వ్యతిరేకంగా వున్నవారు సుప్రీంకోర్టులో కేసు వేశారా లేదా ? వేసినప్పుడు తప్పు అని చెప్పి మీరు ఎఫిడవిట్ ఫైలు చేశారా లేదా ? ఎఫిడవిట్ ఫైలు చేసినదానికి వ్యతిరేకంగా 4 (ఇ)ను అమెండు చేయవలసిన అవసరం ఎందుకు వచ్చింది ? అప్పుడు వున్నటువంటి లంచగొండి ప్రభుత్వం చేసిన దానిని యీ ప్రభుత్వం ఎందుకు పూనుకుంటున్నదని అడుగుతున్నాను. దానికి సమాధానం చెప్పమనండి.

(ఇంటరప్షన్స్)

డాక్టర్ యం. వి. మైసూరా రెడ్డి (కమలాపురం) :—అధ్యక్షా, వారు ఆ పదం విత్‌డ్రా చేసుకోవాలి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—విత్‌డ్రా చేసుకుంటున్నాను. అధ్యక్షా, హైకోర్టు ఏమి జడ్జిమెంటు ఇచ్చింది, దానికి వ్యతిరేకంగా అవతలివారు సుప్రీమ్ కోర్టుకుపోతే మీరు సుప్రీం కోర్టులో ఎఫిడవిట్ ఏమని వేసారు ? 11-00 a.m.

మిస్టరు స్పీకరు :—అది మంత్రిగారు ఒప్పుకోనడం జరిగింది, దానిలో యాంబిగ్యుయిటీ ఏమీ లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—హైకోర్టు జడ్జిమెంటు ఇచ్చిందా లేదా ? మేము అడిగినదానికి మంత్రిగారు సరైన జవాబు చెప్పడం లేదు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—గౌరవసభ్యులు చెప్పిన అన్ని విషయాలు దృష్టిలో పెట్టుకొని సానుభూతితో పరిశీలించడం జరుగుతుంది. శ్రీ ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ మా ప్రభుత్వం లంచగొండి ప్రభుత్వం కాదని చెప్పారు, వారికి చాలా థ్యాంక్సు చెబుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—నేను అడిగినదానికి సమాధానం రాలేదు.

Mr. Speaker :—What the Hon'ble Minister wanted to say, he has stated. You have expressed your views. నిన్న బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో ఒక నిర్ణయం తీసుకోనడం జరిగింది. As per the Business Advisory Committee's decision, I am postponing the remaining business of calling attentions, 304 matters, etc., to tomorrow because it is 11.00 a.m. now. ఇప్పుడు మిగిలిన 304, కాలింగు అటెన్షన్సు రేపటికి పోస్టుపోన్ చేస్తున్నాను. Now, I am adjourning the House for the Tea break.

(The House, then adjourned at 11-10 a.m. for Tea-break.)

The House reassembled at 11-20 a.m.

(Mr. Speaker in the Chair).

## BUSINESS OF THE HOUSE

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, ఒక మనవి-ఇవాళ్ల దేశ వ్యాప్తంగా పబ్లిక్ సెక్టార్ కార్మికులు, పబ్లిక్ సెక్టార్ ప్రాధాన్యత తగ్గించ కూడదని కోరుతూ సమ్మె చేస్తున్నారు. అందులో అన్ని పార్టీలు, తెలుగు దేశం కార్మిక నాయకులు కూడా పాల్గొంటున్నారు. వారి మీద లాఠీ చార్జి చేయడం, గందరగోళ పర్చడం, అరెస్టులు చేయడం జరుగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం-తమ పార్టీ వారు అందులో భాగస్వాములుగా ఉన్నప్పటికీ-కేంద్ర కార్మిక విధానానికి వ్యతిరేకంగా, ప్రశాంతంగా ఆందోళన జరుగుతుంటే-అరెస్టు చేయడం, దమనకాండ జరపడం జరుగుతున్నది. ఇలా ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదు. ఈ ప్రభుత్వ విధానాన్ని నేను పూర్తిగా ఖండిస్తున్నాను, ఎందుకు అరెస్టులు చేశారు ప్రభుత్వం సమాధానం చెప్పాలి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:-అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ సెక్టార్ యెడల సవతి తల్లి ప్రేమ ప్రకటిస్తుంటే దానికి వ్యతిరేకంగా మొత్తం దేశవ్యాప్తంగా

నిరసన తెల్పాలని కార్మికులు తీసుకున్న నిర్ణయాన్ని ఈ ప్రభుత్వ పార్టీకి సంబంధించిన కార్మిక సంఘాలు కూడా సమర్థిస్తున్నప్పటికీ నిన్న హెచ్.ఎమ్.టి. కార్మికులు పది మందిని, కార్మిక సంఘ అధ్యక్షుణ్ణి, కార్యదర్శిని, హెచ్.ఎ.ఎల్. కార్మికులను, ఐ.సి.ఐ.ఎల్. కార్మికులను, ఇలా అన్ని యూనియన్ల వారిని నిర్బంధిస్తూ, మొత్తం ఫ్యాక్టరీలను పోలీసులకు అప్పగించి, నిన్నటి నుంచి దమనకాండ సాగిస్తున్నారు. కార్మికులు నిరసన తెలిపే పరిస్థితి కూడా ఉంది. ఇంక ప్రజాస్వామ్యం ఎక్కడ ఉందో తెలియడం లేదు.

మిస్టర్ స్పీకర్ :—ఈ విషయంలో ప్రభుత్వాన్ని ఒక ప్రకటన చేయమని కోరుతున్నాను.

శ్రీ నాయని నరసింహారెడ్డి:—అధ్యక్షా, దేశం మొత్తంమీద పబ్లిక్ సెక్టార్‌లో పని చేసే కార్మికులు, ఎల్. ఐ. సి. వారు, బ్యాంకుల వారు అందరూ పబ్లిక్ సెక్టారులో కేంద్ర ప్రభుత్వ లైసెన్సింగ్ విధానానికి నిరసన తెలుపుతూ ఈ రోజు సమ్మె చేస్తున్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన టి. ఎన్. టి. యు. సి. కూడా పాల్గొంటున్నది. రాత్రినుంచీ పరిశ్రమల నుంచి కార్మికులు రాకుండాచేసి, కార్మికుల మీద దౌర్జన్యాలు జరుపబడుతున్న విధానాన్ని ఈ ప్రభుత్వం సమర్థించడం బాగా లేదు. కార్మికుల మీద లాఠీ చార్జి చేయడం బాగా లేదు. ఐ. సి. ఐ. ఎల్., ప్రాగా టూల్స్ కార్మిక సంఘాల సెక్రటరీని ఇతర నాయకులను అరెస్టు చేయడం జరిగింది. దీని పై ప్రభుత్వం ఒక ప్రకటన చేసి అరెస్టు అయిన వారిని విడుదల చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— టి. ఎన్. టి. యు. సి. వారిని కూడా అరెస్టు చేశారు.

మిస్టర్ స్పీకర్ :— వారు ఎగ్జంప్షనా ?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్షా, ప్రభుత్వ నిరంకుశ విధానాల వల్ల నిరసన తెలిపే హక్కు కార్మికులకు ఉంది. ఆ హక్కు తీసివేసే ప్రయత్నం ఈ ప్రభుత్వానికి తగదు.

శ్రీ మహమ్మద్ రజబలీ :— ప్రభుత్వం నుంచి ఈ విషయంలో ఒక స్టేట్‌మెంట్ రావాలి — అరెస్టు చేసిన వారిని విడుదల చేస్తామని చెప్పాలి.

శ్రీ ఎమ్. రామకృష్ణారావు :— సేవ్ పబ్లిక్ సెక్టార్ అంటూ సదస్సు జరిపినప్పుడు ముఖ్యమంత్రి కూడా వచ్చి ఆ సదస్సులో పాల్గొన్నారు. పబ్లిక్ సెక్టార్ ఈ రోజు ప్రమాదంలో ఉంది. నరసింహమూర్తి అనే డి. ఎస్. పి. బి.హెచ్.యి.ఎల్., హెచ్.ఎ.ఎల్. కార్మికుల మీద లాఠీ చార్జి చేసి దారుణంగా వ్యవహరిస్తున్నాడు.

Mr. Speaker :—I am directing the Minister so make a statement in the House tomorrow. Mr. Sreenivasul Reddy, please see that a statement is made tomorrow on this issuse and see that the arrested leaders may also be released.

## PAPERS LAID ON THE TABLE

Mr. Speaker :—All the Papers that are to be placed on the Table are deemed to have been placed on the Table of the House,

re: 30th Annual Report of the Andhra Pradesh State Financial Corporation.

A copy of the 30th Annual Report of the Andhra Pradesh State Financial Corporation for the year 1985-86, as required under section 38 (3) of the State Financial Corporation Act, 1951.

re: Audit report on the Andhra Pradesh State Financial Corporation for the year 1984-85.

A copy of the Audit Report on the Andhra Pradesh State Financial Corporation for the year 1984-85 as required under section 37 (7) of the State Financial Corporation Act, 1951.

re: 42nd Annual Report of the Praga Tools Limited for 1985-86.

A copy of the 42nd Annual Report of the Praga Tools Limited for 1985-86 as required under section 619-A (2) of the Indian Companies Act, 1956.

re: Rules made under Section 217 of the Andhra Pradesh Gram Panchayat Act. 1964.

Copies of the following notifications with which certain rules have been made as required under sub-section (5) of section 217 of the Andhra Pradesh Gram Panchayats Act, 1964.

| S.No. | G.O.Ms.No. & Date. | Date of Publication in the Andhra Pradesh Gazette. |
|---|---|---|
| 1. | G.O.Ms.No. 611, P.R. & R.D., (Elec. III) Dept., dated 19-12-1986. | 22-12-1986. |
| 2. | G.O.Ms. No. 612, P.R. & R.D., (Elec. III) Dept., dated 19-12-1986. | 22-12-1986 |

re: Rules made under Sec. 92 of the A. P. Mandal Praja Parishads, Zilla Praja Parishads. Zilla Pranalika, Abhivrudhi Mandals Act, 1986.

Copies of the following notifications with which certain rules have been made, as required under sub-section (2) of section 92 of he Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishads atnd Zilla Pranalika, Abhivrudhi Mandals Act, 1986.

| S.No. | G.O.Ms. No. & Date. | Date of Publication in the Andhra Pradesh Gazette. |
|---|---|---|
| 1. | G.O.Ms.No.606. P.R. & R.D., Dept., dt. 18-12-1986. | 20-12-1986. |
| 2. | G.O.Ms.No. 607, P.R. & R.D., Dept., dt. 18-12-1986. | 20-12-1986. |
| 3. | G.O.Ms.No. 608, P.R. & R.D., Dep.., dt. 18-12-1986. | 20-12-1986. |
| 4. | G.O.Ms.No. 609, P.R. & R.D., Dept., dt. 19-12-1986. | 22-12-1986. |
| 5. | G.O.Ms.No. 610, P.R. & R.D., Dept., dt. 19-12-1986, | 22-12-1986 |
| 6. | G.O.Ms.No. 618, P.R. & R.D., Dept., dt. 24-12-1986. | 22-12-1986 |
| 7. | G.O.Ms.No. 619, P.R. & R.D., Dept., dt. 26-12-1986. | 27-12-1986 |

re: Amendments to Andhra Pradesh Co-operative Societies Rules, 1964.

Copies of notification containing amendments to the Andhra Pradesh Co-operative Societies Rules, 1964 issued in G.O.Ms.No. 257 F & A., dt. 8-5-1986 and G.O.Ms.No. 1072, F & A., dt, 11-7-1986, required under sub-section (2) of section 130 of the Andhra Pradesh Co-operative Societies Act, 1964.

re: Annual Accounts and Audit Report for the years 1979-80 and 1980-81 of the A.P. Agricultural University.

Copies of the Annual Accounts and Audit Report for the years 1979-80 and 1980-81 of the Andhra Pradesh Agricultural University as required under Section 57 of the Andhra Pradesh Agricultural University Act, 1963.

PAPER PLACED ON THE TABLE

A copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 20th January, 1987. (See Appendix).

## BUSINESS OF THE HOUSE

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్షా, సభ ఎడ్జర్న్ కావడానికి ముందు చర్చిస్తున్న విషయంలో — ఇది కేవలం ఆంధ్రలోనే కాదు తెలంగాణాలో ......

(Interruptions)

Mr. Speaker:—I am not allowing.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి :— వారు ఇచ్చినటువంటి జి. ఓ ...

Mr. Speaker :—I do not allow to re-open the issue again.

I have passed on to the next item.

శ్రీ మహమ్మద్ జానీ :— కార్మికులు నిరసన తెలుపుతుంటే పోలీసులు లాఠీ చార్జి చేయడం, అరెస్టు చేయడం మేము కూడా నిరసిస్తున్నాము. ప్రభుత్వం ఒక స్టేట్ మెంట్ ఇవ్వాలి.

Mr. Speaker :—I have already asked the Government to make a statement tomorrow. I have already told that.

శ్రీ సి. నర్సిరెడ్డి :— అధ్యక్షా, పేపర్స్ లెయిడ్ క్రింద 7 వ అయిటమ్‌లో వ్యవసాయ విశ్వవిద్యాలయానికి సంబంధించిన ఏన్యువల్ ఎకౌంట్స్ ఫర్ 1979-80, 1980-81 ఇప్పుడు సభ ముందు పెట్టారు. ఇంత జాప్యం ఎందుకో చెపుతారా ?

మిస్టర్ స్పీకర్ :— బ్యాక్ లాగ్ జరుగుతూనే ఉంది.

శ్రీ నర్సిరెడ్డి :— ఈ సభ ముందు పెట్టడంలో ఉద్దేశం ఏమిటి ? ఆ పర్ పస్ సర్వ్ కావడం లేదు ఇలా ఆలస్యంగా పెట్టడంవల్ల. ఆలస్యానికి కారణాలైనా చెప్పాలి.

Mr. Speaker :—This point can be taken into consideration.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి :— చైర్ ఇంతకుముందు డైరక్షన్ ఇచ్చింది — మళ్లీ సమావేశాలు జరిపే లోపల అవి పెట్టాలని మీరు ఆదేశించారు — మంత్రులు హామీ ఇచ్చారు కూడా. మీకు ఇచ్చిన హామీలనే అమలుపరచక పోతే ఎలా ?

శ్రీ సి. నర్సిరెడ్డి :— ఈ రిపోర్టు టేబుల్ మీద పెట్టడంలో జాప్యం జరిగింది — ఫలానా కారణాల చేత జాప్యం జరిగిందైనా చెప్పాలి కదా — పెట్టి మా బాధ్యత అయిపోయింది అంటే ఎలా ? మీరు ఈ విషయంలో ప్రత్యేకమైన రూలింగ్ ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్ :— ఇదివరకే చెప్పడం జరిగింది. పాతవి పెట్టి ఉపయోగం లేదు — అప్ టుడేట్ చేసి పెట్టాలని చెప్పడం జరిగింది.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి :— కనీసం ఏమైతే పెండింగు ఉన్నాయో ఆ లిస్టు యివ్వమనండి, 11-30 a.m.

Mr. Speaker :— Please note the point and give a reply Mr. Rajagopala Reddy garu. ఎప్పటివో పాత లిస్టులు వస్తున్నాయి. వాటిని అప్ టు డేట్ చేయడానికి. . . .

శ్రీ ఎస్. ఇంద్రసేనా రెడ్డి :— వారిని చెప్పనివ్వండి. .

మిస్టర్ స్పీకర్ :— రాజగోపాలరెడ్డిగారూ, యిది జనరల్ పాలసీ, దీనిని గురించి. . .

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి :— చెప్పనివ్వండి.

Mr. Speaker :— I have already stated that hereafter such delays should not be there.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :—ఆలస్యం అయిన మాట వాస్తవమే. యివన్నీ తొందరగా పెట్టించే దానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ సి. నర్సిరెడ్డి :— ఆలస్యం కావచ్చును. కనీసం దీనికి కారణాలు చెప్పమనండి.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :— ఈ యూనివర్శిటీ విషయం మీరందరికీ తెలుసు. ఆడిట్ రిపోర్టు, అకౌంటెంట్ జనరల్ అందరూ కలిసి ఆడిట్ చేసి అప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. అయినా దాని వేగం వుంటుకోనేటట్లు చేసి తొందరగా పంపిచేటట్లు చేయిస్తాము.

## Government Bills :

### The Andhra Pradesh (Agricultural Produce and Livestock) Market (Amendment) Bill, 1987. (L.A. Bill No. 10 of 1987)

Minister for Small Scale Industries (Sri S. Ramachandra Reddy) :—Sir, I beg to move :

"That the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 1987 be taken into consideration."

(Pause)

Mr. Speaker :—Motion moved.

శ్రీ పి. వెంకటపతి :— ఆ బిల్లులో వారి ఉద్దేశ్యాలు అర్థం కావడం లేదు. దానిని గురించి చెప్పాలి.

శ్రీ ఎస్. రామచంద్రా రెడ్డి :— రైతులు తమ పంటలను లాభసాటిగా గిట్టుబాటైన ధరలకు విక్రయించుకోవడంలో తోడ్పడే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తులు, పశుగణాల) మార్కెట్లు చట్టాన్ని 1966 లో రూపొందించి అమలు చేయడం జరుగుతోంది. మార్కెటింగ్ శాఖ మార్కెట్ కమిటీలను ఏర్పర్చి మార్కెటు యార్డులను గుర్తించడానికి చర్యలు తీసుకుంటోంది. ప్రతి మండల కేంద్రంలోను మార్కెట్ యార్డు స్థాపనకు కృషి జరుగుతోంది.

గత అనేక సంవత్సరాలుగా క్రమబద్ధ మార్కెట్ల తీరుతెన్నులను పరిశీలిస్తే అన్ని సదుపాయాలు గల మార్కెట్ యార్డులను నిర్మించనిదే మార్కెట్ల క్రమబద్ధీకరణ వల్ల ప్రయోజనం ఉండదని తెలుస్తోంది. సకల సదుపాయాలు గల యార్డులు ఉన్నా కూడా వ్యాపారాలు యార్డుల్లో వ్యాపారం చేయడానికి విముఖంగా ఉన్న సందర్భాలు కూడా లేకపోలేదు. వ్యాపార కేంద్రీకరణ ఫలవంతం కాకుండా పోయిన మార్కెట్ యార్డులు రాష్ట్రంలో చాలా ఉన్నాయి. మార్కెట్ల చట్టం, నిబంధనలను ఉల్లంఘించే వారికి ప్రస్తుతం విధించదగిన శిక్ష బహు స్వల్పం కావడం వల్ల వ్యాపారులు సహకరించడం లేదు. కఠిన శిక్షకు అవకాశం లేకపోవడం వల్ల మార్కెటింగ్ కేంద్రీకరణకు, మార్కెట్ రుసుము వసూళ్లకు అనేక అవరోధాలు ఏర్పడుతున్నాయి. మార్కెటు యార్డులు సమర్థవంతంగా పని చేయాలంటే మార్కెట్ల చట్టానికి అనేక సవరణలు అవసరం.

రైతుల ఆర్థిక ప్రయోజనాల దృష్ట్యా మార్కెటింగ్ శాఖ చేసిన ఆరోపణలను మార్కెట్ కమిటీల చైర్మన్లు ఖాతరు చేయని సందర్భాలు కూడా పరిశీలనలోకి వచ్చాయి. ముఖ్యంగా యీ క్రింది కనపరచిన మార్కెటు కమిటీల చైర్మనులు యెన్నో అవకతవకలు చేసిన సందర్భాలు ప్రభుత్వ దృష్టికి వచ్చి ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న రూల్సు ప్రకారం వెంటనే తగిన చర్యలు తీసుకోవడానికి అవకాశం లేదు. ఉదాహరణకు బాపట్ల చైర్మన్ సిబ్బందికి జీతాలు యివ్వకుండా అనేక రకాలయిన యిబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రొద్దుటూరు చైర్మన్ యితర క్రిమినల్ కేసులతో సంబంధం ఉండి జైలు నుంచి చెక్స్ ఆపరేట్ చేయడం, ట్రాన్‌సేక్షన్ చేయడం వగైరా అన్నీ ప్రభుత్వ దృష్టికి వచ్చిన సందర్భంలో ఆయన మీద చర్య తీసుకోవడానికి కావలసిన కార్యక్రమాలు రూపొందిస్తే దానికి కోర్టు స్టే యివ్వడం వల్ల నిత్య కార్యక్రమాలు స్తంభించిపోవడం వల్ల యిబ్బంది కల్గుతోంది. ఆదోని గోదాములు రూల్స్ పాటించకుండా, గవర్నమెంటు ఫ్రేమ్ చేసిన రూల్సును వ్యతిరేకించి పక్షపాత వైఖరితో స్వార్థ ప్రయోజనాల కోసం చట్ట వ్యతిరేకంగా గోదాములు ఎలాట్ చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. మార్కెట్ కమిటీ చైర్మన్ పని చేసే ఉద్యోగులకు యివ్వవలసిన జీతాలు యివ్వకుండా ...

శ్రీ పి. వెంకటపతి:— చైర్మన్ ఎగ్జిక్యూటివ్ అథారిటీ కాదు కదా ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:— చెక్స్‌లో సంతకం చేయవలసింది చైర్మనే. ఆయనే డిస్‌బర్సింగ్ అథారిటీ. ఇప్పుడున్న చట్టరీత్యా జీతాలు డ్రా చేసి సిబ్బందికి పే చేయవలసిన అధికారం చైర్మన్‌కు ఉంది. అతను చేయలేదు. ఆదోనిలో ప్రభుత్వం యేర్పాటు చేసినటువంటి నిబంధనలను ఉల్లంఘించి చట్ట వ్యతిరేకంగా గోడౌన్స్ కేటాయించిన సందర్భాలు కూడా ఉన్నాయి. ప్రొద్దుటూరులో ఒక చైర్మన్ అనేక క్రిమినల్ కేసులలో యిన్‌వాల్వ్ అయి జైలులో ఉండి ట్రాన్‌సేక్షన్స్ ఆపరేట్ చేసినట్లుగా ఆధారాలు ఉన్నాయి. ఆయనను చట్ట

రీత్యా తీసివేయడానికి ప్రయత్నాలు చేసిన సందర్భంలో కోర్టు స్టే యిచ్చి రక్షణ కల్పించిన సందర్భాలు కూడా ఉన్నాయి. అనేక రకాల అక్రమాలను, పొరబాట్లకు అలవాటుపడుతూ చట్టానికి వ్యతిరేకంగా స్వార్థం కోసం చేసిన కార్యక్రమాలు ఉన్నప్పుడు యిప్పుడున్న యాక్టు ప్రకారం వారిమీద యేచర్య యిన్సియేట్ చేయడానికి అవకాశం లేకుండా నందికొట్కూరులో కూడా వారికి కావలసినవారికి గవర్నమెంటు రూల్సును వ్యతిరేకించి ఉద్యోగాలలో ఖాళీలు యేర్పడినప్పుడు వాటిని పూర్తి చేయడానికి ఒక ప్రొసీజర్ ఫాలో కావాలి. ఆ ప్రొసీజర్‌ను వ్యతిరేకించి, తమ బంధువులను అప్పాయింట్ చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. హుజూర్‌నగర్ అక్కడ కూడా పవర్స్ మిస్‌యూజ్ చేసి యిల్లీగల్‌గా రిక్రూట్ చేసిన సందర్భం ఉంది. ఈ సందర్భంలో నియామకాలలో అవకతవకలు వంటి చర్యలు ఛైర్మనుల వల్ల మార్కెటింగు శాఖకు విఘాతం కలిగిస్తున్నారు. ప్రస్తుత చట్టం నిర్దేశించిన విధానం క్రింద ఛైర్మనులపై చర్య తీసుకోవడం అసాధ్యం అని భావించడంవల్ల పంచాయితి సమితి యాక్టులో ఉన్న ప్రకారం సస్పెండు చేయడానికి, రిమూవ్ చేయడానికి, ప్రైమాఫేసీ ప్రూవ్ అయి, యేదైనా ఎలిగేషన్స్, ప్రూవ్ అయిన సందర్భంలో ఆయనను తాత్కాలికంగా సస్పెండు చేయవలసిన అవసరం ఉందని ప్రభుత్వం భావించిన సందర్భంలో ఫైనల్ ఎంక్వయిరీ పూర్తి అయ్యేవరకు ఆయనను సస్పెండు చేయడానికి న్యాయ విచారణ జరిగి రుజువు కాని సందర్భాలలో వారిని రీయినిస్టేట్ చేయడం, రీసిండ్ చేయడం వగైరాలు వీటికి సంబంధించి కొన్ని అధికారాలు కల్పించుకున్నాము. అదే విధంగా ట్రేడర్స్, సెంట్రలైజేషన్ చేయాలనుకునే సందర్భంలో యిన్‌ఫ్రాస్ట్రక్చర్, చట్టరీత్యా అవసరం అయిన అన్ని వసతులు కల్పించినప్పుడు సెంట్రలైజేషన్‌కు విముఖత చూపించడం, మిల్క్ ప్రెమిసెస్‌లో లేక వారికి యిష్టం అయిన స్థలంలో జీరో బిజినెస్ చేస్తూ గవర్నమెంటుకు కట్టవలసిన సేల్స్ టాక్స్ కాని మార్కెట్ సెస్ కాని పే చేయకుండా ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నం చేసిన సందర్భంలో, రెండవది వారు చేసే వ్యాపారానికి సంబంధించి ట్రాన్‌సేక్షన్, టర్నోవరుకు సంబంధించి ఖచ్చితంగా ప్రతినెల వారు ప్రొడ్యూస్ చేయడానికి, జీరో బిజినెస్ చేస్తున్నారనే అభిప్రాయం అధికారులు ధృవీకరించే సందర్భంలో అవి తెప్పించుకొని వాటిని సీజ్ చేయడానికి, సెర్చ్ చేయడానికి కావలసిన అధికారాలు చాలా అవసరం. ముఖ్యంగా యిది రైతుకు సంబంధించిన సమస్య రైతు ఎక్స్‌ప్లాయిటేషన్ జరగకూడదు. రెమ్యూనరేటివ్ ప్రైస్ యివ్వాలి అనుకున్నప్పుడు వ్యాపారస్తునిపై తగినన్ని అధికారాలు ఉంటే తప్ప యీ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా జరపడం అసాధ్యం అని భావించి ఆల్ ఇండియా మోడల్ యాక్టును పురస్కరించుకొని యీ బిల్లును ప్రతిపాదించడం జరుగుతోంది.

శ్రీ ఎస్. సాంబయ్య (చిలకలూరిపేట):— అధ్యక్షా, మంత్రిగారు చెప్పినట్లు రైతులకు యేదో మేలు చేద్దామని, రైతులకు గిట్టుబాటు ధర యిప్పిస్తామనే

విషయం వారు పెట్టిన బిల్లులో యే మాత్రం లేదు. కాకపోతే వారు చేసింది చైర్మన్‌కు 3 సంవత్సరములు అనేది 2 సంవత్సరములు అని లేకపోతే మార్కెటు కమిటీకి ఆదాయం వచ్చే విధంగా సరియైన పద్ధతిలో లెక్కలు, సరక్షుగా చూపించే దానికి రూజులు దానిలో పెట్టడం జరిగింది. వాస్తవానికి 100 కి 80 మంది యీ రాష్ట్రంలో వ్యవసాయం మీద జీవించే పరిస్థితి ఉన్నప్పుడు అన్నిటికంటె యీ మార్కెటింగు చాలా ముఖ్యం అయింది. అటువంటి మార్కెటింగులలో యీనాడు చాలా అన్యాయాలు జరుగుతున్నాయి. అయితే అటువంటిది 1-40 p.m. ఏమి యిందులో తీసుకొని రాలేదు. నామినేషను పద్ధతి ప్రకారం మార్కెట్ కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతున్నది. కాని ఈ పద్ధతి అవలంబించడము వలన చాలా అవకతవకలు జరుగుతున్నవి. ప్రభుత్వానికి సంబంధించిన వారిని యిందులో వేయడం జరుగుతున్నది. బాగా కరప్షను జరుగుతున్నది. అక్షను సిస్టము ఫెయిల్ అయినది. ఈ విషయము ప్రభుత్వము గమనించినదో లేదో నాకు తెలియదు. మార్కెట్ యార్డులో ప్రవేశపెట్టిన అక్షను సిస్టము ఫెయిల్ అయినది, అక్షను సిస్టము సైంటిఫిక్ మెథడ్‌లో జరగడము లేదు. కాబట్టి టెండరు సిస్టము ప్రవేశపెట్టినట్లయితే సక్రమ గా జరగడానికి వీలు ఉంటుంది. మార్కెట్ యార్డులో మొనాపలి ట్రేడ్ ఎక్కువైనది. అక్కడ కొంతమంది వ్యాపారస్తులు రింగ్‌గా ఏర్పడి రైతులకు రావలసిన నటువంటి ధర రానివ్వకుండా వీరు అడ్డుపడి తక్కువ ధరకు రైతుల దగ్గర వస్తువులు కొంటున్నారు. ఈ మార్కెట్ యార్డుల వలన రైతులకు సరియైన ప్రయోజనం కలగడం లేదు. కాబట్టి దానిని సవరించడానికి ఈ బిల్లులో ఎటువంటి ప్రొవిజను పెట్టలేదు. మార్కెట్ యార్డ్సులో కమీషను ఏజెంట్స్ ఉంటారు. ఆమార్కెట్ యార్డ్సులో కమీషను ఏజెంట్స్ ఎందుకు వుంటారో నాకు అర్థం కావడము లేదు. ఈ కమీషను ఏజెంట్స్ నూటికి రెండు, మూడు రూపాయలు రైతుల దగ్గర నుంచి వసూలు చేస్తూ ఉంటారు. ఈ పద్ధతిని ఎందుకు రద్దు చేయరాదు? మార్కెట్ యార్డ్సులో సరుకులు దాచుకోవడానికి సరియైన గోడౌన్సు లేవు. రైతులలో చాలామంది చిన్న రైతులు, సన్నకారు రైతులు ఉన్నారు. వారు ప్రొడ్యూస్ చేసిన వస్తువులను మార్కెట్‌కు తెచ్చుకోవాలంటే లారీలనుభరించలేని పరిస్థితులలో వారు ఉంటారు. మార్కెట్ యార్డులో రైతులకు ధర లేనప్పుడు అక్కడనే సరుకు దాచుకోవడానికి సరియైన సౌకర్యాలు లేవు. ప్రత్తి పంట పండించే రైతులు చాలా యిబ్బందులు ఉన్నాయి. లారీలమీద సరుకు తెచ్చుకోవాలంటే పెద్ద రైతులకు వీలు పడుతుంది. కాని చిన్నకారు, సన్నకారు రైతులకు సాధ్యపడదు. 1966 సంవత్సరములో మార్కెట్ చట్టము చేసిన తరువాత 1976 సంవత్సరములో తాలూకా లెవలులో మార్కెట్ యార్డులను ఏర్పాటు చేయడం జరిగింది. అవి కూడా అసంపూర్తిగానే ఉన్నవి. వాటికి సరియైన గోడౌన్సు సౌకర్యాలు లేవు. గ్రామీణ ప్రాంతాలలో కష్టపడి పండించిన మిర్చి, ప్రత్తి పంటలను మార్కెట్ యార్డులో నిలువ

చేయడానికి సరియైన గోడౌను సౌకర్యాలు లేవు. తక్కువ రేటు ఉన్నప్పుడు రైతులు పండించిన పంట అమ్ముకోకుండా దాచుకొని బ్యాంకుల ద్వారా అప్పులు తీసుకోవాలంటే మార్కెట్ యార్డులలో సరియైన సౌకర్యాలు లేవు. 176 తాలూకాలలో పెట్టినటువంటి మార్కెట్ యార్డుకే సరియైన సౌకర్యాలు కల్పించలేని స్థితిలో ఉన్న ఈ ప్రభుత్వము 1104 మండలాలలో మార్కెట్ యార్డులను ఏర్పాటు చేసిన తరువాత వాటికి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి ఏ 20, 30 సంవత్సరాలు పడుతుందో తెలియకుండా ఉంది. ఈ ప్రభుత్వము వచ్చినప్పటినుంచి మార్కెటింగు సిస్టము నత్తనడక నడుస్తూంది. మండల పరిధులలో మార్కెట్ యార్డుల స్థలం సేకరణ విషయంలో కోర్టుల వ్యాజ్యాలలో ఉన్నవి. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు, ప్రభుత్వం ఎంతో దీక్ష పూనితే గాని ఈ కోర్టులో పెండింగులో ఉన్నటువంటి కేసులను పరిష్కరించడానికి వీలు లేదు. దీని విషయంలో క్రింది నుంచి పై వరకు ఎవరూ పట్టించుకోవడం లేదు. మార్కెట్ యార్డు గురించి స్థలసేకరణ జరిపితే దాని మీద భూస్వాములు కోర్టులకు వెళ్ళుతున్నారు. దాని వలన ఆ కేసులు కోర్టులలో 10, 15 సంవత్సరాలు పెండింగులో ఉంటున్నాయి. మండలాల విషయంలో మార్కెట్ యార్డుల ఏర్పాటు కావడం అనేది రైతులకు గగనకుసుమం లాగ ఉంది. అది జరిగేటట్లు కన్పించడం లేదు. కొన్ని సవరణలు తీసుకుని వచ్చి రైతులకు అనుగుణంగా ఉండేటట్లు చేసే ఈ మార్కెట్ యార్డుల వలన రైతులకు ప్రయోజనం ఉంటుంది. కాబట్టి దీనిని మెరుగుపరిచే విధంగా ఈ చట్టానికి సవరణలు తెస్తే రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని ప్రభుత్వానికి మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. జయరాంబాబు :— అధ్యక్షా, ఈ చట్టములో మార్పులు చూసినట్లయితే ఈ చట్టము తీసుకుని రావడంయొక్క ఉద్దేశ్యము చూసినట్లయితే ప్రభుత్వము తన అధికార వికేంద్రీకరణ గురించి ఈ చట్టము తెచ్చినట్లుగా కనబడుతున్నది. మార్కెట్ కమిటీలయొక్క సభ్యుల పదవీ కాలము మూడు సంవత్సరాల నుంచి రెండు సంవత్సరాలకు తగ్గించారు.........

శ్రీ యస్. రామచంద్రారెడ్డి :— మూడు సంవత్సరాల నుంచి రెండు సంవత్సరాలకు సభ్యుల పదవీ కాలము తగ్గించాలనే యోచన ప్రభుత్వము విరమించుకున్నది.

శ్రీ సి. జయరాంబాబు : — రైతులకు గిట్టుబాటు ధర రావాలంటే అప్పటివరకు రైతులు సరకు మార్కెట్ యార్డులలో దాచుకోవాలంటే సరియైన గోడౌన్ల సౌకర్యాలు లేవు. కోట్ల కొలది రూపాయల రైతుల పంటకు మార్కెట్ వసతులు లేక గిట్టుబాటు ధరకు అమ్ముకోవడానికి వీలు లేకుండా ఉంటున్నది. మా ఏరియాలో సరియైన సౌకర్యాలు లేని కారణంగా ప్రత్తి పంట నష్టానికి అమ్ముకని వేలాది మంది

రైతులు కోట్ల కొలది రూపాయలు నష్టపడుతున్నారు. ప్రత్తి పంట దాచుకోవ డానికి మార్కెట్ యార్డుల్లో గోడౌన్సు సౌకర్యాలు లేవు. రైతుల దగ్గర నుంచి మార్కెట్ ఫీజు వసూలు చేయడం జరుగుతున్నది. కాని ఈ ఫీజుతో మార్కెట్ రైతులకు ఎటువంటి సౌకర్యాలు కల్పించడం లేదు. రైతులు పండించుకున్న పంటలకు భద్రత లేని పరిస్థితులున్నాయి. వసూలు చేస్తున్న ఈ మార్కెట్ ఫీజు రైతులకు సౌకర్యాల గురించి ఖర్చు పెట్టడంలో ప్రభుత్వము తగిన శ్రద్ధ చూపడం లేదు. మండల పరిధులలో కూడా మార్కెట్ యార్డులు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వము అంటున్నది. కొత్త మార్కెట్ యార్డులు ప్రభుత్వము ఏర్పాటు చేస్తుందా అనే విషయం అనుమానస్పదంలో పడింది. చిన్నకారు, సన్నకారు రైతుల దగ్గర మిర్చి, ప్రత్తి వ్యాపారస్థులు కొని రైతులకు డబ్బు యివ్వకుండా ఎగ్గొడుతున్నారు. రైతుల వద్ద పెద్ద పెద్ద వ్యాపారస్థులు ప్రత్తి, మిర్చి కొని తరువాత ఐ. పి. పెడుతున్నారు. కాబట్టి రైతులకు మార్కెట్ చట్టములో చట్టపరంగా భద్రత ఏర్పాటు చేసి వారికి పండించిన పంటకు డబ్బు వచ్చేటట్లు ఏర్పాట్లు చేయాలి. గుంటూరు మార్కెట్ యార్డు ఆంధ్రప్రదేశ్‌లోకెల్లా పెద్ద మార్కెట్ యార్డు. అక్కడ కనీస సౌకర్యాలు లేవు. యిదివరకు ఒక రూపాయి వసూలు చేసేది యిప్పుడు మార్కెట్ ఫీజు రెండు రూపాయలకు పెంచడం జరుగుతున్నది. వారి దగ్గర నుంచి బకాయీలు ఎట్లాగు రాబట్టగలుతారు ? వచ్చే ఫీజుతో మార్కెట్ యార్డులో రైతులకు సౌకర్యాలు కల్పించాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. వెంకటపతి :—మార్కెట్ కమిటీలు ఏ ఏ ఉద్దేశ్యంతో ఏర్పాటు చేయబడినవో ఆ ఉద్దేశ్యం నెరవేరబడడం లేదని మనవి చేస్తున్నాను. ఈ సవరణ ద్వారా ఉన్న విశ్వాసం పోయి బాగుపడుతుందని పెద్దగా అవకాశాలు కన్పించడం లేదు. మార్కెట్ కమిటీలు దాదాపు అన్ని నామినేషను పద్ధతులు. కొన్ని పంటలు కొన్ని ఏరియాలలోని మార్కెట్ యార్డులలోనికి తీసుకుని రావడమే లేదు. అన్ని పంటలు మార్కెట్ యార్డుల్లోనికి తీసుకుని రావడం లేదు. మంత్రిగారు రాష్ట్రములోని మార్కెట్ యార్డుల్లోకి వెళ్ళి చూస్తే ఈ సంగతి తెలుస్తుంది. ఎందుచేతనంటే ఆ మార్కెట్ యార్డుల్లోకి లారీలు, బండ్లు రావడం లేదని, పండించిన పంటలు రావడం లేదనే విషయం ఆ యార్డులో పెరిగినటువంటి పచ్చిగడ్డిని బట్టి తెలుస్తుంది. 100 కి 90 మార్కెట్ యార్డులలో గడ్డి బీడులాగ పెరిగి పశువుల మేత పెట్టుకోవడానికి ఉపయోగపడే విధంగా ఉందనే విషయం రుజువు చేస్తుంది. దొంగ రికార్డుమాత్రం సృష్టించబడుతోంది. ఆ విధంగా ప్రభుత్వానికి సేస్ వసూలు కాకుండా పోవడమే కాక వేలం ద్వారా వ్యాపారుల మధ్య పోటీ పెట్టి రైతుకు తగిన ధర ఇప్పించేందుకు ఉపయోగపడవలసిన మార్కెట్ కమిటీలు అందుకు ఉపయోగపడడం లేదు. మార్కెట్ కమిటీలలో కరప్షన్ ఉంది. రైతుల వద్ద మార్కెట్ కమిటీలకు డబ్బు వస్తోంది. అయితే అక్కడ పేరుకపోయిన డబ్బు పెట్టుబడిదారు భోంచేయడానికి

ఉపయోగపడుతోందన్న అభిప్రాయం రైతాంగంలో సర్వసాధారణంగా వ్యాపించి ఉంది. వ్యవసాయోత్పత్తులు మార్కెట్ కమిటీకి వచ్చినప్పుడు మార్కెట్ కమిటీలో ఉన్న డబ్బుతో ఆ సరకులను కొని గిరాకీ వచ్చేదాకా వాటిని నిలువచేసుకోవచ్చు. అవసరమైతే ప్రభుత్వం కొంత ఓవర్ డ్రాఫ్ట్ ఇచ్చి ఆ రకంగా చేయవచ్చు. రైతులు వ్యాపార పంటలను మార్కెట్‌కు తేగానే కొనే నాథుడు లేక, వ్యాపారుల మధ్య పోటీ లేక రైతులు నష్టపోతున్నారు. ఉదాహరణకు గత సంవత్సరం క్వింటాలుకు 300 లేక 400 రూపాయలకు అమ్మబడిన ప్రత్తి ఇప్పుడు 650 నుంచి 700 రూపాయల దాకా అమ్మబడుతోంది. ప్రభుత్వం మార్కెట్ కమిటీలద్వారా రైతులకు రూపాయికి అర్ధ రూపాయి అయినా అడ్వాన్స్ ఇప్పించి సరకును నిలువ ఉంచి ఉన్నట్లయితే కొద్ది రోజుల తరువాత అయినా తగిన ధర ఇచ్చి కొని ఉండేవారు. కాని సరకు అంతా అయిపోయాక ఇప్పుడు గిరాకీ వచ్చింది. సరకునంతా అప్పుడు 300, 350 రూపాయలకు కొనివేసారు. రైతులకు తగిన అడ్వాన్స్ ఇవ్వడానికి కోట్ల రూపాయల డబ్బు ఉన్న మార్కెట్ కమిటీలు కూడా పూనుకోవడం లేదు. కాబట్టి చట్టంలో తగిన సవరణలు చేసి రైతులకు సహాయం చేయాలి. చట్టంలో పెద్దగా సవరణలు చేయవలసిన అవసరం కూడా లేదు. మనసు ఉంటే ఇలాంటి పనులు చేయడానికి ప్రభుత్వానికి అనేక మార్గాలు ఉన్నాయని నా అభిప్రాయం. ఉదాహరణకు పశ్చిమ బెంగాల్‌లో గోగునార మిల్లుల యజమానులు గోగునారను చౌకగా కొని రైతులను దోచుకోకుండా వుండడానికి గాను మార్కెట్ రేటులో 75 శాతం డబ్బు రైతులకు అడ్వాన్సుగా ఇచ్చి సరకును నిలువచేయడం జరిగింది. మన దగ్గర అలా చేయమంటే సరకులను నిలువచేయడానికి గోడౌన్స్ ఎక్కడున్నాయి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎక్కడ నుంచి వస్తుందని అంటారు. అవసరమైతే ప్రైవేట్ గోడౌన్స్‌నుకూడా స్వాధీనం చేసుకొనే అధికారాలు ప్రభుత్వానికి ఉన్నాయి. అలా చేయకపోతే మార్కెట్ వ్యవస్థవల్ల ప్రయోజనం లేదు. అందువల్ల రైతులకు తగిన అడ్వాన్స్ ఇచ్చి వ్యాపార పంటలను మార్కెట్లో తగిన ధర వచ్చేవరకూ నిలువచేసే అవకాశం కల్పించాలని కోరుతున్నాను. ఇక మార్కెట్ కమిటీ సభ్యుల టర్మ్‌ను మూడు సంవత్సరాలనుండి రెండు సంవత్సరాలు చేస్తున్నారు, దానిని గురించి చెప్పారు, కనుక ఉపసంహరించుకొంటున్నాను. అయితే ఒక విషయం ఏమిటంటే కర్షక పరిషత్తు ముసాయిదా బిల్లు మన ముందు ఉంది. మండలాధ్యక్షుడే మార్కెటింగ్ అధ్యక్షుడు అవుతాడని అందులో ఉంది. అలాంటప్పుడు మండలాధ్యక్షుడి పదవీ కాలం మూడు సంవత్సరాలైనప్పుడు ఇక్కడ మాత్రం రెండు సంవత్సరాలు పెట్టారు. దానిని సవరించుకొన్నారు, సంతోషమే. కాని మీరు పరస్పర సంబంధం వున్న బిల్లులు తెస్తున్నప్పుడు వాటిలో వుండే అంశాల మధ్య వున్న తేడాను గమనించకుండా హడావిడిగా చేయకూడదు. ఇక మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారాలగురించీ, సభ్యుల అధికారాలగురించీ చెప్పారు.

ఎన్నుకోబడినంత మాత్రాన మనమంతా పవిత్రులము కాము. మనం చేసే తప్పుడు పనులకు కళ్ళెం వేయవలసినదే. అయితే ఎలాంటి కళ్ళెం వేయాలన్నది ఆలోచించాలి. అయితే అధికారంలో ఉన్న పార్టీకి తమకు ఇష్టం లేనివారిని తొలగించడానికి వీలుగా ఇక్కడ పదాలు ఉపయోగించబడ్డాయన్న అనుమానం కలుగుతోంది. మార్కెట్ కమిటీ చైర్మన్ చేసే పనులు ప్రయోజనాలకు భంగకరం కాగలదని ప్రభుత్వం అభిప్రాయపడినట్లయితే ...... అని అన్నారు. 'ప్రభుత్వం అభిప్రాయపడినట్లయితే' అనడానికి బదులు రుజువు అయినట్లయితే లేక తేలినట్లయితే' అని మారిస్తే బాగుంటుంది లేకపోతే అధికారంలో వున్నవారు తమకు ఇష్టం లేని వారిని తొలగించడానికి, సర్వవేళలా దీనిని దుర్వినియోగం చేయడానికి ఇలాంటి అధికారాలు ఉపయోగపడుతాయి. ఒక పార్టీకి చెందినవారు. ఎక్కువ మంది ఉంటే బలహీనమైన గ్రూపు వారిని రద్దు చేయడానికి ఇలాంటి అధికారాలు ఉపయోగించుకొన్న గత అనుభవాలు మన దృష్టిలో ఉన్నాయి. అందువల్ల అప్రజాస్వామికమని అనిపించుకొనే ఇలాంటి అవకాశాలు కల్పించకూడదు. ఎన్నికయినవారు 3 సంవత్సరాలలో ఏమైనా తప్పుడు పనులు చేయవచ్చు. అందులోనూ నెలరోజుల ప్రభుత్వం చేసిన మార్కెటు కమిటీలు చాలా ఉన్నాయి. మళ్ళీ అవకాశం వస్తుందో రాదోనన్న ఉద్దేశంతో వారు మేత మేసారు. మేత మేయకుండా కళ్లెం వేయవలసిందే కాని దానికి ఈ పద్ధతి కాకుండా ఉద్యోగుల నియామకాలు చేసే అధికారం చైర్మన్లకు లేకుండా చేయడంద్వారానో లేక మరొక పద్ధతిద్వారానో చేయడానికి మంత్రిగారు ఆలోచించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:—అధ్యక్షా, మార్కెట్ కమిటీల చట్టం సవరణకు బిల్లు తెచ్చారు, కాని దీనిని పరిశీలిస్తే ఇందులో మౌలికమైన మార్పు లేమీ కనిపించడం లేదు. కొన్ని అంశాలగురించి మాత్రమే సవరణలు తెచ్చారు. ప్రభుత్వం చెప్పుచేతలలో లేని అధ్యక్షులను తొలగించడానికి, తదితర కొన్ని విషయాలకు సంబంధించి మాత్రమే సవరణలు తెచ్చారు. కాని రాష్ట్రాన్ని పోషిస్తున్న రైతాంగానికి సౌకర్యాలు కల్పించే విషయాల గురించిగానీ, రాయితీలు కల్పించే విషయాలనుగురించి గానీ ఇందులో ప్రస్తావించలేదు. పారిశ్రామిక పెట్టుబడిదారులకూ, రైతుల పంటలను అమ్మిపెట్టే కమీషన్ ఏజెంట్లకూ మధ్య అవినాభావ సంబంధం ఉంది. రైతులు సరుకును 12.(
మార్కెటుకు తెగానే కమీషన్ ఏజెంట్లు రైతులకు సరైన ధర రాకుండా మోసం చేస్తున్నారు. మార్కెట్‌లో విపరీతమైన మోసలు చేస్తున్నారు. మోసాల అరికట్టే చర్యలు మాత్రం ఈ సవరణ బిల్లులో లేవు. ఎందుకంటే ప్రతిరోజు అనుభవం ద్వారా మనకు తెలుస్తూ ఉంది. రైతులు పండించి మార్కెట్‌కి తీసుకురాగానే కమీషన్ ఏజెంట్లు అందరు గుమిగూడి క్వింటాలు 150 రూపాయలు ఈ రోజు ఉంటే తెల్లవారి మళ్లీ రైతులు తీసుకుపోతే దానిని సడెన్‌గా 120 కి 130 కి పడగొడతారు. ఇంత మోసపూరితమైన చర్యలు

చేస్తారు. అటువంటి చర్యలను అరికట్టడానికి ఈ సవరణ బిల్లులో అవకాశం లేకుండా ఉంది ప్రతి రోజు ఈ వ్యాపారస్తుల, ఏజెంట్ల మోసానికి రైతులు నిలబడలేక పోతున్నారు. అదీగాక మార్కెటింగు కమిటీలను ప్రభుత్వమే నామినేట్ చేస్తున్నారు. వీటికి ఎన్నికలు లేవు. అవి రైతుల చేత ఎన్నుకొనబడిన కమిటీలు కావు. ఆ నామినేట్ చేయబడినవారు అవినీతి పద్ధతులను అవలంభిస్తున్నారు. ఆ అవినీతికి బాధ్యత వారిని నామినేట్ చేసిన ప్రభుత్వం పైననే ఉంటుంది గాని రైతుల పైన లేదు. ప్రభుత్వం అవినీతిపరులను నామినేట్ చేస్తున్నారు. ఈ నామినేట్ చేసే పద్ధతి పోవాలి. కమిటీలను రైతులు ఎన్నుకోవాలి. రైతులకు స్వేచ్ఛ ఇవ్వాలి. అటువంటి సవరణలు దీనిలో కల్పించవలసిన అవసరం ఉన్నది. దేశంలో గాని రాష్ట్రంలో గాని మార్కెటింగు కమిటీలలో గాని మార్కెట్లు ప్రధాన పాత్ర వహించేవిగా ఉండాలి. వాటిలో రైతులకు సౌకర్యాలు కల్పించాలి. గుంటూరులో చూసినా ఎక్కడ చూసినా కోట్ల రూపాయలు విలువ చేసే ప్రత్తి అగ్నిపాలు అయింది. వర్షానికి కొట్టుకు పోయింది. మరి రైతులకు మీరు కల్పించే సౌకర్యం ఏమిటో నాకు అర్థం కావడంలేదు. వారికి వారి సరకులను నిలువపెట్టుకునేందుకు గిడ్డంగులు ఉండాలి. అగ్ని ప్రమాదాలవల్ల గాని వర్షాయువల్ల గాని నష్టము కలుగకుండా చూడాలి. రైతులకు మార్కెట్ యార్డులలో అటువంటి సౌకర్యాలు కల్పించవలసిన అవసరం ఉంది. అటువంటి సౌకర్యాలను గురించి మాత్రం ఈ బిల్లులో ఏమీ లేదని మనవి చేస్తున్నాను. ఇది రైతులకు ఎఫెక్టివ్‌గా పని చేయని బిల్లు. చాలమంది ప్రత్తి పండించే రైతులు ఉన్నారు. జనపనార పండించే రైతులు ఉన్నారు ధాన్యం పండించే రైతులు ఉన్నారు. కాని వారి పంటను ఆ మార్కెట్‌లోనికి తీసుకు పోతే ఈ రైతులకు అక్కడ ధరలు స్థిరముగా అయినా ఉండాలి కదా ధరలు ప్రతిరోజు పడగొడుతూ ఉంటారు. కమీషన్ ఏజెంట్లు దీనికి కారణం. వ్యాపారస్థులే దీనికి కారణం. వారి పైన మీరు ఏమి చర్యలు తీసుకోబోతున్నారు? ఏమీ చర్యలు లేవు. రైతులు పండించే పంటను అక్కడకు తీసుకుపోతే అక్కడ విపరీతంగా దోపిడి చేస్తున్నారు. కాబట్టి దీనిని అరికట్టేదానికి చర్యలు తీసుకోవాలి. మీరు వ్యాపారస్తులపైన వేస్తున్నాము రుసుములు అంటారు. రైతులు సరుకులు తీసుకుపోగానే ఆ సరుకులపైన వాను రుసుములు వేస్తారు, వారంతో దొంగ లెక్కలు వ్రాసుకుని ఆ రుసుములు రైతులపైననే వేస్తారు, స్పష్టంగా మన ఏక్టులో ఉంది ఎవరు కొంటారో వారే పన్నులు రుసుములు చెల్లించాలి అని. ఆ విధంగా మార్కెట్ యార్డులో చెల్లించడం లేదు. అది రైతులపైననే వారు వేస్తున్నారు. వ్యాపారస్థులు వారి టర్నోవరు గాని రిటర్న్సుగాని అన్ని తప్పుడు లెక్కలు ఇస్తారు. వారు మార్కెట్ కమిటీలతోను, అధికారులతోను ములాఖత్ అయి అధికారులకు వారికి లంచాలు ఇస్తూ వారి లెక్కలు సక్రమంగా లేదు. వారి పైన ఏలాంటి చర్యలు తీసుకోవడడంలేదు. మరి ఈ చట్టము తెచ్చేప్పుడు

అటువంటి వాటికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్నది. ఈ మార్కెటు కమిటీలో మన రాష్ట్రంలో రైతుల దగ్గర, వ్యాపారస్తుల దగ్గర డబ్బులు వసూలు చేశారు. కోట్ల రూపాయలు ఉన్నాయి. బ్యాంకులలో పెడుతున్నారు. కాని మార్కెట్‌లో రైతులకు సౌకర్యాలు కొరకుగాని వారు ఉండడానికి, పశువుల మేతకు, మంచి నీళ్ళకు, వారి సరకులు అగ్ని ప్రమాదానికి గురి కాకుండా చూడడానికి, వర్షం వల్ల ప్రమాదం జరగకుండా ఉండడానికి అటువంటి వాటి నుండి కాపాడేదానికి అవసరమైన గిడ్డంగులు కట్టడం గాని ఏమి లేదు. వారి సరుకును కాపాడేందుకు తగిన గిడ్డంగులు కట్టవలసిన అవసరం ఉంది. ఆ చర్యలు ఏమీ లేవు. దీనిలో అవినీతిపైన పెట్టిని చర్యలను గురించి మంత్రిగారిని అభినందిస్తున్నాను. ఎందుకంటే అవినీతిని గట్టిగా నిర్మూలించాలి. మీరు సవరణలు తీసుకువచ్చారు. సంతోషం. కాని ఆ సవరణతోపాటు ఈ కమిటీ అధ్యక్షులు గాని, అధికారులుగాని ఆ మార్కెటు కమిటీలలో పనిచేసే సిబ్బంది పైన సరి అయిన చెకప్ ఉండాలి. సరి అయిన శిక్షలు వేయవలసిన అవసరం ఉంది. అవినీతి జరిగినప్పుడు వారి పైన చర్యలు తీసుకునేందుకు వెనుకకు పోవద్దని మనవి చేస్తున్నాను. ఈ సవరణలలో ఇంకా కొన్ని చేర్చి రైతులకు అవసరమైన సౌకర్యాలు చేర్చి సమగ్రమైన చట్టాన్ని తీసుకవచ్చి కొంత ఆలస్యమైన సరే సమగ్రమైన సవరణలు తీసుకువచ్చే కార్యక్రమం చేపట్టాలని మనవిచేస్తూ నేను ముగిస్తున్నాను.

డాక్టర్ ఆర్. రవీంద్రనాధరెడ్డి :—అధ్యక్షా, యీ అగ్రికల్చరల్ ప్రొడ్యూస్ మరియు లైవ్ స్టాక్ మార్కెట్సు యాక్టు 1966కు తీసుకువచ్చిన ఎమెండుమెంట్సుకు నేను మద్దతు తెలుపుతున్నాను. అయినా యీ అమెండుమెంటు బిల్లు అసంపూర్తిగా ఉంది. ఇంకా కొన్ని ప్రోవిజన్సు కూడా ఎమెండుచేస్తే బాగుంటుందనే ఉద్దేశ్యంతో కొన్ని సూచనలు యిస్తున్నాను. ఇపుడు యీ బిల్లులోని క్లాజ్ 8ను విత్‌డ్రా చేసుకున్నట్లు మంత్రి గారు చెప్పారు. అట్లాగే యీ నామినేట్ చేసే పద్ధతికి సంబంధించిన క్లాజును కూడా ప్రభుత్వం విత్‌డ్రా చేసుకుంటే బాగుంటుంది. ఎందుకంటే యీ మార్కెట్ యార్డుకు చైర్‌మెన్‌గా రైతులచేత ఎన్నుకోబడిన వారికి విలువ ఉంటుంది కాబట్టి యీ ప్రభుత్వం నామినేట్ చేసే పద్ధతిని విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను. అదే విధంగా క్లాజు 4లో నామినేట్ చేసిన వ్యక్తిని కూడా సస్పెండ్ చేయడం హాస్యాస్పదంగా ఉంది. సాధారణంగా అధికార పార్టీలో ఉండే వ్యక్తి నామినేట్ చేయబడుతాడు కాబట్టి వారిని కూడా సస్పెండు చేయడంలో అర్థంలేదు. 12-10 p.m.

మిస్టర్ స్పీకర్ :—నామినేట్ అయిన వ్యక్తి గాని, ఎలక్టు అయిన వ్యక్తి గాని తప్పులు చేయవచ్చును.

డాక్టర్ ఆర్. రవీంద్రనాధరెడ్డి :—అందువల్ల యీపద్ధతి ప్రకారం రైతులకు న్యాయం జరగడంలేదని మనవిచేస్తున్నాను, కాబట్టి ఆ క్లాజులను సవరిం

చడానికిగాను మంత్రిగారు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. సాధారణంగా రైతులు పండించే ఉత్పత్తులకు మార్కెట్ యార్డులలో కంటే బయట మార్కెటులో మంచి ధర పలుకుతూ ఉంటే మార్కెటులోకి ఆ ఉత్పత్తులు రాకముందే వ్యాపారస్థులు, మధ్యదళారీలు తమ వ్యాపారాన్ని సాగిస్తున్నారు. ఎందుకంటే రైతులకు యీ మార్కెటు యార్డులలో తమ ఉత్పత్తులను ఉంచుకోవడానికి సరైన సదుపాయాలు ఉండవు. ఇపుడు రైతులు తమ పశువులను అమ్ముకోవాలనుకుంటే వాటిని మార్కెటు యార్డులో కట్టడానికి తగు విధంగా నీరుగాని, మేతగాని ఉండదు. అక్కడ రైతులు ఉండడానికి నీడ దొరకడంలేదు. మార్కెటు ఉద్యోగులు కూడా రైతులు తెచ్చిన ఉత్పత్తులను తూకాలలో తప్పులు, లెక్కలలో తప్పులు వేసి రైతులను మోసము చేస్తున్నారు. ఈ అక్రమాలు అరికట్టడానికి ప్రభుత్వం ఒక పద్ధతి ఆలోచించాలని కోరుతున్నాను. తరువాత ప్రతి మండలానికి ఒక మార్కెటు యార్డు పెడతామన్నారు. కాని యింకా ఎన్నో తాలూకాలలో మార్కెటు యార్డులు లేవు. ఉదాహరణకు అలంపూర్ తాలూకాలో మార్కెటు యార్డులు లేక, రైతులు ప్రక్క తాలూకా మార్కెటు యార్డుకు వెళ్ళి తమ పంటలను అమ్ముకుంటున్నారు. కాబట్టి యిపుడు ప్రతి మండలానికి ఒక మార్కెటు యార్డు పెట్టే పద్ధతిని ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తరువాత యీ మార్కెటు యార్డుకు కేటాయించిన ల్యాండుయిచరులచేత ఎన్క్రోచ్మెంటు జరుగుతోంది. ఉదాహరణకు వనపర్తి రోడ్డు మార్కెటు యార్డు కొత్తకోట మండలంలో 250 ఎకరాలలో 20,25 ఎకరాలు భూమిని ప్రయివేటు వ్యక్తులు ఆక్యుపై చేసుకున్నారు. దానిలో ఇల్లీగల్ కన్స్ట్రక్షన్ కూడా జరిగింది. అటువంటిది ఆపడానికి యిందులో ప్రొవిజన్ పెట్టాలి. ఎకౌంట్సులో తేడా కనపడకుండా మార్కెటుయార్డులలో ఉద్యోగస్థులు సరిగా రికార్డులు తయారు చేయాలి. అక్కడ జీరో బిజినెస్ జరుగుతోంది. అంతేకాకుండా మార్కెట్ల యార్డులలో వచ్చే పన్నును ప్రభుత్వం రెండింతలు పెంచినా దాని ఆదాయం యిదివరకటి కంటే తగ్గింది. దీనికి కారణం రైతులకు మార్కెటు యార్డులలో సౌకర్యాలు లేకపోవడమే కారణం. రైతులు మార్కెటు యార్డులకు సరుకు తీసుకువచ్చినపుడు దానికి రేటు వచ్చేవరకూ అనగా కనీసం నెలవరకైనా ఆ సరుకును గిడ్డంగులలో ఉంచే అవకాశం కల్పించి దాని విలువకు 75 శాతం రద్దీ యిచ్చే ఏర్పాటు చేయాలి. ఈ పద్ధతి యిదివరకే ఉన్నా దానిని యిపుడు ప్రభుత్వం సింప్లిపై చేయవలసిన అవసరం ఉందని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:—అధ్యక్షా, యీ అగ్రికల్చరల్ ప్రొడ్యూస్ మార్కెటు యార్డు చట్టానికి తీసుకువచ్చిన ఎమెండుమెంట్సు బిల్లును యీ సభకు అందించినపుడు దానిని ఇదివరకు పద్ధతిలోని అవలంభించలేదు. అదేమంటే అసలు చట్టంలో ఏ సెక్షనుకు సవరణ చేస్తున్నారో ఆ సవరణ చూపకుండా, ప్రభుత్వం వారు తీసుకువచ్చే సవరణను మాత్రమే అక్షరాలలో దీనిని తొలగించాలని

పెడుతున్నారు. అందువల్ల అసలు క్లాజ్ ఏమిటో, అసలు సవరణకు ఉద్దేశ్యం ఏమిటో పాతచట్టాన్ని వెతికి చూసుకుంటేనేకాని తెలియడంలేదు. ఇంతకుముందు ఎసంబ్లీలో పెట్టే బిలులు ఆ విధంగా కాకుండా అసలు క్లాజు నుంచి సవరణ ఏ విధంగా ఉందో తెలుపుతూ ఒక కంపారిటివ్ స్టేటుమెంటు క్లాజువారీగా యిచ్చే వారు. అది యిపుడు మానుకోవడం మంచిది కాదు. కాబట్టి యిదివరకు సాంప్రదాయాన్ని అనుసరించేట్లు అధ్యక్షులవారు ఆదేశాలు యివ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:—కంపారిటివ్ స్టేటుమెంటు ఉండాలి. ఇదివరకు ఆ పద్ధతి ఉండేది. I am told that there should be a comparative statement stating the earlier position and the context of bringing of the present amendment, etc. దీనిగురించి ప్రీవియస్ కన్వెంషన ఏది ఉందో దానిని ఎడాప్టు చేయాలి.

శ్రీ సి. నర్సిరెడ్డి :— అందుచేత యీ కంపేరిటివ్ స్టేటుమెంటు మాకు యివ్వాలని కోరుతున్నాను. అపుడే యీ సభలో చర్చించడానికి అవకాశం కలుగుతుంది. అందుకు తగిన ఆదేశం అధ్యక్షులవారు యిచ్చినందుకు సంతోషం. తరువాత యీ బిల్లు ముఖ్య ఉద్దేశ్యం చూస్తే మార్కెటు యార్డు చైర్మెన్‌ను తొలగించే అధికారాన్ని గురించి నేను మాట్లాడదలచుకున్నాను. తక్కిన సవరణలతో నాకు బేధాభిప్రాయం లేదు. ఇపుడు యీ మార్కెటు యార్డు కమిటీలో ప్రభుత్వం వారు మెంబర్లతో సహా దాని అధ్యక్షున్ని ఆ తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వారినే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నియమించడం జరిగింది.

అధ్యక్షా, ఈ ప్రభుత్వమే కాదు, గత కాంగ్రెస్ ప్రభుత్వం వారు కూడా 12-20 p.m.
తమకు అనుకూలురైన వారిని నామినేట్ చేసుకునే అలవాటు ఒకటి వుంది. అది మంచి సాంప్రదాయం మటుకు కాదు. దానిలో సవరణలు తీసుకొని రావాలి. మార్కెట్ కమిటీ సభ్యులను కానీ, మార్కెట్ కమిటీ అధ్యక్షుని కానీ ఎన్నుకునే అధికారం ఆ ప్రాంతపు రైతులకు వుండాలి. కర్నాటకలో అదే విధానం అమలులో వుంది. ఆ విధంగా సవరణలు తీసుకొని వస్తే, వాస్తవంగా, నిజంగా ప్రజాస్వామ్యాన్ని గౌరవించినట్లు అవుతుంది. ప్రజలు యిచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేసి, తమకు అనుకూలురైన వారిని ఆయా స్థానాలకు ఎన్నుకునే పద్ధతి సక్రమమైనది కాదు. ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :— ఇందులో గవర్నమెంట్ చిత్తశుద్ధి బైటపడుతుంది. అంతే. నామినేటెడ్ సభ్యులు పొరబాటు చేస్తే వారు శిక్షింపబడతారు. మనం ఈ క్లాజ్‌ను ఎప్రిషియేట్ చేయాలి.

శ్రీ సి. నర్సిరెడ్డి :— అధ్యక్షా, యాంటీ డిఫెక్షన్ బిల్ వున్న చోట తీసివేయవచ్చు. ఈ సభ్యులు కాంగ్రెస్‌లో చేరిపోతే తీసివేయవచ్చు. ఇది దురుద్దేశంతో తెచ్చిన బిల్లు. తమకు నమ్మకం లేకపోతే, రాజకీయంగా పూర్తి

విశ్వాసం వుండి అపాయింట్ చేసిన తరువాత ఎందుకు తీసివేస్తారు. అనర్హులైన వ్యక్తులను ఎందుకు అపాయింట్ చేస్తారు. కాలపరిమితి అంత ఎక్కువేమీ కాదు - రెండు సంవత్సరాలే కదా. దీనంతటికి మూలకారణం మీరు అపాయింట్ చేసిన లేదా నామినేట్ చేసిన వ్యక్తి తమకు విధేయుడు కాకపోతే, మీరు చెప్పినట్లుగా వినకపోతే అతడిని తొలగించే వుద్దేశంతో ప్రవేశపెట్టిన క్లాజే తప్ప మరే వుద్దేశం లేదనే విషయాన్ని తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకు రాదలచుకొన్నాను. ఇవన్నీ తొలగిపోవాలి అంటే మనం అధికారాన్ని ప్రజలకే అప్పగిస్తే, ప్రజలచే ఎన్నుకోబడిన వ్యక్తికి బాధ్యత వుంటుంది. తనను ఎన్నుకొన్న వారిని గురించి ఆలోచించకపోతే తనకు భవిష్యత్తు వుండదు అని అతను గ్రహించడమే కాకుండా, అతనికి అలాంటి అవకాశం కల్పించిన రోజు సక్రమంగా బాధ్యతను నిర్వహించడానికి అతనికి అవకాశం కలుగుతుందనే ఉద్దేశంతో ఆ విధమైన సవరణలను ప్రభుత్వం తలపెట్టాలని తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. అధికారుల విషయానికి వస్తే, మార్కెట్ కమిటీల పైన మార్కెటింగ్ డైరెక్టర్లకు చాలా అధికారాలు వున్నాయి. ఉదాహరణకు ఒక మార్కెటు యార్డు కావాలంటే, మార్కెట్ యార్డు ఎక్కడ అవసరమో, దాన్ని ఆ కమిటీ వారు నిర్ధారణ చేసిన తరువాత దాన్ని గురించి మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు వ్రాయవలసి వుంటుంది. డైరెక్టరుగారు అనుమతించిన తరువాత స్థలం ఆక్వయిర్ చేయడానికి డెప్యూటీ కలెక్టరుకు వ్రాయవలసి వుంటుంది. డెప్యూటీ కలెక్టర్‌గారు వాస్తవంగా అవసరమా, కాదా, ఆక్వయిర్ చేయాలా అన్న విషయం ఎంక్వయిరీ చేశాక, మార్కెట్ యార్డును మార్కెట్ కమిటీకి అప్పగించడం జరుగుతుంది. ఇది చాలా తప్పుడు సాంప్రదాయం, తప్పుడు పద్ధతి. నాకు అనుభవంలో వున్న ఒక విషయం ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకు వస్తాను. నారాయణపేట్‌లో మార్కెట్ యార్డు కావాలని 8 సంవత్సరాల క్రితం మార్కెట్ కమిటీ వారు తీర్మానం చేసి పంపించిన తరువాత జాయింట్ డైరెక్టరుగారు నారాయణ్ పేట్ వచ్చి వాస్తవంగా అవసరం వుందా, లేదా అనే విషయం పరిశీలించి సెలక్టెడ్ మార్కెట్ యార్డు బాగుంది, స్థలం ఆక్వయిర్ చేయాలని, డైరెక్టర్ గారికి రికమెండేషన్ పంపించడం, డైరెక్టరు గారు గవర్నమెంట్‌కు రికమెండ్ చేయడం కూడా జరిగింది. ఈ మధ్య కాలంలో అధికారాలను ప్రభుత్వం వారు ప్రభుత్వానికి బదులుగా డైరెక్టర్‌కు ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. ఆ యొక్క భూమి ఎవరిది అయితే అక్వయిరు చేయబోతున్నారో ఆ పట్టదారు తన భూమి పోతుందనే భయంతో ఆ భూమిలో చెట్లు, బావి వున్నాయంటూ డైరెక్టర్‌కు అప్లికేషన్ యివ్వడం జరిగింది. దాని మీద జాయింట్ డైరెక్టర్ ఎంక్వయిరీ కాదని డెప్యూటీ డైరెక్టరును ఎంక్వయిరీ చేయమండంటూ డైరెక్టర్ గారు నియమించడం జరిగింది. ఇందులో డబ్బు యిచ్చేది, స్థలం కొనేది మార్కెట్ కమిటీ. మధ్య వీరంతా ఎవరు? రైతులకు సహాయం

చేయాలనే వుద్దేశంతో మార్కెట్ కమిటీ చేసిన ప్రపోజల్‌ను వీరంతా ఎగ్జామిన్ చేసి, లేనిపోని అడ్డంకులు కల్పించుతూ, ఒక సంవత్సరంలో జరిగే పనిని 5 సంవత్సరాలలో కూడా జరగకుండా అడ్డు పడుతున్నారని తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఈ విషయాన్ని ఈ మధ్యనే మంత్రిగారి దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది. నేను చెప్పేది ఏమిటంటే అధికారాలను తమచేతిలో వుంచుకొని, సక్రమంగా ఉపయోగించకుండా రైతాంగానికి, అక్కడ వుండే మార్కెట్ కమిటీలకు అడ్డంకిగా తయారయ్యేటట్లయితే ఆ అధికారాలు మంచివి కావు. రైతాంగానికి, ప్రజలకు న్యాయం చేకూర్చాలనే వుద్దేశంతో అధికారాలను దుర్వినియోగం చేయకూడదని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, తమరే స్వయంగా నారాయణ్ పేట్ మార్కెట్ యార్డుకు ఫౌండేషను స్టోన్ వేశారు. దాదాపు సంవత్సరం క్రితం. ఇప్పటికి ఎస్టిమేట్స్ తయారు కావు. వర్క్ లెట్ అవుట్ కాదు. మార్కెట్ కమిటీలో కోటెడు డబ్బు వుంది. రైతుల నుండి రాబట్టిన డబ్బు అది. అంత డబ్బు రైతులకు ఉపయోగపడకుండా వృధాగా పోవడం చాలా విచారకరం. ఎన్ని చట్టాలు, నియమాలు చేసినా, అవి రైతులకు ఉపయోగపడేలా వుండాలి. మార్కెట్ కమిటీలోని అధికారులకు ఉపయోగపడేలా అధికారాలు వుండాలి. అన్ని అడ్డంకులు వీరికి వస్తున్నాయని ప్రభుత్వం గమనించాలని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

(బెల్)

మార్కెట్ యార్డుల్లో రైతాంగానికి చాలా రకాల యిబ్బందులు ఎదురు అవుతున్నాయని శ్రీ విఠల్ రెడ్డిగారు తదితరులు చెప్పారు. ఇబ్బందులను తీర్చ డానికిగాను సవరణలు చేయవలసిన అవసరం వుంది. రైతులు సరకును భద్రంగా పెట్టుకోవడానికి, సక్రమమైన ధర సరుకుకు వచ్చే విధంగా చూడవలసిన బాధ్యత ప్రభుత్వానికి వుంది. ఈనాడు రైతు మార్కెట్టుకు సరకును తీసుకొని వెడితే మార్కెట్‌లోని వ్యాపారస్థులు ఒక రింగ్‌గా ఫార్మ్ అయి, కుమ్మక్కయి, ధర పలకకుండా వీలైనంతవరకు రైతులను దోచుకునే ప్రయత్నం చేస్తున్నారు. కనుక వాటిని అరికట్టడానికి ప్రభుత్వం సరియైన చట్టాన్ని రూపొందించడం లేదనే విషయం తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తున్నాను. అవసరమైతే ప్రభుత్వం ఆ యొక్క అధికారులపైన తమ యొక్క దృష్టిని కేంద్రీకరించి ఏ విధంగా రైతుకు సాయం చేయగలము అనే ఆలోచన చేయవలసిన అవసరం వున్నది. ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ శలవు తీసుకుంటాను.

శ్రీ యం. ఓంకార్ :—అధ్యక్షా, ఏదయినా యిలాంటి బిల్లును తీసుకు వచ్చేటప్పుడు గత అనుభవాలను దృష్టిలో వుంచుకొని, రైతాంగానికి ప్రయోజన కరంగా, ప్రభుత్వానికి, మార్కెట్ కమిటీలకు ఆదాయం సమృద్ధవంతంగా వచ్చే విధంగా వుంటే బాగుండేది. ఈ సందర్భంలో రెండు అంశాలకు గాను 15

ఖ్గాజులను సవరణకు పెట్టారు, ఒకటి ఏమిటంటే అధ్యక్షులకు తోకలు కత్తిరించ డానికి గాను పదునైన కత్తెర పెట్టుకోవడం. రెండవది వర్తకుల దగ్గర సరిగా వారు చెల్లించవలసిన పన్నులను గురించి ఎసెస్ చేయడం. ఎసెస్ చేయవలసిందే, బిల్లును మొత్తం పరిశీలించినట్లయితే, ఫైనాన్షియల్ మెమోరాండంలో గానీ, ఎక్కడా గాని ఈ సవరణల వల్ల ఒక్కపైసా కూడా మార్కెట్ కమిటీలకు లేదా ప్రభుత్వానికి అదనంగా వస్తున్నట్లు సూచనప్రాయంగా కూడా ఎక్కడా తెలుపలేదు. ఏమీ ప్రయోజనం లేకుండా ఎందుకని యింత హడావిడి చేస్తున్నారు? వ్రాయడంలో మరచిపోయినా, ఆ తరువాత సమాధానం చెప్పేటప్పుడు అయినా చెప్పవలసి వుంటుంది. ఈ యొక్క కొత్త ప్రయోగం వల్ల మార్కెట్ కమిటీలకు గానీ, ప్రభుత్వానికి గానీ రానున్న ఆదాయం ఎంత? ఈ సవరణలు కొంత లోపభూయిష్టంగా వున్నప్పటికీ హర్షించ దగినవి కనుక నేను బలపరుస్తున్నాను. అదే విధంగా చైర్మన్‌లు అధికారం దుర్వినియోగం చేయ కుండా వుండాలని చెబుతున్నాను. కొన్ని ప్రధానమైన సూచనలను కూడా తమ ద్వారా చేయదలచుకొన్నాను. ఈనాడు మార్కెట్లలో రైతులకు నష్టం వస్తున్న పరిణామాలు ముఖ్య విషయం. 1978–82 మధ్య కాలంలో వరంగల్ మార్కెట్‌లో సుమారు 80 లక్షల రూపాయలను ఎగవేసి అద్దెదార్లు పత్తా లేకుండా పోయారు. ఈనాటి వరకూ ఒక్క పైసాకూడా ప్రభుత్వం కానీ, మార్కెట్ కమిటీ వారు కానీ రైతులకు వసూలు చేసి యివ్వలేదు. నేను ఈ యిస్యూను అనేకసార్లు శాసనసభలో పెట్టాను. మా చేతిలో అధికారాలు లేవని అన్నారు. రైతులకు డబ్బు ఎగవేసి పోతూ వుంటే ఆపే దిక్కు ఏమిటి? శ్రీ నర్సిరెడ్డి గారు చెప్పినట్లు మార్కెట్‌లోని వర్తకులంతా రింగ్‌గా ఏర్పడినారు. రైతుకు గిట్టుబాటు ధర రాకుండా చేస్తున్నారు. మొదటి రాశి వాటికి మాత్రమే నిర్ణయించిన–పాడిన–ధర వస్తుంది. అదే తరహాకు

12-30 p.m. చెందిన నాణ్యతగల రెండువ రోజు వాటికి రావడం లేదు. చిట్టచివరకు ఆ శాస్త ఇంకా పడిపోతోంది. అంటే–అక్కడ పాటలు పాడేటటువంటి ధర కూడా రైతులకు ఇవ్వడం లేదు. పెద్ద మోసం జరుగుతున్నది. దానికి ఎవరు పోయి ఎవరికి చెప్పుకున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇదిలా ఉండగా, మార్కెట్‌లో రైతులు, ముఖ్యంగా వరంగల్ విషయం–అక్కడ అన్‌సోషల్ ఎలిమెంట్స్ నిండా ఉన్నారు. అన్ని రకాల అక్రమాలు జరుగుతున్నాయి. రైతుకు పెద్ద నష్టం జరుగుతున్నది. మార్కెట్ స్టాఫ్, సెక్రటరీలంతా ఉన్నారు. ఎవరు కూడా అతనికి జరిగిన నష్టం నుంచి రక్షణ కల్పించ లేకుండా ఉన్నారు. మార్కెట్ గోడౌన్స్ విషయం–నాకు ఆశ్చర్యంగా ఉన్నది. ఇప్పుడు ప్రైవేటు గోడౌన్స్ తీసుకునేటటువంటి వాటికి కూడా ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు లేక ఇతర ఫైనాన్షియల్ ఏజెన్సీస్ వారందరు ఏమి చేస్తున్నా రంటే, వారికి డబ్బులు ఇస్తున్నారు. ఈ ప్రైవేటు వారు అంతా తమ చేతి డబ్బు పెట్టుకుంటూ గోడౌన్స్ తీసుకుని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు

లేక సివిల్ సప్లయిస్‌కు ఇస్తున్నారు. వారి అప్పులు తీరుతున్నాయి, లాభాలు వస్తున్నాయి, స్థిరంగా ఉన్నారు. పై వేటు వారికి ఇచ్చే బదులుగా మార్కెటు కమిటీలు లేదా ప్రభుత్వమే ఎందుకు చేయకూడదు ? ఆ విషయాన్ని కూడా బాగా పరిశీలించాలని మనవిచేస్తున్నాను. ఇంకొకటి—నా నియోజకవర్గంలో నర్సంపేటలో 10 సంవత్సరాలు అవుతున్నది. మార్కెట్ యార్డు కోసం స్థలసేకరణ చేయాలని, అక్కడ కొంతమంది తమ వైపు నుంచి ఎక్కువ డబ్బు వస్తుందని ఆ భూస్వాములు చేస్తున్నటువంటి పైరవీలతో ఈరోజు కూడా దాన్ని తేల్చలేదు. ఇంకా ఎన్ని ఏండ్లు ? ఆ రోజున 5 రూపాయలకు గజం ఉంటే, ఈరోజు రు. 180 లకు గజము అయి, ఇప్పుడు అది రు. 300 లకు వస్తున్నది. ధర పెరుగుతోంది. రోజు రోజుకూ మార్కెట్ రాకపోగా ఈ దుస్థితి ఎప్పుడుపోతుంది? ఏడాది, రెండేళ్లు ఏదైనా నిర్దుష్టంగా చెప్పాలి. దీనితోపాటు అనేక మండలాలు వచ్చాయి. బిజినెస్ అవుతోంది. ఈ మార్కెట్ల విషయంలో వెనుకటి కాన్సెప్టు మారాలి. మేన్ మార్కెట్ ఒకటి ఉన్నా, సబ్ మార్కెట్ ఎక్కడికక్కడ మీరు చేస్తున్న మండల పరిమితిలో ఇబ్బందులు కలగకుండా మార్కెటు కమిటీ బిజినెస్ రైతుకు కూడా ప్రయోజనం ఉంటుంది. లేకపోతే, ఊరూరా వ్యాపారులు వచ్చి కొనుక్కొంటున్నారు. ఆ రకంగా జీరో బిజినెస్ చాలా పెద్ద ఎత్తున జరుగుతోంది. కాబట్టి, రైతులకు అందుబాటులో ఉండడానికి సబ్ మార్కెట్లు ఎక్కడికక్కడ మండలానికి ఒకటి కేంద్రాన్ని ఇవ్వడానికి సిద్ధంగా ఉండాలి. మీ రూల్సు దాని ప్రకారంగా మార్చుకోవలసిన అవసరం ఉంది. ఒకటే, చిట్టచివరి విషయం—వరంగల్లు మార్కెటు రాష్ట్రంలో చాలా పెద్ద మార్కెట్లలో ఒకటి. అక్కడ ఉన్న స్టాఫ్ సరిపోవడం లేదు. కూరగాయల మార్కెట్ అంతా యిబ్బంది, మిరపకాయల మార్కెట్ నడి గ్రామంలో ఉంది. మార్చడానికి స్థలసేకరణ జరిగింది. అక్కడ కూడా డబ్బు అక్కడ ఎవరివైపు వస్తుందో ఆ భూస్వాములకు సంబంధించి, పొలిటికల్ పైరవీలతో ఇప్పటికి కూడా అది 12 సంవత్సరాల నుంచి నాన్చబడుతోంది. కాస్త రైతులకు మార్కెట్ యార్డు ఉపయోగకరంగా ఉండే విధంగా తొందరగా చేయాలి. రోడ్లు మెయిన్‌టెనెన్సు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. ఎడ్మినిస్ట్రేషన్ చక్కబడాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—మంత్రిగారు కర్షకపరిషత్తు బిల్లు చదివారా ? దానికి దీనికి కొన్ని లింక్స్ ఉన్నాయి. అసలు ఇదివరకు అనుకున్నట్లే మార్కెట్ కమిటీలు ఉన్నప్పుడు వీరు ఈ ఎమెండుమెంట్స్ పనికివచ్చే విధంగా తెచ్చారు. ఈ ఎలక్టెడ్ బాడీస్ అని పెట్టారు. ఆ ఎలక్టెడ్ బాడీయే కర్షక పరిషత్తు. అది మార్కెటింగు కమిటీ నిర్వహిస్తుంది, ఇక్కడ దీనికి కాంట్రాడిక్షన్ వస్తుంది. వాటిని వీటిని కలిపి చూసినట్లయితే రెండేళ్ల టరమ్‌గాని యివన్నీ చూస్తే అసలు అంతకుముందు ఏది నిర్ణయించుకుని....దాన్ని యాజ్ ఇట్ ఈజ్‌గా....

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :—క్లారిఫై చేస్తాను...

శ్రీ ఆర్. శోభనాద్రి చౌదరి (గుడివాడ) :—అధ్యక్షా, ఈ సవరణ బిల్లును సమర్థిస్తూ, కొన్ని సూచనలు మీ ద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను. కృష్ణా జిల్లాలో వరి పంట పెట్టె వారికి మార్కెటింగు కమిటీ ఏ రకంగానూ పని చేయడం లేదు. దానికి కోటానుకోట్ల రూపాయలు ఉన్నాయి. ఆ ధాన్యం రైతులు తీసుకువచ్చి అక్కడ పెట్టడానికి కూడా వీలులేని పరిస్థితిలో ఉన్నాయి. మార్కెటు యార్డులు కట్టారు. అవి తీసుకోలేదు. అద్దెకు యిచ్చారు కాని వ్యాపారం చేయడం లేదని మీ ద్వారా మనవిచేస్తున్నాను. అయితే, ఈ బిల్లులో చాలా అనవసరమైన యిబ్బందులు పెట్టారు. ఇంకా అవసరమైతే ఈ సెస్సు రేటు కూడా రూపాయి ఉంటే రెండు రూపాయాలు పెంచాలని ఉద్దేశ్యం వుంది: అది ముఖ్యంగా, వరి పండించే రైతులకు యిది తీసివేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. దానికి కారణం—ఇంతవరకూ ఏ రకంగానూ రైతుకు లాభం లేదు. అక్కడ వ్యాపారం జరగడం లేదు. కృష్ణా జిల్లాలో ధాన్యం పండించే రైతు, వ్యాపారానికి మార్కెటు యార్డులో వ్యాపార సౌకర్యం ఇంతవరకూ లేదు. అందువల్ల దాన్ని మంత్రిగారికి మీ ద్వారా మనవిచేస్తున్నాను. వరి పండించే దానిని ఎగ్జంపషన్ చేయాలని, అవసరమైతే రైతుకు న్యాయం చేయాలి. అప్పుడే రైతు అవస్థలపాలు కాకుండా, చూడాలి. ఇంకా రెండు రూపాయలు ధాన్యానికి పెంచి, టాక్సు వసూలు చేయడం అంటే, ఇన్‌డైరెక్టుగా రైతు దగ్గర నుంచి వసూలు చేయడం జరుగుతుంది. రైతు నష్టపడకుండా మార్కెట్ యార్డు చూపించి, సౌకర్యం చూపించి, ఆ రైతు ధాన్యం దాచుకోవడానికి, ధాన్యం పెట్టుకోడానికి సౌకర్యం వుంటే, దానికి ఏమి అభ్యంతరం లేదు. ఏ పరిస్థితుల్లోనూ వారు ధాన్యం పెట్టేచోటు కృష్ణా జిల్లాలో లేదని మంత్రిగారికి, ప్రభుత్వానికి కూడా తెలుసు. అందువల్ల వరి ధాన్యం పండించే రైతులకు దీనివల్ల పడే టాక్సును యిదివరకు ఉన్న టాక్సు ద్వారా రైతుకు సౌకర్యం కల్పించాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. ఆదెన్న :—అధ్యక్షా, మార్కెటింగుశాఖ మంత్రిగారు ప్రవేశ పెట్టిన బిల్లును నేను పూర్తిగా సమర్థిస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. మార్కెటింగు ఫీజు వల్ల వసూలు చేసినటువంటి డబ్బు దాదాపు రు. 56 కోట్లు ఉన్నది. గతంలో కూడా దీని గురించి రికెన్ రిప్లయి కూడా ఇచ్చారు. రు. 56 కోట్లు ఆం. ప్ర. మార్కెటింగు కమిటీల దగ్గర, ఇది కాకుండా, మార్కెటింగు కమిటీల వల్ల వసూలు చేసిన ఫీజులో కొంత మొత్తాన్ని సి.ఎం.ఎఫ్. నుంచి ఇస్తారా ? దాదాపు రు. 8 కోట్లు సి.ఎం.ఎఫ్. క్రింద ఉన్నదనే సంగతి తెలియ చేస్తున్నాను. ఇంత డబ్బు ఉన్నది. ఈ డబ్బును మార్కెటు యార్డుకు వచ్చేటటు వంటి రైతులయొక్క సౌకర్యాల కొరకు — ప్లాట్‌ఫాంమ్, గొడౌన్లు, వేయింగ్ షెడ్లు, రెస్టురూమ్‌లు, కాటిల్ షెడ్లు లాంటి ఎన్నో సౌకర్యాలను కలుగ చేయ డానికి ఈ డబ్బును వినియోగించాలి. ఆ ఫెసిలిటీస్‌కు వినియోగించడానికి ఎలాంటి సత్వరచర్యలు తీసుకోవడంలో లోపాలు ఉన్నాయని తెలియచేస్తున్నాను.

దీనికి కారణం – ఇంజనీర్ల సిబ్బంది. నాలుగు జిల్లాలకు ఒక ఇంజనీరు ఉంటారు. స్టేట్‌లో ఒక ఎస్. ఇ. గారిని పెట్టారు. సిబ్బంది తక్కువగా ఉండడం వల్ల ఇంజనీరు ఒక లక్ష రూపాయల వరకు శాంక్షన్ చేయడానికి, మిగిలినవారు డబ్బు శాంక్షన్ చేయాలంటే కమీషనరు ఆఫ్ మార్కెటింగు గారికి పవర్స్ ఉంటాయి. ఇక్కడ చాలా ఆలస్యం జరుగుతున్నది. దాదాపు 40 కోట్ల వరకు శాంక్షన్ అయి కూడా గ్రాంట్ చేయలేనటువంటి స్థితిలో ఉన్నదని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. దీనికి, ఇప్పుడున్న ఆరుగురు ఇంజనీర్లు కూడా ఎల్.సి.ఇ. కేడరు వారు. తక్కువ కేడరు వారు ఉన్నారు. ఓ. ఇ; కేడరు వారు లేరు. 1979లో, నా నియోజకవర్గంలో కట్టిన గొడౌన్లు ఇప్పటివరకు కూడా ఇంకా బాగుచేస్తూనే ఉన్నారని తెలియచేస్తున్నాను. ఈ మార్కెటు ఫీజును కలెక్టు చేస్తున్నటువంటి మొత్తాన్ని అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేయాలని రైతులకు సౌకార్యాలు కలుగచేస్తే మార్కెటు ఫీజు ఇంకా ఎక్కువ వసూలు చేయడానికి అవకాశం ఉంటుంది. ఈరోజు పెట్టిన బిల్లులో ఒక క్లాజు వల్ల దాదాపు 15 కోట్లు ఎరియర్స్ కొంత మంది రైతుల దగ్గర వసూలు అవుతుంది. ఇది వసూలు చేయడానికి ఈ క్లాజు చాలా ఉపయోగపడుతుంది. సి.ఎం.సి. క్రింద గొడౌన్లు గాని, షెడ్లుగాని ఇవన్నీ కూడా చెక్ చేసేటటువంటి అధికారం కూడా ఈ బిల్లులో పొందుపరచడంవల్ల మార్కెట్ ఫీజు ఎరియర్స్ వసూలు కావడానికి అవకాశం కలుగుతుంది. అది కూడా సత్వరంగా వసూలు చేయాలని కోరుతున్నాను. కరెక్టు ఎసెస్‌మెంటు చేయడానికి, టర్నోవర్ కరెక్టుగా సబ్‌మిట్ చేయడానికి ఈ క్లాజులో పొందుపరిచారు చాలా చక్కగా ఉందని తెలియచేస్తున్నాను.

వీటినన్నింటినీ సక్రమంగా అమలుచేస్తే మార్కెటింగ్ ఫీజ్ ఎరియర్స్ 12-40 p.m. యివన్నీ వసూలు కావడానికి తద్వారా అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగిస్తే రైతులకు మేలు కలుగడానికి వీలుగా ఉంటుందని మనవి చేస్తున్నాను. శ్రీ సి. నర్సిరెడ్డి మొదలగు పెద్దలు చెప్పినట్లు మార్కెటింగ్ యార్డులకు స్థలాల సేకరణ విషయంలో నాలుగు, ఐదు సంవత్సరాలు, యింకాపైన జాప్యం జరుగుతోంది. డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ మరియు క్రింది అధికారులలో సరియగు పొంతన లేక స్థలాలు వుండీ సేకరించలేక, మార్కెట్ యార్డును నిర్మించలేక అవస్థలు పడుతున్నారు. వీటికి సత్వర చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. వీటిని పంచాయతీరాజ్ శాఖకు హ్యాండోవర్ చేసినా పని సత్వరంగా పూర్తిచేయడానికి వీలు కలుగుతుంది ఈ బిల్లులో పొందుపరచిన క్లాజులు అన్నింటిని చక్కగా ఉపయోగిస్తే, చక్కగా ఉపయోగపడతాయని చెబుతూ, అధికారులందరూ చిత్తశుద్ధితో పనిచేయవలసిందిగా కోరుతున్నాను. డైరెక్టర్ అఫ్ మార్కెటింగ్ మరియు క్రింది అధికారులు, ఫీజ్, అరియర్స్ వసూలుచేసి వసూలు చేసిన డబ్బును సక్రమంగా, రైతులయొక్క అభివృద్ధి కార్యక్రమాలకు గాను ఉపయోగించడానికి చర్యలు తీసుకోవలసిందిగా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు :—అధ్యక్షా, మార్కెట్ కమిటీలు మొట్టమొదట్లో చక్కటి డెమోక్రటిక్ పద్ధతిలోనే వుండేవి. రైతులనుండి రైతు ప్రతినిధులను ఎన్నుకోవడం, వర్తకుల నుండి వర్తకుల ప్రతినిధులను ఎన్నుకోవడం జరిగేది రైతు ప్రతినిధుల ఎన్నిక కష్టతరం అని తదుపరి నామినేట్ చేయడం వర్తక ప్రతినిధులను ఎన్నుకోవడం జరిగింది. ఒక కేటగిరివారిని నామినేట్ చేయడం ఒక కేటగిరివారిని ఎన్నిక చేయడం సరికాదని హైకోర్టు తీర్పు ఇచ్చిన తరువాత ఎన్నికల పద్ధతిని తీసివేసి నామినేషన్ పద్ధతిని పెట్టడం జరిగింది. అందువల్ల డెమొక్రటిక్ స్పిరిట్ పోయి ప్రభుత్వానికి ఒక అంగంగా, ఒక శాఖగా తయారయ్యే పరిస్థితి ఏర్పడడం, నిజంగా దురదృష్టకరం.

మిస్టర్ స్పీకర్ :—ధర్మారావుగారూ, ఎలక్టెడ్ గవర్నమెంటే నామినేట్ చేస్తుంది. ప్రెసిడెంట్ రూల్‌లో నామినేట్ చేయడంలేదు కదా. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం నామినేట్ చేయడంలో అభ్యంతరం ఏమిటి ?

శ్రీ పి. వెంకటపతి :—ప్రజలు ఎన్నుకున్న కేంద్ర ప్రభుత్వం ఈ రాష్ట్రానికి నామినేట్ చేస్తుందంటే ఎలా వుంటుంది ? అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ :— కాన్‌స్టిట్యూషన్ అలా ఒప్పుకోదు.

శ్రీ పి. వెంకటపతి :—మనం అలా పెట్టుకుందాం అధ్యక్షా.

( నవ్వులు )

శ్రీ ఎ. ధర్మారావు :—అధ్యక్షా, నామినేట్ చేయడంలో అన్ని పార్టీలకు ప్రాధాన్యం వుండేలాగా రికగ్నయిజ్డు పొలిటికల్ పార్టీలలోని ప్రతినిధులను ఒక్కొక్క పార్టీ నుండి ఒక్కొక్కరిని, అధికార పార్టీనుండి మెజారిటీ సభ్యులను తీసుకొని, అధికార పార్టీవారినే చైర్మన్‌గా కూడా చేయవచ్చును కదా. కానీ వాస్తవంగా జరుగుతున్నది ఏమంటే కేవలం అధికార పార్టీకి సంబంధించి నమ్మకంగా వుండే వ్యక్తులను నామినేట్ చేయడమే తప్ప కాలిబర్ వున్న సమర్థులైన వ్యక్తులను, ఆ రంగంలో ఇంటరెస్ట్ వున్న వ్యక్తులను నామినేట్ చేయకపోవడం వల్ల ప్రస్తుతం మార్కెట్ కమిటీలు చాలా అస్తవ్యస్త పరిస్థితిలో వున్నాయని చెప్పడానికి విచారిస్తున్నాను. మార్కెట్ కమిటీలు వెల్ ఎక్విప్డు అండ్ ఫుల్ ఫ్లెడ్జుడ్‌గా వుంటే తప్పకుండా ఉపయోగం జరుగుతుంది. అలా కాకుండా నామమాత్రంగా అట్టిపెట్టడంవల్ల ఉపయోగం కంటే నష్టమే ఎక్కువ జరుగుతుంది. వాస్తవానికి మునిసిపాలిటీలు వున్న టౌన్స్‌లో, మున్సిపల్ కార్పొరేషన్లలో కూరగాయలు, పండ్లు అమ్ముకోవడానికి, మునిసిపాలిటీ కమిషన్ బేసిస్ పైన కాస్త ప్లేస్ ప్రొవైడ్ చేసినట్లు వుండే తప్ప రైతుకు సరియగు ధర రాబట్టడానికి తగిన సౌకర్యాలు కల్పించేదిగా ఉపయోగపడడం లేదు. మార్కెట్ యార్డులు కలెక్టు చేస్తున్న ఫీజు వారు చేస్తున్న సర్వీసుకు గాను వసూలుచేస్తున్న ఫీజుగా వుండాలేతప్ప ట్యాక్స్‌గా వుండకూడదు. మార్కెట్ యార్డుకు వచ్చే కమోడిటీస్ కొద్దీ. అనగా ప్రజలు ఏ కమోడిటీని మార్కెట్ యార్డుకు తీసుకువెడతారో,

దానికి ధరను రాబట్టడానికి వాటిని నోటిఫై చేసి, వాటిపరకే ఫీజును రిస్ట్రిక్టు చేయాలి. అంతే తప్ప ప్రతి పంటను మార్కెట్ కమిటీ నోటిఫై చేసి, ఎక్కడ అమ్ముకున్నా మార్కెట్ కమిటీకి ఫీజుగా చెల్లించవలసిందిగా నియమావళి చేసి, వసూలు చేయడం వల్ల రైతుమీద అదనపు భారం పడుతుంది. మార్కెట్ యార్డు ట్యాక్సేషన్ డిపార్టుమెంటుగా తయారు అవుతుంది. కృష్ణా, గుంటూరు జిల్లాలలో ధాన్యాన్ని మార్కెట్ యార్డులలో అమ్ముకునే రైతు లేనేలేడు. దానికి కావలసిన వసతులు అక్కడ లేవు. అలాంటప్పుడు ధాన్యాన్ని నోటిపై చేయడం ఎందుకు? మినుములను నోటిఫై చేయడం ఎందుకు? డెలిబరేట్‌గా రైతుకు నష్టం కలిగించడం న్యాయం కాదు. నూటికి రెండు రూపాయల చొప్పున రైతులు మార్కెట్ యార్డులకు బచ్చా కట్టుకోవడం ఎందుకు? ఏ కమోడిటీస్ నోటిఫై చేస్తే వాటికి ఎక్కువ ధర వస్తే వాటిపై చేయాలే కానీ, ఏ కమోడిటీస్ నోటిఫై చేస్తే మార్కెట్ కమిటీలకు ఎక్కువ ఆదాయం వస్తుందో అవి నోటిఫై చేసి, రైతులపై బలవంతంగా యింపోజ్ చేసే పద్ధతి మంచి కాదని మనవి చేస్తున్నాను. ఈ మార్కెటింగ్ యార్డ్సులో స్టోరింగ్ ఫెసిలిటీస్ లేవు ధరలు లేని సమయంలో కమోడిటీస్ నిల్వచేస్తే ధర వచ్చినప్పుడు అమ్ముకోవడానికి స్టోరింగ్ ఫెసిలిటీస్ అవసరం. అదే విధంగా రైతులకు లోన్స్ ఈ మార్కెటింగ్ కమిటీస్ యివ్వలేకపోతే బ్యాంకులకు గ్యారంటీ వుండి యిప్పించవచ్చు. అలాంటి ఫెసిలిటీస్ ఏవి ఈ మార్కెటింగ్ యార్డ్సులో లేవు. రైతులకు ఎక్కువ ధరను రాబట్టడానికి మార్కెటింగ్ యార్డ్సు చేస్తున్న ప్రయత్నాలు ఏవీ లేవు. సరకును అమ్మడానికి కమిషన్ ఏజెంట్ ఏ పద్ధతిలో కూర్చుంటాడో, అదే మాదిరిగా యార్డ్సు వుంటున్నాయి తప్ప ఎక్కువ ధరను రాబట్టడానికి స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌లో గానీ, మార్క్‌ఫెడ్‌తో గానీ లేదా ఫారెన్ ట్రేడ్ ఫెసిలిటీస్ కానీ, అలాంటి సదుపాయాలు ఏవీ చేయకుండా, వుంటున్నాయి. రైతులకు ఎక్కువ ధర వచ్చేలా చేయాలనే ధ్యేయమే వీటికి లేకుండా పోయింది. ఇక ముందయినా మార్కెట్ యార్డులు రైతులకు ఎక్కువ ధరను రాబట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

రైతులకు, వారు పడుతున్న యిబ్బందులను తొలగించడానికి సింగిల్ విండో పథకం ద్వారా, అన్ని ఫెసిలిటీస్ ఒకేచోట ప్రొవయిడ్ చేస్తాము అన్నారు. కానీ వాస్తవంగా చూస్తే కో-ఆపరేటివ్ రుణాల కొరకు రైతు సింగిల్ విండో స్కీమ్ ఫాలో కావాలి. కర్షక పరిషత్‌కు వెళ్ళాలి. మార్కెట్ కమిటీలకూ వెళ్ళాలి. ఇవన్నీ కాకుండా అడ్మినిస్ట్రేటివ్ సైడ్ చూసుకోవాలి. సోమెనీ విండోస్‌ను అనవసరంగా తెచ్చిపెడుతున్నారు. అలా కాకుండా మార్కెట్ కమిటీలను సరియగు పద్ధతిలో స్ట్రెంగ్తెన్ చేస్తే, రైతుపరిషత్‌లను వెలకొల్పే అవసరం వుండదని మనవి చేస్తున్నాను.

మార్కెట్ యార్డులలో నోటిఫై చేసిన కమోడిటీస్‌ను బయట ఎవరూ కొనకూడదని కొంతే శిక్షార్హులని వుంది. దానివల్ల వస్తువుల ధర దెబ్బతింటుంది.

లైసెన్సు అందరికీ యివ్వరు. లైసెన్సులేని వారు కొంటే శిక్షార్హులు అవుతారు. వ్యాపారస్థులలో కాంపిటీషన్ తగ్గి, ఆ విధంగా కూడా రైతులకు నష్టం వాటిల్లే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఒక ఉదాహరణ చెబుతాను. ముఖ్యంగా పసుపు విషయం తీసుకుంటే, పసుపు పండించే ఒకే ఒక సెంటర్ దుగ్గిరాల. అక్కడ బహుకొద్దిమంది- నలుగురో ఐదుగురో— వ్యాపారస్థులు వ్యాపారంలో మొనోపలీ చేస్తున్నారు. వారు కొంటే తప్ప రాష్ట్రంలో అమ్మకం కానీ, మరోపద్ధతి కానీ లేని పరిస్థితి ఏర్పడింది. వారంతా సిండికేట్‌గా ఫార్మ్ అయి కొందరు ముఖ్యమైన ట్రేడర్స్‌తో లాలూచీ అయి రైతులను ఎదుర్కొనే పద్ధతికి, అటువంటి టాక్టిక్స్ అన్నీ చేసి గత రెండు సంవత్సరాలుగా మొనోపలీ చేస్తున్నారు. ఇలా సిండికేట్స్ ఏర్పడినప్పుడు ప్రభుత్వం తమకు డైరెక్టుగా ఇంటరెస్టు వున్నచోట చర్యలు తీసుకుంటుంది. సారా వేలంపాట విషయంలో ప్రభుత్వం సిండికేట్స్‌ను బ్రేక్ చేసి అదనపు ఆదాయపు మార్గాలను ఎలా చూసుకుందో, అదే విధంగా మార్కెట్ కమిటీస్ విషయంలో కూడా కొద్దిమంది మొనోపలిస్ట్స్ ఒక సిండికేట్‌గా ఫార్మ్ అయినప్పుడు బ్రేక్ చేయవలసిన పద్ధతిని ప్రభుత్వం తప్పక ఆలోచించాలనీ, లేనిచో రైతులు కష్టనష్టాలకు గురి అవుతారనీ మనవి చేస్తున్నాను. మినిష్టరుగారు తమ వివరణలో, ఆబ్జెక్ట్స్ అండ్ రీజన్స్ స్టేట్‌మెంట్‌లో ఒక పర్సెంట్ వున్న ఫీజ్‌ను రెండు పర్సెంట్‌కు పెంచుతున్నట్లు ప్రస్తావించలేదు. కానీ ఈ చట్టాన్ని ఒకటి శాతం వున్న

12-50 p.m. ఫీజ్‌ను రెండు శాతం చేయడానికే తెచ్చారని అనిపిస్తున్నది. ఇప్పటికీ మార్కెట్ కమిటీలు డబ్బు నిల్వలోనే ఉన్నాయి. ఈ 2 శాతం అనేది మాత్రం న్యాయం కాదు, అది తీసివేయాలి. లోగడ ఉన్న 1 శాతం అట్టే పెట్టాలి. పెద్దలు ఇంతకు ముందు చెప్పారు. గవర్నమెంట్ సో మెనీ పవర్స్ తీసుకుంటోందని, మార్కెటింగ్ డైరక్టర్‌కు, టాక్సు ఎసెసింగ్ అథారిటీస్‌కి ఎక్కువ పవర్స్ ఇస్తున్నారని చెప్పారు. సో మెనీ పవర్స్ తీసుకోవడం వల్ల ఆనెస్టుగా, చిత్తశుద్ధితో వ్యవహరిస్తే తప్పులేదు కాని ఆ వ్యవహరించే అథారిటీస్‌లో అనెస్టీ లోపించినట్లయితే దీని వల్ల ఉపయోగం లేకపోగా నష్టాల పరిమితులు ఎక్కువగా జరుగుతాయని మనవి చేస్తున్నాను. ఇప్పుడు మార్కెట్ ఫీజ్ ఎసెస్ చేసిన తరువాత ఒక ట్రేడర్ మొత్తం చెల్లించకుండా అపీల్‌కు వెళ్ళకూడదని ఒక ప్రొవిజో పెట్టారు. ట్రేడర్స్ ఫ్రాడ్ చేసే వారు - మోసం చేసే వారు ఉన్నా అపీల్‌కి వెళ్ళడానికి చెల్లించడానికి సంబంధము లేదు. మీరు కలక్టు చేయాలంటే రెవెన్యూ రికవరీ ఆక్టు ఉండనే ఉంది. వసూలు దారి వసూలు జరుగుతుంది. చెల్లించవలసినది చెల్లించకుండా అపీలు లేకుండా రిస్ట్రిక్షన్ పెడుతున్నారు. రైట్ ఆఫ్ అపీలు తీసివేయడం అవుతుంది. ఆ ప్రొవిజన్ తీసివేయాలని మనవి చేస్తున్నాను. రిఫండ్ ఇవ్వవలసి వచ్చినప్పుడు చూస్తే, అతని దగ్గర ఎరియర్స్ రికవరీ చేసుకొనేటప్పుడు వడ్డీతో రికవరీ చేస్తారు. రిఫండ్ వచ్చేసరికి వడ్డీలేకుండా పోతోంది. గవర్నమెంట్ ఇంత పొత్తిగా మైజర్‌గా

వ్యవహరించడం న్యాయ్యం కాదు. ఎప్పుడయితే రాబట్టేటప్పుడు వడ్డీతో రాబడతారో అటువంటప్పుడు రిఫండ్ చేసేటప్పుడు కూడా వడ్డీతో చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. కొన్ని సవరణలు ఇచ్చాము, వాటిని పరిశీలించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ :— ఈ మార్కెట్ సవరణ బిల్లు మార్కెటింగ్ ఉద్దేశాలకు అనుగుణంగా కాకుండా ఏదో ఛైర్మన్‌లుగా తమకు కావలసిన వారిని పెట్టుకోవడానికి, ఇష్టం లేని వారిని తొలగించే పద్ధతిలో ఈ సవరణలు తెచ్చినట్లు దీనిలో కనపడుతూ ఉంది. రైతాంగానికి ఉత్పత్తి ధరలు రావడం లేదు. వ్యాపారస్థులు, మధ్య దళారీలు రైతులను దోపిడీ చేస్తున్నారు, ఆ దోపిడీ నుంచి కాపాడడం కోసం ప్రభుత్వపరంగా ఈ మార్కెటు కమిటీలను ఏర్పాటు చేసి రైతు తను చేసిన ఉత్పత్తులను తీసుకువచ్చి తగిన ధర, తమ పంటకు పెట్టిన మొత్తాన్ని తిరిగి వసూలు చేసుకొనే పద్ధతిలో ఉండాలని చెప్పి ఈ మార్కెట్ కమిటీలను పెట్టడం జరిగింది. రైతులను ఆదుకోడానికి, రైతులకు తగిన ధర ఇప్పించడం కోసం ఈ మార్కెటు కమిటీలను పెట్టడం జరిగింది. మరి దురదృష్ట వశాత్తు ఈరోజు ఈ బిల్లు ద్వారా మేము ఎంతో ఆశించాము. రైతుకు తగిన సపోర్టింగ్ ప్రయిస్ మధ్య దళారీలు కమిషన్ ఏజంట్సు, వీరందరూ కుమ్మక్కయి రైతు ఇబ్బంది పడే విధముగా కొన్ని క్లచెస్ తొలగిస్తూ సంపూర్ణముగా రైతును ఆదుకొనే విధముగా ఈ బిల్లును తీసుకువస్తారని మేము ఆశించాము. కాని బిల్లు చదివిన తరువాత అలాంటి పరిస్థితులు కాకుండా రాజకీయ పరమైన ఉద్దేశాలతో ఈ బిల్లును తెచ్చారుతప్ప మరొకటి కాదని నేను మనవి చేస్తున్నాను.

ఈ నామినేషన్ పద్ధతి ఛైర్మన్‌లకు ఎందుకు చేశారు? ఇంతకు ముందు చేశారు మేము కూడా చేస్తాము అంటే అది తప్పు. రైతాంగానికి సంబంధించిన సమస్య కాబట్టి వ్యాపారస్థులు, రైతులు ఉంటారు కాబట్టి వారియొక్క ప్రాతి నిధ్యముతో డెమోక్రటిక్‌గా పెట్టి మీరు తీసుకురావలసిన అవసరం ఉంది. ఇప్పటికైనా ఈ నామినేషన్ పద్ధతి రద్దు చేయండి, ప్రజాస్వామ్య పద్ధతిలో రైతాంగము నుంచి వచ్చిన వారిని చైర్మన్ పదవికి ఏర్పాటు చేయండి. ఇంకా అవకాశం ఉంది, మీరు అలా తీసుకురావాలని మనవి చేస్తున్నాను.

ప్రభుత్వం చైర్మన్‌ల యొక్క తొలగింపు అధికారం పెట్టుకోవడం మంచిగా కనపడడం లేదు. దీనిలో దురుద్దేశం ఉందని చెప్పవలసి వస్తోందని మనవి చేస్తున్నాను. ఉదాహరణకు ఎక్కడో ఆదోనిలో తమకు సంబంధించని వ్యక్తి చైర్మన్‌గా ఉన్నాడని అతనిని తొలగించేందుకు ఈ బిల్లు తీసుకువస్తున్నారని మనవిచేయకతప్పదు. ఒక ప్రక్క ముఖ్యమంత్రిగారు పదే పదే ఎమ్. ఎల్. ఏలు ఎమ్. ఎల్. ఏ. లు గానే ఉంటారు, ఇతర కమిటీలకు చైర్మన్‌లుగా ఉండరని చెపితే దానిని కూడా కాదని చెప్పి కర్నూలు జిల్లాలో నియామకాలు జరిగిన పరిస్థితి ఉందని ఈ సందర్భముగా చెప్పవలసి వస్తోంది. ఏది ఏమైనా మార్కెట్

కమిటీలు రైతాంగానికి ఉపయోగపడేటట్లు చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ముఖ్యముగా నిన్న ఒక ప్రశ్న వచ్చినప్పుడు మంత్రిగారు సమాధానం చెపుతూ ఎక్స్‌పోర్టు క్వాలిటీస్‌కి రైతులు ఉత్పత్తి చేసిన వస్తువులు ఎక్స్‌పోర్టు చేయడానికి దేశములో అవకాశాలు ఉన్నా వాటికి గ్రేడింగ్ పరిస్థితి మార్కెట్ కమిటీలలో అవలంబించడం లేదని చెప్పినప్పుడు

(MR. DEPUTY SPEAKER IN THE CHAIR)

మేము ఇంప్లిమెంట్ చేస్తున్నామని చెప్పారు. నేను ఇంకొకసారి మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రపంచములో పెద్ద మార్కెట్–గుంటూరు మార్కెట్ నుంచి మిర్చి ఎక్కువగా ఎగుమతి అవుతున్నది. మినిస్టర్ గారికి ఇప్పటికైనా ఇన్ఫర్మేషన్ తీసుకోవలసిందిగా చెబుతున్నాను. గ్రేడింగ్ మిర్చికి పెట్టవలసిన అవసరం ఉందని ఈ సందర్భముగా చెప్పకతప్పదని మనవి చేస్తున్నాను. ఇంకొక విషయం కూడా నిన్న తెచ్చాము. రైతు తన యొక్క ఉత్పత్తిని మార్కెట్లోకి తీసుకు వస్తున్నాడు. 10,15 మంది వ్యాపారస్తులు కలిసి రింగ్ అయి ధరలు తగ్గించే ప్రయత్నాలు జరుగుతూ ఉన్నాయి. దీనిని అరికట్టడం కోసం మీరు చర్యలు తీసుకోవాలని గతములో మనవి చేశాను, ఇప్పుడు కూడా మనవి చేస్తున్నాను. అలాంటి అవకాశం బిల్లులో పొందుపరుస్తారని ఆశించాము కాని ఆ పరిస్థితి లేదు. మీరు వ్యాపారస్తుల నుంచి, కమిషన్ ఏజంట్స్ దగ్గరనుంచి రూపాయికి రెండు రూపాయిలు వసూలు చేసుకోడానికి ఈ బిల్లు తీసుకువచ్చారని రైతులకు కావలసిన విషయాలు మీరు ఇందులో తీసుకురాలేదని మనవి చేయకతప్పదు. ఆక్షన్‌లో రింగ్ అవకుండా వ్యాపారస్థుల సిండికేట్స్‌ను అదుపులోకి తీసుకువచ్చేదానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ముఖ్యముగా ఎక్స్‌పోర్టు క్వాలిటీస్ మీద తప్పనిసరిగా ఈ రాష్ట్రములో మీరు తీసుకురావలసిన అవసరం ఉంది. అదీకాక నిర్దేశించిన శాతం కన్నా అనాథరైజ్డ్‌గా, ఇల్లీగల్‌గా ప్రభుత్వానికి కూడా తెలియకుండా ఒకటి నుంచి రెండు శాతం సెస్ అనేది వసూలు చేస్తున్నారు. దీని గురించి ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవలసిన అవసరం ఉంది. సెస్ నిధులు ప్రభుత్వానికి వస్తున్నాయో లేదో అని అనుమానముగా ఉంది. దీనిని అరికట్టడం కోసం వెంటనే చర్య తీసుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. కొన్ని మార్కెట్లలో పండ్లు, ఎక్స్‌పోర్టు క్వాలిటీస్ క్రింద విదేశాలకు ఎగుమతి చేసే పరిస్థితులు ఉన్నాయి. కోస్టల్ జిల్లాల రైతాంగము పండ్లు ఎక్కువగా పండించే విధంగా తగిన ప్రాతినిధ్యం ఇచ్చి వాటిని కూడా మార్కెట్లకు తీసుకువచ్చే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. మేము దీని మీద ముఖ్యమంత్రిగారికి ఉత్తరాలు వ్రాశాము. ఈ పండ్ల ఉత్పత్తులకు సంబంధించి ముఖ్యంగా గుంటూరు మార్కెట్‌కు తూర్పు గుంటూరు జిల్లా నుంచి వచ్చిన వాటిని వ్యాపారస్థులు దోచుకొంటున్నారు, వారికి తీరని నష్టం జరుగుతోంది. ఒక్కొక్కసారి వారు తీసుకవచ్చిన పండ్లు కుళ్ళిపోయి

ఏమీలేకుండా వ్యాపారస్థుల దగ్గర నుంచి రూ. 10, రూ. 15 అప్పు తీసుకొని రైతులు వెళ్లిపోతున్న పరిస్థితి ఉంది. దీనిని అరికట్టాలి చాలా సీరియస్‌గా ప్రభుత్వం ఆలోచించి దీనిని కూడా ఇంక్లూడ్ చేయాలని మనవి చేస్తున్నాను. వ్యాపారులు మార్కెట్ యార్డుకి వస్తున్నారు. రైతు 1-00 p. m.
ఉత్పత్తులు కొంటున్నారు. మధ్యలో రాక్షసుల్లాగా కమీషన్ ఏజెంట్లు పీడిస్తున్నారు. కనుక ఈ కమీషన్ ఏజెంట్ల పద్ధతి తీసేయాలి. గుంటూరు మార్కెట్ యార్డు గురించి చెప్పాలంటే, ఇంతకు ముందే చెప్పాను–మిర్చి మార్కెట్ చాలా పెద్దది. 55 ఎకరాల భూమి గతంలో కేటాయించారు. ఇప్పుడు 10 ఎకరాలను మాత్రం ఉపయోగిస్తున్నారు. రైతాంగం తీసుకొని వచ్చే ఉత్పత్తులకి ప్లాట్‌ఫారంలు లేక, సరైన సదుపాయాలు లేక, గోడవున్స్ లేక బయట పెట్టుకొనే పరిస్థితి ఉంది. రూ. 2 కోట్లు ఇప్పటికే కమిటీ అధీనంలో నిధులున్నాయి. అది పెట్టి, మిగతా 45 ఎకరాలను కూడా రైతుల ఉపయోగం లోకి తెచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి. మరొక ప్రధాన విషయం, గుంటూరులో 1985లో రైతాంగం సమ్మె చేశారు. తమ ఉత్పత్తులని కూడా అక్కడికి తీసుకొని వెళ్లడానికి నిరాకరించడం జరిగింది. మంత్రిగారికి నేను లేఖ వ్రాయడం కూడా జరిగింది. ఇది కేవలం వ్యాపారుల దురాగతాల వల్ల, వారి ఉత్పత్తులను కొని కూడా డబ్బు సకాలంలో ఇవ్వనందున 40 రోజులు రైతాంగం వారి ఉత్పత్తులను మార్కెట్ యార్డులోకి తీసుకొని రావడానికి నిరాకరించిన సంఘటనలు చాలా ఉన్నాయి. వీటిని అరికట్టడానికి, రైతాంగం యొక్క ఉత్పత్తులకు తగిన ధర వచ్చేట్లు, రైతులకు ఉపయోగించేలా మార్కెట్ యార్డుల ఉండాలనే ఉద్దేశం అని, ఆ రకంగా ఉంటేనే మార్కెట్ కమిటీలు రైతులను ఆదుకొనే వీలుంటుందని ఆశిస్తున్నాను. లేకపోతే కేవలం ఉత్తుత్తి మాటలతో, వాగ్దానాలతో వారిని మోసం చేసిన వారం అవుతామని మనవి చేస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎస్. రామచంద్రా రెడ్డి :—అధ్యక్షా, ప్రప్రథమంగా వ్యవసాయ కుటుంబాలకి సంబంధించిన 10 మంది శాసన సభ్యులు అనేక విషయాలలో రైతు సంక్షేమం దృష్ట్యా సలహాలు ఇచ్చారు. వారిని అభినందించే అవకాశం కలిగి నందుకు నేను సంతోషిస్తున్నాను. వాస్తవమే. ప్రకృతి వైపరీత్యాల వలన, దాని పర్యవసాన పరిణామాల వలన, కొంత మంది స్వార్థపరుల, విచ్ఛిన్నకర శక్తుల కుట్రల వలన, వారి కరాళ, కబంధ హస్తాలలో చిక్కుకొని, సజీవ ప్రతిమలుగా, జీవచ్ఛవాలుగా రైతాంగం నలిగిపోతున్నదని వ్యక్తం చేసిన వారి భావాలతో నేను మనస్ఫూర్తిగా ఏకీభవిస్తున్నాను. రకరకాల దోపిడీలతో, రోదనతో, బక్కచిక్కి, చిక్కి శల్యమై, నిర్భాగ్య స్థితిలో రైతు ఉన్నాడన్న మాట వాస్తవమే. చాలా మంది గౌరవ సభ్యులు మానసిక ఆందోళనతో రైతు సర్వ వ్యాప్తి అని, ఆర్థిక అమంగళాన్ని నిర్మూలించడానికి సలహాలు ఇచ్చారు. రాష్ట్రంలో 80 మంది వ్యవసాయం పైన ఆధారపడి ఉన్నారు. రైతులు నిశ్శబ్ద

దాతలు, తానే కార్మికుడై, కర్షకుడై కృషి చేస్తున్నా, జరుగుతున్న శ్రమ దోపిడీని అరికట్టడానికి మార్కెట్ కమిటీలు కృషి చేస్తున్నాయని ప్రత్యేకంగా చెప్పనక్కరలేదనుకొంటాను. మార్కెట్ కమిటీలు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన తరువాత, అనుభవజ్ఞులైన, లైసెన్సు పొందిన వైమెన్ ద్వారా, మోసాలను అదుపుచేసి, అనకట్ట వేయాలని, గ్రేడింగ్ సౌకర్యాలకు అవకాశం కల్పించాలని ఉద్దేశము. ప్లాట్‌ఫాంలు, షెడ్డింగ్స్, డ్రికింగ్ వాటర్, విశ్రాంతి భవనాలు, కాంటీన్ వగైరాలతో శోభాయమానంగా, సర్వ సౌకర్యాలతో పరిస్థితులను సమకూర్చి,తద్వారా రైతు సంక్షేమం చేయడం కోసం ఈ మార్కెట్ కమిటీల యాక్టివిటీస్‌ని ఏర్పాటు ఉంది. చాలా మంది సభ్యులు చెప్పారు. రైతుకి ఏ రకమైన సహాయం జరుగుతోంది అడిగారు. తూకాల ద్వారా దోపిడీని అరికట్టాము. విచ్చలవిడిగా వసూలు చేసే రకరకాల కమీషన్స్‌కి స్వస్తి చెప్పి, ఆ కార్యక్రమం లేకుండా ఏర్పాటు చేశాము. గ్రేడింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నాము. రాష్ట్రవ్యాప్తంగా రేడియో ద్వారా ప్రతి మార్కెట్ కమిటీలో ఏ వస్తువుని ఏ ధరకి విక్రయించాలో, రెమ్యునరేటివ్ ధర లభించే సందర్భంలో అమ్ముకొనే అవకాశం కల్పించాము. అంతే కాకుండా కొంత మంది గౌరవ సభ్యులు మాట్లాడుతూ గోడౌన్ సదుపాయాలు చాలినంతగా లేవన్నారు.

(ఇంటరప్షన్)

శ్రీ పి. వెంకటపతి :—వారు చెబుతున్నది వర్తమానమా, భవిష్యత్తా?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:—గతం, భవిష్యత్తు, జరిగేది, జరుగబోయేది చెబుతున్నాను.

శ్రీ పి. వెంకటపతి :—జరగబోయేది చెబుతున్నారు. జరుగుతున్నది కాదు.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :—గతంలో జరిగిన పొరపాట్లని నివారించడానికి, నిక్షేపంగా రైతు సంక్షేమానికి ఉపయోగించే కార్యక్రమాలకు ప్రాధాన్యం కల్పిస్తాము. ప్రప్రథమంగా గౌరవ సభ్యులు సాంబయ్య గారు మాట్లాడుతూ చైర్మన్ల టర్మ్ విషయం చెప్పారు. ఆ పద్ధతికి స్వస్తి చెప్పి నామినేషన్ పద్ధతి స్వస్తి చెప్పాలని, ఫార్మర్స్ కౌన్సిల్ అధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వర్తించే పద్ధతి ఆలోచించే, ఈ ప్రభుత్వం నిర్ణయం చేసింది. ఫార్మర్స్ కౌన్సిల్ అధ్వర్యంలో ప్రజలతో నేరుగా ఎంపిక కాబడిన వ్యక్తుల యొక్క నిర్ణయాలను, శాశ్వత నిర్ణయాలతో పాటు ఈ కార్యక్రమాలను భవిష్యత్తులో ఏర్పాటు చేయబోతున్నాము. ప్లెడ్జ్ లోన్స్ అన్నారు. ఈరోజు సెంట్రలైజుచేయడానికి 162 మార్కెట్ యార్డ్సు ఉన్నాయి. ఒక లక్షా 45 టన్నులు నిలువచేసుకొనే సౌలభ్యం ఉంది. ఏ రైతు అయినా తనకి న్యాయమైన ధర రాకపోతే ప్రతి 100 రూపాయల విలువ చేసే వస్తువుకి గోడవున్ ప్లేస్ ఇచ్చి, రూ. 75 అప్పు తీసుకొనే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుంది.

ఈ ఉద్దేశంతో ఈ సంవత్సరంలో రూ. 4 కోట్లు కేటాయించాము. అక్కడ ఒక
నెల వరకూ వడ్డీ లేకుండా, మరొక రెండు నెలల నామినల్ వడ్డీ 6 శాతముతో
అంటే మూడు నెలల రుణ సౌకర్యం కల్పించే పరిస్థితి ఉంది. ఆ కాలములో
న్యాయమైన ధరవస్తే అమ్ముకొనే అవకాశము ఇచ్చాము. రూ. 4 కోట్లు దానికి
ఇచ్చాము. కావలసిన గోడవున్ సౌకర్యాలు లేవు అని సభ్యులు కొందరు చెప్పిన
దాంతో ఏకీభవిస్తున్నాను. సాధ్యమయినంతవరకూ రైతు విలువైన కాలము
వృధా కాకుండా చేయాలని, మండలాలలో మార్కెట్ యార్డ్సు నెలకొల్పాలని
నిర్ణయం చేశాము. ఒకటి నుండి రెండు శాతం వరకూ పెంచుకొనే అధికారము
సెంట్రల్ మాడల్ యాక్టు ప్రకారం మిగిలిన రాష్ట్రాలలో లాగా, ఈ రాష్ట్రము
లో కూడా ఇవ్వాలని ఎమెండ్‌మెంటు పెట్టాము. దాని ఉద్దేశము మండల
స్థాయిలో గోడవున్ నిర్మాణం కృష్ణాజిల్లా, ఇంకా అనేక జిల్లాలలో మినిమము
ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంటేనే ఈ యాక్టివిటీని రెగ్యులరైజ్ చేసే ఉద్దేశముతో ఈ
కార్యక్రమం ఏర్పాటు చేశాము. జయరాంబాబుగారు మాట్లాడుతూ కమిటీలో
సౌకర్యాలు తక్కువ ఉన్నారు. యాక్టు గతంలోనే ఉంది. మినిమం ఎమినిటీస్,
వేయింగ్ సదుపాయం, ప్లాట్‌ఫాంలు, గోడవున్స్, డ్రింకింగ్ వాటర్, ఎలక్ట్రిసిటీ
మొదలయిన సర్వసదుపాయాలూ ఉంటేనే మనము సెంట్రలైజ్ చేయడానికి అవ
కాశం ఉంటుంది. సెంట్రలయిజ్ చేయడానికి కావలసిన సర్వ సౌకర్యాలు ప్రొవైడ్
చేసిన తరువాతే, మిల్ ప్రెమిసెస్‌లో కానీ ఇళ్ళవద్ద కానీ ఎక్కడ కావాలంటే
అక్కడ విచ్చల విడిగా అక్రమ వ్యాపారం చేస్తూ రైతుంకి గిట్టుబాటు ధర ఇవ్వ
కుండా, జీరో బిజినెస్ చేస్తూ, ఆ మార్కెట్ సెస్, సేల్స్ టాక్సు ఎగవేస్తున్న
సందర్భంలో, ఉన్నటువంటి ఎగ్జిస్టింగ్ యాక్ట్ పకారం వారిని శిక్షించే అధికారం
లేదు కనుక ఏ వ్యాపారి అయినా నోటిఫైడ్ ఏరియాలలోనే బిజినెస్ చేయాలి,
టెండర్ సిస్టం ఉండాలి, ఎఫెక్టివ్‌గా బిడ్డింగ్ యాక్టివిటీస్ చూడాలి. తద్వారా
మాత్రమే రైతు సంక్షేమం చూసే అవకాశం ఉంటుంది. ఆ ఉద్దేశముతోనే 1-10 p.m.
కొన్ని మార్పులు, చేర్పులూ కూడా ప్రతిపాదించడం జరిగింది. ఎక్కడ చేస్తు
న్నారు ఈ నిర్మాణ కార్యక్రమాలు, ఎక్కడ స్థలాలు ఉన్నాయి అన్నారు. అది
వాస్తవం కాదు. 1986-87 లోనే 150 మండలాలలో మనం ఈ యాక్టివిటీ
టేకప్ చేయాలనే ఉద్దేశంతో ఎక్కడయితే ప్రభుత్వ భూమి ఉన్నదో ఎక్కడయితే
ల్యాండ్ ఎక్విజిషన్‌పొసెషన్ లిటిగేషన్‌కు పోకుండా ఉంటాయో సునాయాసంగా
చేపట్టడానికి, స్వాధీనము చేసుకొని కార్యక్రమాలు ప్రారంభించడానికి అవకాశం
ఉన్నదో, అలాంటి 150 స్థలాలను ఎంపిక చేయడాని, అది గవర్నమెంటు స్థలం
కావడం వల్ల ప్రభుత్వ నిర్ణయం తీసుకొని కలక్టర్ల ద్వారా మార్కెటింగు
డిపార్టుమెంటు సైట్ ఐడింటిఫై చేయడం, పొజిషన్ తీసుకోవడం కూడా జరిగింది
కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వం సహకారంతో రూరల్ గోడౌన్స్, ప్రతి
మార్కెట్ యార్డుకు 6 లక్షలరూపాయల ధనాన్ని, కనీస సౌకర్యాలు ప్రొవైడ్
చేయడం కోసం ఈ సంవత్సరమే 150 స్థలాలలో నిర్మాణ కార్యక్రమాలు చేస్తు

న్నాము. మిగిలినవి సెవెంత్ ప్లాన్ ఆఖరిలో ప్రతి మండలి స్థాయిలో ఒక మార్కెటు యార్డు ఎస్టాబ్లిష్ చేయాలని ప్రభుత్వ సంకల్పం అని వ్యక్తం చేస్తున్నాను. అదే విధంగా ఆక్షన్ సిస్టం లేదని చాలామంది అన్నారు. ఎక్కడయితే సెంట్రలయిజేషన్ ఎఫెక్టివ్‌గా జరుగుతుందో, ఎక్కడయితే ట్రేడర్స్ పార్టిసిపేషన్ ఉన్నదో అలాంటి 150 స్థలాలలో మనం ఈనాడు సెంట్రలయిజేషన్ యాక్టివిటీ కూడా చేస్తున్నామని తెలియజేస్తున్నాను. అదీకాకుండా సపోర్టింగ్ ప్రైస్ అన్నారు. సపోర్టింగు ప్రైస్‌కు సంబంధించి కాకుండా ఈరోజు ఫార్మర్స్ కౌన్సిల్ ఎస్టాబ్లిష్ చేసే సందర్భంలో షుగర్ ఫెడ్, ఎస్.టి.సి., మార్క్‌ఫెడ్, స్పిన్‌ఫెడ్, టుబాకో బోర్డు వగైరాలకు సంబంధించిన కమొడిటీ కార్పొరేషన్స్‌కూ, ఈ ఫార్మర్స్ కౌన్సిల్‌కూ లింకేజ్ సిస్టం ఏర్పాటు చేస్తూ ఉండడం వల్ల, ఫస్టు ఫెడరేషన్‌వాళ్లు రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేయబడే ఫార్మర్స్ కౌన్సిలూ, కమొడిటీస్ ఫెడరేషన్స్ వారియొక్క అభిప్రాయాన్ని అసెస్ చేసి ఆ విధంగానే మండలి స్థాయిలో ఏర్పడే రైతు పరిషత్తుకు, అభిప్రాయాలు అనండి, సలహాలు అనండి, ఆదేశాలు అనండి ఇవ్వబడతాయి. అదీకాకుండా ఈ ఫార్మర్స్ కౌన్సిల్ వాళ్ళకు ఎక్స్‌పోర్టు లైసెన్సులు, ఇంపోర్టు లైసెన్సులు ప్రతిదీ ఇవ్వడంవల్ల అవసరమయినప్పుడు పొరుగు రాష్ట్రాలకు, పొరుగు దేశాలకు జానీగారు చెప్పినట్లు ఎగుమతి చేసుకొనే స్వేచ్ఛనూ, స్వాతంత్ర్యాన్ని ఈ ఫార్మర్స్ కౌన్సిల్ ద్వారా ఇవ్వాలని ప్రభుత్వ ఆశయం. ఆ బిల్లు కూడ సహచర వ్యవసాయ శాఖా మాత్యులు రేపు ప్రవేశ పెట్టబోతున్నారు. రైతు సంక్షేమం కోసం అవసరమయిన కార్యక్రమాలను చేయడానికి, రైతు శ్రమ దోపిడీ చేసే విచ్ఛిన్నకర శక్తులను నిర్దాక్షిణ్యంగా శిక్షించడానికి, అవసరమయిన కార్యక్రమాలను సునాయాసంగా చేయడానికి ఈ ఎమెండుమెంట్సు పెట్టడం జరిగింది. అదీ కాకుండా ఆదెన్న గారు మాట్లాడుతూ స్టాఫ్ లేదు అన్నారు. వాస్తవమే. డిపార్టుమెంటులో ప్రొసీజరల్ ఫార్మాలిటీస్ కొన్ని ఉండడంవల్ల సకాలంలో అధికార వికేంద్రీకరణ చేయలేదు. కావలసిన సాంకేతిక పరిజ్ఞానం ఉన్న సిబ్బంది ఉన్న సందర్భంలో ఈ కార్యక్రమాలు సునాయాసంగా, లిప్తపాటులో, సకాలంలో సాధించడానికి వీలవుతుంది. ఈ విషయాన్ని గుర్తించి రిసెంటుగా 40 ఇంజనీరింగు పోస్టులు క్రియేట్ చేయడం జరిగింది. అదీ కాకుండా ఇరిగేషన్ డిపార్టుమెంటు నుంచీ ఎస్. ఇ.లను డెప్యుటేషన్ మీద తీసుకొని డెప్యూటీ ఇ. ఇ. లుగా ఎస్ ఇ.లుగా చేంజ్ చేసి, టెస్ట్ వెరిఫికేషన్ పెట్టినట్లయితే క్లారిటీ ఉంటుంది, సకాలంలో పూర్తి చేయడానికి అవకాశాలు మెండు అని గుర్తించి, దానికి సంబంధించిన కార్యక్రమాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది అన్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను. రైతులకు డబ్బు సక్రమంగా వ్యాపారస్తులు చెల్లించడం లేదని గౌరవసభ్యులు ఓంకార్ గారు చెప్పారు. డబ్బు జీరో బిజినెస్ చేస్తూ ఉన్నా, ఫూండ్ క్రెడిట్స్ ఇవ్వకపోయినా, రైతును మోసం చేసినా, ఏ పరిస్థితిలో

నయినా శ్రమ దోపిడీకి రైతు గురి కాకూడదు, అలాంటి సందర్భం తటస్థిస్తే, అది వాస్తవం అని విశ్వసిస్తే, అలాంటి వ్యాపారస్థులను శిక్షించి, రైతు సంక్షేమం చేయడం కోసం ప్రత్యేకమయిన మరి కొన్ని అధికారాలు ముఖ్యంగా వాళ్ళు కోర్టుకు పోయి, నెలలూ, సంవత్సరాలు గడిచిపోయి వ్యవహారాలు స్థంభించిపోవడం శ్రేయస్కరం గాదు కాబట్టి కోర్టుకు పోయే సందర్భంలో డైరెక్టర్ మార్కెటింగు ఫైనల్ డెసిషన్ ఇచ్చిన తరువాత పోవాలి. దీనికి జాయింట్ డైరెక్టరు, అసిస్టెంటు డైరెక్టరు అసిస్టు చేస్తారు. ఫస్ట్ జె డి. గారికి అపీల్ ఇచ్చాము. ఆ తరువాత డైరెక్టరు గారికి అపీల్ ఇచ్చాము, అపీల్ ఇచ్చిన తరువాత అప్పుడు అవసరం అయితే కోర్టుకు పోయే అవకాశం కల్పించాము. ధర్మారావుగారు అనుకొంటూ పిసినిగొట్టు గవర్నమెంటు అని అన్నారు. ఇది పిసినిగొట్టు గవర్నమెంటు కాదు.

శ్రీ ఎం. ఓంకార్ :—నాకు అర్థం కాలేదు. మార్కెట్‌లో రైతులకు ఎగవేసిన డబ్బు రాబట్టడానికి ఇందులో ప్రొవిజన్ ఏమిటి ?

శ్రీ ఎస్. రామచంద్రా రెడ్డి :—గతంలో ఈ లైసెన్సులు కాన్సిల్ చేయడానికి కానీ, వాళ్ళపైన యాక్షన్ ఇనీషియట్ చేయడానికి కానీ ఉన్న ఎక్సిస్‌టింగ్ యాక్ట్ ప్రకారం మనకు అధికారాలు లేకపోవడంవల్ల ఈ రోజు రైతు సెంట్రలైజ్డ్ మార్కెటు యార్డ్సులో ఎప్పటికప్పుడు డబ్బులు తీసుకోవలసిన అవసరం, చెల్లించవలసిన ఆవసరం వ్యాపారస్థుడికి ఉంది. దానిని అజమాయిషీ చేయడానికి అక్కడ సెక్రటరీలు, సూపర్‌వైజర్సు వగైరాలు పని చేస్తారు. ఆ సందర్భాలలో రైతులకూ, వ్యాపారస్థులకూ మధ్య ఉన్న సన్నిహిత సంబంధం వల్ల మాత్రమే ఈ క్రెడిట్ ఫెసిలిటిస్ జరుగుతున్నాయి అన్నది కూడా సభ్యులు గుర్తించాలి. మార్కెటు యార్డ్సులో ఏవయినా వస్తువులు విక్రయిస్తే ఆ డబ్బు తీసుకోవలసిన బాధ్యత రైతుదే. ఒకవేళ వ్యాపారస్థుడు చెల్లించిన సందర్భంలో ....

శ్రీ పి. వెంకటపతి :—అధ్యక్షా, వారికి సహాయకారిగా ఉండడానికి మేము నిర్దుష్టమయిన కొన్ని విషయాలు ఇదివరకు చర్చలలో చేర్చాము. మిర్చి కొని లక్షల రూపాయలు ఎగగొట్టారు. ప్రత్తి కొని లక్షల రూపాయలు ఎగగొట్టారు. తమరికి తెలుసు. నగరిలో ఒక మిల్లు యజమాని ప్రత్తి కొని డబ్బు ఇవ్వకుండా ఒక కోటి రూపాయలు ఎగవేసినప్పుడు, అది రాబట్టడానికి వారికి మరొక ఉపాయం దొరకక, మనం ఏమీ సహాయం చేయకపోతే, ఆ యజమాని తాలూకు బిడ్డను తీసుకువచ్చి ఆ విధంగా డబ్బు వసూలు చేసుకొందామని ఆరు మాసాల తరువాత ప్రయత్నం చేస్తే, ప్రత్తి అమ్ముకొన్న రైతు జైలుకు వెళ్ళే పరిస్థితి, చేతులకు అరదండాలు తప్ప ఒక రూపాయి రాలేదు. మేము అడిగేది ఏమంటే ఈ విధంగా సరుకు కొని ఎగగొడుతున్న వాడు ఎగవేసే అవకాశం లేకుండా మీరు చేసిన ఏర్పాటు ఏమిటి ? మీ శక్తి సామర్థ్యాలు మాకు తెలుసు. మాకు పెద్ద నమ్మకం ఉంది దానిలో అనుమానం లేదు. మా మీద మీ మాటలు

ఉపయోగించి అందులో మునిగిపోయి పైకి తేలకుండా చేయకండి. దీనికి మీరు సూటిగా చెప్పండి.

శ్రీ ఎస్. రామచంద్రా రెడ్డి :—అధ్యక్షా, ఇలాంటి సందర్భాలలో మొన్న మహబూబ్ నగర్ లో కూడా మార్కెటు యార్డ్సులో కాకుండా కొన్ని గ్రామాల్లో గుంటూరుకు సంబంధించిన ఒక ప్రముఖ వ్యాపారవేత్త....

శ్రీ పి. వెంకటపతి :— అసలు మార్కెటులో జరుగుతున్న అవకతవకలు చాలా ఉన్నాయి.

శ్రీ ఎస్. రామచంద్రా రెడ్డి :—మార్కెట్సులో క్రియ విక్రయాలు జరిగిన తరువాత రసీదు ద్వారా నాకు రావలసిన మొత్తం అందినదని సంతకాలు చేసి ఇవ్వడం జరుగుతుంది. రైతుకి, వ్యాపారస్థుడికి లేక కమీషన్ ఏజంటుకూ, రైతుకూ మధ్య ఉన్న లావా దేవీల్లో వాళ్లే చూసుకుంటే, గవర్నమెంటుకు తెలియకుండా వారే చేసుకొంటే గవర్నమెంటుకు బాధ్యత లేదు.

శ్రీ ఎం. ఓంకార్ :—అటంకం పరచాలని కాదు. వారికి సహాయ కారిగా ఉండడం కోసం...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—వారిని చెప్పనివ్వండి. చెప్పిన తరువాత అడగవచ్చు.

శ్రీ. పి. వెంకటపతి :—వారు చెప్పడం లేదు. వారు మాట్లాడుతున్నారు. అంతేకానీ చెప్పడం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—చెప్పిన తరువాత, చెప్పడం లేదు అనండి.

శ్రీ పి. వెంకటపతి :— ఆ తరువాత సమయం దొరకదు. అంత పెద్ద పెద్ద సమాసాల్లో మేము ఎక్కడ చారబడేట్లు? మాకు పాయింట్సు దొరకడం లేదు.

శ్రీ ఎం. ఓంకార్ :—చట్ట రీత్యా వున్న ప్రొవిజన్స్ మాకు చెప్పమనండి. అదే మేము అడిగేది.

శ్రీ ఎస్. రామచంద్రా రెడ్డి :—ఇప్పుడు ఉన్న చట్టరీత్యా ఏ రైతయినా మార్కెట్సులో విక్రయించిన తరువాత సొమ్ము తీసుకొన్న తరువాతనే సరుకు స్వాధీనం చేయాలి.

శ్రీ పి. వెంకటపతి :—అసలు మార్కెటుకు రావడం ఉంటేగా?

శ్రీ ఎస్. రామచంద్రా రెడ్డి :—మార్కెటుకు రాకుండా ఎక్కడెక్కడో లావాదేవీలు చేస్తే ఎలా?

శ్రీ పి. వెంకటపతి :—మార్కెటు యార్డుకు వచ్చేటట్లయితే 6 రోజులు ఉంచే గానీ వాడి సరుకు బేరం పడదు.

శ్రీ ఎస్. రామచంద్రా రెడ్డి :—అప్పు ఇస్తాం కదా.

శ్రీ పి. వెంకటపతి :—వారి ఇంటి వద్దకు వెళ్ళి కొంటే 6 నిమిషాలలో అయిపోతుంది. ఆ కారణాల వల్లే మార్కెటుకు తీసుకు వెళ్ళకుండా దొంగ మార్గాన పోవడం. ఇంటి వద్ద అయితే కొంతవరకునయినా ఇంటిలో పని చూసుకోవచ్చు కదా అనుకొంటున్నాడు. అది వాస్తవం.

శ్రీ ఎం. ఓంకార్ :—నేను అడిగేది రెండు విషయాలు. ఇవి రిలవెంటు సమస్యలే. వెంకటపతి గారు అన్న పాయింటు కూడా ఉంది. మార్కెట్‌కు రాకుండానే బయట కొంటున్నారు. మార్కెటులో ఉన్న ఇబ్బందుల వల్ల బయట అమ్ముకుంటున్నాడు. ఈ రకంగా కోట్ల కొది రూపాయలు ఎగవేయబడుతున్నాయి. మార్కెట్‌లోకి వచ్చి మార్కెట్‌లో అమ్మితేనే మీ లైసన్స్ పొందిన అర్జిదారులు కొన్నారు. ఆ అర్జిదారులే లక్షలకొద్ది రూపాయలు ఎగవేసి పోయినారు. ఎగవేసి పోయిన అర్జిదారుల లైసెన్స్ కాన్సల్ చేయడం తప్ప డబ్బు రాబట్టే అధికారాలు మాకు లేవని అధికారులు నోళ్ళు వెళ్ళబెట్టుతున్నారు. 1-20 p.m.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:— అది వాస్తవమే.

శ్రీ ఎం. ఓంకార్ :— దానికి రెండు మార్గాలు వున్నాయి. అసలు మార్కెట్‌లోకి రాకుండానే అమ్మిన సరకు డబ్బు ఎగవేయడము ఒక భాగము. సరకు మార్కెట్‌కు వచ్చిన తరువాత లైసెన్సు పొందిన అర్జిదారులు సరకు కొని ఎగవేసిన డబ్బు మరొక భాగము.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:— గౌరవనీయ సభ్యులు ఓంకార్ గారు చెప్పినట్లుగా రైతులను మోసము చేయడము కానీ, యివ్వవలసిన సొమ్ము యివ్వకుండా పోవడం, జీరో బిజినెస్ చేయడము, రూల్స్‌కు ఎగనెస్తుగా ఏమయినా చేస్తే వున్న ఎగ్జిష్టింగ్ యాక్ట్ ప్రకారము వాళ్ల లైసెన్స్‌లు కాన్సల్ చేయడము మాత్రమే మనకున్న అధికారం. రెండవది ఔట్ సైడ్ ఆఫ్ ది మార్కెట్ యార్డ్ నోటిఫైడు పరియాలో కాకుండా ఇంటి దగ్గర ఇల్లిగల్‌గా జీరో. బిజినెస్ చేస్తే వాటిని అరికట్టడం కోసమే వాడికి అవసరమైన జుర్మానా వేయడం, జైల్ శిక్ష విధించడం కోసమే ఈ రోజు ఈ అధికారాలు కావాలని సభ ముందు వుంచాను. ఇది నంబర్ వన్. ఇక నంబర్ టు ఏమనగా మార్కెట్ యార్డులో ఒక సారి బిడ్‌లో పార్టిసిపేటు చేసిన ట్రేడర్స్ వస్తువును కొనుగోలు చేసిన తరువాత తన వస్తువును స్వాధీనం చేసుకొనే దానికి ముందు తనకు రావలసిన రాయితీకి మదింపు తీసుకోవలసిన బాధ్యత రైతుది.

శ్రీ వి. రామభూపాల్ చౌదరి:—అధ్యక్షా, ఈ రోజు మార్కెట్ యార్డు పరిస్థితి ఏ విధంగా వుందంటే The faimers are at the mercy of the traders They are taking minimum 15 to 20 days to pay the amount.

Sri S. Ramachandra Reddy:— The farmer has accepted.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— రామభూపాల్ చౌదరిగారు, మంత్రిగారి రిప్లయి అయిన తరువాత క్లారిఫికేషన్‌లో అడగండి.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:— అధ్యక్షా, వారు చెప్పిన దానిలో వాస్తవం వుంది. నేను దానికి ఒప్పుకొంటున్నాను. కానీ చట్ట రీత్యా వుండవలసిన పరిస్థితి ఏమంటే నా వస్తువు నేను విక్రయించిన తరువాత కొనుగోలు చేసే వ్యాపారస్థుడితో బిల్లు ప్రకారం సెస్సు కమీషన్ పోను, నా డబ్బు తీసుకోవడం అనేది నా బాధ్యత. కానీ ఆ కమీషన్ ఏజెంట్‌కు, ఆ ట్రేడరుకు, ఈ రైతుకు గతంలో ఏదో అప్పులు తీసుకోవడం, లావాదేవీలు మధ్య సంబంధాలున్నాయి. రైతులు అనేక సందర్భాలలో కష్టాలవల్ల, అవసరాలకు వ్యాపారస్థుల దగ్గర డబ్బు తెచ్చుకొనే అలవాటు రాష్ట్ర వ్యాప్తంగా వాళ్లకున్న సంబంధాలనుబట్టి వున్నది.

శ్రీ పి. వెంకటపతి:— అసలు డబ్బులు పోగొట్టుకొన్న వాళ్ళు ఎవరు లేరా?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:— పోగొట్టుకొన్న వాళ్ళు ఎవరు లేరని నేను అనడం లేదు. ఎవరి అపరాధమని అడుగుతున్నాను.

శ్రీ వి. రామభూపాల్ చౌదరి:— సపోజింగ్ అలాంటి లావాదేవీలు లేని వారు వారి సరకులు మార్కెట్ యార్డులో విక్రయించిన తరువాతనే వాళ్లకు డబ్బులు ఇచ్చే సదుపాయం కల్పిస్తారా?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:— తప్పనిసరిగా నేను పరిశీలిస్తాను.

శ్రీ వి. రామభూపాల్ చౌదరి:— పరిశీలన కాదు సార్.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:— అంటే రామభూపాల్ చౌదరిగారి వుద్దేశ్యం గవర్నమెంటు పే చేయమనా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— మంత్రిగారు చేయాలంటే ముందు దీనిని పరిశీలించాలి గదా?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:— వున్న నిబంధనల మేరకే వ్యాపారస్థులు బిల్లు తయారు చేసిన మరుక్షణమే డబ్బును కొనుగోలుదారు రైతుకు చెల్లించాలనే నిబంధనలున్నాయి. అది ఇరుపక్షాల......

శ్రీ మహమ్మద్ జానీ :— దానిని ఇంప్లిమెంట్ చేయడం లేదు. ఏదయినా దానిని వారు సక్రమంగా చేస్తారా అనే గదా మేము ఇంతగా చెప్పుతున్నది.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— అధ్యక్షా, వస్తువు అమ్మిన తరువాత డబ్బు రాబట్టుకోవడం అనేది రైతు బాధ్యత. ఇవ్వవలసిన బాధ్యత కొనుగోలు దారుది. వారిద్దరు ఇష్టపడి అయిదు రోజులకో, పది రోజులకో లావాదేవీలు అండర్ హ్యాండ్ చేసుకొనే దానికి గవర్నమెంట్ ఎలా రెస్పాన్సిబులిటీ వుంటుంది? నేను సరకు విక్రయించాను, బిల్ వేసారు, రైతు పే చేయడం లేదనే విషయాన్ని ఆ రోజు అక్కడ సెక్రటరీకి కానీ, సంబంధిత ఆఫీసర్ దృష్టికి కానీ తెస్తే గవర్నమెంట్ తప్పనిసరిగా రెస్పాన్సిబులిటీ తీసుకొంటుంది.

( ఇంటరప్షన్స్ )

శ్రీ ఎం. ఓంకార్ :— ఎగవేసే వాడికి ధైర్యం వచ్చే మాట ఎందుకు చెబుతారు.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— అధ్యక్షా, నా ఉద్దేశ్యం ఓంకార్ లాంటి అనుభవజ్ఞుడయిన సీనియర్ లెజిస్లేటర్ కూడా ఇది అడుగుతున్నారు. ఇచ్చిన వాడు, తీసుకొనే వాడు నా డబ్బు నాకు ముట్టలేదని ఆక్షేపణ లేదు, ఆరోపణ లేదు, కంప్లయింట్ లేకపోతే మమ్మలను ఏమి చేయమంటారు.

శ్రీ ఎం. ఓంకార్ :— కంప్లయింట్ ఇచ్చిన వాళ్ళది ఏమి చేశారు ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— కంప్లయింట్ ఇచ్చిన సందర్భంలో మార్కెట్ ఆఫీసర్ వాళ్ల లైసెన్స్‌లు కాన్సిల్ చేస్తారు. అవసరం అనుకొంటే పోలీసు కంప్లయింట్ చేసి క్రిమినల్ నేరం పెడతాము. వాడి ఆస్థి, పాస్తులు వసూలు చేయడానికి ప్రయత్నిస్తాము.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :— అధ్యక్షా, ఇప్పుడేమో ఒక సవరణ బిల్లు తీసుకవచ్చారు. ఇప్పుడు మంత్రిగారు సమాధానం ఇవ్వాలని అడుగుతున్నాను. రైతులు సరకు మార్కెట్‌కు తీసుకపోయిన తరువాత విక్రయిస్తారు ? ఆ సరకుకు డబ్బులు ఎప్పుడు యివ్వాలి. వ్యాపారస్థుడికి డబ్బులు యిచ్చిన తరువాత యివ్వాలి. వారు చెప్పినది కరెక్టే. ఒక వేళ ఆ వ్యాపారస్థుడు పైసలు యివ్వకపోతే సరకు యివ్వవద్దు. కానీ మరి మార్కెట్ కమిటీకి ఒక వేళ సరకు తీసుకొన్న తరువాత డబ్బులు యివ్వకపోతే ఆ వ్యాపారస్థుడిపైన చర్య తీసుకొనేందుకు మార్కెట్ కమిటీకి ఏమి అధికారాలు ఇస్తున్నారు ? బిల్లులో ఏమి సవరణ తెచ్చినారు ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— మార్కెట్‌లో క్రయ, విక్రయాలు జరిగిన తరువాత ఏ పరిస్థితిలో రైతును మోసము చేసినా, మోసం చేసినట్లు ధృవీకరించబడినా, కంప్లయింట్ యివ్వబడినా లైసెన్స్ కాన్సిల్ చేయడము,

వున్న అధికారాలు వుపయోగించుకొని వాడిపైన చర్య తీసుకోవడం, పోలీసు కంప్లంట్ యివ్వడము క్రిమినల్ నేరము పెట్టడం జరుగుతుంది.

( యింటరప్షన్ )

శ్రీ సి. నర్సిరెడ్డి :— రైతు మార్కెట్‌కు సరకు తీసుక వెళ్ళిన తరువాత...

మిష్టర్ డిప్యూటీ స్పీకర్ :— మంత్రిగారి రిప్లయి పూర్తి అయ్యేవరకు ఎవరు మాట్లాడినా రికార్డులో వుండదు.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— అదిగాకుండా మన నర్సిరెడ్డిగారు చెప్పినట్లు డబ్బు సంపాదించేది మార్కెట్ కమిటీ, అభివృద్ధి చేసుకోవలసింది మార్కెట్ కమిటీ. తనకు అవసరమైన స్థలాలు సేకరించడంలో నిర్ణయం చేసుకోవలసింది మార్కెట్ కమిటీ. అనవసరంగా డైరెక్టర్, మార్కెటింగ్ వగైరా వాళ్ల ఇన్‌వాల్వ్‌మెంట్ వుంటూ వుండడం వలన కాలం వృధా అవుతున్నదంటున్నారు. అది వాస్తవమే. రేపు ప్రొద్దున ఈ ఫార్మర్స్ కౌన్సిలును ఏర్పాటు చేసిన సందర్భంలో క్రాపింగ్ పాటర్న్‌కు ధర నిర్ణయించే దానికి అవసరమయిన కార్యక్రమాలు నిర్వర్తించుకొనే సర్వాధికారాలు కూడా ఫార్మర్స్ కౌన్సిలుకే మనం యివ్వబోతున్నాము. రైతుల పేరిట ఎంపిక చేయబడ్డ ఫార్మర్స్ కౌన్సిలే ఈ కార్యకలాపాలు నిర్వహిస్తుంది. కాబట్టి ఈ డిలే అనేది వుండదు. ఎవరికి వారే ఈ స్థలాలు నిర్ణయించడం, సేకరించడం వగైరా ల్యాండ్ అక్విజేషన్ ప్రాసెస్ ప్రకారంగా చేసుకోవడానికి వీలు అవుతుందనే విషయం కూడా తెలియజేస్తున్నాను. అదే విధంగా చాలా మంది సభ్యులు జనరల్‌గా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ప్లెడ్జిలోన్స్ లేవని చెబుతూ వచ్చారు. ఇంక బి.సి., ఎస్.సి. గోడియర్స్ అన్నారు. ఇప్పుడున్న నామినేటెడ్ కమిటీలు పోతున్నాయి. ఫార్మర్స్ కౌన్సిల్‌లో ఎలెక్టెడ్ బాడీస్ అంటున్నారు. వున్న కమిటీలలో కూడా ఎస్.సి., బి.సి., స్మాల్ ఫార్మర్స్, మార్జినల్ ఫార్మర్స్, లేడీస్‌కు రిజర్వేషన్స్ వుంటూనే వున్నది. ఇక ఎవరు ఏమి మాట్లాడినా విషయాలు ఒక్కటే, వారు, మేము అందరం కూడా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకొని రైతు దోపిడీ విధానానికి గురికాకుండా, శ్రమ దోపిడీ జరగకుండా వుండడానికి ఆ కార్యక్రమాలను ప్రారంభించి వ్యాపారస్థులపైన కావలసిన కఠిన చర్యలు తీసుకొనేటటువంటి అధికారాలకు సంబంధించి ఈ అమెండ్‌మెంట్ మూవ్ చేశాను. అందుకుగాను దయచేసి సభ్యులందరు ఈ సవరణలు ఆమోదించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. అందులో మూడు సంవత్సరాల నుండి రెండు సంవత్సరాలకు రెడ్యూస్ చేసిన పిరియడ్ విత్‌డ్రా చేసాము. మిగిలినవన్నీ న్యాయసమ్మతమైనవి. సభ్యులు ఆలోచనను అర్థం చేసుకొని ముందుగానే తయారు చేసినవి. అందరికీ అవసరమైనవి, దయచేసి ఆమోదించాలి.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—అధ్యక్షా ఈ కర్షక పరిషత్ ఫార్మేషన్ రేపు బిల్లు అయిన తరువాత ఈ మార్కెట్ కమిటీలు రద్దు అవుతాయనే సూచన వున్నది. ఈ ఫార్మేషన్ అవుతూనే రద్దు చేస్తారా, ఇంకా పొడిగిస్తారా? రెండవది ఇప్పుడు లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టి కట్టిన మార్కెట్ కమిటీలు అయిదు, ఆరు సంవత్సరాలు అయినా అవి ఇంతవరకు పంక్షన్ కాలేదు. వీటిని పంక్షన్ అయ్యేవిధంగా చేస్తారా?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి :—అధ్యక్షా, ఈ ఫార్మర్స్ కౌన్సిల్స్ కాన్‌స్టిట్యూట్ అయిన తరువాత, యీ మార్కెట్ యార్డు, వీటి యాక్టివిటీస్ యాజిటీజ్‌గా వారికి అప్పగించాలని ప్రభుత్వం ఉద్దేశం. ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వారు ఉపయోగించుకోవాలని, తద్వారా రైతుకు వుపయోగకరంగా వుండాలని ప్రభుత్వ ఉద్దేశం, వారు అన్నివిధాలా యీ సౌకర్యాలను యుటిలైజ్ చేసుకోవడానికి అవకాశాలు కల్పిస్తాము. 1-30 p.m.

శ్రీ ఎం.వి. కృష్ణారావు :— అధ్యక్షా, ఈనాడు చాలామంది సభ్యులు మాట్లాడారు. దానికి, మన మంత్రిగారు అన్నీ వాస్తవాలే అని ఒప్పుకున్నారు. ఈ వాస్తవాన్ని ఎప్పటిలోగా నిజమవుతాయో చెప్పవలసినదిగా నేను కోరుతున్నాను. ఎంప్లాయ్‌మెంట్ లేదు అంటే వాస్తవమేనన్నారు. గొడౌన్స్ లేవు అంటే వాస్తవమే అన్నారు. అన్నీ వాస్తవమేనని మంత్రిగారు ఒప్పుకున్నారు. ఇవన్నీ ఎప్పుడు పూర్తి చేస్తారు?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి :—అధ్యక్షా, గొడౌన్స్ వున్నాయి. సిబ్బంది తక్కువ వుండడంవలన పనులు త్వరగా జరగడం లేదు. సిబ్బందిని రిక్రూట్ చేస్తున్నాం. వారి స్మృతిపథంలో వున్నవన్నీ ఒక్కసారిగా చెయ్యడం కష్టం, అన్నీ పూర్తి చెయ్యాలనే ప్రభుత్వం కృషి చేస్తున్నది.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :—అధ్యక్షా, గత అరగంటనేపటి నుంచి మంత్రిగారు మాట్లాడుతుంటే అసలు విషయాన్ని రాబట్టడానికి తోటి సభ్యులు ఎంతో ప్రయత్నం చేశారు. ఐనా, వారు చెప్పడంలేదు. పండించిన రైతు మార్కెటు యార్డుకు తీసుకు పోయిన తరువాత, అక్కడ దగా చేసిన మిడిల్‌మన్ శిక్షించడానికి ఏమీ గ్యారంటీ యిస్తున్నారు? ఆ విషయమై మీ తరఫునుంచి మాకేమీ రాలేదు. దీనివలన ప్రయోజనమేమిటి? అని నేను అడుగుతున్నాను. అది స్పష్టంగా వారు చెబితే ఇక్కడ నుంచి రైతులు కాస్త ఎన్‌లైటెన్ అవుతారు. అది వారు స్పష్టం చెయ్యాలి. ఎగగొట్టే వారిపై తీసుకునే చర్య ఏమిటి? రైతు తన పంట అమ్ముకున్నప్పుడు అతనికి రావలసినది రాబట్టేందుకు వున్న ప్రొవిజన్ ఏమిటి? ఇవి స్పష్టంగా లేకపోతే, దొంగలకు తాళంచెవి యిచ్చినట్లవుతుంది.

శ్రీ యస్. రామచంద్రా రెడ్డి:—ఉన్న యాక్టు ప్రకారంగా "The amounts due to the Market Committee by way of Market fees or other fees may be recovered in the same manner as arrears of land revenue' అన్నారు. ఈ విషయం నేను గౌ. సభ్యుల దృష్టికి ఎందుకు తీసుకువస్తున్నానంటే దీని ప్రకారం రైతు తనకు అన్యాయం జరిగిందని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే ఆర్.ఆర్. యాక్టు ప్రకారం రికవర్ చేసి, రైతు సంక్షేమం చూడడానికి అవకాశంవుంది.

శ్రీ పి. వెంకటపతి:—అధ్యక్షా, మంత్రిగారికి, మీకు మాకు, బయట రైతులకు అందరికి తెలుసు; మంత్రిగారు సందేహిస్తున్నారు; మేము వేసిన ప్రశ్న సూటిగా వుంది. డబ్బు ఎగ్గొడితే వసూలు చేయడానికి ఏమిటి చూపిస్తున్నారు? ఆర్. ఆర్. యాక్టు వుంది అంటున్నారు వారు...

(ఇంటరప్షన్)

ఎన్నిసార్లు మాట్లాడతారు ఆ విషయంలో అంటున్నారు, ఎన్నిసార్లయినా మాట్లాడాలి. అది తేలేదాకా మాట్లాడాలి. వందసార్లు మాట్లాడాలి. ఎందుకు మాట్లాడాలి, అంటే ఎట్లా, అధ్యక్షా, డబ్బు ఎగ్గొట్టిన సందర్భంలో వారిపై చెయ్యగలిగింది ఏమీ లేదు అనే పద్ధతిలో మంత్రిగారు చెప్పడం న్యాయం కాదు. టెక్నికల్‌గా అన్యాయమేమోగాని, వారు పదేపదే వుపయోగిస్తున్న 'వాస్తవం' అనే పదంరీత్యా అది న్యాయం కాదు. మార్కెట్‌యార్డువద్దకు పోతే, వారు తమ సరుకు అమ్ముకుని, తగిన డబ్బు తీసుకుని ఇంటికి రాగలం అనే ధైర్యం, విశ్వాసం కలిగే ఏర్పాటు లేసంత కాలం దీనివలన ప్రయోజనం లేదు. రైతు దోపిడీ చెయ్యబడుతున్నాడు. వానికి చెయ్యగలిగింది ఏమి లేదన్నట్లుగా వారు మాట్లాడితే ఎట్లా, అందుకు ఈ చట్టంలో ఏమీ అవకాశం లేదని నేను చెబుతున్నాను.

శ్రీ యస్. రామచంద్రా రెడ్డి:—అధ్యక్షా, మన యాక్టు ప్రకారంగా రైతుకు అటువంటి పరిస్థితి వస్తే, వ్యాపారస్తులు ఆ విధంగా చేశారని మన దృష్టికి వస్తే వారి లైసెన్సు కాన్సిల్ చెయ్యడానికి అవకాశం వుంది. అంతే గాని, మార్కెట్ యార్డులో ఏదయినా చెయ్యాలంటే, మార్కెటుయార్డు వద్ద డబ్బేమీ వుండదు. డిపాజిట్ వుండదు.

శ్రీ పి. వెంకటపతి:—అధ్యక్షా, వారి నుంచి యింకేమీ రాదని నాకు నమ్మకం కలిగింది, నమస్కారం.

శ్రీ వడ్డె రంగారావు (ఇందరు):—అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన తరువాత కొన్ని సందేహాలు తీరినప్పటికి, యింకా తీరవలసినది వుంది. అందరికీ ఒక ఆవేదన వుంది. మీరు ఎన్నిసార్లు పెట్టినప్పటికి, ఎన్ని చెప్పినప్పటికి, లావాదేవీలు వున్నప్పుడు రైతుకు రావలసిన డబ్బు—బాకీ—విషయంలో మీరు ఎటువంటి గ్యారంటీ

యిస్తారు? అన్నది సమస్య. ఇప్పుడు వున్న దానిలో ఆ ప్రొవిజన్ లేదు. గ్యారంటీ అంటే గవర్నమెంటు సొమ్ము యివ్వాలని కాదు. మీరు దానికి కావలసిన ప్రొవిజన్ పెట్టండి. బందోబస్తుగా రైతుకు రక్షణ కల్పించాలని మా వాదన. మేము చెప్పినా, వారు చెప్పినా, అంతా రైతు గురించే. ఇది రోజువారీ వ్యవహారం చాలా కాలం వ్యక్తిగత పరిచయాలపై నడిచినప్పటికి, వారు వ్యాపారస్తులలో వ్యవహారం చేస్తున్నప్పటికి, ఏదో ఒక రోజున మోసం చెయ్యాలనుకున్నా, లేకపోయినా అతనికి యిబ్బందివల్ల రైతుకు డబ్బు ఎగ్గొట్టినప్పుడు గవర్నమెంటు ఏమి చేస్తుంది? దానికి ప్రొవిజన్ ఏమిటి? అది మాకు కావాలి. రైతుకు అటువంటి సమయంలో రక్షణ కల్పించడం కొరకు మీరు ఏమి చెయ్యబోతున్నారు? అది చెప్పాలి. రెండవది—ఇప్పుడు మండలాలు ఏర్పాటు చేస్తున్నాం; అందులో కూడ మీరు మార్కెట్లు ఏర్పాటు చేస్తారా? ఆ విషయం కూడ చెప్పవలసిందిగా కోరుతున్నాను.

(శ్రీమతి వై. సీతాదేవి అధ్యక్ష స్థానంలో వున్నారు)

శ్రీ ఎం. ఓంకార్ :—మేడమ్ స్పీకర్, నేను మంత్రిగారిని అడిగేదేమంటే— రైతుకు ఎగవేసే డబ్బును యిప్పించడానికి, ఆ వ్యాపారస్తుల నుండి అవసరమైన హామీలు తీసుకునే ప్రొవిజన్ యిప్పుడయినా కల్పించడానికి పూనుకుంటారా? రెండవది—నా నియోజకవర్గం నర్సంపేట, వరంగల్లు జిల్లా, మార్కెటు యార్డు కొరకు స్థల సేకరణ విషయమై పదేళ్ళ నుండి మూలుగుతున్నది. కనీసం, యీ మార్చి నెలాఖరు లోపలయినా దానికి సంబంధించి పూర్తి చేస్తారా?

శ్రీ వి. రామభూపాల్ చౌదరి:—మేడమ్ స్పీకర్ In page 4 for Section 12 Sub-section (1) "for the words not exceeding one rupee" the words" not exceeding two rupees" shall be substituted." ఆదోనివంటిచోట్ల ఒక కోటి రూ. లు నిధులున్నాయి, ఐనప్పటికి రైతులకు ఉపయోగపడే వదుపాయాలు అక్కడ లేవు.

మార్కెట్ యార్డుల సెస్ ఒక్క రూపాయకు బదులు రెండు రూపాయలు పెట్టారు. డెవలప్డ్ మార్కెట్ కమిటీలను మినహాయించి క్రొత్త వాటికి యిది అనువర్తిస్తే బాగుంటుంది. ప్రభుత్వం ఈ విషయం పరిశీలించాలని కోరుతున్నాను. ఆల్ రెడీ డెవలప్ అయిన మార్కెట్ కమిటీలకు రూ. ఒక కోటికి మించిన డిపాజిట్స్ వున్నాయి. అదనపు సెస్ వసూలు చేయవలసిన అవసరం ఏమి వుంటుంది ? 10-40 a.m.

శ్రీ సి. నర్సిరెడ్డి:—అధ్యక్షా. నేను చాలాసేపటి నుండి అడుగుతున్నందున, మాట్లాడుటకు సమయం యివ్వాలి.

చైర్మన్:—మినిస్టర్ గారు సమాధానం చెప్పాక మీకు సమయం యిస్తాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :—మేడం చైర్మన్, నేను చాలా తక్కువ సమయం తీసుకొంటాను. మార్కెట్‌కు రైతులు సరుకును తీసుకువెళ్ళిన తరువాత సరకు అమ్మిన తరువాత వారికి తిరిగి డబ్బును యిప్పించే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుందా, లేదా? బాధ్యత వుంటే వుందనీ, లేకపోతే లేదనీ చెప్పమనండి.

శ్రీ బి. బాల్‌రెడ్డి :- మేడం చైర్మన్, నా నియోజకవర్గంలో వున్న కారవాన్‌లో సబ్జిమండీ అనే కూరగాయల మార్కెట్టు వుంది. సుమారు 50 సంవత్సరాలుగా ఆ మార్కెట్ వుంది. ల్యాండ్ ఓనర్ ల్యాండ్‌ను ఇస్తానని అంటున్నా, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా, మార్కెట్ యార్డు వారు దానిని డెవలప్ చేయడం లేదు. గత సమావేశంలో మంత్రిగారు యిదే హౌస్‌లో హామీ కూడా యిచ్చారు, సబ్జిమండీ మార్కెట్ యార్డును త్వరలో డెవలప్ చేస్తానని. కానీ యింతవరకూ ఏ విధమైన చర్య తీసుకోలేదు. ల్యాండ్‌ను అక్వయిర్ చేయడంలేదు, డెవలప్ చేయడం లేదు. ఈ విషయం మంత్రిగారు తెలియ జేస్తారా మంత్రిగారు రైతులను ఆదుకొంటామని చెబుతూ అనర్గళంగా ఉపన్యాసం యిచ్చారు. గిరిజనులు చింతపండు తెచ్చుకొని మార్కెట్ యార్డులకు వెడితే ధర తగినంతగా లభించక యిబ్బందులు పడుతున్నారు. చింతపండును స్టోర్ చేసుకోవ డానికి కోల్డ్ స్టోరేజ్ ప్రతిపాదన ఏదయినా మంత్రిగారి ఆలోచనలో వుందా? కోల్డ్ స్టోరేజ్ సదుపాయం కల్పించడానికి పూనుకుంటున్నారా? దయచేసి ఈ రెండు విషయాలకూ సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ :— అధ్యక్షా, ఇందాక నేను వైండింగ్ అప్ సందర్భంగా మాట్లాడుతూ చెప్పిన విషయాలకు సమాధానం రాలేదు. గుంటూరు మిర్చి యార్డులో గ్రేడింగ్ సిస్టం ప్రస్తుతం లేనందున, ప్రవేశ పెడతారా అనేది ఒకటి. దానికి క్లారిఫికేషన్ కావాలి. గోడౌన్‌లో రైతులు తమ సరకులను పెట్టుకోడానికి ఏడు రోజులు మాత్రం పర్మిషన్ యిచ్చి ఎనిమిదవనాటి నుండి అద్దె వసూలు చేస్తున్నారు, దాన్ని రద్దు చేస్తారా? మిర్చి కొనుగోలు విషయంలో మార్క్‌ఫెడ్‌ను రంగంలో దించే అవసరం వుంది. ఈ విషయం, నిన్న, మొన్న కూడా చెప్పడం జరిగింది. ఈ విషయం గురించి ఆలోచిస్తారా? గుంటూరు మార్కెటింగ్ యార్డ్‌లో రూ. 2 కోట్లు ఉన్నాయి. మార్కెట్ యార్డు విస్తరణకు వెచ్చిస్తారా?

శ్రీ యస్. సాంబయ్య :—అధ్యక్షా, నేను యిందాక మాట్లాడినప్పుడు మార్కెట్ యార్డుల్లో ప్రత్తి మొదలగు సరుకును పెట్టినతరువాత రైతులకు మోసం జరుగుతున్నది అని అంటే మంత్రిగారు సమాధానం చెబుతూ అక్కడ కమిషన్ ఏజంట్స్, రైతులు, వ్యాపారస్థుల మధ్య అండర్‌స్టాండింగ్ వుంటుందనీ, ఏది జరిగినా అందరి అండర్‌స్టాండింగ్‌తో జరుగుతుందనీ అన్నారు. మార్కెట్ యార్డులలో కమిషన్ ఏజంట్స్ వుండవలసిన అవసరం ఏమిటి? ఆ సిస్టంను

ఎందుకు రద్దు చేయరు ? ఏజన్సీ సిస్టం రద్దు చేయడం ద్వారా మోసాలను అరికట్టవచ్చు, ఏజంట్స్‌ను రద్దు చేస్తారా ?

శ్రీ యస్. రామచంద్రా రెడ్డి :—అధ్యక్షా, వారు చెప్పిన దానిలో కాంప్లికేషన్ వుంది. కమిషన్ ఏజంట్ స్థానికుడుగా వుంటాడు. వ్యాపారస్థుడు ఒక్కొక్కసారి వేరే రాష్ట్రం నుంచి వచ్చి పని కాగానే వెళ్ళిపోతాడు. కమిషన్ ఏజంట్ నుండి ఒకసారి కాకపోయినా మరొకసారి సొమ్మును రాబట్టుకోవడానికి అవకాశం వుంటుంది, కమిషన్ ఏజంట్స్ వున్నప్పటికి సొమ్మును వసూలు చేసుకోవలసిన బాధ్యత రైతుపైననే వుంటుంది. కమిషన్ ఏజంట్స్‌ను తీసివేసినా రైతు తన సొమ్ము తానే వసూలు చేసుకోవలసి వుంటుంది. ఏదైనా పొరపాటు జరిగినప్పుడు రైతు మాకు ఫిర్యాదు చేస్తే, మాకు వున్న అధికారాన్ని పురస్కరించుకొని సహాయం చేయడానికి ప్రయత్నం చేస్తాము. అలాగే ఓంకార్ గారు చెప్పిన స్థల సేకరణ విషయం ఫైనలైజు చేస్తాము. చింతపండుకు సంబంధించి హిందూపురంవాళ్ళకు కోల్డ్ స్టోరేజ్ ఫెలిసిటీ యివ్వడానికి ప్రభుత్వం ఆమోదించింది. కమిటీకిచెందిన అఫిషియల్స్, నాన్‌ఫిషియల్స్, అవసరమైన నెసెసిటీస్ ప్రభుత్వానికి చెబితే కావలసిన శాంక్షన్స్ యివ్వడానికి ఏమీ ఆక్షేపణ లేదు. రైతులకు కమిషన్ ఏజంట్స్‌నుండి కానీ, వ్యాపారస్థుల నుండి కానీ, అన్యాయం జరిగిన సందర్భంలో చేసేది ఏమీ వుండదు. ఆ నేరాన్ని చీటింగ్ యాక్టు క్రింద కేస్ రిజిస్టర్ చేయాలి. రైతులకు అన్యాయం జరగకుండా వుండేలా చూడడానికి కాన్‌స్టిట్యూషన్ ఎక్స్‌పర్ట్సుతో డిస్కస్ చేసి రైతు సంక్షేమం కోసం మరో సవరణ చేయడానికి, తదుపరి పరిశీలన చేయడానికి ఆక్షేపణ లేదు. రైతు సంక్షేమం కోసం కృషి చేస్తాము.

Chairman :—The question is:

"The Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 1987 be taken into consideration."

The Motion was adopted and the Bill was considered.

CLAUSE-2

Chairman :—The question is :

"That Clause 2 do stand part of the Bill."

The Motion was adopted and Clause 2 was added to the Bill.

CLAUSE 3

Sri S. Ramachandra Reddy :—Madam, I beg to move :

"Omit Clause 3."

Chairman :—Amendment moved.

(Pause)

The question is ;

"Omit clause 3"

The Amendment was carried and Clause 3 was omitted.

CLAUSES 4 to 16

Sri S. Ramachandra Reddy :-Madam, I beg to move :

"Renumber clauses 4 to 16 as clauses 3 to 15."

Chairman :—Amendment moved.

(Pause)

The question is :

"Renumber clauses 4 to 16 at clauses 3 to 15."

The Amendment was carried and clauses 4 to 16 were renumbered as 3 to 15.

Chairman :—The question is:

"That clauses 4 to 7 renumbered as clauses 3 to 6 do stand part of the Bill."

The Motion was adopted and Clauses 4 to 7 renumbered as 3 to 6 were added to the Bill.

CLAUSE 8

Sri Alapati Dharma Rao :-Madam, I beg to move :

"In Clause 8 delete new section 12 E (2)."

**Chairman :- Amendment moved.**

శ్రీ మహమ్మద్ జానీ:— అధ్యక్షా, బిల్ పాస్ కావడానికి వీలులేదు.

( ఇంటరప్షన్స్ )

శ్రీ ఎ. ధర్మారావు:— అధ్యక్షా , నా ఎమెండ్ మెంటు క్లాజ్ 7 డిలీట్ చేయాలని.

శ్రీ బి. బాల్ రెడ్డి:— అధ్యక్షా , మాకు సమాధానం కావాలి.

చైర్మన్:— మీరు పదే పదే సేమ్ క్వశ్చన్ అడుగుతున్నారు. మినిస్టరు గారు మళ్ళీ క్లారిఫికేషన్ అంటూ యివ్వడం జరుగదు. నేను ఈ క్లాజ్ లను ఓటింగుకు పెడుతున్నాను.

Sri Alapati Dharma Rao:—Clause 7 is seeking to enhance the market fees from one percent to two percent. It is so unjust and too harsh to the ryots. One percent is sufficient. This enhancement

ultimately has to be borne by the producer; the middle man will not bear it. Therefore, I request the Minister to kindly concede and accept the amendment.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:-సభ్యులు ప్రతిపాదించిన సవరణను అంగీకరించడం లేదు. సెస్ 2 పర్సెంటు పెంచడానికి అధికారం కావాలని కోరటానికి కారణం భవిష్యత్తులో లోన్స్ మంజూరు చేయటానికి, కనీసం వంద కోట్లతో రూరల్ ఏరియాలో గోడౌన్స్ డెవలప్ చేయాలనే ఉద్దేశ్యమే. అంతేగాక మధ్యప్రదేష్, పంజాబ్, కర్నాటకలలో 2 పర్సెంటు నుండి మాగ్జిమం 8 పర్సెంటు వసూలు చేస్తున్నారు. అది న్యాయసమ్మతమైనది, మానవ అభివృద్ధిని, మార్కెటింగు అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఇలా చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను.

Chairman:–The question is:

"In clause 8 delete new section 12 E (2)."

(pause)

The Amendment was negatived.

Sri Alapati Dharma Rao:—Madam, I beg to move:

"In clause 8 in new Section 12 E (3) for the words "specfied by the Market Committee concerned in its bye-laws" substitute "prescribed."

Chairman:—Amendment moved.

శ్రీ ఎ. ధర్మారావు:-మొత్తం డబ్బు చెల్లిస్తేనే అప్పీలుకు వెళ్లాలి. చెల్లించని వారు అప్పీలుకు వెళ్లటానికి వీలులేదనడం టోటల్‌గా నెగెటివ్ చేసినట్లు అవుతుంది. ఇటువంటిది ఏ చట్టంలోనూ లేదు..

Sri C. Ramachandraiah:—Right of appeal has been allowed in many Acts.

Sri Alapati Dharma Rao;—Unless and until the assessed amount is paid. I request the Hon'ble Minister that the right of appeal which is given should not be taken away simple because he did not pay the amount before filing of an appeal.

రికవరి చేయాలంటే దానికి ల్యాండ్ రికవరి యాక్టు ప్రకారం చేయవచ్చు. అంతేగాని టోటల్‌గా రైట్ ఆఫ్ అప్పీలు తీసివేయకూడదు కనుక నా ఎమెండ్‌మెంట్ కన్సిడర్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:-జనరల్ సేల్స్ టాక్స్‌లో వుంది. అవన్నీ దృష్టిలో పెట్టుకుని చేయడం జరిగింది. కనుక ఆ ఎమెండ్‌మెంట్ ఇట్ ఈజ్ నాట్ యాక్సెప్టబుల్.

Chairman:—The question is,

"In clause 8 in new section 12 E (3) for the words "specified by the Market Committee concerned in its bye-laws" substitute "prescribed".

Pause

The amendment was negatived.

Sri A. Dharma Rao :—Madam, I beg to move:

"In clause 8 delete new section 12 G (4)".

Chairman :—Amendment moved.

( Pause )

The question is :

"In clause 8 delete new section 12 G (4)".

( Pause )

The Amendment was negatived.

Chairman :—The question is :

"That clause 8 renumbered as clause 7 do stand part of the Bill."

The Motion adopted and clause 8, renumbered as clause 7. was added to the Bill.

CLAUSE–9

Sri Alapati Dharma Rao :—Madam, I beg to move :

"In clause 9 in new Section 17 C (8) for the words "Director of Marketing" substitute the words "District Judge of the District".

Chairman :—Amendment moved.

శ్రీ ఎ. ధర్మారావు :—డైరెక్టరు స్టేటు మొత్తంగా హైదరాబాదులో వుంటారు. అందులో హైదరాబాదు రావాలంటే కష్టం కనుక ఆ పవర్ జిల్లా జడ్జికి ఇస్తే బాగుంటుంది. కనుక దీనిని అంగీకరించాలని కోరుతున్నాను.

Sri S. Ramachandra Reddy :--Not acceptable, Madam.

Chairman :—The question is :

"In clause 9 in new Section 17 C (8) for the words "Director of Marketing" substitute the words "District Judge of the District".

( Pause )

The Amendment was negatived.

Chairman :—The question is :

"Clause 9 renumbered as clause 8 do stand part of the Bill".

The Motion was adopted and Clause 9 renumbered as Clause 8 was added to the Bill.

CLAUSES 10 TO 16 RENUMBERD AS 9 TO 15

CLAUSE 1, ENACTING FORMULA & LONG TITLE

Chairman :—The question is :

"That Clauses 10 to 16 renumbered as Clauses 9 to 15, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and clauses 10 to 16 renumbered as 9 to 15, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri S. Ramachandra Reddy :—Madam, I beg to move :

"The Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 1987 be passed."

Chairman :—Motion moved :

The question is :

"The Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 1987 be passed."

The Motion was adopted and the Bill was passed. The House is adjourned to 4 P. M.

(The House then adjourned at 1-56 P. M. to meet again at 4 P. M. the same day.)

The House re-assembled at 4-00 p.m.

(Mr. Speaker in the Chair)

The Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1987.
(L.A.Bill No. 11 of 1987).

Minister for Commercial Taxes(Sri P. Ashok Gajapathi Raju) :—Sir, I beg to move :

"That the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1987 be taken into consideration."

Mr. Speaker :—Motion moved.

(Pause)

Sri P. Ashok Gajapathi Raju :—Sir, there is a mistake crept in Clause 2 (c). It may be corrected as follows :

"For the word "Read" in item 91-A, substitute the word "Red".

Mr. Speaker :—Please explain the objectives and reasons of this Bill.

Sri P. Ashok Gajapathi Raju :—This is a small amending Bill, Sir. As per sub-section (2) of Section 40 of the Andhra Pradesh General Sales Tax Act, 1957, where a notification has been issued, a Bill has to be introduced in the next Session to give effect to that notification. Hence, the present Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1987.

Mr. Speaker :—Now, discussion on the Bill to be initiated by Sri R. Ramaiah.

శ్రీ రాయచూటి రామయ్య (ఆదోని):-అధ్యక్షా, సేల్స్‌టాక్సుకు సంబంధించి మంత్రిగారు యీ బిల్లును ప్రవేశపెట్టారు. ఇందులో కొన్ని ఐటమ్స్‌ను సింగిల్ పాయింట్‌గా చేయడం– యింతకుముందు కూడా కొన్ని చేశారు– హర్షించదగ్గ విషయం. సింగిల్ పాయింటుగా వుండడం వల్ల ప్రభుత్వోద్యోగుల యొక్క హెరాష్‌మెంటు తగ్గిపోతుంది. మిగతావి కూడా చేస్తే బాగుంటుందని నా వుద్దేశము. అయితే యిందులో షేవింగ్ క్రీమ్‌ను- సోప్ ఐటమ్స్‌లో వుండే దానిని–కాస్మోటిక్స్ ఐటమ్స్‌లోకి తెచ్చారు. కాని అది కాస్మోటిక్ ఐటమ్స్ క్రింద రాదు. ఎందుకంటే మనిషి యొక్క శరీరానికి అందం యిచ్చే ఐటం కాస్మోటిక్స్ క్రింద వస్తుంది. ఇది షేవ్ చేసేది, సోప్‌నే ట్యూబ్‌లో పెట్టారు. ఇది సోప్ తప్పితే మరొకటి కాదు. మంత్రిగారు దీనిని రీకన్సిడర్ చేయాలని కోరుతున్నాను. పోతే ఇందులో 1-11-86 నుండి యిది అమలులోకి రావాలని తెలిపారు. కాని మ్యానుఫ్యాక్చరర్స్ నుండి హోల్‌సేల్ డీలర్స్‌కు, వారినుండి రీటేల్ డీలర్స్‌కు స్టాకు చేరి పోయి వుంటుంది. ముందు నుండి టాక్స్ రికవర్ చేయాలంటే కష్టము. ఫిబ్రవరి మొదటి తేదీ నుండి దీనిని అమలులోకి తీసుకు రావాలి లేకపోతే మార్చి మొదటి తేదీ నుండి అమలులోకి తీసుకురావాలని మనవిచేస్తున్నాను. ఇదివరలో మంత్రిగారికి చెప్పడం జరిగింది. ధనియాల మీద 8 పర్సెంటు టాక్సువుంది, రైతులు వేరే రాష్ట్రాలకు పోయి అమ్ముకుంటున్నారు, మనకు బొత్తిగా టాక్స్ రావడం లేదు. 4 పర్సెంటు టాక్సుచేస్తే రాష్ట్రానికి టాక్స్ రూపంలో డబ్బు వస్తుంది. దానిని కన్సిడరుచేసి 8 పర్సెంటు నుండి 4 పర్సెంటుకు తగ్గించాలని కోరుతున్నారు.

శ్రీ యం. రామకృష్ణారావు:— అధ్యక్షా, ఈ ప్రభుత్వం ఎప్పుడూ బీద ప్రజల కొరకే పనిచేస్తుందని చెప్పడం జరుగుతుంది. బీద ప్రజలపైన ఏ విధమైనటువంటి భారం లేకుండా చేసి బీద ప్రజలకు మేలుచేస్తాము, మా దృష్టి అంతా ఎప్పుడూ బీద ప్రజల మీదనే వుంటుందని చెబుతున్న యీ ప్రభుత్వం కొత్తగా

యింటర్‌డ్యూస్ చేస్తున్న యీ సేల్స్ టాక్సు బీద ప్రజల మీద గాకుండా కోటీశ్వరుల మీద, ధనవంతుల మీదనే భారం పడేట్లు ఉంటుందా ? బీద ప్రజల పైన పడకుండా చేస్తున్నారా ? పోతే బిల్లు కాపీ తెలుగులో లేదు, మంత్రి గారికి తెలుగు రాదు, తెలుగులో బిల్లు కాపీ లేదు. ఉదయం కూడా వెదికాము.

మిస్టరు స్పీకరు :— తెలుగు కాపీలు వున్నవి, వారికి ఒకటి యివ్వండి. వేరిఫై చేసుకున్న తరువాత కంప్లైంటు చేయాలి.

శ్రీ యం. రామకృష్ణారావు :— షేవింగ్ క్రీమ్‌ను ఎందుకు యిందులో చేర్చారో మంత్రిగారు తప్పకుండా చెప్పాలి. షేవింగ్ క్రీమ్‌ను చేర్చడం వల్ల ఎన్ని కోట్ల రూపాయల సేల్స్ టాక్స్ వస్తుందో, యింతవరకు చేర్చనందున ఎంత నష్టం వచ్చిందో, ఎన్ని కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని ఎస్టిమేట్ చేశారో మంత్రిగారు చెప్పాలి. కేంద్ర ప్రభుత్వమువారు గుడ్డల మీద టాక్స్ వేసి లాగు చొక్కా లేకుండా చేస్తున్నారు. మీరు యిదివేసి క్షవరం లేకుండా చేసి గడ్డాలు పెంచుకోవాలని చేస్తున్నారా ? ఈ ప్రభుత్వం ఏ వుద్దేశముతో యిది చేస్తున్నదో చెప్పాలి. జనం అంతా గడ్డాలు పెంచుకుంటే వారికి వచ్చే వుపయోగం ఏమిటో పెంచుకోకుంటే పొయ్యే నష్టం ఏమిటో కూడ చెప్పాలి. ఇంతవరకు ఫస్ట్ పాయింటు అని కమర్షియల్ టాక్సెస్ మీద పెట్టారు. ఇప్పుడు పెడుతున్నారు. మొదట హోల్‌సేల్ డీలర్ కొనుక్కోవడం, వారి నుండి రిటేల్ డీలరు కోనుక్కోవడం, దానివల్ల ఒకటి పెంచితే దానిని అవకాశముగా తీసుకుని అందరు పెంచుతూ పోతే డబుల్ ట్రిబుల్ అవుతుంది. మిషన్ టూల్స్‌కు కూడ ఫస్టు పాయింట్ సేల్ అన్నారు. అట్లా ఎందుకు పెడుతున్నారో తెలియదు. కేంద్ర ప్రభుత్వం ప్రజల మీద భారం పెడుతుందని, తెలుగు దేశం ప్రభుత్వం ప్రజల మీద భారం పెట్టకపోతే బాగుండదని, ప్రజలను యిబ్బంది పెట్టకపోతే బాగుండదని భారం పెడితే సరదాగా వుంటుందని యిది చేస్తున్నారా అనేది మంత్రిగారు ఎక్స్‌ప్లైన్ చేస్తే బాగుంటుంది.

శ్రీ గంగినేని వెంకటేశ్వరరావు (వినుకొండ) :— అధ్యక్ష మహోశయా, షేవింగు క్రీమ్ కాస్మోటిక్ క్రింద రాదు, సోప్ క్రింద వస్తుంది. ఏ వస్తువు మీద అయినా దాని రేటు వేసి లోకల్ టాక్సెస్ ఎక్‌స్ట్రా అని వేస్తున్నారు. అది మనందరం చూస్తూనే ఉన్నాము. సోప్ మీద, టూత్ పేస్టు మీద, టూత్ బ్రష్ మీద — అలాగ అన్ని వస్తువులమీద రేటు వేసి లోకల్ టాక్సెస్ ఎక్‌స్ట్రా అని వ్రాసి ఉండడంవల్ల షాప్ షాప్‌కు రేట్సులో తేడా ఉంటున్నది. లోకల్ టాక్సెస్ ఎక్‌స్ట్రా అనడంవల్ల ప్రజలు చాలా అరాచకమైన రేట్లకు గురి అవుతున్నారు. మీరు యాక్టు చేయడంవల్ల లాభం లేదు. అది సింగిల్ పాయింటు టాక్సా లేక మల్టిపుల్ టాక్సా ప్రజలకు తెలియదు. అందుచేత ఆ వస్తువులు తయారు అయ్యేచోటనే టాక్సులతో సహా ఇంత రేటు అని వ్రాయమనండి. ట్రేడరు ప్రోఫిట్ అని 10% లేక 20% అవి బిల్లులలో వ్రాసుకుంటూరు. 4-10 p.m.

అందుచేత వస్తువుమీద ఉన్న రేటు ప్రకారం డబ్బు చెల్లించేట్లు చేయండని మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ విధంగా చేయకపోవడంవల్ల ప్రజలు కొన్ని కోట్ల రూపాయలు నష్టపడిపోతున్నారు. లోకల్ టాక్సెస్ ఎక్స్ట్రా అనడంవల్ల ఒక చోట 75 పైసలు, ఇంకొక చోట రూపాయి, మరొక చోట 1-25 పైసలు ఎక్కువ వేసుకొని తీసుకొంటున్నారు. ఈ విధంగా ప్రజలు దోపిడీకి గురి అవుతున్నారు. ఇతర రాష్ట్రాలనుంచి మన రాష్ట్రానికి వచ్చే వస్తువులన్నింటి మీద సేల్ ఇన్ ఆంధ్రప్రదేశ్ అని ఉంటున్నది. దానిమీద టాక్సుతో సహా ఇంత రేటు అని వేయమనండి. ఆ విధంగా చేయిస్తే ప్రజలకు ఎంతో మేలు చేసినవారౌతారు. పేదవారికి సంబంధించి అనేక వస్తువులు ఉన్నాయి. వాటిమీద రాయితీలు ఇవ్వడం లేదు. ఈ షేవింగు క్రీమ్మీద, పేదవారు వాడే కంజ్యూమరు గూడ్సు మీద టాక్సు లేకుండా చూడాలని కోరుతున్నాను.

శ్రీ బద్దం బాల్ రెడ్డి:—అధ్యక్షా, తెలుగు దేశం పార్టీ సైకిలు గుర్తుతో ఎన్నికలలో గెలిచిన సంగతి అందరికీ తెలిసినదే. సైకిళ్లమీద పన్ను వేయవద్దని అంటే ముఖ్యమంత్రి గారు హామీ ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రిగారు 1986 ఉగాదినాడు సైకిలు మీద పన్ను మినహాయింపు చేయడం జరిగింది. అప్పుడు మేమంతా సంతోషించాము. ఈ సందర్భంలో ఒక విషయం మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. సైకిలు మీద పన్ను లేదు కాని సైకిలు పార్ట్సు మీద పన్ను విధిస్తున్నారు. ఇది ఎంతవరకు సమంజసమని అడుగుతున్నాను. మార్కెట్లోని ట్రేడర్సు సైకిలు పార్ట్సు తెప్పించుకొని బిగించి అమ్ముతున్నారు. కాని వారు బైటనుంచి సైకిల్సు తెప్పించుకున్నట్లు, ఆ సైకిల్సు అమ్మినట్లు చూపిస్తున్నారు. అందువల్ల ప్రభుత్వానికి టాక్సు రావడం లేదు. సైకిలు పార్ట్సుమీద రావలసిన 8 85% టాక్సు ప్రభుత్వానికి రావడం లేదు. పార్ట్సు తెప్పించుకొని సైకిల్సు తెప్పించి అమ్ముతున్నామని దొంగ లెక్కలు చూపించి ప్రభుత్వానికి ఆదాయం రాకుండా చేస్తున్నారు. మనం సామాన్య మానవునికి టాక్సు లేకుండా సదుపాయం కలుగజేయాలని చేస్తూ ఉంటే ట్రేడర్సు ఈ రకంగా చేయడం జరుగుతున్నది. ప్రభుత్వాన్ని మోసం చేయడం జరుగుతున్నది. కమర్షియల్ టాక్సులోని క్రింది స్థాయి ఉద్యోగస్థులు అవినీతికి పాల్పడేట్లు చేస్తున్నాము. ఈ అవినీతిని అరికట్టవలసిన అవసరం ఉంది. అందుచేత సైకిలు పార్ట్సుమీద కూడా టాక్సు తీసి వేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. మన రాష్ట్రంలో పరిశ్రమలు లేక బాధపడుతున్నాము ప్లాస్టిక్సుమీద మహారాష్ట్రలో 7 శాతం, గుజరాత్‌లో 5 శాతం, కర్నాటకలో 9 శాతం టాక్సు ఉంది. కాని మన రాష్ట్రంలో 18.5 శాతం టాక్సు ఉంది. దీనివల్ల మన రాష్ట్రంలో ప్లాస్టిక్ ఇండస్ట్రీ అభివృద్ధి కావడం లేదు. ప్లాస్టిక్ ఇండస్ట్రీని అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతయినా ఉందని మనవిచేస్తున్నాను. ఈ నాడు 25 శాతం పరిశ్రమలు పని చేస్తున్నాయి, 75 శాతం పరిశ్రమలు క్లోజ్ అయినాయి. ఈనాడు ప్లాస్టిక్ రూఫింగ్ కూడా వచ్చింది. అది చాలాచౌకగా ఉంటుంది. ఇంతవరకు మన పార్టీ జెండాలు బట్టతో కుట్టేవారు. ఈనాడు ఏ పార్టీ

ఫ్లాగ్. అయినా ప్లాస్టిక్కుతో తయారుచేస్తున్నారు. ప్లాస్టిక్ యుగంగా మారిపోవడం జరిగింది. ఇదివరకు భారతీయ జనతా పార్టీ ఫ్లాగ్‌కు 8 రూపాయలు అయితే మొన్న పార్టీ సమావేశాలకు ఒక ప్లాస్టిక్ జండాకు ఒక రూపాయి మాత్రమే అయిందని మనవిచేస్తున్నాను. ఈ విధంగా మనం డెవలప్ చేసుకోవచ్చు. అందుచేత ఇప్పుడు ప్లాస్టిక్ పరిశ్రమమీద ఉన్నటువంటి టాక్సుని తగ్గించాలని, సైకిల్ పార్ట్సు మీద ఉన్నటువంటి టాక్సును తీసివేయాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులవారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

Sri. P. Ashok Gajapathi Raju :–Mr. Speaker, Sir, I thank the Members for understanding the spirit of the Legislation. We have earlier taken Power to give notification. To give effect to the issued Notification, we brought out this amendment Bill.

Certain doubts were raised by the Hon. Members in regard to use of shaving cream. In the legal process, eertain courts are held that using of shaving cream enhances the looks of an individual. Hence, it is a cosmetic. This being the ruling of certain Courts, certain other courts are saying that it is a 'soap', and it should be treated as so. We do not want further litigation on this and that is why we have brought here this amending Bill to clear the ambiguity.

However, certain Hon. Members have realised and thanked for the matter that the multi point tax was converted into single point tax.

This Bill is also intended to clarify Machine Tools including the Grinding Wheels forming part of Machine Tools and to subject the same to tax as that of Machinery and it parts.

Clause 2 (c) is mainly intended to clarify the tax liability on the Red Mud Plastic Roofings and Light Roofing Asphalitic Corrugate Sheets and to place the matter beyond the pale of any doubt by inserting separate entries for them.

In regard to clause 2 (d), it is intended to provide separate entried for the Non-ferrous metals namely, Lead, Nickel, Zinc, Magnesium and Tin, with rate of tax at 4%, to prevent trade diversion.

Some Hon. Members informed about the tax evasion. If any specific case is brought to our notice, we will certainly try to plug the loop-holes.

In regard to cycle spare parts, as far as Tax concessions are concerned, it is under consideration of the Government. Even the Advisory Committee has taken up the views and considered the matter about the revision of tax.

I request the Hon. Members to pass this Bill.

Sri Gangineni Venkateswara Rao:—What are the steps taken by the Government to fix up the prices of each item of the consumer goods? Why don't you ask the manufacturers to fix the rate of each item so that any consumer may get the required item in the market at a fixed rate ?

Sri P. Ashoka Gajapathi Raju:—This point is not dealt with by the Commercial Tax-Department, Sir. Control of prices is a National issue and the whole country is facing this problem. Price Control Order is with the Government of India.

Sri Gangineni Venkateswara Rao:—Let my point be considered by the Government.

Mr. Speaker:—The Government will examine it. Now, I am putting the Motion to vote.

The question is :

"That the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1987 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

Clause 2

Mr. Speaker:—There is one amendment to Clause 2.

Sri A. Narendra:–Sir, I beg to move :

"In clause 2 (c) for the words "91–A Read mud plastic roofings" substitute the words "91–A Red mud plastic roofings"

Mr. Speaker:—Amendment moved.

The question is :

"In clause 2 (c) for the words "91–A Read mud plastic roofings". substitute the words "91–A Red mud plastic Roofings".

(Pause)

The Amendment was negatived.

The question is :

"That clause 2 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clause 2 was added to the Bill.

Clause 1, Enacting Formula and Title.

Mr. Speaker:—The question is:

"That clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

The motion was adopted and clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri P. Ashok Gajapathi Raju :—Sir, I beg to move :

"That the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1987 be passed."

Mr. Speaker :-Motion moved.

(Pause)

The Question is :

"That the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1987 be passed."

(Pause)

The Motion was adopted and the Bill was passed.

The Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1987.
(L.A. Bill No. 13 of 1987)

Minister for Municipal Administration (Sri K. Kala Venkata Rao):- Sir I beg to move :

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1987 be taken into consideration."

Mr. Speaker :-Motion moved.

(Pause)

Now discussion on the Bill, Sri K. Kala Venkata Rao to initiate the discussion.

(శ్రీ) కె. కళా వెంకటరావు:—అధ్యక్షా, ఇది చాలా చిన్న ఎమెండ్‌మెంటు 4-20 p.m. రాబోయే మునిసిపల్ ఎన్నికలలో-గ్రామ పంచాయతీలకు సంబంధించిన కొన్ని గ్రామాలను మునిసిపాలిటీలుగా తీసుకున్న దాని విషయంలోను-అదే విధంగా ఇప్పుడు మునిసిపాలిటీలుగా ఉన్న కొన్ని పట్టణాలకు ప్రక్కన ఉన్న కొన్ని గ్రామాలను మునిసిపాలిటీల క్రింద తీసుకున్న దాని విషయంలోనూ-వోటర్ల జాబితాలు తయారుచేయడానికి కొంత సమయం అవుతుంది కనుక ఇదివరలో

పంచాయితీ రాజ్ వారు వారి ఎన్నికల కోసం తయారు చేసిన వోటర్ల జాబితాలనే మునిసిపాలిటీలలో ఉపయోగించుకోవడం కోసం ఈ సభ వారిని అనుమతించమని కోరుతూ ఈ ఎమెండ్‌మెంటు బిల్లును సభ వారి ముందు ఉంచడం జరిగిందని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి:—అధ్యక్షా, మంత్రి కొంత వివరణ ఇచ్చినా ఈ రోజు పంచాయతీ పరిధిలో ఉన్న కొన్ని గ్రామాలను దగ్గరలోని మునిసిపాలిటిలలో చేర్చడం—అదేవిధంగా కొన్ని మేజరు పంచాయితీలను మునిసిపాలిటిలు చేయాలనే ఉద్దేశ్యంతో—ఇప్పుడు పంచాయితీలు తయారు చేసిన వోటర్ల లిస్టులనే తీసుకోవడానికి ఈ సవరణను సభ ముందు ఉంచారు. ఈనాడు మునిసిపాలిటిలు అభివృద్ధిలేకుండా మురికికూపాలుగా తయారై, లైట్లు, డ్రయినేజి లాంటి కనీస వసతులు లేక, పట్టణాలు అడ్డదిడ్డంగా పెరుగుతున్న విషయం వాస్తవం. దగ్గరలో ఉన్న గ్రామాల ప్రజలు పట్టణానికి రావాలనే ఆకాంక్ష ఉండేది-వారి పనులకోసమో వారికి కావాల్సిన వస్తువుల కోసమో. కానీ ఈనాడు స్పెషల్ గ్రేడ్ మునిసిపాలిటిలు కూడా ఎలాంటి సదుపాయాలు, వసతులు లేకుండా అధ్వాన్న స్థితిలో ఉన్నాయి. గ్రామాలను మునిసిపాలిటిల క్రిందకు తీసుకుని ఎన్నికల ముందు ఇంత హడావిడిగా చేయకుండా — ఆరు నెలల ముందు ప్రకటించి ఆ తరువాత మునిసిపాలిటీ చట్టానికి అణుగుణంగా తయారు చేస్తే బాగుండేది. ఎన్నికలు మార్చిలో ఉంటాయని గవర్నర్ ప్రసంగంలో చెప్పడం జరిగింది. ఏ ఏ గ్రామాలను మునిసిపాలిటీలలో కలుపుతున్నారు ఏ ఏ గ్రామాలను మునిసిపాలిటీలుగా చేస్తున్నారు సరైన వివరణ ఇవ్వకుండా — ఈ ఎమెండ్‌మెంట్ ద్వారా చట్టానికి సెక్షన్ 6–ఏ ఏడ్ చేసి — వోటర్ల జాబితాలు ఉపయోగించుకోవడం అనేది సరైంది కాదు. గ్రామాలలో రైతులకు పేద వారికి ఎన్.ఆర్.ఇ.పి., ఆర్.ఎల్.ఇ.జి.పి., పథకాలు అమలులో ఉన్నాయి. ఇప్పుడు గ్రామాలను మునిసిపాలిటీలలో కలిపితే, గ్రామ పంచాయితీలను మునిసిపాలిటీస్‌గా మారిస్తే వారికి ఉన్న సౌకర్యాలు కోల్పోయే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా ఏ ఏ గ్రామాలను మునిసిపాలిటీల పరిధిలో చేరుస్తున్నారు, ఏ ఏ గ్రామాలను మునిసిపాలిటీస్‌గా ఏర్పాటు చేయబోతున్నారు చెప్పాలి. వోటర్ల జాబితాలు ఏక్ట్‌లో లేకపోయినా పంచాయతీ వారు తయారు చేసిన జాబితాల ప్రకారం ఆయా గ్రామాల వారిని వోటర్లుగా గుర్తించేందుకు ఈ సవరణ తీసుకువస్తున్నారు.

4-30 p.m. నిన్న, మొన్న పాస్ చేసినట్లుగా యీనాడు టౌన్‌లో ఓటర్లకు గుర్తింపు కార్డులు ఇచ్చినారు. దీనికి అనేక మంది సభ్యులు ఆవేదనతో అడ్జర్న్‌మెంటు మోషన్ యిచ్చినారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువ మీకు తెలియనిది కాదు. ఈ పద్ధతులు పెట్టినప్పుడు గత అసెంబ్లీలో గుర్తింపు కార్డులు, ఫోటోలు పద్ధతి పెడితే దొంగ ఓట్లు అరికట్ట వచ్చునని మేమందరం ఆశించినాము. ఈనాడు దీనికి భిన్నంగా చాలామంది స్త్రీలు ముఖ్యంగా ముస్లిం స్త్రీలు యింకా కొంతమంది

స్త్రీలు ఉండి ముందుకు రావడం లేదు. తొలిగా ఆచరణలో పెట్టిన మొదటి దశలో యిది ఉంది. దీనిని బాగా విచారించండి. దీనివల్ల ఓటు హక్కు కోల్పోకుండా ఆ ఓటును సద్వినియోగం అయ్యేటట్లు చూడాలి. ఏ పార్టీ వారు విజయం పొందుతారనేది కాదు. ఈ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉంది. ఈ నాడు మీరు గుర్తింపు కార్డు, ఫోటో యిస్తున్నారు ఆ ఫోటో, గుర్తింపు కార్డు రేపు యెవరయినా అధికారంలో పలుకుబడి కలవారు ఆ కుటుంబంలో కుమారుడుకి ఉద్యోగం యిప్పిస్తామని, లేక యేదైనా అధికార ఒత్తిడి తెచ్చి ఆ కార్డు ఫోటో వారి దగ్గర నుంచి తీసుకొని పెట్టుకుంటే వారు ఓటు వేయడానికి అవకాశం ఉండదు. ఎందుచేతనంటే వారు గుర్తింపు కార్డు, ఫోటో చూపిస్తే కాని ఓటు వేయనివ్వరు అందువల్ల మీరు పెట్టిన గుర్తింపు కార్డు, ఫోటోల వల్ల ఆచరణలో వారు ఓటు వేసే అవకాశం లేకుండా ఉండే ప్రమాదం ఉంది. అట్లాగే బలహీనవర్గాల వారి పైన ఆ విధంగా ఒత్తిడి తెచ్చి వారు ఓటు చేసే అవకాశం లేకుండా ప్రమాదం ఉంది. మనము సెక్యులర్ స్టేట్‌లో ఉన్నాము. అన్ని మతాల వారి స్వేచ్ఛను కాపాడవలసిన బాధ్యత మన మీద ఉంది. ఈ నాడు ఆచరణలోకి వచ్చేప్పటికి ముస్లిం స్త్రీలు కాని యింకా అనేకమంది స్త్రీలు ఫోటోలకు విముఖంగా కనబడుతున్నారు. అధికారులు యింటింటికి నామమాత్రంగా పోతున్నారు. శ్రద్ధగా పోవడం లేదు. పట్టణాలలో ఉన్న వారికి అందరికీ స్వంత ఇల్లు ఉంటుందని ఆశించలేము. చాలామంది అద్దె యిళ్ళలో ఉంటారు. ఈ ఓటర్ లిస్టు తయారు చేసేటప్పుడు అద్దె యిళ్ళలో ఉన్నవారు తర్వాత యింకొక యింటికి వెళ్ళే ప్రమాదం కూడా ఉంది. మున్సిపల్ సిబ్బంది ఆ యింటికి పోయి విచారిస్తే వారు అక్కడ లేరని వ్రాసి వేస్తున్నారు. వారు యెక్కడకు వెళ్లినారని విచారించకుండా ఆ విధంగా ఓటు హక్కు లేకుండా చేయడం జరుగుతోంది. ఈ విధంగా నేను చెప్పిన అనేక కారణాల వల్ల మున్సిపల్ యేరియాలో ఉన్న సగం ఓట్లు వినియోగించబడకుండా ఉండే పరిస్థితిని మనము కల్పిస్తున్నాం. దానిని ఆచరణ యోగ్యంగా ఉండేటట్లు చూడాలి. ఈ ఓటర్ లిస్టు కూడా అవకతవకలగా ఉంది. గతంలో యెప్పుడో తయారు చేసినది. యిది ప్రతి ఆఫీసులోను ముఖ్యంగా మున్సిపల్ ఆఫీసులో ఉన్నది. ఆ ఓటర్ లిస్ట్ తయారు చేసిన తర్వాత వారందరికి ఓట్లు ఉన్నాయా? లేవా? అనేది చూడాలి. దీనిని మారుమూలలలో ఉన్న వారికి టాం టాం చేయడం లేదు. అందరికి ఓటు హక్కు ఉండేటట్లు చూడాలి. లీగల్ యాస్పెక్ట్‌తో చూస్తే చాలా ప్రమాదకరమైన యీ పరిస్థితిని యే విధంగా ఆచరణ యోగ్యంగా చేస్తే బాగుంటుంది అన్నది చూడాలి. అక్కడ పంచాయతీ యేరియాలో తయారు చేసిన లిస్ట్ యీ మున్సిపాలిటీ యేరియాకు వస్తే మాకు అభ్యంతరం లేదు కాని పంచాయతీలు మున్సిపాలిటీలోనికి వచ్చినంతమాత్రాన వారికి ఒరిగేదేమి ఉంది? అసలు మీరు ఆ లిస్ట్ యెందుకు ప్రకటించ లేదు. మీరెన్ని మున్సిపాలిటీలు క్రొత్తగా యేర్పాటు చేయబోతున్నారు? ఏ ఏ గ్రామాలను ఏ ఏ మున్సిపాలిటీలకు మీరు ఎటాచ్ చేస్తున్నారనేది యేమీ లేకుండా

కేవలం సెక్షన్ 6-ఎ అని ఒక భాగం పెట్టి దీనిని మాత్రం యాడ్ చేసినారు. దీనిని యింత విషయంగా తీసుకోవడం మాకు అభ్యంతరం లేదు. కాని గత అసెంబ్లీలో కూడా చూసినాము. ఈ నాడు గ్రామాల నుంచి పట్టణాలకు వస్తే బాగుపడతామని ఆశిస్తారు. కాని యీ నాడు పట్టణాలకు పోతే వీధి లైట్లు లేవు, కానిటేషను లేదు, రోడ్లు లేవు. అందువల్ల అక్కడకు పోయి ఉపయోగం యేమి ఉంది? పైగా పట్టణాలకు పోయినట్లయితే అక్కడ యింటి పన్నులు యెక్కువ చేయడం, కిరాయిలు పెరిగితే దానిపైన అధికారులు దండయాత్ర చేయడం యివన్నీ జరుగుతున్నప్పుడు గ్రామాలలో ఉన్నవారు పట్టణాలకు పోతే అక్కడ కష్టాలను ఎదుర్కోవడం తప్ప అంతకన్నా ఉపయోగం లేదు. ఈ విషయాలన్నీ ఆలోచించి ఫలానా గ్రామాలు చేర్చి కొత్తగా మున్సిపాలిటీలు తయారు చేయబోతున్నాము అని అక్కడ ప్రజలకు తెలిపి ఆ ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకోకుండా యింత హడావిడిగా యిప్పుడు దీనిని తీసుకొని రావలసిన అగత్యం యేమి వచ్చింది. కనుక ఆ గ్రామాలను మున్సిపాలిటీలలోకి తీసుకొని వచ్చే ముందు అక్కడ ప్రజల అభీష్టాన్ని కూడా తెలుసుకొని యెక్కువ మున్సిపాలిటీలు చేస్తే బాగుంటుంది. ఈ క్రొత్త చట్టం ప్రకారం యీ నాడు హవుస్ టేక్సులు వేస్తున్నారు. దీనికి రెవెన్యూ ఆఫీసర్సను వేల్యుయేషన్ అఫీసర్సగా వేయడం వల్ల వారు పన్నులు ఒకటికి రెండింతలు వసూలు చేయడం యిటువంటి ఆరోపణలు ప్రజల నుంచి వస్తున్నాయి కలక్టర్లను మున్సిపాలిటీలకు స్పెషల్ ఆఫీసర్‌గా వేసినారు. వారికి చాలా బాధ్యతలు ఉన్నాయి. వారు జిల్లాపరిషత్తులే చూస్తారా? మున్సిపాలిటీలే చూస్తారా? పి. డబ్ల్యు. డి లే చూస్తారా? ఇవన్నీ బాధ్యతలు ఉండి అక్కడ మున్సిపాలిటీలలో కమీషనర్స్ చేస్తున్న అవకతవకలకు సరియైన అజమాయిషీ లేదు. ఏ గ్రామాలయితే మున్సిపాలిటీలలోకి చేర్చాలనుకున్నారో అక్కడ పంచాయితీలలో ఆ మున్సిపాలిటీలలోకి చేరడానికి రిజల్యూషన్ యేమైనా పాస్ చేసుకున్నారా? ఇవన్నీ ఆలోచించి పార్టీ ప్రతిష్ట కోసం ప్రాకులాడకుండా ఆ ఓటరుకు యీ గుర్తింపు కార్డు, ఫోటోవల్ల వచ్చే యిబ్బందులను, ముస్లిమ్ స్త్రీల యిబ్బందులను వీటన్నింటిని సమగ్రంగా ఆలోచించి, వారు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించు

4-40 p.m. కొనేటట్లు చేసి యెన్నికలు సక్రమంగా జరిగేటట్లు చూడాలి. ఓటర్సు లిస్టు ఆచరణలోనికి వచ్చినప్పుడు అనేక సాధకబాధకాలు ఉన్నాయి. ఇందులో లీగల్ ఏస్పెక్ట్సు ఉన్నాయి. దీనికి పునఃపరిశీలించి సక్రమంగా మునిసిపల్ ఎన్నికలు జరుగవలసినదిగా కోరుతున్నాను. వారి ఓటు హక్కును వారు వినియోగించే విషయములో కాపాడవలసిందిగా కోరుతున్నాను ఓటర్సు లిస్టును గ్రామ పంచాయతీల ప్రకారం పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యం. రామకృష్ణరావు :— అధ్యక్షా, ఈ బిల్లు మునిసిపాలిటీలలో చుట్టుప్రక్కల గ్రామాలలో ఉన్న వారిని ఓటర్సుగా చేర్చడానికి ఉద్దేశించబడినదని మంత్రిగారు చెప్పారు. చూడడానికి ఈ బిల్లు చిన్నది, సర్వసాధారణంగా కనపడుతున్నది. కాని మొన్న పంచాయతీరాజ్ శాఖా మాత్యులు ఒక బిల్లును

ప్రవేశపెడుతూ కొన్ని గ్రామాలను అంటే సుమారు 171 గ్రామాలను మునిసిపాలిటీలలో కలుపుతున్నామని, అందులో కొన్ని గ్రామాలను పార్షియల్‌గా కలుపుతున్నామని, కొన్నింటిని పూర్తిగా కలుపుతున్నామని సభలో చెప్పినప్పుడు మేము అప్పుడు ఆ గ్రామాల లిస్టును కావాలని అడిగియున్నాము. కాని యీ రోజు వరకు ఆ లిస్టు రాలేదు. ఈ చట్టము కూడా మునిసిపాలిటీలలో కొన్ని గ్రామాల ప్రజలను ఓటర్సును మునిసిపాలిటీలలో కలపడానికి, కొన్ని గ్రామాలలో పార్షియల్‌గా కలపడానికి ఉద్దేశించిన బిల్లు యిది అని ఈ మంత్రిగారు చెబుతూ అందుకు సంబంధించిన లిస్ట్ ఏమీ సభకు సమర్పించలేదు. ఈ విధంగా చేసినట్లయితే దీనివరకు పాసు చేయమని మమ్మల్ని కోరినట్లయితే ఏది మీరు చేశారో, ఏది మేము చేయాలో ఏమీ తెలియకుండా ఉంది, ఆ వివరాలు ఏమీ లేవు, యిది ఒక సమస్య. మొన్న పంచాయతీ మంత్రిగారు కూడా 171 గ్రామాలు అంటూ ఆ గ్రామాలు వివరాలు లిస్టు అడిగినా కూడా యీ రోజు వరకు సమర్పించలేదు. అది ఒక సమస్య. మేము ఇప్పుడు ఈ మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ మునిసిపాలిటీ బిల్లును ఏ బేసిస్ మీదను అంగీకరించాలో నాకు అర్థము కావడము లేదు. ఆ మంత్రిగారు అప్పుడు పూర్తి లిస్టు చదివారు. అందులో పాల్వంచను మునిసిపాలిటీగా మార్చుతున్నామన్నారు. పాల్వంచ సుమారు 40 వేల జనాభా కలిగిన పట్టణము. పాల్వంచ మొత్తం మేజరు పంచాయతీని ఒక మునిసిపాలిటీగా మార్చుతున్నప్పుడు అది ఒక పెద్ద గ్రామము కనుక ఏమీ బాధ లేదు. కొన్ని గ్రామాలను పార్షియల్‌గా తీసుకున్నప్పుడు వాటిలో కొన్ని గ్రామాలు మేజరు పంచాయతీ బోర్డరులో ఉన్నాయి. చిన్న పంచాయతీలకు హామ్‌లెట్స్‌గా ఉన్న గ్రామాల ఆదాయం ఈ మేజరు పంచాయతీ ఆదాయంలోకి పోతుంది. మునిసిపాలిటీలలో కలపడానికి టౌన్సు దగ్గర ఉన్నటువంటి గ్రామాలను వీరు తీసుకుంటున్నారు. అక్కడనే పెద్ద పెద్ద ఫ్యాక్టరీలు ఉంటాయి. ఆ భాగాన్ని యిప్పుడు మునిసిపాలిటీలలో కలపబోతున్నారు. వీరు యిదివరలో కట్టినటువంటి పన్నుల రూపంలోని డబ్బు అంతా ఆ మేజరు పంచాయతీ ఆదాయం క్రింద నిలువ ఉండిపోతుంది. ఈ ఫ్యాక్టరీలు ఏమో ఉత్త చేతుల్లో ఈ మునిసిపాలిటీలలో చేరిపోతాయి, వీరి కట్టినటువంటి డబ్బు అంతా ఈ మునిసిపాలిటీకి రాకుండా ఆ మేజరు పంచాయతీలోనే జమ అయిపోతుంది. కట్టినటువంటి ఈ గ్రామ ప్రజలు ఆదాయం అంతా ఏమైపోతుంది అప్పుడు ? పార్సియల్‌గా గ్రామాలను ఆ విధంగా విభజించారు. ఆ మేజరు పంచాయతీలో ఆ భాగాలను ఆ విధంగా తీసుకునప్పుడు వాటి పరిస్థితి ఏమిటి ? అవే విషయాలు మీరు సవివరంగా చెప్పకుండా దీనిని అంగీకరించాలి అని మీరు అంటే వివరాలు మీరు ఏమీ చెప్పకుండా మమ్మల్ని అంగీకరించమనడం సరియైన పద్ధతి కాదు. యింతాక గౌరవ సభ్యులు శ్రీ కె.వి. సుబ్బారెడ్డిగారు చెప్పినట్లు యిందులో చాలా ప్రమాదం ఉంది. యం.యల్.ఏ.ల విషయంలో యం.యల్.ఏ.ల ఓట్లు కొనుక్కునే ఆచారము సర్వసాధారణంగా ఉంది. డబ్బులు తీసుకున్నా వారు ఓటు చేసే స్వేచ్ఛ వారికి ఉండేది. మునిసిపలు ఎన్నికలు విషయంలో ఫోటోలు పెడుతున్నారు ఓటర్సుకు,

డబ్బులు యిచ్చి అతని ఫోటో తీసుకుంటాడు. అప్పుడు అతను వచ్చి స్వేచ్ఛగా ఓటు చేయడానికి వీలు ఉండదు. ఫోటో యిచ్చేసి చేతులు ముందు పెట్టుకుని ఓటు చేయకుండా కూర్చోవాలి. అటువంటిది ఏమి జరగకుండా దాని మీద మీరు ఏమి జాగ్రత్తలు తీసుకుంటున్నారు; మేము ఈ జాగ్రత్తలు తీసుకుంటున్నాము. ఫొటో లేక పోయినా ఈ విధంగా అతనికి స్వేచ్ఛగా ఓటు వేయడానికి ఈ సౌకర్యము కల్పించామని మంత్రిగారు సమాధానము చెప్పేటప్పుడు చెప్పాలి. గ్రామాల లిస్టు లేకుండా ఓటర్సు లిస్టు లేకుండా ఏవో రెండు పేజీలు బిల్లు మా ముఖాన కొట్టి అంగీకరించమంటే ఎట్లాగు ? దీని విషయం క్లారిఫై చేసి మంత్రిగారు బిల్లు పెడితే బాగుంటుందని మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహ్మద్ రజబ్ అలీ (సుజాతానగర్) :—అధ్యక్షా, ఈ బిల్లు కేవలం ఓటర్సు లిస్టు తయారు చేయడానికి ఉద్దేశించబడిన బిల్లు. ఈ బిల్లును మా ముందు పెట్టారు. ఇందులో యింతాక గౌరవసభ్యులు చెప్పినట్లుగా వారి అభిప్రాయం ఈ విషయంలో ప్రస్ఫుటముగా కానవస్తున్నది. మునిసిపాలిటిల చివరలో ఉన్న గ్రామాలను గత అయిదారు సంవత్సరాలుగా మునిసిపాలిటీలలో కలప డానికి ఒక ప్రయత్నం జరుగుతూ ఉంది. అక్కడున్న స్థానిక ప్రజలు గ్రామాల ఇంటరెస్ట్సును కాపాడడానికి హైకోర్టుకు వెళ్లి స్టేలు తెచ్చి ఆపు చేయడం జరుగుతూ ఉంది. ఇది ఇద్దమిద్దంగా ఉంది. ఎందుకంటే మొన్న పంచాయతీరాజ్ మంత్రిగారు బిల్లు మీద మాట్లాడుతూ 164 గ్రామాలను మునిసిపాలిటీలలో కలుపు తున్నట్లుగా చెప్పారు. లిస్టు అప్పుడు యిమ్మని అడిగితే లిస్టు సబ్ మిట్ చేస్తానని చెప్పారు గాని యింతవరకు లిస్టు యివ్వలేదు. మేజరు గ్రామ పంచాయతీలను స్టేటస్ మార్చడానికి ఈ మునిసిపాలిటీలను పునరుద్ధరించడానికి ప్రయత్నిస్తున్నట్టుగా ఈ కార్యక్రమం ఉన్నట్లు కానవస్తున్నది. ఉదహారణకు నేను ఖమ్మం మునిసి పల్ లిమిట్సులో ఉంటున్నాను. నా నియోజకవర్గం గ్రామాలు వేకుపల్లి, ఖానాపురం గ్రామాలు ఉన్నాయి. నాకు ఆ గ్రామాలకు సంబంధించిన 5400 మంది ఓటర్సు లిస్టు డ్రాఫ్ట్ లిస్టు పోలింగుబూతుల లిస్టు యిచ్చి దీని విషయంలో నన్ను ఈ నెల 28వ తేదీన ఖమ్మం వచ్చినా సజెషన్సు చెప్పమన్నారు. మునిసిపల్ లిమిట్సులో ఈ గ్రామాలు రాలేదు. ఎందుకనో ప్రభుత్వానికి మునిసిపల్ ఎన్నికలు అంటే కొంచెము జంకుగా ఉన్నట్లు నాకు అనుమానం ఉంది. యిది నిజమో కాదో నేను ముందు చెప్పబోయే విషయాలను బట్టి తమరే నిర్ణయించండి. కాదు నా అభిప్రాయం పొరపాటు అంటే వెనుకకు తీసుకుంటాను. మునిసిపాలిటీలలో వార్డుల విభజన చేశారు. ఏ ప్రాతిపదిక మీద రిజర్వేషన్సు ఐడింటిఫై చేశారు? డ్రాఫ్టు లిస్టులు గవర్నమెంటుకు వచ్చినవి. అవి డైరక్షను మీద తీసుకుని తయారు చేశారు ? గవర్నమెంటు ఆలోచన ఏమిటో ఏ డైరక్షను మీద చేస్తున్నారో మీ దగ్గర ఉన్న సమాచారాన్ని బట్టి మాకు మంత్రిగారు తేటతెల్లముగా తెలుపవలసిన అవసరం ఉంది. దీనిని మంత్రిగారు గోప్యముగా ఉంచవలసిన అవసరం లేదు. రాష్ట్రము మొత్తము మీద యిది కథ అయితే నాకు ఉన్న అనుమానము కరెక్టు. 99 మునిసిపాలిటీలకు ఎన్నికలు జరపబో

తున్నామని గవర్నమెంటు చెబుతున్నది. ఇది అందరికి తెలిసినదే. ఇందులో 4.50 p.m.
కోటిమంది ఓటర్లు ఓటు వేయబోతున్నారు, ఓటర్ల ఐడెంటిఫికేషన్ కోసం వారి ఫోటోలు తీయాలని నిర్ణయించి అందుకు గడువును నిర్ణయించారు. మొదట జనవరి 25 తేదీ అన్నారు, తరువాత 31వ తారీఖుదాకా అన్నారు, గడువును ఫిబ్రవరిదాకా పెంచుతారేమో తెలియదు. మేము మునిసిపల్ లిమిట్స్‌లో నే ఉంటాము, ఫొటోలు తీయడానికి వార్డుకు ఒక ఫోటోగ్రాఫర్‌ను పెట్టారు. ఫోటోలు దిగడానికి ఒక అడ్డాను నిర్ణయించి, మునిసిపల్ కమిషనర్స్ ఆ విషయాన్ని పత్రికటనద్వారా తెలియజేసి అక్కడికి వచ్చి ఓటర్లు ఫోటోలు దిగాలని అంటే ఎవరూ పోవడం లేదు. అందుకు కారణం దీనిగురించి ప్రభుత్వం తరఫున విస్తృతమైన ప్రచారం లేదు. వారు రాకుండా ఉండడానికే ఇలా చేసారన్న మోటివ్‌ను మేము అపాదిస్తున్నాం. ఇంటింటికీ వెళ్లి ఫోటోలు తీసుకొంటామంటున్నారు కాని ఆచరణలో ఎక్కడా అలా కనిపించడంలేదు. అందువల్ల ఎన్నికల విషయంలో అనుమానాలు కలుగుతున్నాయి. ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా జరగాలంటే ఎలక్టోరల్ రోల్స్ ఉన్నాయి. వాటిని తయారు చేసింది నాన్–ఆఫిషియల్స్ కాదు, వాటిని తయారుచేసింది ప్రభుత్వోద్యోగులు. అందుకు ప్రభుత్వం వారికి ఇచ్చిన గైడ్‌లైన్స్ ఏమిటనేది తేలాలి. అసలు 1971 సెన్సెస్ అధారంగా ఎలక్టోరల్ రోల్స్ తయారుచేసారా లేక 1981 సెన్సెస్ ప్రకారం చేసారా ? వార్డుల విభజన ఏ రకంగా జరిగింది మొదలైనవి తెలియజేయాలి. నా నియోజక వర్గంలో ఒక ప్రాంతానికి చెందిన 5400 ఓటర్లను కలిపారు. మండల ఎన్నికల కోసం తయారు చేసిన జాబితా చూసినా, పోలింగ్ బూత్స్ చూసినా అనుమానం వస్తోంది. ఈ అనుమానాలను నివృత్తి చేయాలి. కోటి మంది జనాభా ఫోటోలు తీసుకోనడానికి మీ దగ్గర వున్న మిషనరీ ఏమిటి ? ఈ అనుమానాన్ని నివృత్తి చేయకపోతే ఎన్నికల గురించి మీరు భయపడుతున్నారని అనుకోవలసివస్తుంది. లేకపోతే కొందరు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోకుండా నివారించడానికి పరోక్షంగా ఈ తంతును నిర్వహిస్తున్నారని అనుకోవలసివస్తోంది. చాలా కాలంగా మునిసిపల్ ఎన్నికలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో 99 మునిసిపాలిటీలు ఉన్నాయి, విశాఖపట్టణం, విజయవాడలలో కార్పొరేషన్లు ఉన్నాయి. అందువల్ల ఎలక్టోరల్ రోల్స్‌ను ఆధారం చేసుకొని ఎన్నికలు జరపండి, ఎందుకంటే అవి షావుకారు గుమాస్తాలు తయారుచేయలేదు, వాటిని గవర్నమెంట్ ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారం ఉద్యోగులు తయారుచేసారు. ఫలానా మునిసిపాలిటీలో ఇన్ని వార్డ్స్ ఉన్నాయి, ఇంతమంది మహిళా ఓటర్సు ఉన్నారు, ఇందరు హరిజనులు ఉన్నారన్న విషయాన్ని రేపు మీరు ప్రకటించవచ్చు. కాని ఇందాకా రహస్యంగా ఉంచవలసిన అవసరం లేదు. అది ఏ ప్రాతిపదికమీద తీసుకొన్నారన్న విషయం ఎన్నికలకు ఉపకరించే విధంగా ఆంధ్రదేశంలో ఉన్న అశేషమైన ప్రజానీకానికి తెలియజేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఈ వివరాలు మొదట తెలుపకుండా ఎన్నికలకు ముహూర్తాన్ని నిర్ణయించడ

మంటే అసలు పెళ్లి కొడుకు లేకుండా పెళ్లిచేసే పద్ధతిని అనుసరిస్తున్నారు. అసలు ఓటర్లు లేకుండా ఎన్నికలు ఎలా జరుపుతారు? ఈ అనుమానానికి ఎందుకు తావు ఇస్తున్నారు? అనేక సార్లు మునిసిపల్ ఎన్నికలు జరిగాయి కాని ఇప్పుడు ఏమిటి ఈ క్రొత్త విధానాలు? ఒక వ్యవస్థకు—అంటే పంచాయతీ రాజ్ వ్యవస్థకు స్వస్తి చెప్పారు. గుజరాత్, మహారాష్ట్ర మొదలైన రాష్ట్రాలతో పోల్చి చూస్తే మనం మంచి పరిపాలనలో ఉన్నాము. మొదట మూడు అంచెల పద్ధతి వుంటే దానిని 4 అంచెలు చేసారు. డైరుక్ట్ ఎలక్షన్స్ అన్నారు. మీరు ఎన్నికలను ఆట పావులలాగా ఉపయోగించుకొనే పద్ధతి చూస్తే పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో కొన్ని అనుమానాలు తలెత్తుతాయి, ఇప్పటికే తలెత్తాయి. కాబట్టి దీని నివృత్తి చేయవలసిన అవసరం ఉంది. మునిసిపాలిటిల చుట్టు ప్రక్కల గ్రామాలను మునిసిపాలిటీల పరిధిలోకి తెచ్చి అక్కడి ప్రజలకు కావలసిన మంచినీటి సదుపాయం, డ్రైనేజ్, రోడ్లు మొదలైన సదుపాయాలు కల్పించండి, అభ్యంతరం లేదు. కాని ఏ గ్రామాలను ఏ మునిసిపాలిటీలలో కలుపుతున్నారో మొదటే డిక్లేర్ చేయండి. ఈ విషయాన్ని మొదటే తెలియజేయకుండా అటు వారిని ఇటు నెట్టి, ఇటు వారిని అటు నెట్టి మునిసిపాలిటీ ఎన్నికలలో అవాంతరాలు కల్పించి పబ్బం గడుపుకొందామనే పద్ధతికి స్వస్తి చెప్పవలసిన అవసరం ఉంది. మీకు అనుభవం లేదని కాదు, గతానుభవాలు ఉన్నాయి. హైదరాబాదు నగర కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా మీ అనుభవాన్ని బట్టి ఇలా చేస్తున్నారనే అనుమానాలకు తావు ఇవ్వకుండా ఫెయిర్ ఎలక్షన్స్ జరిగే విధంగా జాబితాలు తయారుచేయండి. లేనట్లయితే కర్ణాటకలో జరిగిన ఉదంతమే ఇక్కడ పునరావృత మవుతుందని మనవిచేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

(Mr. Deputy Speaker in the Chair)

శ్రీ ఎన్. గాది లింగప్ప (గుత్తి) :— అధ్యక్షా, మునిసిపల్ పరిపాలనా శాఖా మాత్యులు ప్రవేశపెట్టిన బిల్లును సమర్ధిస్తున్నాను. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల ప్రక్కన గల గ్రామాలను మునిసిపాలిటీల పరిధిలోకి తీసుకురావాలని నిర్ణయించడం చాలా హర్షించదగ్గది. ఎందుకంటే పట్టణాల ప్రక్కనే ఉండి మంచినీటి సౌకర్యాలు లేక, డ్రైనేజ సౌకర్యాలు లేక, పంచాయతీలలో ఫండ్స్ లేక నానా రకాలుగా ఇబ్బందులు పడుతున్న పల్లెలను మునిసిపాలిటీల పరిధిలోకి తేవడం చాలా మంచి విషయంగా భావిస్తున్నాను. అట్లాగే మేజర్ పంచాయతీలను మునిసిపాలిటీలుగా మార్చాలనే నిర్ణయం కూడా మంచిదే. ఎందుకంటే మేజర్ పంచాయతీలలో కొంత మేరకు ఫండ్స్ ఉన్నా వాటిని సరిగా ఖర్చుపెట్టి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టక ఇబ్బందులు ఉన్నాయి. వాటిని మునిసిపాలిటీలుగా చేస్తే సపరేట్ మేనేజమెంట్ ఉండి ప్రజలకు కావలసిన అవసరాలు తీర్చడానికి బాగుంటుంది. ఇకపోతే ఏ ఏ వార్డుల ఏ ఓటర్లు ఉన్నారో తెలుసుకొనడానికి ఫోటోలు పెట్టి ఐడెంటిటీ కార్డ్సు ఇవ్వడం ఎంతగానో ఉపయోగపడుతుంది. దీనివల్ల బోగస్ వోటింగ్‌ను అరికట్టవచ్చు. ప్రజలు మంచి అభ్యర్థిని ఎన్నుకోదలచినప్పుడు కొందరు బోగస్ ఓట్లు వేసి వేరే అభ్యర్థి ఎన్నిక-

ద్యోట్లు అవకాశం లేకుండా చేయడానికి ఫోటో సిస్టంను ప్రవేశపెట్టడం సంతోషించవలసిన విషయం. అయితే ఓటర్స్ ఒక స్థలానికి వచ్చి ఫోటోలు తీయించుకోమంటే అందరూ వచ్చేవారు కాదు. కాని 3, 4 రోజుల క్రితం ఫోటోగ్రాఫర్స్‌నే ఇంటింటికీ పంపించి ఫోటోలు తీయించాలని మునిసిపల్ కమిషనర్లకు ఆదేశాలు పంపించారని తెలిసింది. ఆ విధంగా తీసుకొంటే సక్రమంగా జరగడానికి అవకాశం ఉంది. ఇంతవరకూ మునిసిపల్ కమిషనర్లే మునిసిపల్ చైర్మెన్లను ఎన్నుకోవడం వల్ల చైర్మెన్లకు కౌన్సిలర్లు ఇబ్బంది పెట్టేవారు. కాని ఈరోజు ప్రజలే ప్రత్యక్షంగా మునిసిపల్ చైర్మెన్లను ఎన్నుకొనే అవకాశాన్ని కల్పించడంవల్ల వారు 5 ఏళ్ల పదవీ కాలంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడానికి ఇది ఉపయోగపడుతుంది. ఇలాంటి మంచి అంశాలు ఎన్నో ఈ బిల్లులో ఉన్నాయి పురపాలక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన ఈ బిల్లును పూర్తిగా సమర్థిస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఆర్. శోభనాద్రి చౌదరి :—అధ్యక్షా, ఈ బిల్లును నేను సమర్థిస్తున్నాను. చాల మంది పెద్దలు మాట్లాడారు. అందులో ఫోటోలను గురించి చాల విషయాలు చెప్పారు. అయితే అప్పుడే చాల టౌన్స్‌లో 70 శాతము వరకు కూడా అయినాయి. అయితే కొందరికి ఇబ్బంది. ఒకే ఇంటిలో 25, 30 మందిని చేర్చి ఇళ్లలో ఉండడంవల్ల దొంగ వోట్లను వేసే వీలు లేకపోయినందువల్ల కొంత ఇబ్బంది. అయితే శాసన సభ్యులుగా మనం ఈ ఫోటో పద్ధతిని మెచ్చుకోవాలని నా అభ్యర్థన. దీని వల్ల ఎవరి ఓటు వారు వేయడానికి వీలు ఉంటుంది. రెండు ఫోటోలు తీస్తున్నారు. ఒకటి పోలింగు ఆఫీసరు దగ్గర ఉంటుంది కాబట్టి వీరి దగ్గర ఫోటో లేకపోయినా పోలింగు ఆఫీసరు దగ్గరకు వెళ్ళనీయాలని అక్కడ ఉన్న ఫోటోను బట్టి వోటు చేయనీయాలని కోరుతున్నాను. ఫోటోలు పెట్టడం చాల మంచిది. ఫోటో ఉంటే నా వోటు నాకే ఉంటుంది నా వోటు హక్కు నాకు ఉంటుంది అనే అభిప్రాయం వోటరుకి ఉంటుంది. ఏదో రిగ్గింగు చేసి నా వోటు ఎవరో వేసేస్తారు అనే అనుమానం ఉండదు. ఈ ఫోటో సిస్టమ్ మన రాష్ట్రంలోనే మొట్టమొదటగా తీసుకున్నాము. దేశం అంతా కూడా దీనిని అమలు పరుస్తారని ఆశిస్తున్నాము. కాబట్టి దీనికి ఇంకా పబ్లిసిటీ ఇచ్చి చేయించాలని మంత్రిగారిని కోరుతున్నాను. వోటర్స్ లిస్టు ప్రకారం సరి అయిన వోటర్స్ ఉన్నారా లేదా అని ఎంక్వయిరీ చేయించి ఫోటోలు తీయించే బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. దీనికి ఏదో గడువు కూడా ఉన్నట్లుంది. అవసరమైతే ఆ టైము లిమిట్‌ను ఇంకా కొంచెం పెంచి వోటర్లు అందరికి ఫోటోలను తీయించే అవకాశం కల్పించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. 5-00 p.m.

శ్రీ బద్దం బాల్ రెడ్డి :—అధ్యక్షా, 1965 ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టాన్ని, 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషనుల చట్టాన్ని కొద్ది

సవరణలతో తీసుకు వచ్చినందుకు నేను చాల సంతోషించాను. కాని ఒక విషయాన్ని చెప్పక తప్పదు. నేను ఉండేది హైదరాబాదు నగరంలో. హైదరాబాదు కార్పొరేషనును గ్రేటర్ హైదరాబాదుగా మారుస్తారని నాకు నమ్మకముండేది. కాని హైదరాబాదు కార్పొరేషనుని పెంచడానికి మాత్రం ప్రయత్నం చేయలేదు. కొన్ని పంచాయితీలను మున్సిపాలిటీలుగా మారుస్తున్నారు. నేను సంతోషిస్తున్నాను. హైదరాబాదు చుట్టుప్రక్కల రంగారెడ్డి జిల్లా ఉన్నది. హైదరాబాదు ఆంధ్రరాష్ట్రానికి రాజధాని. ఇక్కడ నివశించే ప్రజలకు ఏ రకమైన సహాయ సహకారాలు ప్రభుత్వం అందిస్తున్నదో ఆ సహాయ సహకారాలను హైదరాబాదు చుట్టుప్రక్కల ఉన్న రంగారెడ్డి జిల్లా ప్రజలకు అందించడంలేదు. హైదరాబాదుకి సమీపంలో ఉన్న చంపపేట గ్రామము, బాలాపూరు, మైలారుదేవపల్లి, అత్తాపూర్ ఇవి అన్ని హైదరాబాదుకి చేర్చి ఉన్న గ్రామాలు. సిటీలో ఉన్న వారికి అన్ని సదుపాయాలు ఉన్నాయి. చుట్టుప్రక్కల గ్రామాలలో ఉన్న వారికి కనీసం త్రాగడానికి నీరు కూడా లేని పరిస్థితి ఉన్నది. నాచారంలో నీరు కలుషితం అవుతున్నది. వారికి త్రాగడానికి మంచినీరు అందించడంలేదు. కార్పొరేషనులో కలపవలసిన అవసరమున్నా కలపడానికి వీలు లేకపోయింది. ఉప్పల్ లో నీరు పొల్యూషన్ ఉన్నది. ఉప్పల్ కి నీరు పంపడంలేదు. గడ్డి అన్నారంకు మంచినీరు ఇవ్వడానికి మంజీరా నీటికి ఇంతవరకు పైపులైను పడలేదు. హైదరాబాదు జిల్లాలో నీటి ఏరియాలోనే ఉన్న గడ్డి అన్నారంను ఈ కార్పొరేషన్‌లో ఎందుకు కలపలేదు అని అడుగుతున్నాను. అన్ని సదుపాయాలు ఉండి ప్రక్కనే ఉన్న గడ్డి అన్నారమును ఎందుకు కలపలేదు అనేది కాదు మీ మాటంశ. ఈనాడు పెద్దలు చెబుతున్నది ఏమిటంటే గ్రామాలలో తెలుగుదేశం బలము తగ్గుతున్నది కాబట్టి ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మున్సిపాలిటీలు చేస్తున్నారు అని. దీనితో నేను కూడా ఏకీభవిస్తున్నాను. ఫోటో సిస్టమ్ పెట్టినందుకు తెలుగుదేశం ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. దీనివల్ల దొంగ వోట్లు తగ్గిపోతాయి. దీనిని నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. కాని ఈ ఫోటోలను తీయడంలో ఎందుకో ఉత్సాహం చూపించడంలేదు వార్ పుటింగులో పని జరగడంలేదు. గ్రామాలకు సరిగా ఫోటోగ్రాఫర్లను పంపడంలేదు. ఆ ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు. గ్రామాలలో ఉన్న మున్సిపాలిటీల వారికి ఆర్డర్లు ఆదేశాలు అందినాయో లేవోగాని ఇంతవరకు ఫోటోలు సక్రమంగా తీసుకోవడంలేదు. 1981 సెన్సస్ ని బట్టి ఈ హైదరాబాదు కార్పొరేషనును గ్రేటర్ హైదరాబాదుగా ఎందుకు తీసుకురావడంలేదు ? సిటికి 20 కి.మీ.ల దూరములో ఉన్న ఏరియా అంతా గ్రేటర్ హైదరాబాదులో కలిపితే ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించేదానికి అన్ని అవకాశాలు ఉన్నాయి. కాని ఇది ప్రభుత్వము ఎందుకు విస్మరిస్తున్నది. మేము డిమాండు చేయకుండానే అడగకుండానే 9 మున్సిపాలిటీలను డిక్లేరు చేశారు. కాని వాటిని కలపి గ్రేటర్ హైదరాబాదు మున్సిపాలిటీగా చేయడానికి ఏమి అడ్డంకులు వచ్చాయి. కొన్ని గ్రామాలను మున్సిపాలిటీలుగా డిక్లేరు చేసి

హైదరాబాదు కార్పొరేషనుకి అన్యాయం చేశారు. వరంగల్లును గుంటూరును కార్పొరేషనులుగా చేస్తామని చెప్పి కూడా ఈనాటి వరకు ఎందుకు తీసుకు రాలేదు. గుంటూరును ఎందుకు కార్పొరేషనుగా డిక్లేరు చేయడంలేదు? ఇట్లా హరి బరిగా చేయడం మంచిది కాదు. గ్రామస్థాయిలో ఉన్న నాటిని మున్సిపాలిటీలుగా చేసి వాటికి సదుపాయాలు కల్పించడానికి చేస్తున్న ప్రభుత్వం యోచన మంచిదే. సదుపాయాలు కల్పించడానికి చేయడం అయితే మంచిదే గాని ఎన్నికల గురించి ఇది చేయడం అయితే మంచిది కాదని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా నా డిమాండ్సు ఏమిటంటే హైదరాబాదు పరిసర ప్రాంతాలను కలుపుతూ గ్రేటర్ హైదరాబాదుగా దీనిని మారుస్తారా అని అడుగుతున్నాను. 5-10 p. m. అంతే కాకుండా హైదరాబాదు కార్పొరేషన్‌లో యీ గడ్డిఅన్నారం పంచాయతీని కలపాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :—అధ్యక్షా, యీ మునిసిపాలిటీస్ బిల్లును నేను బలపరుస్తూనే కొన్ని విషయాలను మాత్రం యీ సభా దృష్టికి తీసుకువస్తున్నాను. ముఖ్యంగా నేను చెప్పేది ఏమిటంటే ఎప్పుడైతే కొన్ని గ్రామ పంచాయతీలను మునిసిపాలిటీలుగా మారుస్తున్నారో ఆ తరువాత వెనువెంటనే ఆ గ్రామ పంచాయితీల లిస్టు తీసుకొని మునిసిపాలిటీలలో వోటరుగా నమోదు చేయించ వలసిన అవసరం ఉంది. తరువాత మునిసిపల్ శాఖామంత్రిగారు యీ సభలో యిటువంటి సవరణలు తీసుకువచ్చినపుడు కొన్ని గ్రామాలను మునిసిపాలిటీలుగా కలుపుతున్న సందర్భంలో వాటికి స్పెషల్ ఆఫీసర్సు నియామకం విషయంలో కొన్ని ప్రశ్నలు అడిగాను. వాటికి యిపుడు మునిసిపల్ శాఖామంత్రిగారు సమాధానం యివ్వాలని కోరుతున్నాను. తరువాత యీ సంవత్సరం ఎన్ని మునిసిపాలిటీలను కొత్తవి ఏర్పాటు చేస్తున్నారు? ఎందుకంటే కొన్ని మండలాలే పూర్తిగా మునిసిపాలిటీలలో కలిసిపోతున్నాయనే వదంతులు వస్తున్నాయి. రంగారెడ్డి జిల్లాలో లింగంపల్లి, విశాఖపట్నం జిల్లాలో గాజువాక మొదలైన పంచాయతీలు మునిసిపాలిటీలలో కలిసి ఉన్నాయా లేక బయటనే ఉన్నాయా అనేది మంత్రిగారు చెప్పాలి. ఎందుకంటే చల్లపల్లి లాంటి కొన్ని పంచాయతీలు మునిసిపాలిటీలో కలవడానికి వ్యతిరేకిస్తున్నవి. దానికి కారణం ఏమిటంటే యీ మునిసిపాలిటీలలో చేరితే పన్నులు ఎక్కువ అవుతాయని అయినా సౌకర్యాలు తక్కువ అవుతాయని భయంతో ఉన్నాయి. ఇపుడు మంత్రిగారు అటువంటి భయానికి ఆస్కారం లేకుండా చేయాలి. ఈ బిల్లును తెచ్చిన ఉద్దేశ్యం మంచిది కాబట్టి యీ బిల్లును నేను బలపరుస్తున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్ :—అధ్యక్షా, మునిసిపల్ శాఖామాత్యులు ప్రవేశ పెట్టిన యీ మునిసిపల్ కార్పొరేషన్ బిల్లును సమర్థిస్తూ మంత్రిగారిని అభినందిస్తున్నాను. ఇపుడు యీ బిల్లు ద్వారా మునిసిపాలిటీలకు దగ్గర ఉన్న గ్రామాలను మునిసిపాలిటీలతో కలుపుకోవడం కొరకు యీ బిల్లు ఉద్దేశిస్తున్నది. ఇపుడు మునిసిపాలిటీలలో కలపకుండా ఉన్న ప్రాంతాలలో యిళ్ళ స్థలాల కొరకు

భూములు కొని వాటిని ప్లాటులుగాచేసి అమ్మిన తరువాత వాటిలో ఇళ్ళు కడుతున్నారు. అటువంటి పరిస్థితులలో అక్కడ డ్రయినేజ్, రోడ్లు వంటి సదుపాయాలు కలుగజేసేటపుడు పంచాయతీ సమితులు రూల్సు ప్రకారంగా బిల్డింగులకు పర్మిషన్స్ యిస్తున్నారు. ఆ తరువాత ఆ ప్రాంతాలు గ్రామాలు మునిసిపాలిటీలలో కొన్ని ఏళ్ళ తరువాత కలుస్తున్నాయి. గ్రామాలలో ఇళ్ళు కట్టుకోవడానికి లే అవుట్ వేసినపుడు అపుడు ఉన్న రూల్సు ప్రకారం వారికి పర్మిషన్ ఇస్తున్నారు. కాని తరువాత రోడ్లను వెడల్పు చేయడానికి యిబ్బంది అవుతున్నది. ఆ మునిసిపాలిటీలకు డబ్బు సహాయం అయితే ప్రభుత్వం చేయగలుగుతుంది గాని రోడ్లు వెడల్పు చేయడం ఇంకా యితర పనులకు సహాయం చేయడానికి వీలు పడడం లేదు. ఇపుడు మునిసిపాలిటీలకు ఫండ్సు ఉండడం లేదు. స్కూలు బిల్డింగ్సు కట్టడానికి డబ్బు ఉండడంలేదు. మహబూబ్‌నగర్ మునిసిపాలిటీలో రెండు రూములలో యీ స్కూల్సు నడుస్తున్నాయి. అందువల్ల మునిసిపల్ శాఖామంత్రిగారు యీ కొత్త మునిసిపాలిటీలకు యిచ్చే ధన సహాయం విషయం, వాటి ఖర్చుల విషయం చెప్పాలని కోరుతున్నాను. తరువాత ఎన్నికలలో వోటర్ల కొరకు ఫొటోల పద్ధతి పెట్టారు. ఇపుడు మనకు రెండు నెలలలో యీ మునిసిపాలిటీ, మండల్ ఎలక్షన్స్ రాబోతున్నాయి. అయినా యింకా వోటర్ల ఫొటోలు తీయించడం జరగలేదు మహబూబ్‌నగర్‌లో 65,000 మంది వోటర్లు ఉంటే అక్కడ 9 మంది ఫొటోగ్రఫర్లను మాత్రమే ఫొటోలు తీయడానికి నియమించారు. ఈ 9 మంది రోజుకు 100 ఫొటోలు కూడా తీయలేకపోతున్నారు. కాబట్టి యీ ఫొటోలు తీయడానికి వచ్చే మిగతా వారికి కూడా అవకాశం యివ్వాలని మంత్రిగారికి మేము యిదివరకే చెప్పాము. కాని దానిమీద ఏమీ అధికారులు చర్యతీసుకోవడం జరగలేదు. ఇపుడు పెద్ద పెద్ద గ్రామ పంచాయతీలు యీ కార్పొరేషన్స్‌లో కలపబోతున్నారు. అక్కడ డ్రయినేజ్ సిస్టమ్ లేదు. అందువల్ల ముందుగానే ప్లాను వేసుకొని యిళ్ళకు పర్మిషన్ యివ్వాలి. ఇపుడు మునిసిపాలిటివారు ఎన్. ఎం. ఆర్‌తో పని చేయించుకుంటున్నారు. వారు పెర్మనెంటు వర్కర్సును వేసుకోవడానికి ఎంతడబ్బు కావాలనేది ముందుగా ఆలోచన చేయాలి. ఇపుడు గ్రామాలలో ఇళ్లు కట్టుకోవడానికి పర్మిషన్ యిచ్చేటపుడు 20 సంవత్సరాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని స్థలాలలోని యిళ్ళకు లే అవుట్‌లు అప్రూవ్ అయ్యేలా చూడాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వడ్డి రంగారావు :—అధ్యక్షా, యీ మునిసిపల్ కార్పొరేషన్స్‌కు తెచ్చే ఎమెండుమెంటు బిల్లును నేను బలపరుస్తున్నాను. ఇదివరకు ఎన్నికలలో మన అనుభవం ఏమిటంటే పట్టణాలలో రౌడీయిజమ్‌ను ఉపయోగించి రిగ్గింగ్ జరిగితే దానిని అరికట్టలేని పరిస్థితి యిక్కడ మాట్లాడిన వారికందరికీ తెలుసు. అటువంటి పరిస్థితులలో మన రామారావుగారి ప్రభుత్వం ముందుకు వచ్చి యీ ఫొటోల పద్ధతిని ఎన్నికలలో పెట్టడానికి నిర్ణయించినందుకు వారిని అభినందించాలి. ఇక పోతే గ్రామాలు కొన్ని కొత్తగా ఏర్పడే మునిసిపాలిటీలలో చేరుతున్నప్పుడు కొంత మంచి కొంత చెడూ

జరగవచ్చు. ఏదైనా మార్పులు తెచ్చినప్పుడు మంచి చెడులు ఎప్పుడూ ఉంటాయి కాబట్టి ఏది మంచో, ఏది చెడో ఒక నిర్ణయానికి రావడం అంత తేలిక కాదు. ఇప్పుడు మునిసిపాలిటీలలో రోడ్లు, మార్కెట్లు, డ్రయినేజి సౌకర్యాలు ఏర్పడడానికి వీలవుతున్నది. గ్రామాలలో అది కుదరదు. గ్రామ వాసులకు కొత్తగా సౌకర్యాలు ఏర్పడతాయి కాబట్టి యిది బాగానే ఉంటుంది. తరువాత ఫోటో సిస్టమ్ విషయంలో కొందరు సందేహాలు వెలిబుచ్చుతున్నారు. మొట్టమొదట యీ శాసన సభ ప్రారంభించినపుడే ఫోటోలు అందరికీ వోటర్లకు తీయించాలని అధికారులకు ఆదేశించినట్లు చెప్పడం జరిగింది. వారికి టెలిగ్రాముల ద్వారా కూడా ఆదేశాలు పంపించాము. వీటి కొరకు కొన్ని శిబిరాలు ఏర్పాటు చేయాలని వృద్ధులైన వోటర్లకు కూడా ఫోటోలు తీయించే ఏర్పాట్లు చేయాలని చెప్పడం జరిగింది. అంతకంటే చేయగలిగింది ఏమిటో నాకు అర్థం కావడంలేదు. 5-20 p. m.
ఓటర్లకు ఫోటోలు వున్న గుర్తింపు కార్డులను ఇచ్చే పద్ధతి మంచిదే. మనం ఏది కావాలని కోరుతున్నామో ఇప్పుడు అది జరుగుతోంది. ఇది నిర్మాణాత్మకమైన కార్యక్రమం కాబట్టి దీనిని విమర్శించకూడదు. రేషన్ కార్డుల కోసం ఫోటోలు దిగుతున్నారు. కాని ఇప్పుడు ఓటర్లకు గుర్తింపు కార్డులు ఇస్తే దానిగురించి నానా రకాల అభిప్రాయాలు వెలిబుచ్చుతున్నారు. ఇది సవ్యమైన పద్ధతి, దీనిని రాజకీయంగా మార్చడానికి వీలులేదు. పట్టణాలలో ఎన్నికల సమయంలో రిగ్గింగ్ జరుగుతోందని అందరం బాధపడుతున్నాం. ఇప్పుడు ఈ ఫోటోల పద్ధతి వల్ల బోగస్ ఓటింగ్ అరికట్టబడుతుంది. ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతాయి కాబట్టి ఇది సంతోషించవలసిన విషయం. నాకు ఎన్నికలలో 30 ఏళ్ల అనుభవం ఉంది. దొంగ ఓట్లు వేయకుండా ఎలా అరికట్టాలని అందరం బాధపడేవాళ్ళం. కాని ఈనాడు ప్రతిపక్షంలో వున్నందువల్ల వారు దీనిని వ్యతిరేకిస్తున్నారేమో నాకు అర్థం కావడంలేదు. ఇక పోతే చంద్రశేఖర్ గారు ప్రాథమిక పాఠశాలల పరిస్థితి గురించి చెప్పారు. వనరులను ఏ విధంగా సమకూరుస్తారనేది వేరేవిషయం. కాని ఈనాడు మునిసిల్ ఏరియాలలో ఉన్న మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలు అద్దె కొంపలలోను, పడిపోయే కొంపలలోనూ ఉంచకుండా వాటికి మంచి బిల్డింగ్స్ కట్టించి సరైన సౌకర్యాలు కల్పించాలని కోరుతూ నాకు ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :— అధ్యక్షా, ప్రతిపక్షాలు ఫోటోల పద్ధతిని వ్యతిరేకిస్తున్నాయని సి. రంగారావుగారు అంటున్నారు. మేము వ్యతిరేకించడం లేదు. అందుకు ఒక టైం లిమిట్ పెట్టడంవల్ల అపోహాలు వస్తున్నాయని చెపుతున్నాం. కాబట్టి తగినంత టైం ఇవ్వాలి, తగినంత టైం ఇవ్వలేదనే విషయంలో వ్యతిరేకిస్తున్నాము.

శ్రీ వి. వీరభద్రరావు (కడియం) :— అధ్యక్షా, మునిసిపల్ శాఖా మంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ బిల్లును సమర్థిస్తున్నాను. అయితే రిగ్గింగును నిరోధించాలనే ఏ ఆశయంతోనైతే ఈ ఫోటోల పద్ధతిని ప్రవేశపెట్టారో ఆ రిగ్గింగు పద్ధతి ఎన్నికల

మొదలే ప్రారంభమైనట్టుగా కనపడుతోంది. ఒక్కొక్కరు రెండు, మూడు వార్డులలో ఫోటోలు దిగుతున్నారు, ఈ విధంగా ఫోటోల రిగ్గింగు ప్రారంభమైంది. అందువల్ల ప్రభుత్వం దీనిని అరికట్టాలని కోరుతున్నాను. ఇక పోతే మునిసిపాలిటీల చుట్టుముట్టు వున్న గ్రామాలను రాజకీయ ఉద్దేశంతో కాకుండా అక్కడి ప్రజల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని మునిసిపాలిటీలలో కలపడానికి ప్రయత్నించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవుతీసుకొంటున్నాను.

شری ابراهیم بن عبدالله مسقطی :-- جناب ڈپٹی اسپیکر صاحب - بلدیه ترمیم بل جو لایا گیا هے صرف اس وجهه سے که مجلس اتحادالمسلمین چونکه شهر حیدرآباد میونسپل کارپوریشن پر قبضه کرلی هے- حکومت کو یهاں پر شکست هوئی هے- حیدرآباد میونسپل کارپوریشن تلگو دیشم حکومت کے هاتھ سے چلے جانے کی وجهه سے حکومت اب یه چاهتی هے که کون کون سے علاقوں کو کارپوریشن بنایاجائے اور اسکی اصل وجهه یه هے که پنچایت میں فوٹو سسٹم نهیں هیں بلدیه کارپوریشن میں فوٹو سسٹم لایا گیا هے- مسلمان عورتیں اور چند مسلمان مرد بهی فوٹو نهیں لیتے هیں اور وه لینا بهی نهیں چاهتے هیں- اس وجهه سے حکومت فوٹو سسٹم کو رائج کرنا چاهتی هے تاکه اس علاقے کے مسلم ووٹوں سے هم محروم رهیں- حیدرآباد میونسپل کارپوریشن حکومت کے هاتھ سے چلے جانے کے بعد یه نئے نئے حرکتیں کر رهی هے- اس سے حکومت کو کوئی فائده هونے والا نهیں هے- محض آپ نے هر قسم کی غنڈه گردی اور بموں کا استعمال کرکے کارپوریشن پر قبضه کرنے کی کوشش کی- اسکے باوجود حکومت جیت نه سکی- جهاں مسلمان زیاده رهتے هیں اور جس جگه میونسپل کارپوریشن پر هم قبضه کرسکتے هیں اور جس جگه هم لوگ چیرون بناسکتے هیں ایسا نه کرنے کیلئے حکومت ایسی حرکتیں کر رهی هے- اسلئے فوٹو سسٹم رائج کرنا چاهتی هے- حکومت مسلم دشمنی رکھتی هے- مسلمانوں کے مفادات کا کوئی کام کرنا نهیں چاهتی هے اور همارے هر کام میں روڑے اٹکا رهی هے- حکومت کسی کو بهی آسکتی هے پهلے کانگریس کی حکومت تهی اور اب آپکی حکومت هے لیکن یه آپ اجاره داری نهیں هے- حیدرآباد میونسپل کارپوریشن همارے هاتھ آنے کے بعد حکوومت نے کوئی گرانٹ نهیں دی- جسکی وجهه سے میونسپل کارپوریشن کے تمام کام ٹھپ هوکر ره گئے هیں- عهدیدار آپ کی مرضی کے مطابق کام کرتے هیں جبکه میونسپل کارپوریشن پر همارا قبضه هے لیکن حکم آپکا چلتا هے جسکی وجهه سے هم بد نام هو رهے هیں- تلگو دیشم حکومت یه چاهتی هے که محض فوٹو سسٹم لا کر مسلمانوں کو اس سے دور رکھا جائے- میں حکومت کے علم میں یه لانا چاهتا هوں که بعض هندو عورتیں بهی فوٹو لینا نهیں چاهتی هیں- کیونکه انکے فوٹو غیر مردوں کے هاتھ میں نه جائیں- یه عورتیں نهیں چاهتیں که انکی فوٹو بازار میں جائیں- عورتیں کبهی یه چیز گواره نهیں کرتیں- میں آپ سے گذارش

کرتا ہوں کہ جب آپ یہ ترمیم بل لانا چاہتے ہیں تو بتائیے کون کون سے پنچایت علاقوں کو کارپوریشن بنانا چاہتے ہیں۔ اسکی فہرست دی جائے لیکن آپ فہرست دینا نہیں چاہتے۔ آپ فوٹو سسٹم لاکر ان علاقوں کو اپنے قبضہ میں کرنا چاہتے ہیں جن علاقوں پر ہمارا قبضہ ہونے والا ہے۔ یہ انصاف نہیں ہے۔ یہ ہمارے ساتھ دھوکا ہے۔ میری گذارش ہے کہ اگر آپ کام کرنا چاہتے ہیں تو ہم یقیناً ساتھ دینے کیلئے تیار ہیں۔ آپکی نیت صاف نہیں ہے۔ اسلئے آپ حیدرآباد میونسپل کارپوریشن میں ہار چکے ہیں۔ فوٹو کے لئے جو وقت مقرر کیا گیا ہے وہ ناکافی ہے کیونکہ فوٹو گھر گھر جاکر لینا پڑ رہا ہے۔ اسلئے اور کچھ وقت دیا جانا چاہئے۔ آخر میں میری گذارش ہے کہ مسلم عورتوں کو فوٹو سسٹم سے مستثنیٰ رکھا جائے۔

శ్రీ సి. రామచంద్రయ్య:— అధ్యక్షా, చిన్న క్లారిఫికేషన్. ఇది గ్రామ 5-30 p. m
పంచాయతీల్లో ఉన్న వాటిని మునిసిపాలిటీలో చేర్చడానికి మనం బిల్లు ప్రవేశ పెట్టాము. సభ్యులంతా డీవియేట్ అయి మునిసిపల్ చట్టం మీద మాట్లాడుతున్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—అది పావు గంట ముందే చెప్పవలసింది.

శ్రీ సి. రామచంద్రయ్య:—అధ్యక్షా, బిల్లుకు సంబంధం లేకుండా చాలా వరకు విషయాలు చెప్పారు. కాని నా వరకు నేను బిల్లుకు సంబంధించిన విషయాలను మాట్లాడతాను. ఈ బిల్లును నేను సమర్థిస్తున్నాను. ఈ బిల్లు కొన్ని కన్ఫ్యూషన్స్ క్రియేట్ చేసే అవకాశం ఉంది. దానికి కొద్దిగా క్లారిఫికేషన్ ఇవ్వాలని కోరుతున్నాను మొట్టమొదటిది, పంచాయతి మండల ఎలక్షన్స్‌కు ముందు ఈ ఏరియాస్ అన్ని మునిసిపల్స్‌కు ఎపెక్సు చేస్తారా? ఎందుకంటే చాలా మునిసిపాలిటీస్‌కు ఆ చుట్టుప్రక్కల ఉండే సబర్బన్ ఏరియాస్‌కు అర్బన్ ప్రివిలెజెస్ లేవు. అటు రూరల్ ప్రివిలెజెస్ లేవు. ఏ విధంగా లేకుండా అవి మధ్యలో ఉన్నాయి. కాబట్టి వాటిని వీలైనంతవరకు త్వరలో మునిసిపాలిటీస్‌లో కలిపే ప్రయత్నాలు చేయడానికి ప్రభుత్వం ఎంత వరకు ముందుకు వస్తున్నది? ఎందుకంటే, దాదాపు 15 సంవత్సరాల నుంచి కడప మునిసిపాలిటీలో ఏదో ఒక కారణంతో మునిసిపాలిటీలలో కలువకుండా జరుగుతున్నది. ఈ పరిస్థితుల్లో మండల్ ఎలక్షన్స్ ముందు ఇవి ఏమైనా చేసే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉందా? అర్బన్ ఏరియాస్‌లో ఎలక్టరేటుకు కూడా ఫొటో సిస్టమ్ పెట్టారు. ఇది చాలా మోస్టు వెల్‌కమ్ ఫీచర్. కాని రూరల్ ఏరియాస్‌లో మీరు కలుపబోయే రూరల్ ఎలక్టరేటుకు ఫొటో సిస్టమ్ కూడా ఈ మండల్ ఎలక్షన్స్‌కు ముందే చేసి వారికి కూడా ఫొటో సిస్టమ్ ఇంట్రడ్యూస్ చేస్తారా? లేక తరువాత వారిని ఈ మండల్ ఎలక్షన్స్ అయిన తరువాత మున్సిపల్ ఎలక్షన్స్ చేస్తారా? ఈ కన్ఫ్యూజన్ క్లియర్ చేయాలని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. మునిసిపాలిటీస్‌కు, మండల్స్‌కు

రిజర్వేషన్స్ పెడుతున్నారన్నారు. ఉదా:—ఒక మునిసిపాలిటీ బ్యాక్‌వార్డు అయితే దానికి ఎక్జెస్టుగా ఉండె మునిసిపల్ ఎస్‌సికి రిజర్వు అవుతుంది అనుకుందాము. అది ఏవిధంగా సింక్రొనైజ్ చేస్తారు ? ఇది పెద్ద సమస్యగా ఉంది. దీన్ని ఏవిధంగా సాల్వ్ చేస్తారు ? ఫోటో సిస్టమ్ గురించి ఈ బిల్లు సందర్భంగా మాట్లాడుతున్నాము. ఫోటో సిస్టమ్, అది ఒక ప్రభుత్వం ప్రజలకు ఇచ్చే ఒక గిఫ్టు. అది ఒక డెవలప్‌మెంటు. ప్రజలను 21వ శతాబ్దంలోకి తీసుకుపోతున్నాము. ఫోటో సిస్టమ్‌లో మిమ్మల్నందరినీ యీ సభాముఖంగా చెపుతూ వారి అవసరాన్ని బట్టి ఫోటో తీస్తారు. ప్రజలకు మొత్తం ఉపయోగపడే ఫోటో సిస్టమ్‌కు అబ్జెక్షన్స్ పెడుతున్నారు. అందువల్ల ప్రజలకు దీనివల్ల ఉపయోగం కలగాలంటే పత్రికా ప్రకటన ద్వారా ప్రభుత్వం ప్రజలను ఎడ్యుకేట్ చేయడానికి ఏదైనా కార్యక్రమాన్ని ఆలోచించాలని ఈ సభాముఖంగా తెలియచేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

శ్రీ సి హెచ్. జయరామ్ బాబు:—అధ్యక్షా, మునిసిపల్ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన ఈ బిల్లుకు సంబంధించిన కొన్ని సూచనలు చేస్తున్నాను. చాలా విషయాలు శాసన సభ్యులు మాట్లాడడం జరిగింది. రాష్ట్రంలో ఉన్న కొన్ని మునిసిపల్ పరిధులను పెంచి కొన్ని గ్రామాలను మునిసిపాలిటీలలో కలపాలని ఏర్పాటు చేయడానికి చట్టం వచ్చింది. మునిసిపాలిటీలను ఎక్స్‌టెండు చెసెటప్పుడు విసినిటి అనె పదాన్ని వాడారు. మునిసిపల్ దగ్గర నుంచి ఎంత దూరం అనేది చెప్పలేదు. ఏ ఏ గ్రామాలను మునిసిపాలిటీలలో కలుపుతున్నారో? అట్లా కలిపేటప్పుడు మునిసిపాలిటికి వచ్చే ఆదాయం కొన్ని విలెజెస్‌లో కొన్ని ఇండస్ట్రియల్‌గా డెవలప్ అయినవి ఉన్నాయి. అంతవరకు కలపడం వల్ల గ్రామం యొక్క ఆదాయం తగ్గిపోయి వచ్చే ఆదాయం రాకుండా పోతున్నది. ఈ మునిసిపల్ లెవెల్ ఎక్స్‌టెండు చేయడం వల్ల లాండు సీలింగు లెవెల్ కూడా వస్తుంది. చాలా మంది 2 ఎకరాలు అగ్లామరేషన్ లిమిట్స్ నుంచి తీసివేయాలనే ఆలోచన ప్రభుత్వంతో చెప్పారు. మునిసిపల్ లిమిట్స్ వల్ల సీలింగు ప్రాబ్లమ్స్ ఏర్పడే పరిస్థితి ఉంది. అలాగే, అర్బన్ ఏరియాస్‌లో ఫోటో సిస్టమ్ పెట్టి దొంగ ఓట్లు పడకుండా ఐడెంటిటి కార్డు ఇవ్వడం జరిగింది. కాని వందలాది మంది పార్టీ కార్యకర్తలు ముఖ్యంగా అధికారం పక్షం వారు ఇతర ఊర్ల నుంచి తెప్పించి గుంటూరు పట్టణంలో రాత్రిపూట ఫోటోలు ఎంటర్ చేయించె పరిస్థితి ఉంది. ప్రస్తుతం జరుగుతున్నాయి. పొన్నూరులో ఒక చిన్న పాకలో 142 ఓట్లు వ్రాయటం జరిగింది. అటువంటి విషయాలు వచ్చినప్పుడు మునిసిపల్ శాఖామాత్యులు కమీషనరుగారికి ఆర్డరు ఇచ్చి దొంగ ఓట్ల విషయంలో కూడా ఎంక్వయిరీ చేయించాలి. అలాగే. మీరు మునిసిపల్ లిమిట్స్‌ను ఎక్స్‌టెండు చేసేటప్పుడు అక్కడ ఉన్నటువంటి ఏ గ్రామాలు అయితే తీసుకోబోతున్నారో అక్కడి గ్రామ సర్పంచులతో ఈ చట్టను అమలు పరచడానికి చర్చ జరిపితే బాగుంటుందని సూచన చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహ్మద్ జానీ:—అధ్యక్షా, ఇది ఇంత హడావిడిగా అంటే ఆలోచించడానికి కూడా అవకాశం ఇవ్వకుండా యీ బిల్లును తీసుకురావడం ప్రభుత్వ ఉద్దేశ్యం ఏమిటో నాకు అర్థం కావడం లేదు. మార్చిలో ఎన్నికలు పెడుతున్నారని చెప్పారు. ప్రెస్సులో మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. ఈ రోజు బిల్లు ద్వారా చెప్పుతున్నారు, మేము గ్రామాల నుంచి కొన్ని గ్రామాలను పట్టణ ప్రాంతానికి కలపడానికి ఈ బిల్లు ఉద్దేశించి ఇంట్రడ్యూస్ చేస్తున్నామన్నారు. నాకు అర్థం కావడంలేదు. ఎన్నికలు జరుగుతాయా లేదా? ఇది నిజమా అది నిజమా? చెప్పలేని పరిస్థితులున్నాయి. కొన్ని గ్రామాలు మనం పట్టణ ప్రాంతంలో కలుపుకొనే ముందు ఆ గ్రామాల యొక్క ప్రజానీకం అభిప్రాయాన్ని తీసుకుని అవసరమైతే సర్పంచుల అభిప్రాయం తీసుకోవలసిన అవసరం ఉన్నదని మనవి చేస్తున్నాను. లేకపోతే, అలా చేయకుండా ఈ బిల్లును కనుక బలవంతంగా రుద్దే పరిస్థితులుంటే, ఈ బిల్లు న్యాయస్థానం ముందు ఆగదని కూడా మనవి చేస్తున్నాను. ఈ పాటికే వ్యతిరేకంగా ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టులో కేసు ఉన్నది, నిన్న సాయంత్రం 5 గంటలకు స్టే కూడా అనకాపల్లి మునిసిపాలిటీకి సంబంధించి వారు కోర్టుకు వెళితే స్టే వచ్చి ఉన్నదని స్పష్టంగా చెప్పవలసిన అవసరం ఉంది. అనకాపల్లి దారిలో కనుక అన్ని మునిసిపాలిటీలు ఎక్కడెక్కడ అయితే మీరు గ్రామాలను కలుపుతున్నారో ఆ గ్రామ ప్రజలు కోర్టుకు పోతే ఈ బిల్లు యొక్క బ్రతుకు ఏమి అవుతుందో ఒకసారి ఆలోచించాలని మనవి చేస్తున్నాను. అందుకని, ఆచరణ అసాధ్యంగా ఉన్నది. ఈ బిల్లును ప్రభుత్వం పునరాలోచించాల్సిందిగా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. గ్రామాలను, పట్టణ ప్రాంతాలను ఒకసారి కంపేర్ చేసుకుంటాం, శాసన సభ్యులందరూ ప్రజల గురించి మాట్లాడు కుంటున్నాము ఇక్కడ. గ్రామాల్లో ఎన్ ఆర్ ఇ పి, డి ఆర్ డి ఎ, ఆర్ ఎల్ ఇ జి పి, మరి ఈ గ్రామీణ విద్యుద్దీకరణ లాంటి సంక్షేమ కార్యక్రమాల ద్వారా మనం ఆదుకోబోతున్నాము. ఈ పట్టణ ప్రాంతాలు చూస్తే ఈ సంక్షేమ కార్యక్రమాలు ఆ ప్రాంతంలో ఇంప్లిమెంటు చేయడం లేదు. పట్టణ ప్రాంతాలు తీవ్రమైన నీటి కొరతను ఎదుర్కొంటున్నాయి. ఏడవ ప్లాను, 1986-87లో అన్ని మునిసిపాలిటీలకు మంజూరు చేసింది. కాని ఎంత ఎమౌంటు ఏడవ ప్లాను మేరకు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం కోసం నిధులు మంజూరు చేసిందో చెపుతారా అని ఈ సందర్భంగా అడుగుతున్నాను. ఒక్క గుంటూరు మునిసిపాలిటీ కనుక దృష్టిలో తీసుకుని చెప్పితే కోటి 87 లక్షల రూపాయలు గుంటూరు మునిసిపాలిటీకి ఏడవ ప్లాను కోసం ఆమోదించిన ప్రభుత్వం. మంజూరు చేసిన ప్రభుత్వం నిధులను ఇప్పటి వరకూ ఒక్క పైసా కూడా విడుదల చేయలేకపోతున్నది. ఔచిత్యం ఏమిటో, ఉద్దేశ్యం ఏమిటో, పట్టణ ప్రాంతాభివృద్ధి చేయడం ఉద్దేశ్యం ఉన్నదా అన్న సంగతి ప్రజలకు అనుమానం వచ్చే అవకాశం ఉందని ఈ సందర్భంగా చెప్పక తప్పదు. ఆ విధంగా పట్టణ ప్రాంతంలో తీవ్రమైన నీటికొరత, డ్రైనేజి పూర్తిగా ఫెయిల్యూర్ అయింది. పూర్తిగా

డైవ్రీనేజీ సిస్టమ్ ఇవాళ ఆంధ్రప్రదేశ్‌లో ఫెయిల్యూర్ పరిస్థితులు పట్టణ ప్రాంతంలో ఉంటె ఏదో సంక్షేమ కార్యక్రమం పేరుతో రైతాంగం పూర్తిగా కలతలతో నిండిన గ్రామాలను మీరు స్వార్థం కోసం ఇక్కడ ఉన్న ఓట్లను కలుపుకోవాలనే దురుద్దేశ్యంతో చేసినది తప్ప ఇంకో ఉద్దేశ్యం ఈ బిల్లులో లేదు. అందుకని ఈ బిల్లు ఆచరణలో అసాధ్యంగా ఉంటుంది. న్యాయస్థానం ముందు ఆగదు. ఈ పాటికి వీగిపోతుందని కూడా స్పష్టంగా చెప్పవలసిన పరిస్థితి ఉంది. అందుకు మళ్లీ రెక్వెస్టు చేస్తున్నాను. బిల్లును ప్రవేశ పెట్టె ముందు ఆలోచించవలసినది ఆలోచించలేదు. ఇప్పటికైనా ఆలోచించవలసిందిగా నేను మనవి చేస్తున్నాను. అలాగే, ఫోటోల గురించి చాలా మంది చెప్పారు. ప్రతి పల్లె ప్రాంతంలో ఉన్న ఓటర్లను పట్టణ ప్రాంతంలో తరలించడానికి ఉద్దేశించబడింది. బిల్లులోని క్లాజులో ఉంది. ఫోటో సిస్టం మనం పెట్టాలి. రిగ్గింగు ఆపాలని మన ఉద్దేశ్యం. ఎన్నికల్లో దొంగఓట్లు వెయ్యకూడదు. రిగ్గింగు పూర్తిగా మానాలి. ప్రజాస్వామ్యబద్ధంగా లోకల్ బాడీస్‌కు ఎలక్షన్స్ జరగాలని మన ఉద్దేశ్యమే అయితే, ప్రభుత్వం ఆ ఉద్దేశ్యం మేరకు నిజంగా, చిత్తశుద్ధితో ఆలోచించాలి. 5 కోట్లకు పైగా మండల ప్రాంతాలలో ఉంటున్నారు అంటే గ్రామీణ ప్రాంతాలలో ఉంటున్నారు. వారికి ఈ ఫోటో సిస్టమ్, ఐడెంటిటీ కార్డు ఎందుకు ప్రవేశ పెట్టలేదని మనవిచేస్తున్నాను. గవర్నమెంటు ఉద్దేశాన్ని అనుమానించడానికి అవకాశముందని చెప్పకతప్పదు. పట్టణ ప్రాంతాలలో వున్న ఓటర్లు దొంగలా ఎలక్షన్ రిఫారమ్స్‌లో భాగంగా ఐడెంటిఫికేషన్‌తో పాటు ప్రజాస్వామ్యములో మార్పు తీసుకువస్తున్నారంటే మండల ప్రాంతాలలో కూడా తీసుకువస్తే అనుమానం వచ్చేది కాదు. దీనిని మంత్రిగారు ఆలోచించవలసిన అవసరం వుంది. ప్రజలు ఫోటో సిస్టమునకు అనుగుణంగా చైతన్యవంతులు కాలేదు. రాజకీయ చైతన్యము లేదు. దానిని అనుసరించే పద్ధతిలో ప్రజలు లేరు ముస్లిములు వ్యతిరేకిస్తున్నారు. స్త్రీలు మాత్రమే వ్యతిరేకిస్తున్నారనేది కాదు. హైందవ స్త్రీలు కూడా అనేక ప్రాంతాలలో ఈ ఫోటో పద్ధతిని వ్యతిరేకిస్తున్నారు. 2 లక్షల 65 వేల ఓటర్లు వున్న గుంటూరు మునిసిపాలిటీలో ఈ నెల 1వ తేదీ నుంచి ఫోటోలు తీయడం ప్రారంభిస్తే ఈ రోజు 21వ తేదీనాటికి 21 వేల మంది ఫోటో దిగారు. ఈ ఫోటో పద్ధతికి ఎంత రెస్పాన్సు వస్తున్నదో ఆలోచించాలి. ప్రజలు తిరస్కరిస్తారు. ఈ పద్ధతి బాగాలేదు. ప్రజలు ఆ మేరకు ఎదగ లేదు. ఫోటో సిస్టమ్ ఫెయిల్యూర్ కాబోతున్నది 50 శాతం ఓటర్లు కూడా వచ్చే పరిస్థితిలేదు. రాజ్యాంగమిచ్చిన మతపరమైన హక్కుకు భంగం కలిగే విధంగా వుంది. సెంటిమెంటుకు భంగం కలిగేవిధంగా వుందనేది పునరాలోచించాలని కోరుతున్నాను. పదేపదే ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. సెంటిమెంటుకు దెబ్బ కొట్టేవిధంగా చేయవద్దు "మీకు ఓటు లేదని" ఒక్క కలం పోటుతో చెప్పండి. సంతోషిస్తాం ముస్లిమ్స్‌కి ఓటు హక్కు తీసివేశామంటే చేసేది ఏమీ లేదు. ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాం ఫోటో సిస్టంవల్ల మతపరమైన సెంటిమెంటుకు దెబ్బ కొట్టే విధంగా వుంది. దానికి ఎగ్జెమ్షన్ యిస్తారా? ఈసారి జరిగే ఎన్నికలను ఆపి ప్రజలలో

చైతన్యము తీసుకువచ్చి ప్రవేశపెట్టడం మంచిది. ప్రజలలో ప్రచారం లేదు. ప్రచారం చేయండి. కాల్ అటెన్షన్ ద్వారా తీసుకురావడం జరిగింది మొత్తము మునిసిపాలిటీలనుంచి లెక్కలు తెప్పించుకొంటే తెలుస్తుంది. 10 శాతం కూడా దాటలేదు. వారు చెప్పిన తేదీ దగ్గరకు వస్తోంది ఈ పరిస్థితులలో చేయగలమా అనేది ఆలోచించాలి. దీనివల్ల ఎన్నికలు జరుగవు అనే అనుమానం ప్రజలలో వుంది. ప్రజల అనుమానాన్ని దూరం చేయడం ప్రభుత్వ బాధ్యత కాబట్టి ఆలోచిస్తారనే ఆశతో చెబుతున్నాం. సెంటిమెంట్స్‌తో కూడినది కాబట్టి ప్రభుత్వం ఉదారంగా ఆలోచించాలి. పట్టణ ప్రాంతాలలో వున్న పరిస్థితి గురించి అనేకసార్లు ఇక్కడ చర్చించాం ఏ ఉద్దేశ్యముతో పల్లెలను పట్టణ ప్రాంతాలకు తీసుకువస్తున్నారో అది సరియైనది కాదు. కేవలం ఎన్నికల కోసం తీసుకువస్తున్నారు. కాబట్టి ఈ బిల్లును ఆపండి ఈ బిల్లు వీగిపోతుంది. ఈ పాటికి కోర్టులో స్టే వచ్చి వుంటుంది. ఏయే గ్రామాలను కలపబోతున్నారో ఆయా పంచాయతీలకు చెప్పండి. మునిసిపాలిటీలకు చెప్పండి. ప్రజల ఆమోదం తీసుకోవాలి. వచ్చే శాసనసభ సమావేశములో ప్రవేశపెట్టవచ్చును. ఈ విధంగా తీసుకువచ్చి సభ ఆమోదిస్తే ప్రజలు ఇంకొక విధంగా అనుకొంటారు. కాబట్టి మంత్రిగారు ఆ విధంగా ఆలోచించాలని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. కళా వెంకటరావు:—అధ్యక్షా, సవరణ చిన్నది అయినప్పటికి సభ్యులు చాల ఎక్కువమంది ఈ అంశముపైన మాట్లాడారు. చాలా సంతోషం. ఎక్కడైనా మేజర్ పంచాయతీ 25 వేల జనాభా దాటితే దానిని మునిసిపాలిటిగా చేయడానికి ప్రభుత్వం సన్నాహాలను ప్రారంభిస్తుంది; ప్రజల ఇష్టానికి వ్యతిరేకముగా మునిసిపాలిటీగా చేస్తున్నారని సభ్యులు చెప్పారు. 25 వేల జనాభా ఏ పంచాయతీకైతే దాటుతుందో అలాంటి పంచాయతీలకు సంబంధించి ప్రిలిమినరీ నోటిఫికేషన్ యిచ్చి, 6 వారాల టైము యిస్తున్నారు. ఆ టైములో ఏమైనా అబ్జెక్షన్స్ వుంటే చెప్పుకొనడం జరుగుతుంది. ఫైనల్ నోటిఫికేషన్ ఆంధ్ర ప్రదేశ్ గెజిట్‌లో ప్రచురణ జరుగుతుంది. గ్రామ పంచాయతీలను వారి రిజల్యూషన్‌ని అడగడం జరుగుతుంది. మునిసిపల్ ప్రాంతాలు పెరుగుతున్న పరిస్థితులలో ప్రస్తుతం గ్రామాల నుంచి పట్టణాలకు ప్రజలు వలస వచ్చే పరిస్థితి ఎక్కువ వుంది. ఊహించనంతగా పట్టణాలు పెరుగుతున్నాయి. ఈ పరిస్థితిని ఎదుర్కొనడానికి గాను అక్కడ లైటింగు, వాటర్, శానిటేషన్ మొదలైన విషయాలకు సంబంధించి ఒక క్రమబద్ధముగా వుండాలంటే ప్రక్కన వున్న గ్రామాలను తీసుకువచ్చి మునిసిపాలిటీలో కలపవలసిన అవసరం వుంటుంది. ఇప్పటికి అలా మార్చుకొన్నవి రెండు ప్రాంతాలు ఇచ్ఛాపురం, ఎల్లందు చేయడం జరిగింది. దానికి సంబంధించి ఈ సవరణ అవసరం వుంటుంది. మిగతా 24 పంచాయతీలకు సంబంధించి ఈ సవరణ వల్ల అవకాశం వుంటుంది ప్రస్తుతం వేరియస్ స్టేజెస్‌లో వున్నాయి. ప్రిలిమినరీ నోటిఫికేషన్ యివ్వడం జరిగింది. కొన్ని కోర్టులో పెండింగుగా

వున్నాయి. ఎలక్షన్స్ ముందు పూర్తి అయితే వాటిని దానిలో చేర్చుకొనడానికి అవకాశం వుంటుంది కాబట్టి సభ్యులు ఈ సవరణ బిల్లును పాస్ చేయవలసిందిగా మనవిచేస్తున్నాను.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి:— ఒక ప్రాతిపదికమీద మునిసిపల్ వార్డులను విభజన చేశారు. రిజర్వేషన్ ఏర్పాటుచేయడం జరుగుతున్నది. 3,300 నుంచి 4000 చిల్లర జనాభాను పెట్టారు. రేపు జరగబోయే ఎన్నికల ముందు మునిసిపాలిటీలో ప్రక్కనున్న 3, 4 గ్రామాలను కలుపుటవల్ల ఈ వార్డులను పునర్విభ
5-50 p.m. జిస్తారా ? మరి ఏ ఏ ప్రాంతాలకు ఎక్కడ కలుస్తాయి ? మరల మీరు వెనుక్కుపోయి వార్డులకు పునర్విభజన చేయవలసిన అవసరం ఉంది. అందువల్ల పరిస్థితి ఏదయినా ఎలక్షన్ ముందు కొత్తగా తీసుకున్న వార్డులకు సంబంధించి కొన్ని గ్రామాలు తీసుకుంటున్నారు. తరువాత ఇప్పుడు మీరు ఈ రిజర్వేషన్స్‌కు కూడా దీనిని వేరేగా వార్డు చేస్తారా, లేకపోతే దానిని ఏడ్ చేసి మరల రీడివిజన్ ఆఫ్ వార్డ్సు చేస్తారా అని మాకు మొట్టమొదటి అనుమానం. ఒప్పుడు అక్కడ ఉన్న గ్రామాలు ఒక వరుసలో లేవు. విసినిటీ అన్నప్పుడు చుట్టుప్రక్కల గ్రామాలు కలిసే అవకాశం ఉంది. ఒకే వరుసగా ఒక వార్డు వస్తుంది. అందువల్ల ఈ రిజర్వేషన్ మీరు అనుకున్న విధముగా జరగదు. ఫోటో సిస్టం అమలుజరిపే దానికి పంచాయితీ ఓటర్స్ ఉన్నారు. వారిని మున్సిపాలిటీగా కలపడం వల్ల మీరు వారికి ఫోటో సిస్టమ్ అమలు చేస్తారా ? స్టేటస్‌కో మెయిన్‌టెయిన్, ఇప్పుడు ఉన్న వార్డ్సు రీడివిజన్ చేసే దానికి ఆలోచిస్తారా ?

శ్రీ కె. కళావెంకటరావు:— తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేశాను ఇచ్చాపురం, ఎల్లందు - ఈ రెండు కొత్తగా మున్సిపాలిటీలుగా ఏర్పడుతున్నవి. వాటివరకు అవి వస్తాయి. అదే విధంగా ఇప్పుడు ఉన్న చట్ట పరిధిలో ఏవయినా మున్సిపల్ నోటిఫికేషన్ ఇచ్చే ముందు ఏ ఏ గ్రామాలు చేరతాయో, చట్టములో ఉన్నటువంటి నిబంధనలు వాటికి అన్నీ వర్తిస్తాయని తమ ద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్:— ఫోటోలు తీసుకోడానికి కొంతటైమ్ ఏమైనా పొడిగిస్తారా ? పొడించాలని సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. అసలు రంగారెడ్డి జిల్లాలోని లింగంపల్లి, విశాఖపట్టణం జిల్లాలోని గాజువాక, మధురవాడ, విశాఖ మండలాలను మున్సిపాలిటీలో కలిసి పోతున్నాయా ?

శ్రీ కె. కళావెంకటరావు:—ఫోటోలు తీయడానికి ఫిబ్రవరి 10వ తేదీ వరకు టైమ్ ఉంది. ఇంకా అప్పటికి మిగిలిపోయే వారికి, కొత్తగా వోటర్సుగా వచ్చే వారికి ఆక్టు ప్రకారం 15 రోజుల ముందు వరకు ఐడెంటిటీ కార్డ్సు ఇవ్వవచ్చుని మన నిబంధనలో ఉంది. మరి అదే విధంగా వారు స్పెసిఫిక్‌గా కొన్ని గ్రామాల గురించి అడిగారు. వారు నా ఆఫీసుకి తరువాత వచ్చినట్లయితే దానికి జవాబు చెప్పగలుగుతానని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్ :— నేను మహబూబ్‌నగరం విషయం స్పెసిఫిక్‌గా చెప్పాను. 65 వేల మంది జనాభాకు 9 మంది ఫొటోగ్రాఫర్స్‌ని నియమించారు. ఇంకా 30, 40 మంది అయినా కావాలి. ఫొటోకు మూడు రూపాయలు ప్రకారం తీయడానికి సిద్ధముగా ఉన్నారు. అక్కడున్న వారందరిని స్కూలుకు వచ్చి దిగండని అంటే ఈ ఎలక్షన్ అయిపోయినా ఫొటోలు కంప్లీట్ అయ్యే పరిస్థితి ఉండదు. మంత్రిగారు అక్కడ సెక్రెటరీకి వెంటనే ఈ విషయములో ఏమైనా ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తారా ?

శ్రీ కె. కళావెంకటరావు :— ఫొటోల విషయములో అక్కడికక్కడ మార్పులు చేసుకోవచ్చని కమిషనర్స్‌కు ఆర్డర్స్ ఇచ్చాము. ఇంటింటికి వెళ్లి తీస్తున్నారు. టౌన్స్‌లో ఫొటోగ్రాఫర్స్‌ని అందరిని ఉపయోగించుకుంటున్నారు. ప్రత్యేకంగా సభ్యులు అడుగుతున్నారు కాబట్టి తప్పకుండా అది ఇంప్లిమెంట్ చేస్తామని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ సి హెచ్. జయరాంబాబు :— గుంటూరును కార్పొరేషన్ చేసే ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర ఉందా, లేదా ?

శ్రీ కె. కళావెంకటరావు :— పరిశీలిస్తాము.

శ్రీ మహమ్మద్ రజబ్ అలి :— నేను అడిగిన దానికి సమాధానం రాలేదు. ఇప్పుడు వార్డ్స్ విభజన చేస్తున్నారు. బ్లాక్స్ విభజన చేశారు. జనాభా ప్రాతిపదిక ఎక్కడ, ఏ సంవత్సరం నుంచి తీసుకున్నారు. ఎలాంటి గైడ్‌లైన్స్ క్రింద వారికి రాలేదు. అమలులో రిజర్వేషన్స్ ఉన్నాయి కదా ?

శ్రీ కె. కళావెంకటరావు :— పాపులేషన్ బేసిస్ తీసుకొని దాని మీద పెర్సంటేజ్ నిర్ణయించి వార్డ్సు బైఫర్‌కేట్ చేస్తున్నారు.

శ్రీ మహమ్మద్ రజబ్ అలి :— ఎప్పటి పాపులేషన్, 71దా, 81 దా, లేకపోతే ఈ మధ్య కాలంలోదా ?

శ్రీ కె. కళావెంకటరావు :— 81 సెన్సస్ మన ఎవైలబిలిటీలో ఉంది. బి. సి లకు సంబంధించి సోషియో ఎకనామిక్ సర్వే చేసి దాని ప్రకారం తీసుకుంటున్నాము. అదే విధంగా పాపులేషన్ బేసిస్ మీద పెర్సంటేజ్ కట్టి వార్డ్సు బైఫర్‌కేట్ చేయాలని ఇనస్ట్రక్షన్స్ ఇచ్చాము.

శ్రీ ఎమ్. రామకృష్ణారావు :— నేను ఇందాక చెప్పేటప్పుడు చెప్పాను. ఈ గ్రామాలు మీరు దీనిలోకి తీసుకొనేటప్పుడు ఆ ప్రక్కనే ఉంటే వాటిల్లో పెద్ద పెద్ద ఫ్యాక్టరీలు ఉన్నాయి, వాటివల్ల వచ్చేటటువంటి ఇన్‌కమ్ ఉంది. అది పంచాయతీ బోర్డు పేరుతో ఉంది. మీరు కలిపేటప్పుడు కొన్ని బజారులు అటు కొన్ని ఇటు కలపడం వల్ల ఆ పంచాయతీ గ్రామం డబ్బును, ఆదాయాన్ని కోల్పోయేటట్లు అవుతుంది. పట్టణాలకు దగ్గరగా ఉన్న వారు ఇచ్చే పన్నులు టౌన్‌కి రాకుండా గ్రామాలకు పోయే అవకాశం ఉంది. దాని విషయములో మీరు ఏమి జాగ్రత్త తీసుకుంటున్నారు ?

శ్రీ కె. కళా వెంకటరావు :—పంచాయితీని కలపడం జరుగుతుంది అందులో ఉండే హేమ్‌లెట్స్‌ను విడిచిపెట్టడం జరగదు. గౌరవ సభ్యులు స్పెసిఫిక్‌గా ఉన్నవి ఏమైనా అట్లాంటివి ఇస్తే చర్యలు తీసుకుంటానని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. రామకృష్ణారావు :—మొత్తం పంచాయితీ బోర్డు తప్ప పార్షియల్‌గా కలపరు.

శ్రీ కె. కళా వెంకటరావు :—తీసుకోడానికి అవకాశం ఉండదు. స్పెసిఫిక్‌గా ఉంటే తమరు ఇవ్వండి. చర్యలు తీసుకుంటాము.

శ్రీ డి. నారాయణరావు (పాతపట్నం) :—శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం పంచాయితీని మున్సిపాలిటీగా చేయడానికి నోటిఫికేషన్ ఇచ్చినప్పుడు ఇచ్చాపురం గ్రామ పంచాయితీ జనాభా ఎంత ? ఇచ్చాపురం గ్రామ పంచాయితీ వారు మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ అవడానికి వారు అంగీకారం ఇచ్చారా ?

శ్రీ కె. కళా వెంకటరావు :— గౌరవసభ్యులు ప్రత్యేకమైన ప్రశ్న వేస్తే తప్పకుండా ఆ వివరాలు అందిస్తాను.

శ్రీ డి. నారాయణరావు :—25 వేల జనాభా దాటితే మున్సిపాలిటి చేస్తామని మంత్రివర్యులు తెలిపారు. 1981 నాటికి ఇచ్చాపురం గ్రామ పంచాయితీ జనాభా ఎంత ? ఇచ్చాపురం గ్రామ పంచాయితీ వారు మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేయడానికి అంగీకరిస్తూ తీర్మానం చేశారా అని అడుగుతున్నాను.

శ్రీ కె. కళా వెంకటరావు :—తమ ద్వారా గౌరవసభ్యులకు మనవిచేశాను. వారు స్పెసిఫిక్‌గా అడుగుతున్నారు కాబట్టి ప్రత్యేకమైన ప్రశ్న వేస్తే తప్పకుండా వివరాలు అందిస్తాను.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి :—ఇప్పుడు రెండు ఫోటోలు తీస్తున్నారు. ఒకటి ఓటర్‌కి ఇస్తున్నారు. ఒకటి అధికారులు ఓటర్స్ లిస్టులో ఉంచుతారు. బహుశాఎవరైనా ఓటర్‌ను పరిశోధపెట్టి లేక ఇంకా ఏదైనా జరిగినప్పుడు అతను ఓటుకు వెళ్లినప్పుడు ఇది చూపిస్తేనే ఓటు అంటున్నారు. దాని వల్ల దుర్వినియోగం లాంటి ఇబ్బందులు ఉన్నాయి. దీనిని అరికట్టడానికి ఐడెంటిటీ కార్డుకు ఎత్తుకుపోకపోయినా అక్కడ ఓటర్స్ లిస్ట్‌లో ఉన్న ఐడెంటిటీ కార్డు బట్టి ఓటు కేస్ట్ చేయడానికి ఎలా చేస్తారా ? దీనిని స్పష్టం చేయండి.

శ్రీ కె. కళా వెంకటరావు :—ఓటు ఆసామికి ఒకటి ఇస్తున్నాము. అట్లాగే రికార్డులో ఒకటి ఉంటుంది. ఇచ్చే ముందు ఇంటింటికి వెళ్ళి ఫోటోలు తీస్తున్నారు, ఓటర్స్ లిస్టు ప్రకారం స్లిప్స్ ఇచ్చి ఫోటోగ్రాఫర్స్‌ని ఇంటింటికి పోయి తీయమనడం జరిగింది. ఫోటో పోతుంది అనేటటువంటి సమస్య చాలా పెక్యులియర్ విషయం. దాని గురించి ఫోటో తీసుకున్నట్లు ఋజువు అయి మన

దగ్గర ఐడెంటిటీ రిజిస్టర్‌లో ఉంటుంది కాబట్టి నా ఫోటో పోయింది అని చెప్పినప్పుడు ఎలా చేయడానికి ఇన్‌సైడ్ వచ్చి గలాభా చేసే పరిస్థితి ఉంటుంది. మరి ఫోటో ఉంటేనే ఇన్‌సైడ్ వస్తాడు. అధ్యక్షా, వోటరుకి వోటు వేసుకొనే 6-00 p.m. అవకాశం ఇస్తున్నాము. ఫోటో లాస్ అయిన పరిస్థితి ఉంటే, 15 రోజులకు ముందు వరకూ మరొకటి ఇచ్చే అవకాశం ఉంది. 15 రోజుల ముందు వరకూ ఫోటో జాగ్రత్త చేసుకొని పరిస్థితి ఉంటే, లోపలి వరకూ వస్తే, అక్కడ గందరగోళం వస్తుంది. ఏ ఉద్దేశంతో దీనిని అమలులోకి తెస్తున్నామో, అది దెబ్బతినే ప్రమాదం ఉంటుందేమో అన్నది గౌరవ సభ్యులు ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ బి. బాల్‌రెడ్డి :—హైదరాబాదుని గ్రేటర్ హైదరాబాదుగా చేయదలచుకొన్నది వాస్తవమా ? గత కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి అంటున్నారు. 1977 సంవత్సరపు సెన్సెస్ ప్రకారం వరంగల్, గుంటూరులని కార్పొరేషన్లుగా మారుస్తారా ? గ్రేటర్ హైదరాబాద్‌గా హైదరాబాద్ నుంచి 20 కి.మీ. వరకూ పెంచే సూచనలు ఉన్నాయా ?

శ్రీ కె. కళా వెంకటరావు :—తప్పకుండా పరిశీలిస్తాను.

శ్రీ ఎం. గోపాలకృష్ణ :—అధ్యక్షా, గత 10 సంవత్సరాల నుంచి చాలా మునిసిపాలిటీల లిమిట్స్ ఎక్స్‌టెండ్ చేయాలనే ప్రపోజల్స్ గవర్నమెంట్ వద్ద పెండింగులో ఉన్నాయి. రాబోయే ఎన్నికలలోగా వాటిని ఎక్స్‌టెండ్ చేసి, ఎన్నికలు జరిపే ఆలోచన ఉందా ?

శ్రీ కె. కళా వెంకటరావు :—అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగారు. బలవంతంగా ఏమని చేయలేని పరిస్థితి ఉంది. ప్రభుత్వం ఇనిషియేట్ తీసుకొని పంచాయతీ రిజల్యూషన్ చేయాలి. నోటిఫై చేయాలి. తరువాత ఎవరూ కోర్టుకి వెళ్ళకుండా ఉండాలి. ఈ పరిస్థితులన్నీ అనుకూలిస్తే, వేటినైనా మునిసిపాలిటీలుగా చేసే అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి (తాడిపత్రి) :—ఇంతకు ముందు మంత్రిగారు చెబుతూ ఫోటో పోతే 15 రోజులలోగా మరొక కాపీ యివ్వడానికి అవకాశం ఉంది కనుక ఆ ఫోటో వల్ల ఇబ్బంది లేదన్నారు. ఇబ్బంది ఎప్పుడు వస్తుందంటే రేపు ఎలక్షన్ అనగా రాత్రి ఏ 10, 20 రూపాయలలో డిస్ట్రిబ్యూషన్ జరుగుతుంది. ఇది సర్వ సాధారణం అయింది. అందరికీ బాగా తెలిసినదే. అప్పుడు ఆ పది, ఇరవై రూపాయలు ఇచ్చి, ఆ ఫోటో తీస్తే, వోటర్ గతేమిటి ? లోపలకు వాళ్ళు వెళ్ళే అవకాశం ఇస్తారా ? వోటు హక్కును వారు సద్వినియోగం చేసుకొనే అవకాశం ఇస్తారా ?

శ్రీ కె. కళా వెంకటరావు :—అధ్యక్షా, ఇటువంటి అవకతవకలు జరగ రాదనే ఫోటో పెట్టి, వోటర్లు వాటిని పదిలంగా పెట్టుకొనే అవకాశం ఇచ్చాము.

అది కల్పించినప్పుడు, సంఘ విద్రోహ శక్తులు ఫోటో వారు ఇవ్వకుండా, తీసుకొనే పరిస్థితి ఎక్కడ వస్తుందో నాకు అర్థం కావడం లేదు.

Mr. Deputy Speaker :—Now the question is :

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1987 be taken into consideration."

The motion was adopted and the Bill was considered.

Clauses 2 to 4, Clause 1, Enacting formula and long Title.

Mr. Deputy Speaker :—I shall now put the clauses to vote. There are no amendments to clauses 2 to 4, clauses 1 Enacting Formula and Long Title. Now the question is :

"That clauses 2 to 4 clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

The motion was adopted and clauses 2 to 4, clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Mr. Deputy Speaker :—Now I request the Minister for Municipal Administration to move the motion for passing the Bill.

Sri K. Kala Venkata Rao :—Sir, I beg to move :

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1987 be passed."

Mr. Deputy Speaker :—Motion moved.

Now the question is :

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1987 be passed."

The motion was adopted and the Bill was passed.

## THE ANDHRA PRADESH AGRICULTURAL INDEBTEDNESS (RELIEF) BILL, 1986 (L.A. BILL NO. 5 OF 1986)

Sri D. K. Samarasimha Reddy:—Mr. Deputy Speaker, Sir, till now there have been number of enactments. The first one has been the Andhra Pradesh Agriculturists Relief Act of 1938, then the Money Lenders Act of 1349 Fasli, then the Andhra Pradesh (Andhra Area) Pawn Brokers Act, then the Agriculture Debtors Relief Act, 1956, then the Andhra Pradesh (Scheduled Areas) Money Lenders Regulation, 1960, then the Andhra Pradesh Indebted Agriculturists,

Landless Labourers and Artisans Temporary Relief Act, 1976, and the Andhra Pradesh Agricultural Indebtedness Relief Act of 1977. Likewise, there are so many enactments. Now this is another enactment to fall in line with them. The object of this enactment as it was with the other enactments, is laudable. But, the point is, certain provisions have been framed in such a mischievous manner that they can be misconstrued and give scope for certain parties to take undue advantage of them. I would like to put to the House through you so that the Hon'ble Minister can take care of them and see that they are not misused. For instance, you may see clause 3 (2). "No Civil Court shall entertain any suit or other proceeding against the debtor for the recovery of any amount of the debt, including interest, if any, which is deemed to be discharged under sub-section (1). According to Section 3 (1) every debt borrowed or incurred during the period between the 29th December, 1976 and the date of such commencement including interest, if any, owing to any creditor by an agricultural labourer, a rural artisan or a small farmer shall be deemed to be wholly discharged. To that extent it is alright. But, down below, there is a proviso: "Provided that where any suit or other proceeding is instituted jointly against the debtor and any other person, nothing in this sub-section shall apply to the maintainability of such suit or proceeding in so far as it relates to such other person " Here the trouble arises. We are all from the villages and we know the position. A small farmer goes and gets a loan. He makes another person as guarantor for it. The creditor files a suit against the small farmer as well as the guarantor. The object is to relieve the small farmer or the artisan or whoever comes within the purview of the Act from the debt which he has incurred. As per this proviso, so far as the debtor is concerned, he is relieved, but not the guarantor. He can be proceeded against in the court. In the case of bank or society, this may be so, but in the case of private institutions....

Sri R. Rajagopal Reddy:—There cannot be any private guarantor. I don't think such a situation will arise.

Sri D. K. Samarasimha Reddy:—Probably, I did not make myself clear. I will illustrate it. In a village, A takes loan from B. B is the creditor and A is the debtor.

Sri R. Rajagopal Reddy:—In the case of private mony lending there is no guarantee or any such thing.

Sri D. K. Samarasimha Reddy:—No, you are thoroughly mistaken. I will come to that. Kindly bear with me. This is what happens in the village. The farmer goes to a co-operative society, a

registered chit fund company or some other financing agency which is registered. There are so many financing agencies which are registered, and we have been seeing that suits are being filed against the guarantor.

Sri R. Rajagopal Reddy:—What is the meaning of guarantee? It is to discharge. He is a big man and he cannot defeat the spirit of the guarantee.

Sri D.K. Samarasimha Reddy:–There is the reason why I said there is some mischief.

Sri R. Rajagopal Reddy:—Such a situation is not prevailing in villages in the case of private money lending.

Sri D .K. Samarasimha Reddy:–It is prevalent in Telangana area. Probably, it may not be prevalent in his village. Eventhough people are prepared to keep gold, they are not giving loans without guarantee. If you really want to implement it in letter and spirit and if there is no guarantor, you delete the proviso.

Further, clause 2 (b) says: "All suits and other proceedings including appeals, revisions, attachments or execution proceeding pending at the commencement of this Act, against any debtor for the recovery of any such debt, including interest, if any shall abate." This is alright. But, the proviso will have repercussions on this also. I request the Hon'ble Minister to keep this in mind.

According to clause 4 (1): "All the provisions of the Andhra Pradesh Agricultural Indebtedness (Relief) Act, 1977 (hereinafter in this section called 'the said Act') except Section 4 shall apply mutatis mutandis to the debts including interest, if any, which are deemed to be discharged under Section 3 (hereinafter called the 'said debts') as they apply in relation to the debts referred to in the said Act; and all the provisions of the said Act shall, be read and construed as if the said provisions had been included and enacted in this Act." My submission is that this clause 4 (1) is not happily worded. I will be happy if the Hon'ble Minister in his reply enlightens and clarifies how he synchronizes the phrase 'mutatis mutandis' in conjunction with the provisions ofthe Act. I will be very much delighted if I am enlightened.

There is no provision made in this Bill to extend it to the co-operative loans and bank loans. Live them relief even under that also so that they can be relieved off of all the burden.

With the introduction of land Ceilings and Land Reforms Act, there has been no big landlord at all in this State. Only the people

who have been within the provisions of the A.P. Ceiling on Agricultural Holdings Act and whose declarations are found to be validly filed, who have undergone the ordeal of facing the appeal and everything and who are entitled to one standard holding alone are there. They cannot be termed as big landlords. They can be called land owners and not land lords. They are not even able to eak out their livelihood. Why don't you apply it to these people also? If you are not able to do it saying that they have got sufficient land, they can sell it and repay the loan, there is a rule known as 'Bandupath' under which the interest can never exceed the principal. We know several cases. If the loan is Rs. 2,000, the interest has become Rs. 5,000. Let it be confined only to Rs. 2,000 That is the principle. All those who are connected with the Civil Procedure Code are aware of this. Let them apply this. Let them bring all these things in a regular manner.

Let them take steps to include it in the 9th Schedule so that validity of it cannot be challenged in the court. This is my submission.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :— అధ్యక్షా, గౌరవనీయమయిన మంత్రి వర్యులు ప్రవేశ పెట్టిన ఈ బిల్లు నేను స్థూలంగా మా పార్టీ వైపు నుంచి బలపరుస్తున్నాను. అయితే ఈ బిల్లులో చెప్పిన ఉద్దేశాలను, కారణాలను పరిశీలించినప్పుడు, ఇందులో క్రొత్తగా గ్రామీణ చేతి పని వారికి, సన్నకారు రైతులకు కూడా వర్తింప చేసేట్లు ఈ చట్టాన్ని సవరించినందుకు ధన్యవాదాలు చెబుతూ ముఖ్యంగా నేను కొన్ని విషయాలు ఈ బిల్లుపైన మాట్లాడదలచుకొన్నాను. 77లో పెట్టినప్పుడు ఇది ఏదో చాలా విప్లవాత్మకమయిన బిల్లని చెప్పారు. దానిని మరింత సవరిస్తూ వడ్డీ వ్యాపారస్థుల చేతుల్లో నలిగిపోతున్న పేదలగురించి, వారిని బాగు చేయడానికి ఇది చాలా పెద్ద విముక్తిదాయకమయిన బిల్లు అని చెబుతున్నారు. దీనికి సంబంధించినంత వరకూ మంత్రిగారిని కొన్ని వివరాలు అడుగుతున్నాను. ఇప్పటివరకూ అమలు జరిగిన తీరు ఎలా ఉంది? ఏ మేరకు అమలు జరిగింది అన్నది కూడా వారు తెలియజేయాలి. రెండవ విషయం, ముఖ్యంగా ఈ బిల్లు వచ్చిన తరువాత ఏ వృత్తుల వాళ్ళు లాభపడాలని ఆశించారో, అంతకన్నా ఎక్కువ ప్రభుత్వం చర్యలు తీసుకొందో అది నెరవేరదు అని చెప్పక తప్పదు అందుకోసం ఈ బిలు అవసరం లేదు అని అనడం లేదు, బిల్లు అవసరమే. ఉదాహరణకు లీగల్ గా ఏ రకమయిన సహాయం లేనందువల్ల, ప్రైవేటు వ్యాపారస్థులు వడ్డీకి ఇవ్వకుండా తగ్గిస్తూ వచ్చారు. ప్రభుత్వం ప్రత్యామ్నాయ పరపతి సౌకర్యం కలిగించడంలో వైఫల్యం చెందింది. అందువల్ల సాధారణ ప్రజలకు, వ్యవసాయ కూలీలకు, చేతి వృత్తుల వారికి, సన్నకారు రైతులకు, ఈ ప్రభుత్వం ఇస్తున్న అన్ని అప్పులలో కమర్షియల్ బ్యాంకుల కాక, 6-10-p.m.

కో ఆపరేటివ్ బ్యాంక్సు కానీ ఇచ్చే అప్పులు చాలక, రెండవ వైపు చట్టాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రయివేటు వ్యాపారస్థులు ఇవ్వనందువల్ల చాలా నలిగిపోతున్న పరిస్థితి ఉంది. చాలా నలిగిపోతున్నారు. ఉదాహరణకు మా ప్రాంతమనే కాదు, రాష్ట్ర
6.20 p.m. మంతటా ఈ పరిస్థితి వుంది. అప్పుడున్న వడ్డీ పరోక్షంగా పెరిగి-పోయింది రాజమండ్రి, గోదావరి జిల్లాలలో 10 శాతం వడ్డీ మినహాయించుకొనే మిగతా డబ్బులు ఇస్తున్నారు. ఇది కొత్తరకమైన దోపిడి గ్రామీణ ప్రాంతాలలో జరుగుచున్నది. ఈ బిల్లును తేవడంలో తప్పులేదు. ముఖ్యంగా సన్న, చిన్నకారు రైతాంగానికి ప్రత్యామ్నాయంగా ఆర్థిక వనరులు కల్పించే దానికి ప్రభుత్వము పూనుకోవలెను. కేవలం విప్లవాత్మకమైన బిల్లని చెప్పి, పూరిక కాగితాలలో పెట్టినంత మాత్రాన ఉపయోగము లేదు. బిల్లు వచ్చినా కూడా అరకమైన వడ్డీ వ్యాపారం జరుగుచున్నది. దానిని అరికట్టడానికి ప్రభుత్వము ఆలోచించాలి. సన్నకారు రైతులకు వర్తింప జేస్తామని గతములో చెప్పారు. సంతోషమే. సన్నకారు రైతు అంటే నిర్వచనం ఏమి? ఆదాయ పరిమితి పెడతారా లేక ఎకరేజి పరిమితియా స్పష్టం చేయాలని మనవిచేస్తున్నాను.

ఇది విప్లవాత్మకమైన బిల్లుయని అంటున్నారు. ఇది అమలు జరగాలంటే ప్రత్యామ్నాయంగా ఆర్థిక సహాయం కొరకు ప్రభుత్వము ఒక మార్గాన్ని చేపట్టితేతప్ప, విచ్చలవిడిగా కొనసాగుచున్న వడ్డీ వ్యాపారాన్ని అరికట్టడం కష్టము. నేను ఈ మేరకు ఒక సవరణ కూడా యిచ్చాను. ఈ సవరణలో, నామ మాత్రంగా అక్కడక్కడ కమర్షియల్ బ్యాంకుల నుండి సహకార సంఘాల నుండి, హరిజన, గిరిజనులు ఇతర భూమిలేని చేతి వృత్తులవారు చాలా అప్పులు తీసుకొన్నారు. వారికి కూడా దీనిని వర్తింపజేయాలని కోరుతున్నాను. కరువులు, వరదలున్న ఈ పరిస్థితులలో ప్రయివేటు వ్యక్తులకు కూడా వర్తింప జేయాలి. ఈ మేరకు నా సవరణ కూడా వుంది. సన్నకారు రైతుకు నిర్వచనం చెప్పాలి. ఈ బిల్లును స్థూలంగా బలపరుస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :—అధ్యక్షా, గతములో ఎన్నో చట్టాలు చేశారు. ఇప్పటికి చట్టాలున్నాయి. 1939 నుండి 49, 56, 76లో రుణ విముక్తి చట్టాలు చేశారు. కానీ గ్రామీణ ప్రాంతములో రుణ విముక్తి జరగలేదు. గ్రామీణులలో రుణ భారం విపరీతంగా పెరిగిపోతున్నది. ఏ వర్గములో కూడా ఈనాడు రుణమనేది తగ్గలేదు. చట్టాలు మాత్రం వస్తున్నాయి. ఎందుకు రుణగ్రస్తులవుతున్నారో దానిని తెలుసుకోవాలి. ఈ బిల్లును ప్రచారం కొరకు కూడా తీసుకొని వచ్చారని అనుకోవచ్చు. దీనిని సంపూర్ణంగా బలపరుస్తున్నాను. ఈ చట్టము ద్వారా మీరు రుణ విముక్తులను పూర్తిగా చేయగలుగుతారా? అది సాధ్యపడగలదా ఆలోచించాలి.

సాంఘిక న్యాయం కల్గించిననాడే రుణ విముక్తులను చేగలుగుతారు. వ్యవసాయ కార్మికులను ఇందులో చేర్చారు. సంతోషం. చేర్చినంత మాత్రాన రుణ భారం ఏవిధంగా పోతుంది? ఎందుకు రుణాన్ని తీసుకోవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి? ఈ నాడు భూసంస్కరణలు ప్రధానమైన భాగంగా వున్నాయి. భూమి లేని వారికి భూమిని పంచవలసిన బాధ్యత వుంటుంది. మినిమం వేజ్ గ్రామ ప్రాంతాలలో వ్యవసాయ కార్మికులకు లేదు. దీనివల్ల అనివార్యమైన పరిస్థితులలో భూస్వాముల దగ్గర రుణము తీసుకోవలసి వస్తున్నది. రుణము పొంది చివరకు పాలేరుగా మారుతున్నాడు. ఈ సమస్యను పరిష్కరించకుండా, ఇలాంటి ఎన్ని చట్టాలను తెచ్చినా రుణవిముక్తి సాధ్యము కాదు.

గ్రామీణ ప్రాంతాలలో చేతి వృత్తుల వారి విషయంలో రుణ భారం పెరిగిపోతున్నది. వారు ఉత్పత్తి చేసిన వస్తువులకు గిట్టుబాటు ధర రావడం లేదు. చిన్న చిన్న వృత్తుల వారి పరిస్థితి చూస్తే కూడా అదేవిధంగా వుంది. సన్నకారు రైతులకు వారు పండించుకున్న పంటకు గిట్టుబాటు ధర లేదు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాలలో రుణం తీసుకోవడం ఎక్కువవుతున్నది. దీనిని పరిష్కారము చేయకుండా ఎన్ని చట్టాలు వచ్చినా ఉపయోగం లేదు. దీనికి ప్రత్యామ్నాయ చర్యలు ఏమి తీసుకొంటున్నారు? గ్రామీణ వృత్తిదారులకు కోపరేటివ్ బ్యాంకులు గాని, ఎస్. సి. బ్యాంకులు గాని, 20–25 శాతం కంటే అధికంగా రుణాలను యివ్వడంలేదు. దీనివల్ల గ్రామవాసులు వడ్డీ వ్యాపారస్తుల దగ్గరకు పోతున్నారు. దీనిని అరికట్టాలంటే ప్రత్యామ్నాయ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలి. కోపరేటివ్ బ్యాంకులు అదనంగా పరపతి సౌకర్యము కల్గించవలసిన అవసరముంది. షెడ్యూల్డ్ బ్యాంకులు పరపతి సౌకర్యం కల్గించాలి. 20 శాతమనేది కాకుండా, వారికి ఎంత అవసరముంటుందో ఆ మేరకు, సన్న కారురైతులకు గాని, చేతి వృత్తుల వారికి గాని, పరపతి సౌకర్యం కలిగించినవాడే, వాళ్ళు వడ్డీ వ్యాపారస్తుల దగ్గరకు, భూస్వాముల దగ్గరకు పోకుండా, పాలేరులు కాకుండా వుండే పరిస్థితి ఏర్పడుతుంది. అప్పుడే వాళ్లకు ఆర్థిక స్థోమత కలుగుతుంది. అంతేగాని చట్టము చేసినాగాని రుణ విముక్తి సాధ్యము కాదు. అప్పుడు ఇది ప్రచారానికే తెచ్చినట్లు కనబడుతుందని మనవి చేస్తున్నాను. ఈ బిల్లును నేను బలపరుస్తున్నాను.

తరువాత, నాలుగవ సెక్షనులో బ్యాంకు అప్పులు తీసుకునే విషయమై 'ఇతరులు' అని వుంది. 'ఇతరులు' అన్నదేమిటో నాకు అర్థం కావడంలేదు. మంత్రిగారు స్పష్టం చెయ్యవలసి వుంటుంది. ఎందుకంటే, బ్యాంకువద్ద అప్పు తీసుకోవాలంటే గ్యారంటీ లేకుండా వారు అప్పు యివ్వరు. 6.30-p.m.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :—బ్యాంకులకు యీ చట్టం వర్తించదు.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :—'ఇతరులు' అని అంటే అర్థం ఏమిటి? వడ్డీ వ్యాపారస్థుల వద్దకుగాని, భూస్వాముల వద్దకుగాని పోయి, నేను జమానతు

వుంటాను, డబ్బు యివ్వండి, అంటే— సంతకం పెడితేగాని యివ్వరు, ఆ విధంగా పెడితే దానిపై దావా వేయవన్ను; వ్యవసాయ కార్మికులు, సన్నకారు రైతులు, చేతివృత్తికారులు ఎవరైతే వున్నారో వారికి జమానతుపైన వడ్డీ వ్యాపారస్తుడుగాని, భూస్వామిగాని యిప్పించినట్లయితే అప్పుడు వారిమీద దావా వేసే అవకాశం వుంది. ఈనాడు జమానతు లేకుండా, మధ్య మనిషి లేకుండా ఎవరూ కూడా అప్పు యివ్వడంలేదు. భూస్వాములు, వడ్డీ వ్యాపారస్తులు చాలా తెలివైన వారు. అందుకని, ధనిక రైతులను, మీరు వుంటే మేము అప్పు యిస్తాము, అని కాగితాలు రాయించుకుంటున్నారు కాబట్టి, వారిపై దావా వేసే అవకాశం యీ సెక్షనులో కల్పించారు. ఇదీ పరిస్థితి. కాబట్టి, దీనిని తొలగించాలి, లేక స్పష్టంగా పరిస్థితి ఏమిటో చెప్పాలి. అలాగే యీనాడు సాంఘిక న్యాయం కల్పించకుండా, సమానత్వానికి మనం చర్యలు తీసుకోకుండా, భూమి విభజన చెయ్యకుండా, మినిమమ్ వేజెస్ యివ్వకుండా, గిట్టుబాటు ధర యివ్వకుండా ప్రత్యామ్నాయ చర్యలేవీ తీసుకోకుండా, యిది ఏవిధంగా అమలు చేస్తారో నాకు అర్థం కావడం లేదు. మీకు నిజంగా హృదయం వుంటే, హృదయపూర్వకంగా యీ చట్టం అమలు కావాలంటే, నేను పేర్కొన్న చర్యలు తీసుకోవడానికి పూనుకోవాలని, చట్టం కట్టుదిట్టంగా అమలు చెయ్యడానికి కృషిచెయ్యాలని మీద్వారా ప్రభుత్వాన్ని పదేపదే కోరుతున్నాను.

శ్రీ ఎం. బాలకృష్ణారావు (గన్నవరం) :—అధ్యక్షా, వ్యవసాయశాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన యీ వ్యవసాయదారుల రుణ విముక్తి బిల్లును హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను ఏనాటి నుంచో సమాజంలో అట్టడుగున పడివున్న వర్గాలు, అనేక యీతిబాధలతో, ఆర్థిక బాధలతో దిక్కుతోచని పరిస్థితిలో వున్న వారందరికి యీ రుణ విముక్తి చట్టం ఎంతో సహాయకారి అవుతుందని నేను అనుకుంటున్నాను. లోగడ అనేక సంవత్సరాలుగా '88', అప్పటినుంచి, 1976,77 నుంచి, ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా మనం వర్తింపజేసే యీ బిల్లువల్ల సమాజంలో సన్నకారు రైతులు, చేతి వృత్తులవారు అనేక రకాలైన బలహీన వర్గాల వారందరికి ఎంతో ఊరటకలుగుతుందని, ఉపాధి కలుగుతుందని నేను భావిస్తున్నాను. అంతేకాదు, అనేక రకాలుగా 1976 డిసెంబరు 29 నుంచి యీ అప్పుపుచ్చుకున్న, బాకీ పడిన, ప్రతి రుణం వడ్డీతో కూడ తీరిపోతుంది. అలాగే, ఉమ్మడిగా తీసుకున్నటువంటి, ఉమ్మడి దారులు, గ్యారంటర్స్, అటువంటి వారు ఎక్కడయినా అప్పులు పుచ్చుకున్నప్పుడు, యీ గ్యారంటర్స్ విషయమై మంత్రిగారు సరియైన వివరణ యివ్వాలి యివాళ రాష్ట్రవ్యాప్తంగా బలహీన వర్గాల సంక్షేమం కొరకు కోట్లాది రూ. లు ఖర్చుపెడుతున్నాం. బలహీన వర్గాలకు గీటురాయి సంవత్సరానికి ఆరు వేల రు. లు ఇన్‌కం అన్నది నిర్వచిస్తున్నాం. ఆ విధంగా ఆరువేల రు. ల లోపల వున్నవారందరికి కూడా యీ రుణ విమోచన చట్టాన్ని వర్తింపజెయ్యాలని నేను కోరుతున్నాను. అలాగే,

బ్యాంకులు యితర కోఆపరేటివ్ లోన్సుకు సంబంధించి కూడా యిదే వర్తింప చెయ్యాలని అంటున్నారు. ఐతే, ప్రజలు కట్టే పన్నుల వలననే ప్రభుత్వం అదే ఆదాయంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది. అటువంటప్పుడు, బ్యాంకుల, కోఆపరేటివ్ తదితర అప్పులు అన్నీ రద్దు చేసినట్లయితే యింక ప్రభుత్వ యంత్రాంగం ఏ విధంగా పనిచెయ్యాలన్నది కూడా మనం ఆలోచించవలసి వుంటుంది. కాబట్టి, ఎన్నో సంవత్సరాలుగా బాధపడుతున్న వారు దీనివలన ఎంతో ఊరట పొందడానికి అవకాశం వుంది. దీనిని కట్టుదిట్టంగా అమలు చెయ్యాలని, ప్రభుత్వం కృతనిశ్చయంతో తప్పక అమలు చేస్తుందని, తద్వారా కోర్టులలో, డిక్రీలయి అనేక రకాలుగా బాధలు పడుతున్నవారు సంతోషిస్తారని, వారి జీవితాలలో సుఖశాంతులు వెల్లివిరుస్తాయని భావిస్తూ నేను యీ బిల్లును బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Sri C. Ananda Rao:—I support this Bill, the Bill to provide relief indebtedness to agricultural labourers, rural artisans etc. In fact, every section supported it. They expressed their doubts in its application. I would say that doubts expressd by Hon'ble Members are partly true and partly not true. My friend Mr. Vittal Reddy asked, who is a small farmer since small former is not difined in this Bill. I would say in Clause 4 of this Bill it is specifically said that the provisions of Andhrh Pradesh Agricultural Indebtedness Act of 1977 applies mutatis mutands. That definition section 3 can be read as a part of this Bill and in this definition Section, small farmer is difined as a person holding....

శ్రీ వి. శ్రీరాములు:—అధ్యక్షా, గౌ. సభ్యులు సమరసింహారెడ్డిగారు, విఠల్ రెడ్డిగారు అడిగిన విషయాలకు సంబంధించి మంత్రిగారు సమాధానం చెబుతారా? లేక వారి తరపున వీరు సమాధానం చెబుతున్నారా? మంత్రులు చెప్పవలసింది, మీరు సమాధానాలు చెబుతుంటే, ఎట్లా.....

Sri C. Ananda Rao:—I am also supporting them on some other points. I am not supporting only the Minister. In the very beginning I clarified.

శ్రీ ఎం. ఓంకార్:—దీనిని రిప్లయ్‌గా భావించవలసిన అవసరం లేదు, అన్ని విషయాలు చెప్పడానికి సభ్యులకు హక్కు వుంటుంది.

Sri C. Ananda Rao:—This doubt about the definition of a small farmer I would say, need not arise because section 3 of the Act also applies.

6.40 p.m.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:—స్మాల్ ఫార్మర్స్ అంటే ఎవరు? ఎన్ని ఎకరాలు ఉండాలి?

శ్రీ సి. ఆనందరావు :— ఒక హెక్టారు తరి, లేక 2 హెక్టార్లు కుష్కి వున్న వారు స్మాల్ ఫార్మర్స్ అని అగ్రికల్చరల్ ఇన్‌డెటెడ్‌నెస్ ఆక్టు 1977 లో వుంది. ట్రైబల్స్ విషయంలో డెఫినిషన్ వుంది. అదే దీనికి అప్లయి అవుతుంది. 1977 ఆక్టు చూసుకోవాలి. సెక్షన్ 4 లో చెప్పారు కనుక అది చూసుకో వచ్చును. ప్రొవిజో వుంది. "Provided that where any suit or other proceeding is instituted jointly against the debtor and any other person, nothing in this sub-section shall apply to the maintainability of such suit or proceeding in so far as it relates to such other person." దీనిలో మంత్రిగారి భావం ఒక పద్ధతిలో సరియైనది. ప్రైవేటు లోన్స్ తీసుకొన్నపుడు గ్యారంటార్ వుండరని భావిస్తున్నారు. అది సమంజసము కాదు, కాంట్రాక్టు ఆక్టు ప్రకారం ప్రైవేటు లోనుకు ఒక జామీను పెట్టుకొన వచ్చు. ప్రామిసరీ నోటుకు కూడా జామీను ఉంటుంది. జామీను పెట్టుకొనే వీలు కాంట్రాక్టు ఆక్టు ప్రకారం వుంది కనుక జామీను వుండరనుకొనడం సరియైనది కాదు. సెక్షన్ 8 ప్రకారం స్మాల్ ఫార్మర్ మీద, గ్యారంటార్ మీద సూట్ ఫైల్ చేసినపుడు స్మాల్ ఫార్మర్‌కు అప్పు పోతుంది. గ్యారంటార్ మీద ప్రొసీడ్ కావచ్చునని ప్రొవిజో వుంది. దీనివల్ల యింకొక చిక్కు వుంది. 'The liability of a gaurantor is co-extensive with the principal debtor' జనరల్ ప్రిన్సిపుల్ కాంట్రాక్టు ఆక్టు ప్రకారం. కాని ప్రొవిజో పెట్టుటవల్ల దీనికి భిన్నంగా గ్యారంటార్ మీద సూట్ నడిపే పరిస్థితి వుంది. మంత్రిగారు చెప్పినదాని ప్రకారం అది కాదు. అప్పు తీసుకొన్నపుడు ఇద్దరూ డాక్యుమెంట్ వ్రాసి యివ్వవచ్చు. దానిలో స్మాల్ ఫార్మర్ కావచ్చు. బిగ్ ఫార్మర్ కావచ్చు. ప్రొసీడ్ కావచ్చుననేది పెట్టబడిందని భావిస్తున్నాను. ఈ భావముతో ఏకీభవిస్తే స్మాల్ ఫార్మర్ గ్యారంటార్ నుంచి వసూలు అవుతుందని అనుకొనే అవకాశం వుంది. వారి ఉద్దేశ్యం ప్రకారం అమెండ్‌మెంటు తీసుకువస్తే ఈ వాదనకు అవకాశం వుండదు కనుక సెక్షన్ 8 లో ఎవ్వెరి. "....every debt borrowed or incurred during the period between the 29th December 1976 and the date of such commencement including interest, if any, owing to any creditor by an agricultural labourer, a rural artisan or a small farmer shall be deemed to be wholly discharged." అనే పదం వాడితే మంత్రిగారి ఉద్దేశ్యం పూర్తవుతుంది. స్మాల్ ఫార్మర్‌కి యిచ్చే అప్పు గ్యారంటార్ నుంచి వసూలు చేసే అవకాశము వుంటుందనే అనుమానము పోతుంది.

శ్రీ వి. శ్రీరాములు :— గతములో వున్న అగ్రికల్చరల్ ఇన్‌డెటెడ్‌నెస్ బిల్లును ఇవాళ మరల ప్రవేశపెట్టడం జరిగింది. ఈ బిల్లు ఏదో కొంత ప్రచారానికి పనికివచ్చేది తప్ప ప్రాక్టికల్‌గా గ్రామాలలో వున్న హరిజన, గిరిజన, వెనుకబడ్డ నేత, కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, చాకలి, ఎరుకల వారికి దీనివల్ల ఉపయోగం వున్నట్లు లేదు. ఈ బిల్లును సమర్థిస్తున్నపుడు ఒక విషయాన్ని ప్రభుత్వం

ఆలోచించవలసిన అవసరం వుంది. 1977 లో శ్రీమతి ఇందిరాగాంధీగారు వున్న కాలములో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఆ రోజులలో గ్రామాలలో యిచ్చిన అప్పు తీసుకున్నారు. అప్పు పెట్టదు, అడుక్కోనివ్వదనే విధంగా వుంది. ఆల్టర్‌నేటివ్‌గా ప్రభుత్వం అప్పు యిచ్చే ఆలోచన చేయదు. అప్పు యిచ్చినవారి దగ్గరనుంచి తీసివేయాలని బిల్లు పెట్టడం మంచిదయినప్పటికి ఆల్టర్‌నేటివ్ ఏమిటి? గ్రామాలలో నూటికి 50 మంది పావర్టీ లైన్ క్రింద వున్నారు. సహకార సంస్థల నుంచి కాని. బ్యాంక్స్ నుంచి కాని 1000 రూపాయలు అప్పు తీసుకొంటే వడ్డీకి వడ్డీ కట్టి 4 వేల వరకు వసూలుచేస్తున్నారు. ఇంతకంటె షాహుకారు దగ్గర తీసుకొంటే మంచిదనే భావము గ్రామీణ ప్రజలలో వస్తున్నది. బ్యాంక్ దగ్గరకు పోవడం మంచిదికాదనే భావం వుంది. గ్రామీణ ప్రాంతాలలో వున్న ఆర్టిజాన్స్‌కి అప్పు సౌకర్యము కల్పించే ఆలోచనను ప్రభుత్వం చేయడం లేదు. కోఆపరేటివ్ సెక్టారు నుంచి కాని, బ్యాంక్ నుంచి కాని తక్కువ వడ్డీతో ఎక్కువ లోను ఇచ్చే సదుపాయం కలుగచేస్తే తప్ప వేరే మార్గము లేదు. రూరల్ ఆర్టిజాన్స్‌కి 50 పైసల ఇంట్రెస్ట్‌తో ఏ 500, 1000, 2 వేలో లోను సౌకర్యం కల్పిస్తే తప్ప ఈ బిల్లువల్ల ఉపయోగం లేదు. రూరల్ ఆర్టిజాన్స్ విధిలేని పరిస్థితిలో ప్రైవేటు లోన్సు తీసుకొంటున్నారు. ఖాదీ బోర్డు కమ్మరి, కుమ్మరి, వడ్రంగి మొదలైన వారికి లోను యిస్తున్నారు. తాలూకాలో ఏ 20 మందికో యిస్తే 500 రూపాయలు సబ్సిడీ అని మిగతాది ఏ రెండు వేలో కట్టాలని నోటీసులు యిచ్చే పరిస్థితి వుంది. దానిలో మార్పు తీసుకురావాలి. వారికి కావలసిన వసతులను కల్గించే ప్రయత్నం చేయాలి. రాష్ట్రములో 6 లక్షల మగ్గాల మీద 30 లక్షల మంది చేనేత కార్మికులు వున్నారు. రెండున్నర లక్షలు సొసైటీలలో పని చేసినా మిగతా మూడున్నర లక్షల మంది సొంత మగ్గాల మీద నేసుకొనే చేనేత కార్మికులున్నారు. వారికి డి.ఆర్.డి.ఎ. క్రింద కాని, బి.సి. ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా కాని వర్కింగ్ కేపిటల్ అందక కృంగి కృశించి పోతున్నారనేది ప్రభుత్వం గమనించిందా లేదా అని అడుగుతున్నాను. ఈ రోజుకు ఆ కార్మికులు విసిగిపోయి అహమదాబాదుకో, బొంబాయికో షోలాపూర్‌కో వలసపోతున్నారు. గ్రామాలలో వుండే చేతివృత్తుల వారికి, అర్టిజాన్స్‌కు రుణాలు ఇప్పించడంలో ప్రభుత్వం ఆల్టర్నేటివ్ పద్ధతులు ప్రవేశపెట్టాలి. ఫైనాన్షియల్ కార్పొరేషన్స్ యొక్క ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాలి. కాంగ్రెసు ప్రభుత్వం చేసిన చిట్కా పద్ధతులు బర్రెలి నివ్వడం, గొర్రె నివ్వడం కాకుండా బి.సి. కార్పొరేషన్, డి.ఆర్.డి.ఎ ల ఆర్థిక స్తోమతను ఎక్కువచేసి గ్రామాలలోని చేతివృత్తులవారిని ఆదుకోవాల్సిన పరిస్థితి వుందని మనవిచేస్తున్నాను. ఇల్లు అలకగానే పండుగ కాదు. బిల్లు పెట్టినంతమాత్రాన సంతోషం కాదు. బిల్లు మంచిదే గాని సరిగా అమలు జరపకపోతే దీనివల్ల ఉపయోగం నాస్తి అని గ్రహించాలి. ఈ బిల్లువల్ల గ్రామాలలోని చేతివృత్తులవారికి, అర్టిజాన్స్‌కు వారి పరిస్థితి మెరుగుపడేట్లు చూడాలి. సమరసింహారెడ్డిగారు చెప్పినట్లు ఆ ప్రొవిజోను తీసి

వేయండి. లేదా 3 - 1 - క్లాజులో గ్యారెంటర్ అనే పదాన్ని చేర్చండి. ఈరోజు జమానతు లేకపోతే ఎవరూ ఋణం ఇవ్వరు. ప్రొవిజోను తీసివేయడం కాని లేదా గ్యారెంటర్ అనే మాటను చేరుస్తేనే ఋణ విముక్తులు కావడానికి అవకాశం వుంటుంది కనుక వీటి గురించి చర్యలు తీసుకోవాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. రామభూపాల చౌదరి (కర్నూలు) :—అధ్యక్షా, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బిల్లును బలపరుస్తున్నాను. ఎమర్జన్సీ కాలంలో స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధిగారు వ్యవసాయ కూలీలకు, చేతివృత్తుల పనివారికి రుణాలనుండి విముక్తి కలిగించి చైతన్యం కలిగించిన విషయం మనందరకూ తెలుసు. ఈ బిల్లు దానికి అనుగుణంగా వున్నా అదనంగా ఇంకా కొన్ని సౌకర్యాలు కలుగజేస్తున్నందుకు మా పార్టీ తరపున మేము హర్షిస్తున్నాము. ఈనాటి పరిస్థితులలో గ్రామ ప్రాంతాలలో ప్రైవేటు వ్యక్తులు రుణాలు ఇచ్చే ప్రశ్నే లేదు. కనుక ఈరోజు వ్యవసాయ కూలీల, చేతివృత్తులవారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచవలసిన బాధ్యత ప్రభుత్వముపై ఉంది. కనుక బి.సి. కార్పొరేషన్ ద్వారా గాని, ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా గాని వారికి సబ్సిడీలు ఇచ్చి ఆదుకోవలసి వుంది. చిన్నకారు రైతులకు సంబంధించి వడ్డీ మాఫీ చేస్తామని ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. అందుకు సంతోషమే కాని చిన్నకారు రైతులకు ప్రైవేటు వ్యక్తులు ఋణాలు ఇవ్వడం లేదు కనుక కోపరేటివ్ బ్యాంకులద్వారా కాని, నేషనలైజ్‌డ్ బ్యాంకుల ద్వారా కాని వారికి డబ్బు ఇప్పించి రుణ విముక్తులను చేయవలసిన అవసరం ఉందని విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యంగా ఈ రోజు లోనింగ్ సిస్టమ్ లిబరలైజ్ చేయవలసివుంది. సమరసింహారెడ్డిగారు చెప్పినట్లు ఈనాడు ఏ ప్రాంతంలోనూ గ్యారెంటర్ లేనిదే అప్పులు ఇవ్వడంలేదు. బంగారం పెట్టినా అప్పు ఇచ్చే పరిస్థితి లేదు. సమరసింహారెడ్డిగారు చెప్పినట్లు ఎ అండ్ బి ప్రొవిజోను సవరించ వలసి ఉంది. గ్యారెంటర్ పైకి వెళ్ళినప్పుడు మన ఉద్దేశ్యం దెబ్బ తింటుంది. కనుక దాని గురించి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఇప్పుడున్న లోన్స్‌ను వేవ్ చేస్తూ కోపరేటివ్ బ్యాంకులు గాని, నేషనలైజ్‌డ్ బ్యాంకులు గాని ఏ సెక్యూరిటీ లేకుండా ఋణాలుఇచ్చే పద్ధతిని ప్రభుత్వం ప్రవేశపెట్టాలని, రిజర్వుబ్యాంక్‌ను ఒప్పించి ఆ బ్యాంకులు డైరెక్టుగా రుణాలు ఇచ్చేట్లుగా డైరెక్షన్స్ ఇప్పించాలని కోరుతూ, ఈ బిల్లును బలపరుస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, ఏదైనాటక బిల్లును తీసుకు వస్తున్నప్పుడు గతంలో మన అనుభవాలు ఏమిటనేది కూడా చూసుకోవలసిన అవసరం ఉంది. సిద్ధాంతపరంగా చూసినప్పుడు ఈ బిల్లును వ్యతిరేకించవలసిన అవసరం లేదు. కాని గతంలో చూసినప్పుడు 29-12-76 నాడు అమలులోనికి వచ్చిన బిల్లు ప్రకారం అంతకుముందు వున్న అప్పులను రద్దు చేశారు కదా, ఎన్ని అప్పులను రద్దు చేశారని అడుగుతున్నాను. నా నియోజకవర్గంలో ఒక్క కేసు కూడా

ఈరోజు వరకూ ఈ చట్టం క్రిందకు రాలేదు. నాకు తెలిసినంతవరకూ వరంగల్లు జిల్లాలో కూడా రాలేదు. చట్టం వచ్చింది కాని దీని క్రింద ఏ ఒక్కరికీ కూడా రిలీఫ్ ఇవ్వడం జరగలేదు. కట్టుబానిస విముక్తి చట్టం క్రింద కొంతమంది వ్యవసాయ కార్మికులకు రిలీఫ్ దొరికింది, వారి అప్పులు రద్దు అయ్యాయి. బాండెడ్ లేబర్ యాక్టు క్రింద సహాయం లభించింది కాని ఈ యాక్టు క్రింద ఒక్క కేసు కూడా నా నియోజకవర్గంలో రాలేదని ఘంటాపథంగా చెప్పగలను. ఇతర చోట్ల పరిస్థితి చెప్పాలంటే నావద్ద లెక్కలు లేవు గాని ఊహిస్తే ఇదే పరిస్థితి వుందని చెప్పవలసివస్తుంది. అక్కరకు రాని, అమలులో పెట్టడానికి వీలులేని చట్టాలను తెచ్చి ప్రయోజనం ఏమిటి ? ఎమర్జన్సీలో ప్రజల వ్యతిరేకతనుండి తప్పించుకోటానికి, ప్రజల సానుభూతి పొందటానికి ఆనాడు చట్టం తెచ్చారు. 1976 డిసెంబరు తరువాత ఈ పది సంవత్సరాల కాలంలో ఇచ్చిన అప్పులకు వర్తింపచేస్తామంటున్నారు కాని అది అమలు కాలేదు. దీనిని అమలు చేయవలసింది అప్పులు ఇచ్చేవారితో, వడ్డీవ్యాపారస్తులతో కుమ్మక్కు అయిన యంత్రాంగం వారెవరూ ఈ చట్టాన్ని నిజాయితీతో అమలు జరుపరు. ఇప్పుడు గ్రామసీమలలో అప్పులు ఇస్తున్న పద్ధతులలో మార్పులు వస్తున్నాయి. మా ప్రాంతాలలో యిదివరకు ఎట్లా వుండేదంటే, పెద్ద పెద్ద భూస్వాములు, వర్తకులు, అప్పులు యిస్తూ వుండేవారు. అప్పుడు ఆ సెతను ఒకటే వుండేది. ఈనాడు వారుగాక మధ్యతరగతి సెతను - గర్వి, భోగర్ మిత్తి, జట్టీలు అని వచ్చాయి. అవి ఎట్లా వుంటాయంటే నెలకు సగటున నూటికి 15 రూపాయల నుండి 30 రూపాయల వరకు మిత్తి వుంటుంది. మీరు, నేను ఊహించ లేము, 10 రూపాయల నుండి 30 రూపాయల వరకు వుంటుంది. ఆ విధమైనటువంటి రుణభారం వుంది, రుణభారం లేటువంటి వ్యవసాయ కార్మికులు, చేతి వృత్తుల వారు, సన్నకారు, చిన్నకారు రైతులు అంటూ లేనే లేరు. వారికి సదుపాయం కల్పించే చట్టం వుంది గాని అమలు పరిచే యంత్రాంగం లేదు. బాండెడ్ లేబరు యాక్టును అమలు జరిపినప్పుడు రుణ విముక్తులను చేసి వారికి పునరావాసం ఏర్పాటు చేశారు. కాని దీనిలో ప్రత్యామ్నాయం ఏమీ లేదు. మీరు అప్పు యిచ్చేది లేదు. అటువంటప్పుడు అమలులోకి వస్తుందనుకుంటే ఊహో, గాలిలో మేడలు కడుతున్నారు. సిద్ధాంతరీత్యా మేము వ్యతిరేకించడం లేదు, అచరణలో పెట్టడానికి కఠినమైనటువంటి పదజాలముతో చెప్పవలసి వస్తున్నది. ఈ విషయములో ప్రభుత్వము ఆదర్శంగా నిలబడాలి. తాను సహకార సంస్థల నుండి వాణిజ్య బ్యాంకుల కుండి యిప్పించిన అప్పులకు వ్యవసాయ కార్మికులకు, చేతి వృత్తుల వారికి, సన్నకారు, చిన్నకారు రైతులకు కలుగజేసిన సదుపాయం ఏమిటి ? మేము అనేకసార్లు చెప్పాము. అటువంటి వారి పేరు మీద వున్న అప్పులను రద్దు చేయండి, మీరు ఆ పని చేసి మిగతా వారి మీద చర్య తీసుకోడానికి మీకు నైతిక హక్కు వుంటుంది. మీరు ఆ రకంగా చర్య తీసుకున్నప్పటికీ దీనిని అమలు జరిపే యంత్రాంగం ఆదర్శంగా వుండకపోతే అమలు జరుపడానికి 7-00 p.m

విలు లేకుండా పోతుంది. ఆ విషయం ఆలోచించాలి. ముఖ్యమైన భాగం. అసలు యీ బిల్లు అవసరం లేదు. కేవలం దీని ప్రధాన ఉద్దేశం ఏమంటే, 1976 డిశంబరు 29 తరువాత నుండి యీనాటివరకు యివ్వబడిన అప్పులకు వర్తింప జేసేది - అది పెడితే సరిపోతుంది ఇన్ని క్లాజులు, ఉప క్లాజులు ఎందుకు ? క్లాజు (8) సబ్ క్లాజు (2)లో ప్రొవిజో అవసరం లేదు. ఏ విధంగా చూచినా అవసరం లేదు, సమరసింహారెడ్డిగారు మిగతా వారు చెప్పినట్లుగా - ఆనందరావు గారు చెప్పింది అదే అర్థం వస్తుంది. వారు చెప్పినట్లుగా.... "or small farmer and guarantar" గ్యారంటార్ అనే పదం యిక్కడ పెట్టే బదులు యీ ప్రొవిజోను ఎత్తివేస్తే బిల్లుకు ఏమీ భంగం రాదు. దాని గురించి మంత్రి గారు ఆలోచించాలి. ప్రధానంగా విజ్ఞప్తి చేసేదేమంటే, గత పది సంవత్సరాలలో ఏ ఒక్క కేసు పాత చట్టం క్రింద రాలేదు. ఇకముందు అమలు జరపడానికి ఏమి యంత్రాంగం ఏర్పాటు చేస్తున్నారు, ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ ఏమి తీసకుంటున్నారు, అది చెప్పండి. ఇంకొకటి. బాండెడ్ లేబరు యాక్టు అమలులో పెట్టినప్పుడు సిజాయితీగా అమలుచేసిన అధికారులను హెరాస్ చేశారు, వేడిపించారు. ఇప్పుడు ఎవరయినా ఉత్సాహవంతులైన అధికారులు అమలు చేయడానికి ముందుకువస్తే మీరు వారిని బ్రతుకనిస్తారా, బ్రతుక నివ్వరు. మీ భూస్వాములు బ్రతుకనివ్వరు, మీరు ఈ హవుస్‌లో, ప్రజలముందు స్పష్టంగా చెప్పండి మీరు ఏమి చేయదలచుకొన్నారో. కేవలం అలంకార ప్రాయంగా బీదవారి కొరకు పెట్టడానికా యీ చట్టం, యింకా దేనికయినా ఉందా ? అది కూడా చెప్పండి.

శ్రీ ఎ. ధర్మారావు :—అధ్యక్షా, యీ చట్టం చూడడానికి ముచ్చటగానే ఉంది. దాని ఫలితం మాత్రం మృగ్యం అని స్పష్టంగా కనబడుతున్నది. ఎందుకంటే ప్రొవిజన్సు అమలు జరిపే దానిలో దాని రిజల్ట్సు తెలుస్తాయి. ఎల్. ఎ. బిల్. నెం. 6 ఆఫ్ 1986 అని సంవత్సరం క్రిందట టేబులు మీద పెట్టారు. యీ బిల్లును అమలులోకి తెస్తున్నామని సంవత్సరంనాడే చెప్పడం జరిగింది. నిజంగా ఆర్డినెన్సు అనే దానిని ప్రభుత్వం సద్వినియోగం చేసుకోవాలంటే యిలాంటి బిల్లు విషయములో సద్వినియోగం చేసుకోవాలి. ఎ.సి.బి. రేడ్ చేసినట్లుగా, పెట్టబోతున్నామనేది తెలియకుండా సడన్‌గా యీ విషయములో ఆర్డినెన్స్ తెస్తే దాని ఫలితం దక్కేది ఏడాది క్రిందటి నుండి మారటోరియం పెట్టబోతున్నాము, పెట్టబోతున్నాము, వస్తుంది, వస్తుంది అని ప్రకటిస్తూ, జాగ్రత్తపడండి అని చెప్పి ఇప్పుడు పాసు చేయబోతున్నారు. ఏడాది నుండి పెండింగులో పెట్టారు. ఇంకా ఎవరయినా రుణాలు వసూలు చేసుకోకుండా ఉండి ఉంటే వెంటనే హెరాస్ చేసి విక్టిమైజ్ చేసి వసూలు చేయకుండా ఉంటారా ? ప్రాక్టికల్‌గా ప్రభుత్వం, ఇంటెన్షనల్‌గానో, ఇన్ ఎడ్వర్టెంట్‌గానో, The Government has nullified it by delaying by one year before passing this bill. మిత్రులు చెప్పినట్లుగా యీ బిల్లు కొత్తది ఏమీ కాదు. 1976వ సంవత్సరములో

ముందు ఆర్డినెన్సు ప్రొమల్గేట్ చేయడం జరిగింది. ఆ ఆర్డినెన్సు యాక్టు ఆఫ్ 1977 గా చేయడం జరిగింది. అలాటిది ఎప్పుడూ కూడ నేచురల్‌గా మారటోరియం రెట్రోస్పెక్టివ్ ఎఫెక్ట్ అవుతుంది. ఇప్పటివరకు వున్న దాని ఫలితం ఏమంటే, మాకు అనుభవములో మిక్స్‌డ్ ఫలితాలు వున్నవి. ఈనాడు సమాజములో వున్న పరిస్థితులలో రూరల్ ఆర్టిజన్స్‌గాని, చిన్న రైతులు గాని చట్టం వచ్చిందని అవకాశాలు వున్నాయని తీసుకున్న అప్పులను ఎగవేద్దాం అనే సాహసం వుండరు. ఎవరైనా సాహసిస్తే అతనికి యిబ్బంది వుంటుంది. అతనిని ఎవరు నమ్మరు. అటువంటి యిబ్బందులను తట్టుకోడానికి అప్పుడు కొన్ని మెజర్సు తీసుకోవడం జరిగింది. సడన్‌గా ఆర్డినెన్సు వచ్చి యాక్టు చేసినందువల్ల కొంత మందికి వుపయోగం కలిగింది. అట్లా వుపయోగం కలిగినవారికి, ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం జరిగింది. అలాంటివారిని ఎవరు నమ్మరు, పెద్దవారు నమ్మరు, మనీలెండర్స్ నమ్మరు, మ్యూచ్యువల్ ట్రస్ట్ అండ్ కాన్ఫిడెన్స్ పోయింది ఆ అప్పులను ఎగ్గొట్టినందుకు. అలాంటివారి కొరకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలి. కోఆపరేటివ్ బ్యాంకులద్వారా కంజ్యూమర్స్ లోన్స్ అని ప్రత్యేకంగా ఎలాట్ చేసి సహాయం చేయడం జరిగింది. దానితో పాటు ఎస్.సి. కార్పొరేషను 1976 లో రిజిస్టరు చేయడం జరిగింది, బి.సి. కార్పొరేషను కూడ 76 లోనే చేయడం జరిగింది. దాని ఎఫెక్ట్ వల్ల ల్యాండ్ లార్డ్ దొడ్లో గుడిసె వేసుకొనివున్న వారిని వెంటనే ఖాళీ చేయించడం జరిగింది. అందుకని హోం సైట్స్ ఆర్డినెన్సును తీసుకు వచ్చి యాక్టు చేయడం జరిగింది. అలాగే బాండెడ్ లేబరు యాక్టును చేయడం జరిగింది. దానివల్ల వచ్చే ఎడ్వర్సరీ రీపర్‌కషన్స్‌ను తట్టుకోడానికి పెట్టుకున్న చట్టాలు. వాటిని అమలు పరచకుండా దానిని రెన్యూ చేస్తున్నామంటే ఎటువంటి ఎడవర్స్ ఎఫెక్ట్స్ వుంటాయి ? సంవత్సరం నుండి మారటోరియం తెస్తున్నామని చెబుతుంటే అందరు జాగ్రతపడి యిప్పటికే అన్ని రికవర్ చేసుకొని వుంటారు. ఒకటి అరో వుంటే దీనిని వుపయోగించుకొని చేయవచ్చు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేకుండా యిటువంటి చట్టం వచ్చినందున ఉపయోగం లేకపోయినా అగ్రికల్చర్ లేబరు, ఆర్టిజన్స్‌కు మిగతా వారితో స్ట్రైన్ రిలేషన్సు ఏర్పడుతాయి. కలుషితమైన వాతావరణం వస్తుంది. ఫలితం దక్కదు. దాని ఎఫెక్ట్ ఏమిటో కూల్‌గా ఆలోచిస్తే తెలుస్తుంది. అగ్రికల్చరల్ ఇన్‌డెబ్ట్‌నెస్ (రిలీఫ్) బిల్లును మొట్టమొదట 1938లో 7-10 p. m.
శ్రీ సి. రాజగోపాలాచారి గారి మంత్రివర్గం మన రాష్ట్రంలో ప్రవేశ పెట్టింది. అప్పుడు మిక్స్‌డు రియాక్షను వచ్చింది. తరువాత 1986 లో వచ్చింది. సంవత్సరంపాటు ఈ బిల్లు అలాగే ఉండిపోవడం యాడ్వర్సు ఫలితాలు రావడానికి అవకాశం ఉంది. దీనివల్ల వచ్చే రియాక్షన్సు చాలా ఉంటాయి. అందువల్ల కంజంప్షనులోను, మారేజెస్ లోను మొదలైనవి కోఆపరేటివ్ బ్యాంక్సు ద్వారా అగ్రికల్చరిస్టులకు, ఆర్టిజాన్సుకు ఇప్పించాలని మనవి చేస్తున్నాను. ఎస్.సి. ఫైనాన్సు కార్పొరేషను, బి.సి. ఫైనాన్సు కార్పొరేషనులకు ఎక్కువ

డబ్బు సమకూర్చి వాటిద్వారా లోన్సు ఇప్పించకపోతే వారు ఇంకా నష్టపోయే అవకాశం ఉందని మనవిచేస్తున్నాను. క్లాజు 3, సబ్ క్లాజు 2 కు సంబంధించి శ్రీ నమరసింహారెడ్డిగారు చెప్పారు. This is a new provision and a clear clarification is required. Hence, I request the Hon. Minister to clarify that provision.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :— 1978 లో యాక్టు చేసారు. యాక్టులో వ్యవసాయదారులు, భూమి లేని కూలీలు, చేతిపనివారు అని ఉంది. ఈ 3 వర్గాలు ఇందులో ఉన్నాయి. ఇప్పుడు సన్నకారు రైతులు అని పెట్టారు. వ్యవసాయదారులు అని యధాతధంగా ఉండి సన్నకారు రైతులు అని పెట్టారా లేకపోతే వ్యవసాయదారులు అనేది తొలగించి సన్నకారు రైతులు అని పెట్టారా. 1976 లో చేసింది విప్లవాత్మకమైన చట్టం. అటువంటి చట్టాన్ని మార్చి ఇప్పుడు సన్నకారు రైతులు అని పెట్టారు. దానిని గురించి మంత్రిగారు స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్. లింగయ్య (బూర్గంపహాడ్):—అధ్యక్షా, వ్యవసాయ కార్మిక విముక్తి చట్టం అనేది రూరల్ ప్రాంతంలో చాలా ముఖ్యమైనది. ఇది 1976లో ఎమర్జన్సీ టైములో శ్రీమతి ఇందిర గాంధీగారి 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమంలో ప్రధానంగా తీసుకున్నారు. అప్పుడు మేము బూర్గంపాడు, భద్రాచలం వరంగల్, కరీంనగర్ లలోని గిరిజన ప్రాంతాలలో వాలంటరీ ఆర్గనైజేషను ద్వారా ఈ కార్యక్రమం తీసుకుంటే ఎన్నో సమస్యలు ఎదురైనాయి. ఆ ప్రాంతాలలో వారందరూ వ్యవసాయం మీద ఆధారపడినటువంటివారే ఈ డెటు రిలీఫ్ యాక్టు కోసం ప్రయత్నం చేస్తే ఎంతోమంది కార్మికులు జైళ్లలోకి పోయారు. వారిని నక్సలైట్సు క్రింద ట్రీటుచేసి తీసుకొనివెళ్ళి పోలీసు స్టేషన్సులో ఎన్నో అరాచక శక్తులు సృష్టించడం జరిగింది. స్త్రీలకు మానభంగాలు చేయడం జరిగింది. ఇప్పుడు ఈ డెటు రిలీఫ్ యాక్టును ప్రభుత్వం ఇంప్లిమెంటు చేస్తుందని అంటే నమ్మకం లేదు. బూర్గంపాడు నియోజకవర్గంలో నర్సింహులు అనే వ్యక్తి 1983లో ప్రభుత్వానికి ఒక దరఖాస్తు పెడితే అతనిని విముక్తి చేశారు. తరువాత అతనికి తిండి లేదు గ్రామాలలో పడి అడుక్కొని తింటున్నాడు. ప్రభుత్వం అతనికి డబ్బు ఇచ్చే పరిస్థితి లేదు. పిల్లల పెళ్ళిళ్ళు చేయాలంటే డబ్బు కావాలి. ఎవరిస్తారు? ఆ ప్రాంతంలో ఉన్నటువంటి రైతాంగం అతనిని వెలివేయడం జరిగింది. అటువంటివారిని ఈ ప్రభుత్వం ఆదుకోవడానికి సరైన, నిర్దిష్టమైన కార్యక్రమం తీసుకున్నప్పుడే ఈ చట్టం ఇంప్లిమెంటు చేయాలి. అటువంటి ఆల్టర్నేటివ్ అరేంజిమెంటు చేసినప్పుడే ఇది ఇంప్లిమెంటు చేయాలి లేకపోతే వారికి న్యాయం జరుగదని మనవిచేస్తున్నాను. నా నియోజకవర్గంలో పుట్టతోగు, ఎరుకలపాడు అనే గ్రామాలలో గిరిజనులకు పట్టాలు ఇచ్చిన భూములపై గిరిజనుల పేరుతో గిరిజనేతరులు అప్పుడు తీసుకొని చెల్లించకుండా వారిని బాండెడ్

లేబరుగా ట్రీటు చేస్తూ ఉంటే మేము ప్రభుత్వం దృష్టికి తీసుకొని రావడం, తరువాత ఫైరింగు జరగడం జరిగింది. ఎన్‌కౌంటర్ల పేరుతో కొంతమంది గిరిజనులను కూడా చంపివేయడం జరిగింది. భూస్వామ్యవర్గం పేద ప్రజలపై దాడులు చేయకుండా ప్రభుత్వం ఆదుకొని ఏవిధంగా రక్షణ ఇస్తుందనే విషయం ఆలోచించకుండా యాక్టు చేస్తే పేద ప్రజలకు నష్టం జరుగుతుంది, అప్పు ఇచ్చే వారు ఉండరని మనవిచేస్తున్నాను. అప్పు కట్టకు, వెట్టిచాకిరీ చేయకు అనే నినాదం చేస్తే ఎవరు తిండి పెడతారని అడుగుతున్నాను. ఇది ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచించాలి. కూలికిపోతే తప్ప కుండ కాలని పరిస్థితి వారిది. వారికి మరొక మార్గం లేదు వ్యవసాయం తప్ప. ఆ సీజను తరువాత వారికి మరొక పని ఉండదు. అందుచేత ఆ సమస్యను పరిష్కరించడానికి నేను ప్రభుత్వానికి ఒకటి, రెండు సూచనలు చేయదలచుకున్నాను. ఈ కార్మికుల రక్షణ కోసం ఎల్.ఐ.సి. లాగ ఏదైనా ఒక ఇన్స్యూరెన్సు స్కీము చేస్తే బాగుంటుంది. 5,10 సంవత్సరాలు లేబరు పనిచేస్తే వారికి వ్యవసాయదారులనుంచి కాని ప్రభుత్వం నుంచి కాని పెన్షను లాంటిది ఇప్పించే ఏర్పాటు చేస్తే వారికి రక్షణ ఉంటుందని మనవిచేస్తున్నాను. ఈ బాండెడ్ లేబరు డెట్ రిలీఫ్ యాక్టు వచ్చిన తరువాత వారిని బ్యాంకులు కాని, ప్రయివేటు వ్యక్తులు కాని నమ్మే పరిస్థితి లేదు. అందుచేత వారికి అప్పు ఇచ్చి పునర్జీవనం కల్పించడానికి ప్రయత్నం చేయాలి. అప్పుడే వెనుకబడిన వ్యవసాయ కార్మికులకు న్యాయం జరుగుతుందని మనవిచేస్తూ ఈ బిల్లును నేను సమర్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఆర్. రాజగోపాల రెడ్డి:— అధ్యక్షా, ఈ బిల్లుకు అన్ని వర్గాలనుంచి ఆమోదం రావడం ఒక సుగుణం. చాలా సంతోషం. వారు ఈ యాక్టు అమలులో కొన్ని అనుమానాలను తెలియజేసారు. అసలు స్పిరిట్ ఆఫ్ ది బిల్ గురించి ఆలోచించండి. శ్రీ ఓంకార్ గారు మాట్లాడుతూ వారి నియోజక వర్గంలో ఎక్కడా అమలు కాలేదని చెప్పారు. నాకు తెలిసినంత వరకు మా ఊరిలో - ఎప్పుడైతే ఈ చట్టం చేశారో, అప్పటి నుంచీ అప్పులు ఇచ్చిన వారు అప్పులు అడగడం లేదు. ఈ బిల్లు ఎవరైనా అప్పులు ఇచ్చిన వారు అడగకుండా చేసింది — ఈ బిల్లు స్పిరిట్ ఏమంటే అదే. కాబట్టి ఈ బిల్లు అమలు కాలేదని చెప్పడం అన్యాయం. బాగా అమలు జరిగింది.... 7–20 p.m.

( సభ్యుల నుంచి నవ్వులు )

శ్రీ ఎం. ఓంకార్ :— ఈ చట్టంలో కొత్త ప్రొవిజన్ ఒకటి వున్నట్లు మంత్రిగారు చెప్తున్నారు - చట్టం పాస్ కాగానే అప్పు ఇచ్చిన వాడు అడగకుండా పోయాడు అని చెపుతున్నారు - ఆ ప్రొవిజన్ ఏమిటో మాకు కూడా చెపితే — అక్కడకు వెళ్ళి, ప్రజలకు చెపుతాము.

( సభ్యుల నవ్వులు )

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :— ప్రొవిజన్ అవసరం లేదు – గ్రామసీమల్లో అందరికీ తెలిసిందే – పట్టణాలలో ఉన్నవారికి తెలియదేమో – గ్రామాలలో అందరికీ తెలుసు. ఈ చట్టం ఎందుకు తెచ్చామంటే – 1976 లో ఆర్డినెన్స్ యిచ్చారు – తరువాత చట్టం తెచ్చారు డిసెంబర్ 1976 లో – అంతవరకు ఉన్న వారికి ఈ చట్టం వర్తిస్తుందని పెట్టారు. తరువాత అందరూ దాని గురించి మరచిపోయారు. ఇప్పుడు దానిని పెంచుతున్నాము. మేము బిల్లు పెట్టి ఊరుకోలేదు – ఊరుకుంటే మురిగిపోయేది – ప్రతి సెషనులో దానికి నోటీసు ఇస్తూ చేస్తున్నాము. సమరసింహారెడ్డిగారు మూడవ క్లాజుకు, నాలుగవ క్లాజుకు తేడా ఏమిటని అన్నారు. డేట్ ఆఫ్ కమెన్స్‌మెంట్ అనేది ముఖ్యమైనది. అది మూడవ క్లాజులో పెట్టుకొన్నాము, మిగతా అన్ని క్లాజులు వర్తిస్తాయి – క్లాజు నాలుగు మినహాయించి – అది ముటాటిస్ ముటండిస్‌గా ఉంటుంది. ఇది ఎమెండ్‌మెంట్ కాదు – బిల్లును ఎప్పటి నుంచి అమలు చేయడం అనేది ముఖ్యం. From the date of passing of this Bill, this Act will come into force. ఏ రోజు నుంచి చేస్తామో ఆ రోజు నుంచి అమలు అవుతుంది – దానికి నోటిఫికేషన్ ఇష్యూ చెయ్యాలి – ఏనాడైతే నోటిఫయ్ చేస్తామో ఆ మధ్య జరిగిన అన్నింటికి ఇది వర్తిస్తుంది – ఆ క్లాజుకు ఈ క్లాజుకు తేడా ఏమీ లేదు నాలుగవ క్లాజులో ఏమి ఉందో అదే ఈ క్లాజులో ఉంది. డెఫినిషన్సు గురించి విఠల్‌రెడ్డిగారు మాట్లాడారు. అవి అన్నీ క్లియర్‌గా పొందుపరచబడ్డాయి. స్మాల్ ఫార్మర్, ఆర్టిజాన్, ఎగ్రికల్చరల్ లేబర్ ఎవరో బిల్లులో స్పష్టంగా వుంది. విఠల్‌రెడ్డిగారు బాగా చదవలేదేమో....

(నవ్వులు)

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :— అధ్యక్షా, వారు బాగా చదివారు – నేను చదవలేదు – మీరు చెబితే బాగుంటుంది – ఇక్కడ చదవండి....

శ్రీ ఆర్. రాజగోపాల రెడ్డి :— అలా అడ్డు తగిలితే ఎలా మాట్లాడను ? I take strong objection for frequent interferences. Let me put before this House the proposals. These are not the new ones.

(నవ్వులు)

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు : — మంత్రి చెప్పినట్లు కొత్తది ఏమీ లేదు – ఇందులో చదవవలసింది ఏమీ లేదు.

(నవ్వులు)

శ్రీ ఆర్. రాజగోపాల రెడ్డి :— కొత్తది అంటూ లేకపోతే – ఏ డేట్ నుంచి అమలు చేయాలి ఉండాలి కదా – డేట్ ఆఫ్ కమెన్స్‌మెంట్ – ఎప్పటి నుంచి ఫోర్సులో ఉండాలి అని ఇది తెచ్చాము....

(ఇంటరప్షన్స్)

I will read out the instructions given to the Co-operative Banks, in this regard.

( Interruptions )

ఈ చట్టం తేవడం వల్ల అమ్మ పెట్టదు అడుక్కు తిననివ్వదు అన్నట్లు అయింది అన్నారు- అది వాస్తవం కాదు- అనేక సదుపాయాలు కల్పించారు- కన్‌సప్షన్ లోన్స్, మ్యారేజి లోన్స్, హెల్తు లోన్స్ ఇవ్వాలని- గ్యారంటీ లేకుండా ఇవ్వాలని ఆలోచించడం జరిగింది. ఇంతవరకు ఎంత అప్పులు ఇచ్చారు- 1976లో ఎంత లోన్స్ ఇచ్చారు- కోపరేటివ్ లోన్స్ ఎంత ఇచ్చారు, ఇప్పుడు ఎంత ఇచ్చారు. చూస్తే విపరీతంగా పెరిగిపోయింది, మూడు రెట్లు, నాలుగు రెట్లు పెరిగింది. ఇప్పుడు మూడు కోట్లపైన కోపరేటివు లోన్సు ఇస్తున్నారు. మొత్తం పదునైదల కోట్ల రూపాయలు అప్పులివ్వాలని నిర్ణయించడం జరిగింది. బ్యాంకులు కూడ అప్పులు ఇవ్వడం అమలు జరిగింది. వడ్డీ అసలు కంటే ఎక్కువ ఉండకూడదు అని చెప్పారు. ఎప్పుడో ఇచ్చారు. ఆ విషయం కూడా చదివి చెపుతాను.

The Co-operative Banks were instructed not to charge higher rate of interests. The Co-operative Banks were instructed not to charge interest on interest. The Co-operative Banks were directed to give concession to the Members who would come forward to back the entire dues before 31-1-86 and 31-1-87. We have provided number of concessions to small and marginal farmers. ఇవన్నీ చేశాం. ఏమీ చేయలేదనడం నిజం కాదు. గ్రామాలలో అప్పు పుట్టకుండా చేసి, ఇబ్బందుల పాలు చేస్తున్నారనడం సరైందికాదు. ఇంకా ఎక్కువగా చేస్తాం. అరవై, డెబ్బయి కోట్ల రూపాయల రాయితీలు ఇవ్వడానికి ఇటీవలే జీ.ఓ. జారీచేశాం. ఇంకా ఏమన్నా సహాయం చేయాలని మీరంతా అనుకుంటే చెప్పండి. ఈ చట్టం అమలులో ఉండడంవల్ల ఎవరయినా అప్పుఇచ్చినా, ఎగ్రిమెంట్ రేట్ వడ్డీ వసూలు చేయడానికి పూనుకోడు. ఎప్పుడో అప్పు తీసుకున్న వాటిలో కూడా ఈ చట్టం వల్ల వారు కూడా తక్కువ తీసుకోవడానికి ప్రయత్నిస్తారు. ఈ చట్టం అమలులో వుంటే ఎంత తక్కువ ఉంటే అంత తక్కువ తీసుకుంటారు. ఈ చట్టం నిరర్థకమైనదనడం వాస్తవంకాదు. చట్టం స్పిరిట్ చాలా పెద్దది. దీనిని మీరంతా 7-30 p.m. గమనించాలి. నేను పూర్తి చేసిన తర్వాత యెన్ని ప్రశ్నలు అయినా చేయవచ్చును. జవాబుచెబుతాను. నేనుఅర్థం చేసుకున్నంతవరకు దీనిలో యేదీ కూడా మార్పు చేయవలసిన అవసరము లేదు. నరసింహారెడ్డిగారు ఒక విషయము చెప్పినారు. స్మాల్ ఫార్మర్ యెవరయినా గ్యారంటీర్ అయితే Automatically, he will get the relief. There is no difficulty at all. పెద్దవారికి యివ్వాలని యీ చట్టంలో లేదు. పెద్దవారు యెవరికయినా గ్యారంటీర్ అయితే He will bear the burden. There is no point in going back now. ఎవరయినా గ్యారంటీర్ స్మాల్ ఫార్మర్ అయితే He will get the relief automatically. It is very clear in the rules.

There is no need to amend this. As it is, it may be adopted. మీ అందరికీ తెలిసిన విషయాలే, ఈ చట్టం బాగా ఉందని, ఉపయోగపడుతుందని గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి బలహీనవర్గాల వారికి తప్పకుండా ఉపయోగపడుతుందనే ఉద్దేశ్యంతో యీ బిల్లును తెచ్చినాను. మీరందరూ దీనిని సపోర్టు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. సంతోషిస్తున్నాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— మంత్రిగారి సమాధానము చాలా సంతృప్తికరంగా ఉంది. ఒక పాయింట్ నరసింహారెడ్డిగారు రెయిజ్ చేసినారు. ఆనందరావుగారు దానిని బలపరిచినారు. లీగల్ పాయింట్ ఆఫ్ ప్రిన్సిపుల్ ఆఫ్ జస్టిస్-స్మాల్ ఫార్మర్‌కు స్మాలు ఫార్మర్ గ్యారంటీర్‌గా ఉంటే ఇద్దరూ పోతారు. సమస్య లేదు. స్మాల్ ఫార్మర్‌కు బిగ్ ఫార్మర్ గ్యారంటీర్‌గా ఉంటే వారి మీద తప్పకుండా దావా వేస్తామని అన్నారు. ఇదెక్కడి సాంఘిక న్యాయం? డబ్బు కలవాడు గ్యారంటీర్‌గా ఉంటే వారి రక్షణ కొరకే కదా. వీరి స్వార్థం యేమీ లేదు కదా. మీరు బహిరంగంగా చెప్పినారు. స్మాల్ ఫార్మర్ కాను, బిగ్ ఫార్మర్ యెవరయినా కాని గ్యారంటీర్‌గా ఉంటే వారి మీద పెడతామని చెప్పినారు. ఇది అన్‌కాన్‌స్టిట్యూషనల్ అవుతుంది. ఆనందరావుగారు దీనికి సవరణ తీసుకొని వచ్చినారు. మీరు బిల్లును పెట్టుకుంటే, మీ బిల్లు యొక్క నామకార్థ ప్రయోజనాన్ని అయినా రక్షించుకోండి. అది కూడా లేకపోతే యెట్లా?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—మంత్రిగారు స్పష్టంగా చెప్పినారు. ప్రజలు యీ బిల్లును మరచిపోతారని, అందరికీ జ్ఞాపకం చేయడానికే మరల యీ బిల్లును తెచ్చినామని అంటున్నారు. అమెండ్‌మెంట్స్ యేమీ లేవని అన్నారు. బాగా అమలు జరుగుతోందని మంత్రిగారే చెప్పినారు. కన్‌సంప్షన్ లోన్స్, మేరేజ్ లోన్స్ యిస్తామని చెప్పినారు. పోయిన సంవత్సరం కన్‌సంప్షన్ లోన్స్, మేరేజ్ లోన్స్ యే బ్యాంక్స్ యిచ్చినాయి? చెప్పగలిగితే సంతోషిస్తాను. ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి యింతకు ముందు యే సంవత్సరంలో యెన్ని అప్పులు రద్దు చేయబడినాయో, యే జిల్లాల్లో చేసినారో అంకెలు ఉంటే చెప్పమనండి. చట్టం ఉంది కనుక ఊరికే అంగీకరించండి అంటే యెట్లా? యీ యాక్ట్ క్రింద కన్సెషన్స్ యేమి యిచ్చినారో చెప్పమనండి. ఈ చట్టంవల్ల ఉపయోగం యేమి ఉంది చెప్పండి.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :—ఈ చట్టాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామసీమలలో కావలసిన అప్పులు దొరకడం లేదనే ఉద్దేశ్యంతో, యీ కన్సెషన్స్ యివ్వడం జరిగింది. ఈ చట్టం వల్ల అక్కడ రైతులకు సౌలభ్యంగా అప్పులు దొరుకుతాయని అనుకుంటున్నాను. ఇక్కడ వివరాలు లేవు. నేను అడిగినప్పుడు కలక్టర్లు ప్రతి నెల రెవ్యూ చేసి నివేదికలు పంపించిన సందర్భాలు కూడా ఉన్నాయి. వాళ్లు పటిష్టంగా చేసినారు, ఆ వివరాలు యిక్కడ లేవు. ఈ

షెడ్యూల్డు బ్యాంకులు నుంచి, కోఆపరేటివ్ బ్యాంకులు నుంచి యెంతవరకు అప్పులు దొరికినాయి, అది రెండింతలు పెరిగిందా ? మూడింతలు పెరిగిందా..

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఎన్ని అప్పులు రద్దు చేసినారో చెప్పండి ?

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :—ఇక్కడ ఆ వివరాలు లేవు. కావాలంటే ప్రశ్న వేయండి తెప్పిస్తాను. అది కోఆపరేటివ్ విషయం. దీనిలో కన్‌సంప్షన్ లోన్స్, మేరేజ్ లోన్సు, హెల్త్ లోన్స్ యిచ్చేదానికి వీటన్నిటికి ప్రొవిజన్స్ యిచ్చినాము. ప్రొవిజన్ పెట్టాలంటే ఒకసారి ఉపయోగించుకుంటాను, ఒకసారి ఉపయోగించకోరు, చాలావరకు ఉపయోగించుకోనేదానికి అవకాశాలు ఉన్నాయి. అమలుచేసే విధానం కూడా ఉంది. అందరూ సహకరిస్తే దీనిని చేయవచ్చును. దీనిని చేయాలనే ఆదుర్దా మాకు ఉంది. మీరు కూడా సంతోషించినారు. సంతోషం.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—రెండు విషయాలు వారిని అడుగుతాను. నేను రెయిజ్ చేసిన పాయింట్స్‌కు వారి సభ్యులు కూడా మద్దతు ప్రకటించినారు. Let that wise counsel prevail, on him. Let him delet the provision or put it in the Ninth Schedule so that nobody can raise any objection. If you are sincere do it. స్పిరిట్ చాలా గొప్పది అన్నారు. ఇది మండే స్పిరిట్. ఇది స్పిరిట్ కాదు. ఇది తుస్‌మనే స్పిరిట్ తప్ప వేరేదికాదు. ఈ స్పిరిట్‌కు వెలుతురు యివ్వాలనుకుంటే షెడ్యూల్ 9 ను అయినా యిన్‌క్లూడ్ చేయండి లే పోతే యీ ప్రొవిజన్ అయినా డిలిట్ చేయండి.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :—ఆయన యీ బిల్లుకు స్పిరిట్ లేదని చెబుతున్నారు. వాస్తవానికి దీనిని వారు కాంగ్రెసు వారు పెట్టిన బిల్లే కదా. స్పిరిట్ లేక పోతే యెందుకు పెట్టినట్లు ? దీనిలో సన్నకారు రైతులకు రిలీఫ్ ఉద్దేశించబడింది. సమరసింహారెడ్డిగారు వంటి వారికి దీనిలో రిలీఫ్ దొరకదు. ఇందులో స్పష్టంగా ఉంది. దీనికి అమెండుమెంటు అవసరం లేదు. సన్నకారు రైతులకు, అగ్రికల్చర్ లేబర్‌కు, ఆర్టిజాన్‌కు దీనిలో రిలీఫ్ యివ్వడం జరిగింది. ఎవరికంటే వారికి కాదు ఎవరికయినా అవసరం ఉంటే రిలీఫ్ యివ్వడానికే కాని, తీసుకున్న అప్పు ఎగకొట్టాలని యిందులో పొందపరచ లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ వి. శ్రీరాములు :— ఈ బిల్లు చూడడానికి చిన్నదైనా స్పిరిట్ ఉంది. 7-40 p.m.
నేను యిదివరలో చెప్పిన ప్రొవిజను తీసివేయాలని కోరుతున్నాను. మీ పార్టీ తరఫున ఉన్న ఎడ్వకేట్ యం. యల్. ఏలు, దీని గురించి చెప్పారు. లా మినిస్టరు వర్సెగౌడుగారు, జానారెడ్డిగారు ఫీల్ అవుతున్నట్లు కనబడుతున్నది. పెద్ద రైతుల జమానతు తీసుకుని యివ్వండి. It is the A. P. Agricultural Indebtedness (Relief) Bill, 1987. దయచేసి ఆలోచించండి. మీ పార్టీ తరఫున ఎడ్వకేట్స్ కూడా చెప్పారు. మేము చెప్పేది ఒకటీ కూడా ఒప్పుకోరా?

ఎందుకు మీరు యిట్లా చేస్తున్నారో మాకు అర్థము కావడము లేదు. మీరు యీ ప్రొవిజను పెట్టినట్లయితే స్పిరిట్ గాలిలో కలసిపోతుంది. ఈ ప్రొవిజను తీసివేయాలని కోరుతున్నాను. మంత్రిగారు దయచేసి ఒప్పుకోండి.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :— మంత్రిగారు క్రియాశీలక దృష్టితో చూడడం లేదు. సెక్షను 3 (2) (ఎ) "ఇతర వ్యక్తి" అని ఉంది. అట్లా కాకుండా భూస్వామి, ధనవంతుడు అని ఉంటే మాకు అర్థమై ఉండేది. పేదవారికి ధనవంతుడు సంతకము పెడతాడా? ఒక వేళ పెడితే అతని మీద దావా వేసి డిక్రీ పొందవచ్చు. వ్యవసాయ కూలీల మీద డిక్రీ వచ్చిన తరువాత ఆ వ్యవసాయ కార్మికుడు ఉండగలుగుతాడా? భార్య దగ్గర పుస్తె గట్రా ఉంటే చెవులు ఊడదీసి వసూలు చేస్తారు. మీరు అర్థము లేకుండా ఈ ప్రొవిజను పెట్టారు. 1976 సంవత్సరములో ఇప్పుడున్న ఆర్థిక మంత్రిగారు అప్పుడు ఎమర్జెన్సీ పిరియడులో ఈ బిల్లును తీసుకుని వచ్చారు. 1976 వడ్డీ వ్యాపారస్థుల రుణగ్రస్తుల యాక్టు అని స్పష్టముగా ఉంది. దీని వలన వ్యవసాయ కూలీలకు ఏమీ ఉపయోగం లేదు. ఈ చట్టము ద్వారా వ్యవసాయ కూలీల మీద డిక్రీ తెచ్చి వసూలు చేయడానికి వీలు లేని విధంగా ఉండేటట్లు ఈ చట్టాన్ని మారుస్తామని స్పష్టంగా చెప్పండి. మేము తీసి వేసి అది పెట్టినాము అని చెప్పండి, చాలా సంతోషిస్తాము. క్రియాశీలక దృక్పథం చూడండి. మీరు సృజనాత్మక దృష్టితో ఆలోచించండి. మీకు యీ బిల్లు ప్రచారానికి ఉపయోగ పడుతుంది. ఆ విషయము మాకు తెలుసు. మీకు హృదయములో వ్యవసాయ చిన్నకారు, సన్నకారు రైతులకు ఉపయోగపడేటట్లు చేయాలనే ఉద్దేశ్యమే లేదు. ఈ బిల్లు వారికి సక్రమంగా అమలు జరగదని మీకు తెలుసు.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి:—పాత బిల్లులో ఉన్న స్పిరిట్ ఏదైతే ఉందో అదే స్పిరిట్ ఈ బిల్లులో కూడా పెట్టాము. బిల్లు హెడ్డింగులో ఏమి ఉందంటే This Bill is to provide relief to the indebted agriculture labourers, artisans and small farmers. ఆ ప్రొవిజను ఉండకపోతే రైతులకు రిలీఫ్ రాదు. శ్రీ రాములు గారు ఆ ప్రొవిజను తీసివేయాలంటే ఎట్లాగు .. Under this very definition, he will get relief. There is no question of deviating from that.

Mr. Deputy Speaker:—The question is:—

"That the Andhra Pradesh Agricultural Indebtedness (Relief Bill, 1986 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSE-2.

Mr. Deputy Speaker:—There are no amendments to the Clause.

The question is:-

"That clause - 2 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause-2 was added to the Bill.

CLAUSE-3.

Sri Ch. Rajeswara Rao:—Sir, I beg to move :

"That in sub-clause (1) of clause 3 after the word 'Creditor' add the words including the credit co-operatives and the commercial banks."

Mr. Deputy Speaker:— Amendment moved.

The question is:—

"That in sub-clause (1) of clause 3 after the words 'creditor' add the words including the credit co-operatives and the commercial banks."

(Pause)

The amendment was negatived.

Sri N. Raghava Reddy:—Sir, I beg to move:—

"That add the following proviso to sub-clause (1) of Clause 3:

"Provided further, the interest component on the debts borrowed during the above period from the co-ooperative societies formed under the Andhra Pradesh Co-operative Societies Act, 1964 by an Agricultural Labourer, a rural artisan or a small farmer shall also be deemed to be wholly discharged."

Mr. Deputy Speaker:—Motion moved.

The question is :

"That add the following proviso to sub-clause (1) of Clause 3:

"Provided further, the interest component on the debts borrowed during the above period from the co-operative societies formed under the Andhra Pradesh Co-operative Societies Act, 1964 by

an Agricultural Labourer, a rural artisan or a small farmer shall also be deemed to be wholly discharged."

(Pause)

The amendment was negatived.

Mr. Deputy Speaker :—The question is :

"That Clause 3 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 3 was added to the Bill.

Clauses 4 and 5

Mr. Deputy Speaker :—There are no amendments to Clauses 4 and 5.

The question is :

"That Clauses 4 and 5 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 4 and 5 were added to the Bill.

Clause - 1

Sri R. Rajagopala Reddy :—Sir, I beg to move :

"That in sub-clause (i) of Clause 1, for the figures '1986' substitute the figure '1987."

Mr. Deputy Speaker :—Motion moved.

The question is :

"That in sub-clause (i) of Clause 1, for the figures '1986' substitute the figure '1987'."

(Pause)

The amendment was carried.

Mr. Deputy Speaker :—The question is that :

"Clause 1, add amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 1, as amended, was added to the Bill.

## ENACTING FORMULA AND LONG TITLE

Mr. Deputy Speaker :—There are no amendments to the Enacting Formula and Long Title.

The question is :

"That Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Enacting Formula and Long Title were added to the Bill.

Sri R. Rajagopala Reddy :--Sir, I beg to move :

"That the Andhra Pradesh Agricultural Indebtedness (Relief) Bill, 1986 be passed."

Mr. Deputy Speaker :--Motion moved.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, మంత్రిగారు అధికారపూర్వకమైన సవరణలో 1987, డిసెంబరు వరకు గడువు పొడిగిస్తామన్నారు. అయితే ఋణాలు తీసుకొని, అజ్ఞానంచేత వాటిని ఉపయోగించుకోలేని వారి విషయంలో గడువును పొడిగించడానికి తిరిగి 88వ సంవత్సరం వచ్చేసరికి సవరణ తెచ్చే విషయం గురించి కూడా చెపుతారా ? 7-50 p.m.

Sri R. Rajagopala Reddy :—The date of commencement of the Act will be notified later. డేట్‌ను ఎంతవరకు పెడతామో అంతవరకు అమలులో వుంటుంది. 86 కాదు, 87 అని చెపుతున్నాను. ఆ డేట్‌ను తరువాత నోటిఫై చేస్తాము.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—1987 లో ఎ డేటు వరకు అనేది లేదు. ఆ తరువాత పీరియడ్‌ను గురించి చెప్పడం లేదు.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :—ఫ్యూచర్ గురించి ఏ చట్టంలోనూ చెప్పరు. ఫలానా తేదీవరకు ఉన్న అప్పుల అని చెపుతాము. అయితే ఏ డేట్ అనేది Later on we are going to decide it.

Sri H.B. Narse Gowd:—That stage has gone. The Bill is under consideration stage now.

Mr. Deputy Speaker :—The question is :

"That the Andhra Pradesh Agricultural Indebtedness (Relief) Bill, 1986 be passed."

The motion was adopted and the Bill was passed.

## THE MUNICIPAL CORPORATION ACTS (AMENDMENT) BILL, 1987.

(L. A. Bill No. 6 of 1987)

Minister for Municipal Administration (Sri K. Kala Venkata Rao) :—Sir, I beg to move:

"That the Municipal Corporation Acts (Amendment) Bill, 1987 be taken into consideration."

Mr. Deputy Speaker :—Motion moved.

## THE HYDERABAD MUNICIPAL CORPORATION (AMENDMENT) BILL, 1987.

(L. A. Bill No. 7 of 1987)

Sri K. Kala Venkata Rao :—Sir, I beg to move:

"That the Hyderabad Municipal Corporation (Amendment) Bill, 1987 be taken into consideration."

Mr. Deputy Speaker :— Motion moved.

Sri A. Dharma Rao :—Sir, let the Minister explain the salient features of the two Bills.

Mr. Deputy Speaker :—Yes.

శ్రీ కె. కళా వెంకటరావు :—అధ్యక్షా, ఈ రెండు బిల్లుల ముఖ్య ఉద్దేశం ఏమిటంటే హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌లో ల్యాండ్ ఎక్విజిషన్‌కోసం కొన్ని ప్రొవిజన్స్ ఉన్నాయి. అట్లాగే విశాఖపట్టణం మునిసిపల్ కార్పొరేషన్, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ చట్టాలకు కూడా ఎమెండ్‌మెంట్స్ తీసుకు రావాలని ప్రతిపాదించడం జరిగింది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుమతి కూడా తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంలో వారు కొన్ని సూచనలు ఇస్తూ దీనికి అంగీకరించారు. ఆ సూచనలను పరిగణనలోకి తీసుకొని ఈ ఎమెండ్ మెంట్స్ ప్రవేశపెట్టడం జరిగింది. అట్లాగే ఇంతకు ముందు హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌వారు పార్కింగ్ ఫీజును వసూలు చేయడానికి వీలుగా ఎమెండ్‌మెంట్ తెస్తే కొందరు హైకోర్టులో రిట్ వేస్తే సరైన లాప్ లేవనే ఉద్దేశంతో దానిని కొట్టివేయడం జరిగింది. కాబట్టి అందుకు సంబంధించిన సెక్షన్స్‌లో మార్పు తేవడం జరిగింది. సెక్షన్ 115 ను, క్లాజ్ 5 ఆఫ్ సెక్షన్ 586 ను కూడా మార్చడం జరిగింది. కాబట్టి ఈ చిన్న సవరణలను ఆమోదించవలసిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు :—అధ్యక్షా, ఈ బిల్స్ చిన్నవే అయినప్పటికి మన రాష్ట్రంలో ప్రధాన నగరాలైన హైదరాబాదు, విశాఖపట్టణం, విజయవాడ కార్పొరేషన్లకు సంబంధించినవి. విశాఖపట్టణం, విజయవాడ కార్పొరేటర్ల

పీరియడ్ చాలా కాలం క్రితమే అయిపోయినా ఇంతవరకూ ఎన్నికలు నిర్వహించకపోవడం విచారకరం. ఇకనైనా తొందరలో ఎన్నికలు నిర్వహించేందుకు తగు చర్యలు తీసుకొంటారని ఆశిస్తున్నాను. ఇక ల్యాండ్ ఎక్విజిషన్‌కు సంబంధించిన ప్రొవిజన్స్ పెట్టారు. పెరుగుతున్న జనాభాకు సౌకర్యాలు కల్పించడానికి ల్యాండ్ ఎక్విజిషన్ అవసరమే. అందువల్ల ఈ సవరణను బలపరుస్తున్నాము అయితే సైమల్టేనియస్‌గా అర్బన్ సీలింగ్ ఆక్టును కూడా అమలుచేస్తే ఎక్కువ ఖర్చు లేకుండా మున్సిపల్ కార్పొరేషన్ ల్యాండ్స్‌ను ఎక్వయిర్ చేసే అవకాశం ఉంటుంది. రెండు పర్పస్‌లు సర్వ్ అవుతాయి. పేదవాళ్ళకు ఇళ్ళ స్థలాలు కేటాయించే ఆస్కారం కలుగుతుంది. అందువల్ల ల్యాండ్ ఎక్విజిషన్ విషయంలో ఏ రకమైన అదుర్దా చూపుతున్నారో, అర్బన్ ల్యాండ్ సీలింగ్ ఆక్టుకు అమలు చేయడంలో కూడా అదేవిధమైన పట్టుదల చూపులని కోరుతూ ఈ బిల్లును బలపరుస్తున్నాను.

శ్రీ ఎమ్. కృష్ణారావు :—అధ్యక్షా, పట్టణాలలో పన్నుల వసూళ్ళకు సంబంధించిన అంశాలనే ఇందులో పెట్టారు కాని సౌకర్యాలు ఏర్పాటుచేయడం గురించి మాత్రం ప్రస్తావించలేదు. కేవలం పన్నులు వసూలు చేయడం మాత్రమే కాదు, ప్రజలకు కావలసిన సౌకర్యాలను కూడా కల్పించాలి. పార్కింగ్ మొదలైన వాటికి స్థల సేకరణ జరుగుతోంది. సౌకర్యాలు ఏర్పాటు చేసే విషయం కూడా ఇందులో చేరిస్తే దీనిని బలపరచవలసిందే, అందుకు అభ్యంతరం లేదు.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :— అధ్యక్షా, ప్రజలకు అవసరమైన సౌకర్యాలను కల్పించకుండా పన్నులు మాత్రం గోకూడగొట్టి వసూలు చేస్తున్నారనే వదంతలు హైదరాబాదు నగరంలో విస్తారంగా విన్నాము. ఇదే పద్ధతిని రేపు విశాఖపట్టణం, విజయవాడ నగరాలలో అమలుచేయడానికి తీసుకువచ్చిన సవరణ. హైదరాబాదు–సికిందరాబాదు జంటనగరాలలో జరుగుతున్న కలెక్షన్స్‌కు వ్యతిరేకంగా హైకోర్టులో రిట్‌లు పెండింగులో ఉన్నాయి, అవి ఇంతవరకూ పరిష్కారమయినట్టు నా నాలెడ్జిలో లేదు. ఈ రకమైన వసూళ్ళను వ్యతిరేకిస్తూ ఎంతో మంది రిట్స్ వేసారు. సౌకర్యాలు మాత్రం కల్పించడం లేదు. వెనుకటికి చందూలాల్ దర్బారులో రోహిలాలు వసూలు చేసినట్టుగా వసూళ్లు చేస్తున్నారు. అందువల్ల సౌకర్యాలు ఏర్పాటుచేయకుండా వసూళ్లు చేయకూడదని మనవి చేస్తున్నాను. ఇక ల్యాండ్ ఎక్విజిషన్ విషయానికి వస్తే హైదరాబాదు నగరంలో తదితర పట్టణాలలో దినదినానికీ జనాభా పెరిగిపోతోంది. పెరుగుతున్న రద్దీని తట్టుకొనడానికి రోడ్ల వెడల్పు సరిపోవడం లేదు. నాకు తెలిసినంతవరకు 8-00 p.m. హైదరాబాదు సిటీలో రోడ్లు వైడెనింగు జరిపినందుకు అపర చాణుక్యుడుగా వ్యవహరించి చక్కగా జరిపినందుకు ఆ సంబంధిత సెక్రటరీగారిని అభినందించాలి. ఉన్న ట్రాఫిక్‌కి ఇది సరిపోదు. చేసిన దానికి ఎప్రిషియేట్ చేయవచ్చు. పార్కింగు పెట్టండి. మొదట సౌకర్యాలు చూపించండి. సౌకర్యాం కోసం ఫస్టు

ప్రయారిటీ ఇవ్వకుండా వసూళ్ల కార్యక్రమానికి పూనుకోవడం బాగాలేదు. భవిష్యత్తులో అయినా మేము ఇలాంటి సౌకర్యాలు చేస్తాము అని హామీ ఇస్తే బాగుంటుంది. ఈ ప్రొగ్రాములో మీరు ఎంతవరకు సఫలీ కృతం అయినారు అంటే రోడ్డు వైడెనింగు అయింది. అంతవరకు మాత్రమే వచ్చింది. ఇంకా గల్లీలు అవి చాల ఉన్నాయి. జరగవలసింది ఇంకా చాల ఉంది. అందుచేత వసూళ్ల కార్యక్రమానికి ప్రయారిటీ ఇచ్చి సౌకర్యాలు లేకుండా ఈ సవరణ రూపంలో తీసుకువచ్చి ఈ వసూలు చేయడం అక్రమం అనే మాట మీ మీదకు రాకుండా చేసుకోవాలి అంటే అటువంటి హామీ ఇచ్చి అయినా దీనిని పాస్ చేసుకుంటే మంచిదని మనవిచేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్ రెడ్డి :— అధ్యక్షా, ఈనాడు కార్పొరేషన్ క్రింద హైదరాబాదులో లాండు ఎక్విజిషన్‌లో తీసుకువచ్చినటువంటి సవరణ బిల్లును విశాఖపట్టణంలోను, విజయవాడలోను కూడా వర్తింప చేయాలి అని బిల్లు తీసుకు రావడం నేను సమర్థిస్తున్నాను. కాని ఒక విషయాన్ని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఈనాడు హైదరాబాదులో స్లమ్ క్లియరెన్సు క్రింద హైదరాబాదులో ల్యాండు ఎక్విజిషన్ చేయాలి అనే దాంట్లో కొంత కార్పొరేషన్ అధికారాన్ని దుర్వినియోగం చేయడం జరుగుతోంది. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అధికారాన్ని దుర్వినియోగం చేసే పద్ధతిలో ల్యాండు ఎక్విజిషన్ చేయవద్దు అనే విషయాన్ని కూడా మంత్రిగారు హామీ ఇవ్వాలి అని అడుగుతున్నాను. ప్రజా సంక్షేమం గురించి ఏదైనా కార్యక్రమం కావాలి అంటే ల్యాండు అవసరం అయితే తీసుకోవలసిన బాధ్యత ఉంది. కాని నా బాధ ఏమిటంటే ప్రభుత్వ స్థలాలు కార్పొరేషన్ స్థలాలు భూ ఆక్రమణదారులు ఆక్రమించుకుంటూ ఉంటే కిమ్మనకుండా ఉన్నారు. దానిని పట్టించుకోవడంలేదు. ప్రభుత్వ స్థలాలు ఎక్కడపోయినా, కార్పొరేషన్ బిల్డింగ్సు ఎవరు ఆక్రమించుకున్న పట్టించుకోవడంలేదు. ఇది గమనించవలసిన అవసరం ఉన్నది. మంత్రిగారు దీనిమీద ఏమి చేస్తారో చెప్పాలి. రెండవది, పార్కింగు విషయంలో ప్రతిపక్ష పార్టీ పెద్దలు అందరు కూడా వ్యతిరేకించడం జరిగింది. భారతీయ జనతా పార్టీ తరఫున కూడా మేము వ్యతిరేకించడం జరిగింది. 'అన్ని వాహనాలు, మోటారు వాహనాలకి, సైకిళ్ళకి పార్కింగు వద్దు అంటే ముఖ్యమంత్రిగారు సైకిలు గుర్తుతో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం లోనికి వచ్చినారు కాబట్టి వారు స్వయాన సైకిలుకి పార్కింగు ఉండనక్కరలేదు అని ఆనాడు చెప్పడం జరిగింది. అది ఇందులో పొందుపరచబడలేదు. రోడ్డు వైడెనింగు న్యూ సిటీకి కొంత మెరుగుగా ఉంది. రోడ్డు వైడెనింగు బాగా జరిగింది. మీకు తెలుసు ఆ నాడు స్పెషల్ ఆఫీసర్‌గా అర్జునరావుగారు సిటీ విషయంలో శ్రద్ధ వహించడం జరిగింది అది నేను అంగీకరిస్తున్నాను. కాని ఈ నాడు రోడ్డు వైడెనింగు విషయంలో ఆలోచించినట్లయితే ఇక్కడ ఉన్న జనాభాకి ఈ విశాలమైనటువంటి రోడ్డులు కూడా ఏ మాత్రం సరిపోవడంలేదు. ఓల్డు సిటీ డెవలప్‌మెంటు క్రింద కులీ కుతుబ్‌షా డెవలప్‌మెంటు అథారిటీ

84-85 లో 4 కోట్ల రూపాయలు 85-86 లో 7 కోట్ల రూపాయలు ఇచ్చినా అది వార్ ఫుటింగు క్రింద జరగవలసిన అవసరమున్న అది అట్లా జరగడంలేదు. చాల మందకొడిగా జరుగుతోంది. ఓల్డు సిటీలో రోడ్ వైడెనింగు మందకొడిగా జరుగుతూ ఉంది. ఇంకా శ్రద్ధ వహించాలి. పార్కింగు విషయంలో ముందు వారికి సదుపాయాలు కల్గించాలి. ఫుట్ పాత్ మీద లాండింగు చేసినంత మాత్రాన డబ్బు వసూలు చేయడం అనేది మంచిది కాదు. ఇదివరకు బి.హెచ్.ఇ.ఎల్. లో ఉద్యోగస్తుడు నాలుగణాల కరివేపాకుకి వెళ్ళి రావడానికి 40 రూపాయలు ఖర్చు అని అనుకునేవారు. అట్లాగ ఇప్పుడు మార్కెట్ కి వెళ్ళి ఏదైనా తీసుకురావాలి అంటే పార్కింగుకి రెండు రూపాయలు ఖర్చు పెట్టాలి అంటే బాగుండదు. పేద కుటుంబాలకి సంబంధించిన వారు సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురి అవుతారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత వాహనాలు నడిపే వారికి హెల్ మెట్ పెట్టుకోవాలని పెట్టారు. మరి హెల్మెట్ పెట్టుకోకపోతే వారిని ట్రాఫిక్ పోలీసులు పట్టుకుని శిక్షించాలి గాని ఇప్పుడు లా అండ్ ఆర్డర్ పోలీసులు ఈ పని చేస్తున్నారు. లా అండ్ ఆర్డర్ వారు ఏమి చేస్తున్నారో తెలియదు. దొంగలను పట్టుకోవడంలేదు. లా అండ్ ఆర్డర్ చూడడం లేదు. కాని హెల్మెట్సు లేని వారిని పట్టుకోవడం మాత్రం చేస్తున్నారు. మీరు ఈ రకంగా పార్కింగు ప్రవేశపెట్టడం మంచిది కాదు. కోర్టే తీసుకోవద్దు అని తీర్పు ఇచ్చింది. ప్రజలు వ్యతిరేకించారు. ఇంతమంది వ్యతిరేకిస్తూ ఉంటే ఇది పెట్టడంలో అర్థం లేదు. ఇది మంచి పద్ధతి కాదు. ప్రభుత్వం దీనిని ఉపసంహరించుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :—అధ్యక్షా, ఈ రెండు బిల్లులు కూడా నేను బలపరుస్తున్నాను. అయితే రెండు విషయాలు మాత్రం మనవి చేయదలచాను. 8 వ నంబరు బిల్లుకి సంబంధించినంతవరకు దానిని బలపరుస్తూనే ఇప్పటికి విశాఖపట్టణం, హైదరాబాదు, విజయవాడలాంటి ప్రాంతాలలో ప్రయివేటు స్థలాల మీద పేదవారు చాల మంది గుడిశలు వేసుకుని ఉన్నారు, వాటిని ప్రభుత్వం సేకరించడానికి మొదటి ప్రాముఖ్యం ఇచ్చి ఆ గుడిశవాసులకు అది కల్పించండి ఒకటి. రెండవది, ఇప్పుడు విశాఖపట్టణంలో ముడుసర్లలో రోడ్డును వైడెనింగు చేసేప్పుడు అక్కడ ఉన్న గుడిశలు తీసివేశారు. ఆ ప్రక్కనే ఉంది డెయిరీ డెవలప్ మెంటు కార్పొరేషన్. దానిని ముట్టలేదు. అట్లా పేదవారికి నష్టము అయ్యే విధంగా దీనిని చేయకండి. పేదవారికి సంబంధించినవి ముట్టకండి. నిన్ననే మనం ల్యాండు గ్రాబింగు బిల్లు ఆమోదించాము. ఆ ప్రకారంగా ప్రయివేటు ల్యాండు మనకు ఎంత అవసరమో ఎంత అనవసరమో లెక్కలు వేసి పబ్లిక్ అవసరాలతోబాటు గుడిశవాసుల కోసం వారికి ప్రత్యేకమైన వసతి కల్పించడం కోసం కూడా ఎంత అవసరమో చూసి నోటిఫికేషన్ ఇవ్వండి. వారికి కూడా వసతులు కల్పించడానికి ఏర్పాట్లు చేయాలి. హైదరాబాదులో అడ్డగుట్ట, వెంకటనగరు, శాంతినగరు అట్లానే విశాఖపట్టణంలో ముసర్లు, శాంతినగ్గరు, గాజువాక మొదలైన చోట్ల గుడిసేవాసులు ఉన్నారు.

8-10 p.m. ప్రయివేటు స్థలాలలో వీరికి ప్రాముఖ్యం ఇవ్వాలని మనవి చేస్తున్నాను. ఇక 7వ నెంబరు బిల్లుకు సంబంధించినంతవరకూ మునిసిపల్ కార్పొరేషన్స్‌లో ప్రజలకు సౌకర్యాలు కలుగజేసి తరువాత పన్నులు వసూలు చేయండి. సౌకర్యాలు లేకుండా పన్ వే ట్రాఫిక్‌గా యీ పన్నులు వసూలు చేయకూడదు. తరువాత పట్టణాల అభివృద్ధికి సంబంధించి కమిటెడ్ ఆఫీసర్స్ ఉండి అక్కడ పని చేయిస్తేనే పనులు జరుగుతాయి. ఉదాహరణకు హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌లో అర్జునరావుగారు స్పెషల్ ఆఫీసరుగా ఉన్నపుడు బాగా పని జరిగింది. తరువాత ప్రభుత్వం తరచు యీ ఆఫీసర్లను ట్రాన్స్‌ఫర్స్ చెస్తూ ఉండడం మంచిది కాదు. ఏ ఆఫీసరుకైనా టైము యిచ్చి పని జరిపించేలా చూడాలి. తరువాత యీ గృహనిర్మాణ పథకమునకు సంబంధించిన పనికిరాని రూల్సును రద్దు చేయాలి. ప్రతీ దానికి వాటి రిలాగ్జెషన్ కొరకు మంత్రిలవద్దకు, సెక్రటరీలవద్దకు పోవలసి వస్తున్నది. దానికి సంబంధించి తగు సవరణలతో వచ్చే సమావేశములోనైనా ఒక బిల్లు మునిసిపల్ శాఖా మంత్రిగారు తీసుకురావాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. కళా వెంకటరావు :—అధ్యక్షా, గౌరవసభ్యులు అందరూ యీ రెండు బిల్లులమీద మాట్లాడి వీటిని బలపరచినందుకు సంతోషిస్తున్నాను. అదే విధంగా గౌరవసభ్యులు చెప్పిన విషయాలనే హైకోర్టువారు కూడా చెబుతూ ప్రజలకు సౌకర్యాలు కలుగజేసిన తరువాతనే యీ రుసుములు వేయాలన్నారు. ఇపుడు యీ వాహనాలు పార్కింగ్ చేసిన ప్రతీచోట రుసుము వసూలు చేయడం జరుగుతుంది. వీటికొరకు హైదరాబాదులో యిపుడు అబిడ్స్‌లో పార్కింగ్ కొరకు కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేస్తున్నాము. అటువంటి బిల్డింగ్స్‌లో మాత్రమే పార్కింగు రుసుము వసూలు చేస్తాము. సభ్యులు కార్పొరేషన్స్‌లో యీ రెండు ఎక్విజిషన్ గురించి కొన్ని సందేహాలు వెలిబుచ్చారు. భయాందోళనలు వ్యక్తపరిచారు. మునిసిపాలిటీలు చేసే ప్రతి రిజల్యూషన్ పై ప్రభుత్వం ఇంటర్‌ఫియర్ అవవచ్చును. ఎక్కడైనా అక్రమాలు జరిగితే ప్రభుత్వం ఇంటర్‌ఫియర్ అవుతుందని తెలుపుతూ యీ రెండు బిల్లులను పాస్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్ :—అధ్యక్షా, పార్కింగు విషయంలో హైదరాబాదు సిటీలో ఉన్న మేరేజ్ హాల్స్‌కు, సినిమా థియేటర్స్‌కు పార్కింగు ఫెసిలిటీలు లేకపోతే కట్టడానికి పర్మిషన్ యివ్వమని అధికారులు అంటున్నారు. షాప్స్ కాంప్లెక్స్‌ల విషయంలో కూడా అదే విధంగా ఉంది. ఇపుడు మారేజ్ హాల్స్ విషయంలో యీ పార్కింగు ఫెసిలిటీలు లేకపోతే వాటికి పర్మిషన్ కాన్సిల్ చేస్తారా ?

శ్రీ కె. కళా వెంకటరావు :—గౌరవసభ్యులు చెప్పిన విషయాలను తప్పకుండా పరిశీలన చేస్తాము.

శ్రీ మహమ్మద్ జాని :— ఇపుడు కార్పొరేషన్స్‌లో స్థల పార్కింగు సేకరణకు సంబంధించి రోడ్లప్రక్కన సాధారణంగా బీదవారి ఇళ్లు ఉంటాయి. ఈ యాక్టును ఉపయోగించి బీదవారిని ఆ ఇళ్ళలోనుంచి తొలగించకుండా ఉంటామని ప్రభుత్వం హామీ యిస్తుందా? తరువాత యీ పార్కింగు రుసుముల వల్ల మునిసిపల్ కార్పొరేషన్స్‌కు ఎంత ఆదాయం వస్తుంది ?

శ్రీ కె. కళా వెంకటరావు :— గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని పరిశీలన చేస్తాము. తరువాత ఎంత ఆదాయము యీ రుసుమువల్ల మునిసిపాలిటీలకు వస్తుందనేది మునిసిపాలిటీ, కార్పొరేషన్స్ వారికే తెలుస్తుంది. కాబట్టి దీనిమీద ఎంత ఆదాయం వస్తుందనేది పరిశీలన చేయవలసి ఉంటుంది.

Mr. Deputy Speaker :—The question is :

"That the Municipal Corporation Acts (Amendment) Bill, 1987 be taken into consideration."

(Pause)

The Motion was adopted and the Bill was considered.

Clause 2 to 4, Clause 1, Enacting Formula and Long Title of the Bill.

Mr. Deputy Speaker :—The question is :

"That Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title of the Bill do stand part of the Bill."

The Motion was adopted and Clauses 2 to 4, clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

(Pause)

Mr. Deputy Speaker :—I shall now request the Hon. Minister to move the motion for passing the Bill.

Sri K. Kala Venkata Rao :—Sir, I beg to move :

"That the Municipal Corporation Acts (Amendment) Bill, 1987, be passed"

(Pause)

Mt. Deputy Speaker :—Motion moved.

The question is :

"That the Municipal Corporation Acts (Amendment) Bill, 1987 be passed."

(Pause)

The Motion was adopted and the Bill was passed.

(Pause)

Mr. Deputy Speaker :—The question is :

"That the Hyderabad Municipal Corporation (Amendment) Bill, 1987 be taken into consideration."

(Pause)

The Motion was adopted and the Bill was considered.

Clause 2 to 4, Clause 1, Enacting Formula and Long Title of the Bill.

Mr. Deputy Speaker :—The question is :

"That the Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri K. Kala Venkata Rao :—Sir, I beg to move :

"That the Hyderabad Municipal Corporation (Amendment) Bill, 1987 be passed"

Mr. Deputy Speaker :—Motion moved.

(Pause)

The question is :

'That the Hyderabad Municipal Corporation (Amendment) Bill, 1987 be passed."

(Pause)

The Motion was adopted and the Bill was passed.

The House stands adjourned till 8.30 a.m. tomorrow.

(The House then adjourned at 8.16 p.m. till 8.30 a.m. on Thursday the 22nd January, 1987.)

## APPENDIX

### Report on the Decisions of the Business Advisory Committee taken at its Meeting Held on 20th January, 1987.

The following decisions were taken by the Business Advisory Committee at its meeting held on 20th January, 1987 in regard to the Business to be transacted in the Assembly:

| | | |
|---|---|---|
| 22-1-1987 (Thursday) | Morning and Evening | The Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Pranalika, Abhivrudhi Mandals (Amendment) Bill, 1987. |
| 23-1-1987 (Friday) | Morning | 1. The Andhra Pradesh Rashtra Karshaka Parishad and Allied Bodies Bill, 1987.<br>2. Private Members Business |
| | Evening | The Andhra Pradesh Rashtra Karshaka Parishad and Allied Bodies Bill, 1987. |
| 24-1-1987 (Saturday) | Morning and Evening | 1. The Andhra Pradesh Exhibition of Films on Television Screen through Video Cassettes Recorders (Regulation) Bill, 1987.<br>2. The Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 1987.<br>3. The Andhra Pradesh General Sales Tax (Second Amendment) Bill, 1987.<br>4. The University of Health Sciences (Amendment) Bill, 1987.<br>5. The Andhra Pradesh Vaidya Vidhana Parishad (Amendment) Bill, 1987.<br>6. The Andhra Pradesh Apartments (Promotion of Construction and Ownership) Bill, 1987.<br>Government Bills: If any |